సంపుటము–XIX
సమావేశము–X - 14వ శాసన సభ
నంబరు. 4

వెల : రూ. 18-00
29 నవంబరు, 2017
బుధవారము (10వ రోజు)
(శక సంవత్సరము–1939
మార్గశిర - 11.)

ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

ANDHRA PRADESH
LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక
OFFICIAL REPORT

విషయ సూచిక

క్రమ సంఖ్య	విషయం		పుట సంఖ్య
1.	సభ ప్రారంభం (ఉ. గం. 9.00 లకు)	.....	01-01
2.	వాగ్రూప మరియు స్వల్ప వ్యవధి ప్రశ్నలు – సమాధానాలు	.....	01-45
3.	సభా సమక్షంలో ఉంచిన పత్రములు	.....	45-45
4.	నిబంధన – 74 క్రింద చర్చ (టూరిజం, తెలుగు లాంగ్వేజ్ మరియు కల్చర్ శాఖా మంత్రి మరియు గౌరవ ముఖ్యమంత్రిగారిచే వివరణ)	....	45-69
5.	నిబంధన – 344 క్రింద చర్చ (రాష్ట్రంలోని విద్యా సంస్థల్లో జరుగుతున్న విద్యార్థుల ఆత్మహత్యలపై చర్చ మరియు గౌరవ ముఖ్యమంత్రిగారి వివరణ)	.....	69-99
6.	ప్రభుత్వ బిల్లు సభలో ప్రవేశపెట్టుట 1. Right to Fair Compensation and Transparemcy in Land Acquisition Rehabilitation and Resettlement (Andhra Pradesh Amendment) Bill, 2017	....	99-99
7.	స్వల్పవ్యవధి చర్చ (Outstanding Public Debts పైన ఆర్థిక మంత్రిగారి వివరణ)	.....	100-117
8.	ప్రభుత్వ బిల్లులపై చర్చ మరియు సభచే ఆమోదం 1. Andhra Pradesh Panchayat Raj (AMNEDMENT) Bill, 2017 2. Andhra Pradesh Agriculture Land (Conversion for Non-Agricultural Purposes) (AMENDMENT) Bill, 2017 3. Andhra Pradesh Capital Region Development Authority (Amendment) Bill, 2017 4. Andhra Pradesh Municipalities (Amendment) Bill, 2017 5. Andhra Pradesh Residential and Non-Residential Premises Tenancy Bill, 2017 6. Andhra Pradesh Advocates Welfare Fund (Amendment) Bill, 2017	.....	117-139
9.	సభ వాయిదా (మధ్యాహ్నం గం. 2.57 ని.లకు)	.....	139-139

ఆంధ్రప్రదేశ్ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	డా. కోడెల శివప్రసాదరావు
ఉప సభాపతి	:	శ్రీ మండలి బుద్ధప్రసాద్
కార్యదర్శి(ఇంచార్జ్)	:	శ్రీ ఎం. విజయరాజు
ఉప కార్యదర్శులు	:	శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు
సహాయ కార్యదర్శులు	:	శ్రీ పి.వి.సుబ్బారెడ్డి
		శ్రీ కె.రాజకుమార్
		శ్రీమతి ఆర్.వనితారాణి
		శ్రీమతి డా.వై.కామేశ్వరి
		శ్రీ ఇ. సంజీవరావు
		శ్రీ కె.వెంకటేశ్వరరావు
		శ్రీ డి.జగన్‌మోహన్‌రావు
		శ్రీ బి.ప్రభాకర్‌రావు
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ శ్రీనివాస్ అల్లాడి

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

14వ శాసనసభ 10వ సమావేశం

బుధవారం, 29వ తేదీ, నవంబర్ 2017

* * *

(సభ ఉదయం 9.00 గంటలకు ప్రారంభమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

* * *

MR. SPEAKER: Now, Question Hour.

Question No. 3403 , Minister for Education..

అన్ని విశ్వవిద్యాలయాలలోని ఖాళీ పోస్టుల భర్తీ

ప్రశ్న నంబర్: 3403 (91)

సభ్యులు

శ్రీ వై.విశ్వేశ్వర రెడ్డి, ఎమ్మెల్యే,

గౌరవనీయులైన మానవ వరుల అభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

ఎ) రాష్ట్రంలోని ప్రభుత్వ విశ్వ విద్యాలయాలన్నింటిలో ఖాళీగా ఉన్న బోధనా పోస్టుల సంఖ్య ఎంత ?

బి) హేతుబద్ధీకరణల సంఘం భర్తీ చేయవలసిందిగా సిఫారసు చేసిన పోస్టుల సంఖ్య ఎంత, హేతుబద్ధీకరణ సంఘాన్ని నియామించేందుకు పాటించిన విధివిధానాలేమిటి ?

మానవ వనరుల అభివృద్ధి, ప్రాధమిక, మాధ్యమిక, ఉన్నత మరియు సాంకేతిక విద్యాశాఖా మంత్రి (గంటా శ్రీనివాసరావు)

ఎ) రాష్ట్రంలోని ప్రభుత్వ విశ్వవిద్యాలయాలన్నింటిలో 1711 బోధనా పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

బి) పని భారం మరియు కోర్సు డిమాండుల మదింపు ఆధారంగా విశ్వవిద్యాలయాల్లో ఉపాధ్యాయుల డిమాండు మరియు సరఫరాలో ఉన్న అసమానతలను అధిగమించడానికి సంబంధించి విచారణ జరిపేందుకు మునుపటి వైస్ ఛాన్సలర్లతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక ఉన్నతాధికార సంఘాన్ని ఏర్పాటు చేసింది. సదరు సంఘం 1385 ఖాళీ పోస్టులను రెండు దశలలో భర్తీ చేయాలని సిఫార్సు చేసింది.

మిస్టర్ స్పీకర్ ః డా.రామానాయుడు గారు..

శ్రీ డా. నిమ్మల రామానాయుడు (పాలకొల్లు): ధన్యవాదాలు అధ్యక్షా.. ఏదైతే ఈరోజు మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో యూజీసీ నామ్స్ ప్రకారం 1100 పోస్ట్‌లు శాంక్షన్ చేసి ఆ పోస్ట్‌లను ఏపిపిఎస్‌సి ద్వారా నియమించాలనే ప్రభుత్వ ఆలోచన ఏదైతే ఉందో యూనివర్సిటీలో పనిచేసే కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్స్ ఎవరైతే ఉన్నారో వాళ్లందరికీ చాలా ఇబ్బందికరంగా ఉంది. ఉదాహరణకు ఆంధ్రా యూనివర్సిటీనే తీసుకున్నట్లైతే 2005వ సంవత్సరంలో ఏదైతే కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా 112మందిని సెలెక్ట్ చేయడం జరిగింది. వారందరి నియామకాలు యూజీసీ నామ్స్ ప్రకారం రూల్స్ అండ్ రెగ్యులేషన్స్‌ను ఫాలో అవుతూ నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది రోస్టర్ విధానాన్ని ఫాలోకావడం జరిగింది ఆరుగురుచే నియమించబడిన కమిటీ ఇంటర్వ్యూ కూడా చేసింది. వారందరూ రూ.8000/-ల వేతనంతో పనిచేస్తున్నారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని NAAC (న్యాక్) సందర్శించిన సందర్భంలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్స్‌ను రెగ్యులర్ ప్రొఫెసర్స్‌గా వారికి చూపించారు. వారు 13-15 సంవత్సరాలుగా పనిచేస్తున్నారు. ఇప్పటికీ వారు సుమారు 50 సంవత్సరాల వయస్సుకు చేరుకున్నారు. వీళ్ల స్థానంలో వేరేవారిని నియామకాలు చేయడం ద్వారా ఇక్కడ పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్స్ బయటకు వెళ్లి ఈ వయస్సులో వేరే పనిచేసే అవకాశం లేదు. వారందరూ వారి కుటుంబాలను పోషించుకునే స్థితి ఉండదు. ఇటువంటి పరిస్థితి తెలంగాణా రాష్ట్రంలో ఏర్పడగా, ముగ్గురు ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ (ఈ. సి) తో కూడిన కమిటీని నియమించి సుప్రీంకోర్టు ఇచ్చిన జడ్జ్‌మెంట్‌ను పరిగణన లోకి తీసుకుని కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్స్ ఎవరైతే ఉన్నారో వాళ్లందరకూ రెగ్యులర్ స్టాఫ్‌ను ఏవిధంగా వేతనాలు చెల్లిస్తున్నారో ఆ విధంగానే వీళ్లకు కూడా ఇవ్వాల్సిందిగా ఆ ఈ.సీ కమిటి సిఫార్సు చేసింది, ఆ సిఫారసును తెలంగాణా ప్రభుత్వం ఆమోదించడం కూడా జరిగింది.

అదేవిధంగా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా గత 15-20 సంవత్సరాలుగా అసిస్టెంట్ ప్రొఫెసర్స్‌గా పనిచేస్తున్న వారందరనూ తెలంగాణాలో పనిచేస్తున్న వారి తరహాలోనే వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించాల్సిందిగా తమద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. వీరందరకూ తిరిగి పరీక్షలు పెట్టినా కూడా వారు రాసి పాస్ కాగలరు కానీ వచ్చిన సమస్య ఏమంటే ఆ టెస్ట్ నిర్వహించి మళ్లీ రోస్టర్ విధానంలో పోస్ట్‌లు మారవచ్చు. వారు గత 15 సంవత్సరాలుగా చేస్తున్న పోస్ట్ ఓ.సి కావచ్చు అది ఎస్సీగా లేదా బీసీగా మారొచ్చు. బి.సి పోస్టులో చేస్తుండగా ఆ పోస్ట్‌ను ఎస్సీ వర్గాలకు చెందాల్సిన పోస్టు గాను లేదా ఎస్టీలకు చెందాల్సిన పోస్టుగానో సూచించవచ్చు. కాబట్టి రోస్టర్ విధానంలో వారు చేస్తున్న పోస్ట్ మారిపోతుందన్న భయం తప్ప వారికి పరీక్ష రాసేందుకు ఎటువంటి అభ్యంతరం లేదు, రాయగలరు. ఆ విధానాన్ని మీరు అర్థం చేసుకుని యూజీసీ నామ్స్ ఉన్నాయి కాబట్టి యూజీసీ ప్రకారం పి.హెచ్.డీ ఉండాలి, నెట్, స్లెట్ క్వాలిఫై అయ్యి ఉండాలి. ఈ అర్హతలు అన్నీ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్స్‌కు ఉన్నాయి కాబట్టి వీరిని పరిగణన లోకి తీసుకోవాల్సిందిగా ఆ పోస్టుల్లో వీరిని రెగ్యులర్ చేసిన తరువాతనే మిగిలిన పోస్ట్‌లను భర్తీ చేయాలని మీద్వారా కోరుతున్నాను. వర్క్‌లోడ్ కూడా ఈరోజు

యూనివర్సిటీలలో ఎక్కువుగా ఉంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాన్నింటిలో సుమారు ఆరు వేల పోస్ట్లు ఖాళీగా ఉన్నాయి. ఎవరైతే అసిస్టెంట్ ప్రొఫెసర్స్ కాంట్రాక్ట వర్కర్స్గా పనిచేస్తున్నారో వారు కేవలం 1100 మంది మాత్రమే ఉన్నారు పనిభారం కూడా ఎక్కువుగానే ఉంది కాబట్టి తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: పల్లె రఘునాథరెడ్డి గారు..

శ్రీ పల్లె రఘునాథరెడ్డి (పుట్టపర్తి): అధ్యక్షా అప్పటి ప్రభుత్వం అంటే వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో శ్రీ కృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయంలో ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ (ఈ.సి) అనుమతి లేకుండా సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్ శాఖల అనుమతి లేకుండా రోస్టర్ పాయింట్ పాటించకుండా ఛాన్సలర్ నామిని లేకుండా సెలక్షన్ ప్రొసీజర్ ఫాలో కాకుండా విశ్వవిద్యాలయ యాక్ట్ Willful గా ప్రొసీజర్ను అతిక్రమించి 21మంది Assistant Professor ను నియమించిన మాట వాస్తవమా కాదా, ఆ నియామకం మీద ఈ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి? ప్రొఫెసర్ కుసుమ కుమారి గారు వైస్ ఛాన్సలర్గా ఉన్నప్పుడు 10th Plan కింద 8 పోస్ట్లను ఇల్లీగల్గా రెగ్యులరైజేషన్ చేసిన మాట వాస్తవమా కాదా ? ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత జి.ఓ నం. 33ను జారీ చేయడం ద్వారా 118 పోస్టులు భర్తీ చేయాలని ఆదేశాలు ఇచ్చారు. మొదటి దశలో 95 రెండవ దశలో 23 పోస్టుల నియామకాలు చేపట్టాలని ఆదేశాలు ఇచ్చారు. కాని కోర్టు కేసులు పెండింగ్లో ఉన్నందువలన, రోస్టర్ విధానం పాటించకపోనందువలన ఈ ఇబ్బందులు ఏర్పడిన మాట వాస్తవమా కాదా? శ్రీ కృష్ణ దేవరాయ యూనివర్శిటీ అవకతవకల మీద అక్రమాల మీద జస్టిస్ హనుమంత్ ఉన్నత స్థాయి కమిటీ ఇచ్చిన రిపోర్టు, సిఫార్స్పై ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి? ఒక్క వైస్ ఛాన్సలర్ను మాత్రం రీ కాల్ చేశారు కాని మిగిలిన సిఫార్స్ను అమలు చేసిన దాఖలాలు కనిపించడం లేదు.

రాష్ట్రంలో ఈ ప్రభుత్వం చేసిన ముఖ్యమైన పని 14 విశ్వవిద్యాలయాల్లో నియమకాలు చేపట్టాలి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమిషన్ ద్వారా స్క్రీనింగ్ కమిటీ ఏర్పాటు చేయాలి నియామకాలు చేపట్టాలని నిర్ణయం తీసుకున్నందుకు నేను మంత్రి గారిని ముఖ్యమంత్రి గారిని అభినందిస్తూ, అదే సమయంలో ప్రొఫెసర్స్, అసిస్టెంట్ ప్రొఫెసర్స్ అసోషియేటెడ్ ప్రొఫెసర్స్ నియామకానికి ఇబ్బంది లేదు. కాని అసిస్టెంట్ ప్రొఫెసర్స్ నియామకాలు చేపట్టాలంటే రాష్ట్ర వ్యాప్తంగా రోస్టర్ విషయంలో అనేక రకములైన ఇబ్బందుల వస్తున్నాయి. కాబట్టి ఉన్నత విద్యాశాఖ వీటిని అధ్యయనం చేసి కోర్టు కేసులను పరిష్కరించే దిశగా ప్రయత్నం చేస్తే తప్ప ఆ పోస్ట్లను భర్తీ చేసే అవకాశమే లేదు, కష్టం అవుతుంది. వీటిని సులభసాధ్యం చేసేందుకు ఈ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి. మంత్రి గారిని సమాధానం ఇవ్వాల్సిందిగా తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : ఆలపాటి రాజేంద్రప్రసాద్ గారు..

శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ (తెనాలి) ః అధ్యక్షా, రాష్ట్రంలో కాని, దేశంలో కాని యూనివర్సిటీ యెక్క కాన్సెప్ట్ కేవలం మార్కు లిస్ట్, ఎక్జామినేషన్స్ కండక్ట్ చేసే విధానానికి లేదా పోస్టులు భర్తీ చేసుకునే విధానానికి మాత్రమే పనిచేస్తున్నట్లుగా కనిపిస్తాయి కాని ఎక్కడా కూడా క్వాలిటీ ఎడ్యుకేషన్‌ను ప్రొవైడ్ చేసే విధానంలో కాని, ఏవిధంగా ఎడ్యుకేషన్ ఉండాలనే పరిశోధనా దిశగా కాని ప్రయత్నం ఎక్క డా జరిగినట్లు నాకు కనిపించడం లేదు. ఇక్కడ రేషనలైజేషన్ కమిటి ఒకటి నియామకం జరగాలి. ఆ కమిటి నియమించాలంటే కమిటీ సభ్యులు ఎవరు, వారి అర్హతలు ఏమిటి వీరికి ఎటువంటి నియామకాలు చేసే అవసరం ఉంది చేసే విధానంలో ఎన్ని పోస్టులు చేయాలి ఏ రకంగా చేయాలనే దానికి కావల్సిన నియమనిబంధనలు ప్రత్యక్షంగా వినడం ఎక్కడా జరుగలేదు. తమద్వారా మంత్రి గారిని అడిగేది ఏమంటే పోస్టులు ఖాళీగా ఉన్నాయి నియామకాలు కూడా Irrational గా ఈ పోస్టుల నియామకాలు జరుగుతున్నాయి. టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ రేషియో అనేది మనం ఏ యూనివర్సిటీ పరిధిని పరిశీలించినా ఆంధ్రా యునివర్సిటీ కాని, ఆచార్య నాగార్జునా యూనివర్సిటీ కాని, శ్రీ కృష్ణ దేవరాయ యూనివర్సిటీ కాని Teahing and Non teaching ratio is not being followed according to the Rules and Regulations and as per the norms. అది కూడా ఒకసారి తెలియజేసినట్లైతే దానిద్వారా ఎన్నిపోస్టులు నియమించుకోవచ్చు ఏ రకంగా నియమించుకోవచ్చు ఎడ్యుకేషన్‌ను ఎలా ప్రాధాన్యత ఇవ్వాలనేది తెలుస్తుందని తమాద్వారా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ ః మినిష్టర్ గారు..

శ్రీ గంటా శ్రీనివాసరావు (భీమిలి) ః అధ్యక్షా గౌరవ సభ్యులు రామానాయుడు గారు, రాజేంద్రప్రసాద్ గారు., రఘునాథరెడ్డి గారు దీనికి సంబంధించి వివిధ అంశాలు లేవనెత్తారు. ముఖ్యంగా సోదరులు రామానాయుడు గారు అడిగిన ప్రశ్నకు సంబంధించి ఏదైతే అక్కడున్న కాంట్రాక్ట్ లెక్చరర్స్, టీచర్స్, ఉన్నారో వారికి సంబంధించిన విషయం, అలాగే శ్రీ కృషదేవరాయ యూనివర్సిటిలో నియామకాలు, కుసుమ కుమారి గారి అంశం, అలాగే జస్టిస్ హనుమంత్ కమిటీ విషయం రాజేంద్ర ప్రసాద్ గారు అయితే రేషనలైజేషన్ కమిటి నియామకం ఎలా జరిగింది ఏ నామ్స్ ఫాలో అయ్యారు అని అడగటం జరిగింది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఒక నాలెడ్జ్ , ఎడ్యుకేషన్ హబ్ గా చేయాలి అని రిఫామ్స్ కూడా తీసుకురావడం అందరికీ తెలిసిన విషయమే. ప్రత్యేకించి విశ్వవిద్యాలయాల్లో క్వాలిటీ స్టాండర్డ్ ఎడ్యుకేషన్ ఇవ్వాలంటే విశ్వవిద్యాలయాల్లోని ఖాళీలను భర్తీ చేయాలని గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు రేషనలైజేషన్ చేయాలి, అందుకు ఒక కమిటీని ఏర్పాటు చేయాలని కమిటి ఏర్పాటు చేయడం జరిగింది.

9.10 AM

ప్రత్యేకించి విశ్వవిద్యాలయాల్లో స్టాండర్డ్స్ పెంచాలి. క్వాలిటీ ఎడ్యుకేషన్ ఇవ్వాలంటే... ఖాళీగా ఉన్న పోస్టులన్నిటినీ కూడా ఫిలప్ చేయాలనే ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశాల మేరకు

rationalization కు సంబంధించి, దానికి (ప్రాసెస్ చేయాలనే ఉద్దేశంతో ఒక కమిటీని ఏర్పాటు చేశారు. 2015లో Vice Chancellors గా పనిచేసి, అనుభవం ఉన్న 5 గురు వ్యక్తులతో... Raghavulu, Former Vice Chancellor, Acharya Nagarjuna University, C.R. Visweswara Rao, Former Vice Chancellor, Vikrama Simhapuri University, R, Madhavi, Former Vice Chancellor, Padmavathi Mahila University, A. Rama Rao, Former Vice Chancellor, Srikrishna Devaraya University, Professor Venkaiah, Former Vice Chancellor, Krishna University. ఈ ఐదుగురితో కలిపి Rationalization Committee ఒకటి ఏర్పాటు చేయడం జరిగింది. మొత్తం అన్ని విశ్వవిద్యాలయాల్లో ఎన్ని శాంక్షన్డ్ పోస్టులు ఉన్నాయి, ఎన్ని ఫిల్ చేశారు, ఇంకా ఎన్ని ఖాళీలు ఉన్నాయి, (ప్రస్తుతం ఖాళీగా ఉన్న పోస్టుల్లో ఎన్ని అవసరం ఉంటుంది, ఎన్ని మనం ఫిల్ చేయాలి, స్టూడెంట్స్ రేషియో ఏంటి, అలాగే మిగతా కోర్సులు కొన్ని అవుట్‌డేటెడ్ కోర్సులు ఉంటే వాటిని మూసేయాల్సి వస్తోంది. కాబట్టి ఇవన్నీ కూడా స్టడీ చేసి దానిని రేషనలైజేషన్ చేసి exact గా ఎన్ని పోస్టులను ఫిల్ చేస్తే బాగుంటుదో స్టడీ చేయమని చెప్పి ఆ కమిటీని ఏర్పాటు చేశారు. ఆ కమిటీ మొత్తం extensive గా తిరిగారు. అన్ని విశ్వవిద్యాలయాలతో, అలాగే వైస్ చాన్సలర్స్‌తో మాట్లాడి, అందరితో మాట్లాడిన తర్వాత వాళ్లు ఒక నివేదిక ఇవ్వడం జరిగింది. ఆ నివేదిక (ప్రకారం అన్ని విశ్వవిద్యాలయాల్లో మొత్తం sanctioned posts 3,259 ఉన్నాయి. అందులో ఇప్పటికి 1554 పోస్టులను ఫిల్ చేశాము. ఇంకా బ్యాలెన్స్ 1711 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అయితే ఖాళీగా ఉన్న ఈ 1711 పోస్టులు ఏవైతే ఉన్నాయో, వాటిని ఈ కమిటీ స్టడీ చేసి, వాళ్లు నివేదిక ఇచ్చారు. ఆ నివేదిక (ప్రకారం 1345 పోస్టులను ఇప్పుడు మనం ఫిల్ చేసుకోవచ్చు అని చెప్పి వాళ్లు రికమెండ్ చేశారు. దానిని కూడా రెండు దఫాలుగా, మొదట ఇమ్మీడియట్‌గా 1104 పోస్టులు, సెకెండ్ ఫేజ్‌లో 241పోస్టులు ఫిల్ చేయమని Rationalization Committee report ఇచ్చారు. అయితే ఈ Rationalization Committee ఇచ్చిన report (ప్రకారం ఎక్కడా కూడా అవకతవకలు లేకుండా, transparency గా చేయాలనే ఉద్దేశంతో, ఇందులో ఎక్కువగా ఉన్న అసిస్టెంట్ (ప్రొఫెసర్ పోస్టులను APPSC కి Screening Committee ద్వారా సెలెక్ట్ చేసి ఇవ్వమని వారికి చెప్పడం జరిగింది. At the same, ఇక్కడ Universities యొక్క అస్థిత్వం దెబ్బ తినకుండా, మళ్లీ ఫైనల్ సెలెక్షన్, విశ్వవిద్యాలయాల UGC Guidelines (ప్రకారం వాళ్లు చేసుకునేటట్టుగా దానికి మొత్తం (ప్రాసెస్ చేశాము. కాబట్టి మొదటి ఫేజ్‌లో ఉన్న 1104 పోస్టులకు సంబంధించి అసిస్టెంట్ (ప్రొఫెసర్స్ APPSC ద్వారా స్క్రీనింగ్ తీసి ఫైనల్‌గా విశ్వవిద్యాలయం ఫైనలైజ్ చేసుకుంటుంది. అసోసియేట్ (ప్రొఫెసర్స్, (ప్రొఫెసర్స్‌కు సంబంధించి, మొత్త విశ్వవిద్యాలయ UGC guidelines (ప్రకారం ఏదైతే కమిటీ ఉంటుందో, ఆ కమిటీని ఏర్పాటుచేసుకుని దాని (ప్రకారం ఫిల్ చేసుకుంటారు. కాబట్టి, దీంట్లో ఎక్కడా కూడా ఎటువంటి

అవకతవకలు లేకుండా transparent గా క్వాలిటీ ఉండే ప్రొఫెసర్స్‌ని సెలెక్ట్ చేయాలనే ఉద్దేశంతో ఈ ప్రొసెస్ మొత్తం కూడా చేయడం జరిగింది.

అలాగే SGT post లకు సంబంధించి అది కోర్టులో ఉంది. అది కోర్టులో డిసైడ్ అయిన తర్వాత తప్పకుండా దానిమీద కూడా డెసిషన్ తీసుకుంటాము. దానితోపాటు ఈ కాంట్రాక్టు లెక్చరర్స్ ఉన్నారు. దీనికి సంబంధించి సెపరేటుగా షార్ట్ డిస్కషన్‌లో చెబుతాను. దానికి సంబంధించి కొన్ని గైడ్‌లైన్స్ ఫాలో అవుతున్నాము. దీనికొరకు Group of Ministers తో ఒక కమిటీని కూడా ఏర్పాటుచేయడం జరిగింది. అది ఫైనాన్స్‌మినిష్టరుగారు, మిగతా వారితో ఒక కమిటీ ఉంది. ఆ కమిటీ డిస్కస్ చేస్తుంది. ఫైనల్‌గా we will take a decision.

(ఈ సందర్భంలో సభ్యులు శ్రీ విష్ణు కుమార్ రాజుగారు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు)

మిస్టర్ స్పీకర్: విష్ణు కుమార్ రాజుగారు.

శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు (విశాఖపట్నం ఉత్తరం): అధ్యక్షా, ఇప్పుడే గౌరవ మంత్రివర్యులు 1710 పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. దాంట్లో మొదటి ఫేజ్ కింద 1104 పోస్టులు ఫిల్ చేస్తే సరిపోతుందని అంటున్నారు. అంటే మిగిలిన 600 పోస్టులు అవసరం లేదా? ఆంధ్రా యూనివర్సిటీలో చూస్తే ఎన్నో పోస్టులు ఖాళీగా ఉండి క్లాసులు కూడా ఖాళీగా ఉన్న పరిస్థితి. పోస్టులు ఖాళీగా ఉండి, అధ్యాపకులు లేక పిల్లలు ఇబ్బంది పడుతున్న మాట వాస్తవం. ఎందుకంటే నేను కూడా ఆంధ్రా యూనివర్సిటీలో చదువుకుని వచ్చాను. అప్పుడప్పుడూ ఆంధ్రా యూనివర్సిటీకి వెళ్తూ ఉంటాను. ఇప్పుడు 1710 పోస్టులు ఖాళీగా ఉన్నా సరే, మనకు NAAC "A" grade లోని, లేకపోతే NCTE, AICTE, PCI, BCI, UGC నుంచి వివిధ కోర్సులకు గుర్తింపు వస్తుంది. ఈ గుర్తింపు దేని నుంచి వస్తుంది? కాంట్రాక్టు లెక్చరర్స్, కాంట్రాక్టు టీచర్స్‌ని కూడా మనం రెగ్యులర్ కింద చూపిస్తూ, అంటే వాళ్లు మన పని చేస్తున్నారని చూపిస్తున్న మూలాన ఇది వస్తుంది. ఇప్పుడు సడెన్‌గా ఏదో ఒక నోటిఫికేషన్ ఇచ్చి, ఈ 1104 పోస్టులను ఒక ప్రొసీజర్ ప్రకారం ఫిల్ చేస్తున్నప్పుడు, మరి 15 సంవత్సరాల నుంచి పనిచేస్తోన్న ఈ కాంట్రాక్టు టీచర్స్, అసిస్టెంట్ ప్రొఫెసర్స్ సంగతి ఏంటి? వాళ్ల

సర్వీసెస్‌ను అయితే మనం ఉపయోగించుకుంటున్నాము. వాళ్లు కాం(టాక్టు పద్ధతిలో రూ.8,000 ల నుంచి జాయిన్ అయి ఇప్పటికి సుమారు రూ.28,000 లు వాళ్లకు సాలరీ వచ్చే పరిస్థితి ఉంది. అదే రెగ్యులర్ వాళ్లకి అయితే రూ.78,000 లు వస్తుంది. పోనీలెండి, ఇప్పుడు దాని గురించి కాకపోయినా వాళ్లు ఎంతో కాలం నుంచి, ఎంతో ఆశతో, ఇది రెగ్యులరైజ్ అవుతుందనే ఉద్దేశంతో ఉన్నప్పుడు ఇప్పుడు సడెన్‌గా ఒక ఎగ్జామ్ రాస్తేనే గాని మేము దాంట్లో తీసుకోము అంటే ఎట్లా అధ్యక్షా? ఇప్పుడు నన్ను ఏదో ఒక రన్నింగ్‌రేస్ పెట్టి 20 సంవత్సరాల (క్రితం ఎట్లాగుండేవాడెనో, అదేవిధంగా నన్ను ఇప్పుడు పరిగెత్తమంటే నేనెక్కడ పరిగెడతాను. నేనేదో ఒక పర్టిక్యులర్ దాంట్లో స్పెషలైజేషన్ చేసి ఉంటాను. అంతేగాని ఇప్పుడు ఎగ్జామ్ పెట్టినప్పుడు కొత్తగా వచ్చిన వాళ్లకి బాగా పరిగెట్టేదానికో, లేకపోతే రాసేదానికో అవకాశం ఉంటుంది. అంతేగాని ఒక పర్టిక్యులర్ స్పెషలైజేషన్ మీద, అసిస్టెంట్ (ప్రొఫెసర్స్ వాళ్లు (బహ్మాండంగా చేస్తున్నప్పుడు వాళ్లని రెగ్యులరైజ్.. ఉన్నవాళ్లని మానేసి, ఎవరో లేనివాళ్లని తీసుకోవడమనేది కరెక్ట్ కాదు. దీనిని (ప్రభుత్వం చాలా తీ(వంగా ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్స్ వాళ్లందరూ కూడా చాలా ఆందోళన చెందుతున్నారు.

అధ్యక్షా, కాం(టాక్టు టీచర్స్‌ను తీసుకునేటప్పుడు యూనివర్సిటీ వి.సి.లతో జారీ చేసిన నోటిఫికేషన్ ద్వారా, ఒక (స్క్రీనింగ్ కమిటీ ద్వారానే వాళ్లని తీసుకోవడం జరిగింది. (ప్రతీది కూడా రోస్టర్ పద్ధతిలోనే తీసుకోవడం జరిగింది, rule of reservation కూడా పాటించారు. కాబట్టి అవన్నీ చేసినప్పుడు నోటిఫికేషన్స్ ఇవ్వడం, వాళ్లే స్పాట్ వాల్యూయేషన్‌కు కూడా వెళ్తున్నారు. వాళ్లు రెగ్యులర్‌గా ఫాలో అవుతున్నప్పుడు ఈ స్టేజ్‌లో వాళ్లకి మానసిక క్షోభకు గురి చేయటమనేది కరెక్ట్ కాదు. దయచేసి మీద్వారా నేను కోరేదేమంటే మం(త్రివర్యులు చాలా కూల్‌గా.. దీనిమీద స్పెసిఫిక్ సమాధానం ఇవ్వలేదు. మం(త్రివర్యులు కూడా స్పెసిఫిక్ సమాధానం ఇచ్చి, వాళ్లని తప్పనిసరిగా రెగ్యులరైజ్ చేయవలసిన బాధ్యత అయితే మా(త్రం మనకు ఉంది. ఎందుకంటే యూజ్ చేసేసుకుని పక్కకు తీసేయడం ఏంటి అధ్యక్షా? ఏదో కరివేపాకు తీసేసినట్టు తీసేయడమనేది కరెక్ట్ కాదు. దయచేసి మం(త్రివర్యులను మరొక్కసారి నేను కోరుతున్నాను.

(ఈ సందర్భంలో సభ్యులు శ్రీ వెలగపూడి రామకృష్ణ బాబుగారు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు)

మిస్టర్ స్పీకర్: రామకృష్ణ బాబుగారు..

శ్రీ వెలగపూడి రామకృష్ణ బాబు (విశాఖపట్నం తూర్పు)ః అధ్యక్షా, సుమారు ఆంధ్రా విశ్వవిద్యాలయంలో 112 మంది కాంట్రాక్టు లెక్చరర్లు పనిచేయటం జరుగుతోంది. ఇందాక గౌరవ శాసనసభ్యులు చెప్పినట్లు అందరూ ఆ ప్రభుత్వ రూల్స్ ప్రకారమే నియామకం చేసుకోవటం జరిగింది. వాళ్లని UGC నిబంధనల ప్రకారం రోస్టర్ పాటిస్తూ, కాంట్రాక్టు, adhoc, Teaching Assistant వంటి మూడు పేర్లతో వాళ్లందర్నీ తీసుకోవడం జరిగింది. ముఖ్యంగా వారిలో చాలామంది ఇప్పుడు Ph.D Degree పూర్తి చేసి, విశ్వవిద్యాలయంలో లెక్చరర్‌గా గాని, ప్రొఫెసర్‌గా గాని రావాలంటే వారికి సుమారు 35 సంవత్సరాలు పడుతుంది. ఇప్పుడు 35 సంవత్సరాల తర్వాత వాళ్లని మనం రెగ్యులరైజ్ చేయకపోతే వాళ్లకి చాలా అన్యాయం చేసిన వాళ్లము అవుతాము. అదేరకంగా మన ఎన్నికల మేనిఫెస్టోలో కూడా వాళ్లని రెగ్యులరైజ్ చేస్తామని పెట్టడం జరిగింది. అంతేగాకుండా కాంగ్రెస్ హయాంలో నలుగురు మాజీ వైస్ చాన్సలర్స్... అప్పుడు నేను కూడా శాసనసభ్యుడిగా ఉన్నాను. మాజీ వైస్ చాన్సలర్స్‌తో ఒక కమిటీని వేశారు. ఆ కమిటీలో కూడా ఈ కాంట్రాక్టు అధ్యాపకులందర్నీ క్రమబద్ధీకరించాలని చెప్పటం జరిగింది. కాబట్టి దయచేసి మంత్రిగారు ప్రభుతం దృష్టికి తీసుకెళ్లి ఆ Group of Ministers లో పెట్టి వాళ్లందర్నీ రెగ్యులరైజ్ చేయాల్సిందిగా మీద్వారా కోరుతున్నాను.

(ఈ సందర్భంలో సభ్యులు శ్రీ కూన రవికుమార్‌గారు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు)

మిస్టర్ స్పీకర్ః రవికుమార్‌గారు..

శ్రీ కూన రవికుమార్ (ఆముదాలవలస)ః అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు చెప్పిన మాదిరిగానే, ఇప్పుడు వారు చెప్పినట్లుగా గత 15 నుంచి 20 సంవత్సరాలుగా కాంట్రాక్టుగా గాని, adhoc గా గాని, as per norms, as per roster ప్రకారం వాళ్లని అపాయింట్ చేసిన తర్వాత వాళ్లతో సర్వీసెస్ అన్నీ తీసుకుని ఈరోజు NACC గాని, లేకపోతే ఇంకొకటి గానీ ఇవన్నీ గుర్తింపు వచ్చాయంటే, వాళ్ల సర్వీసెస్ ద్వారానే వచ్చాయి. కాబట్టి వాళ్లని మీరు రెగ్యులరైజ్ చేసి మిగిలిన పోస్టులకు మీరు నోటిఫికేషన్ ఇస్తారా? ఇంకొకటి కూడా గౌరవ మంత్రిగారిని నేను అడిగేది ఏమంటే, 1675 పోస్టులు ఏవైతే ఖాళీగా ఉన్నాయో, ఆ ఖాళీలు ఎలాగూ ఉన్నాయి కాబట్టి, ఎవరైతే కాంట్రాక్టు పద్ధతిలో అపాయింట్ అయ్యారో వాళ్లని రెగ్యులరైజ్ చేసి, మిగిలిన పోస్టులకే మీరు నోటిఫికేషన్ ఇచ్చి ఫిలప్ చేసే ఆలోచన ఏమైనా ప్రభుత్వానికి ఉందా అని మీద్వారా అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః మినిస్టరుగారు..

శ్రీ గంటా శ్రీనివాస రావుః అధ్యక్షా, ముందుగా సభ్యులు విష్ణుకుమార్‌రాజుగారు మాట్లాడుతూ మొత్తం 1711 పోస్టుల ఖాళీలు ఉంటే, దాంట్లో మీరు 1345 పోస్టులే ఫిల్ చేస్తే ఎలా సరిపోతుందని అని అడిగారు. అయితే నేను చెప్పినదాంట్లో ఎమ్మెల్యేగారు ఫాలో కాలేదు. యాక్చువల్‌గా ఏదైతే Rationalization Committee constitute చేశామో, దాని మెయిన్ పర్పస్ ఏంటంటే, ఈ ఖాళీగా ఉన్న పోస్టులన్నీ కూడా ఎప్పుడో లాంగ్‌బ్యాక్ నోటిఫికేషన్ ఇచ్చిన పోస్టులు అవి. అవన్నీ కూడా ఇప్పుడు అవసరం ఉందా, డిమాండ్ తగ్గిన కొన్ని పోస్టులను రద్దు చేశాము. అవి ఇప్పుడు actual గా రన్ కావడం లేదు.

9.20 AM

అలాగే కొన్ని విశ్వవిద్యాలయాల్లో విద్యార్థుల సంఖ్య బాగా తగ్గిపోయి ఆ డిపార్ట్‌మెంట్లే పనిచేయడం లేదు. వాటిని దృష్టిలో పెట్టుకొని ఈ ఐదుగురు Ex-Vice Chancellors, all departments, unions, students తో చర్చించి final గా derive అయిన ఫిగర్ 1385, ఇప్పుడున్న డిమాండ్ ప్రకారం బ్యాలెన్స్ చేయాలంటే ఇన్ని పోస్టులు భర్తీ చేయాలని Rationalisation Committee recommend చేసింది. 1711 పోస్టులకు బదులు 1385 పోస్టులు భర్తీ చేస్తే సరిపోతుందని చెప్పడం జరిగింది. అందులో రెండు ఫేజలు ఉంటాయి, మొదటి ఫేజ్‌లో 1104 పోస్టులు, రెండవ ఫేజ్‌లో 281 పోస్టులు, ఏదైతే Rationalisation Committee recommend చేసిందో ఆ పోస్టులు ఫిల్ చేస్తున్నాం. గౌరవసభ్యులు రామకృష్ణ బాబు, రవి కుమార్ చెప్పినవి ముఖ్యమైనవి. కాంట్రాక్ట్ ఉద్యోగులకు సంబంధించిన ఇష్యూ అల్‌రెడీ ప్రభుత్వం దృష్టిలో ఉంది. ఆ విషయం పట్ల పాజిటివ్‌గా ఉన్నాం. ఎందుకంటే వాళ్లు ఎన్నో ఏళ్ల క్రిందట రిక్రూట్ కాబడ్డారు. ఇప్పటి దాకా యూనివర్శిటీలో చేశారు. ఏ యూనివర్శిటీలలో వెళ్లినా.. వారిలో ఒక JAC ఏర్పడింది. వీరిని రెగ్యులరైజేషన్ చేయాలంటే సెలక్షన్‌కు సంబంధించి ఒక చిన్న ప్రాసెస్ ఉంది. ఆ ప్రాసెస్‌ను చూడాల్సిన అవసరం ఉంది. According to the UGC guidelines recruitment of teaching staff in Universities would be done at all India level. All India level లో ఒక అడ్వర్‌టైజ్‌మెంట్ చేయాలి. According to the UGC and State Government Orders, there should be a Governor Nominee in Selection Committee. Selection Committee లో గవర్నర్ నామిని కూడా ఉండాల్సిన అవసరం ఉంది. According to the AP University Act UGC there is no provision of regularising Contract Lecturers in Universities. University Act లో ఈ ప్రొవిజన్ ఉంది. According to the UGC reference should be in lines of Roster Points. ఇందాక Roster Points ఉండాలని గౌరవసభ్యులు రామానాయుడు గారు చెప్పారు. Recruitment of Teachers should

be against the Government sanctioned posts in regular Departments only but not Self Finance Courses. ఇక్కడ ఏమైందంటే ఆంధ్ర విశ్వవిద్యాలయం ఒకలాగ రిక్రూట్ చేసుకున్నారు. మిగతా విశ్వవిద్యాలయాలు ఒకలాగ రిక్రూట్ చేసుకున్నారు. ఒక్కొక్క యూనివర్శిటి ఒక్కొక్క లాగ రిక్రూట్ చేసుకున్నారు. Uniform procedure ఎవరూ ఫాలో కాలేదు. కొన్ని విశ్వవిద్యాలయాలు జెన్యూన్‌గా నోటిఫికేషన్ ఇచ్చారు. ప్రొసిజర్ ప్రకారం చేశారు. కొన్ని విశ్వవిద్యాలయాలు అలా చేయకుండా వైస్ ఛాన్సలర్స్ రిటైర్‌మెంట్ అయ్యే సమయంలో వారికి తోచినట్లు పోస్టులు ఫిల్ చేయడం జరిగింది.

శాసనసభ్యులు చెప్పినట్లుగా ఇప్పుడున్న వారితో compete చేయాల్సిన అవసరం రాదు కాబట్టి, వారిని ఎలా compensate చేయాలి, వారికి ఏదైనా waitage లాంటిది ఇవ్వడమా, age relaxation చేయడమా అనే దానిపై ప్రభుత్వం సీరియస్ ఆలోచిస్తోంది. దీనిని ముఖ్యమంత్రి గారి దృష్టిలో కూడా పెట్టడం జరిగింది. పాజిటివ్‌గా ఎలా చేయాలో చూద్దామన్నారు. అవసరం వస్తే కొంతమందితో ఒక కమిటి వేసి, వారి సూచనలు తీసుకొని ఎలా పరిష్కంచాలో ఆలోచిస్తాం.

MR.SPEAKER : Question No: 3481 Minister for Endowments.

దేవాలయాలకు సర్వశ్రేయోనిధి

ప్రశ్న నెం. 3481(92)

శ్రీ వి. ప్రభాకర్ చౌదరి, ఎమ్మెల్యే.

గౌరవనీయులైన దేవాదాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలో గత మూడు సంవత్సరాలుగా దేవాలయాల నవీకరణ కోసం సర్వశ్రేయో నిధి నుండి వినియోగించిన నిధుల పరిమాణమెంత;

ఆ) సర్వశ్రేయో నిధితో నవీకరించిన దేవాలయాల వివరాలేమిటి;

ఇ) శిధిలావస్థలో ఉన్న దేవాలయాల నవీకరణ కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

గౌరవనీయులైన దేవాదాయ శాఖ మంత్రి (శ్రీ పైడికొండల మాణిక్యాలరావు) :

అ) రాష్ట్రంలో గత మూడు సంవత్సరాలుగా (2017, నవంబరు 15వ తేదీ వరకు) సర్వశ్రేయో నిధి నుండి రూ. 137.28 కోట్ల మొత్తాన్ని వినియోగించడమయింది.

ఆ) గత 3 సంవత్సరాలలో సర్వశ్రేయో నిధితో 1320 దేవాలయాలను నవీకరించడమయింది.

ఇ) శిథిలావస్థలో ఉన్న దేవాలయాల నవీకరణ మరియు పునరుద్ధరణ కోసం సంస్థలలోని మదింపు చేయదగిన ఆదాయంలో 9 శాతం రేటు చొప్పున 6 (సి) మినహా అన్ని కేటగిరీలలోని సంస్థలు ఇచ్చిన విరాళాలతో సర్వశ్రేయో నిధిని ఏర్పాటు చేయడమయింది. 9 శాతం విరాళాలలో 7 శాతాన్ని దేవాలయాల నవీకరణ మరియు పునర్నిర్మాణం మరియు ధూప దీప నైవేద్యం పథకం వంటి వాటిని చేపట్టడానికి వినియోగించడమవుతుంది. మిగిలిన 2 శాతాన్ని హిందు ధార్మిక కార్యకలాపాల కోసం వినియోగించడమవుతుంది.

మిస్టర్ స్పీకర్ ః ప్రభాకర్ చౌదరి గారూ..

శ్రీ వి. ప్రభాకర్ చౌదరి (అనంతపూర్ అర్బన్) ః సార్, మంత్రి గారి సమాధానంలో రాష్ట్రంలో గత మూడేళ్లుగా రూ.137.28 కోట్లు ఖర్చు పెట్టినట్లు చెప్పారు. నవంబర్ 2017 వరకు 1320 దేవాలయాలకు matching grand క్రింద Common Good Fund ఇచ్చినట్లు చెప్పారు. అసలు ఏ ప్రాతిపదికన, అంటే సీనియారిటిని ప్రామాణికంగా తీసుకుంటున్నారా, లేదంటే అధికంగా ఆదాయం వచ్చే దేవాలయాలను పరిగణలోకి తీసుకుంటున్నారా, లేకపోతే ఇతరత్రా కారణాలవల్ల తీసుకుంటున్నారో కూడా మంత్రి గారు విన్నవిస్తే బాగుంటుంది.

నా నియోజకవర్గంలో ఎ.నాగిరెడ్డిపల్లి అనే గ్రామంలో అంజనేయస్వామి గుడి ఒకటి ఉంది. 9 సంవత్సరాల క్రిందట రూ.3.60 లక్షలు public matching grand క్రింద బ్యాంకులో డబ్బు చెల్లించారు. దానికి 16 ఎకరాల inam land కూడా ఉంది. 9 సంవత్సరాల నుంచి అనేక పర్యాయాలు ప్రభుత్వ దృష్టికి తీసుకొరావడం జరిగింది. గత ప్రభుత్వంలోనూ పట్టించుకోలేదు. మన ప్రభుత్వం వచ్చి మూడు సంవత్సరాలు అయినా, దేవాదాయ ధర్మాదాయ శాఖ దృష్టికి వచ్చినా కూడా ఆ గుడి శిథిలావస్థలో ఉంది, రేపోమారో పడిపోయే పరిస్థితుల్లో ఉంది కనుక దానిపై దృష్టి సారించాలని, 26-04-2016 మంత్రి గారి ఎండార్స్‌మెంట్‌తో లెటర్ ఇవ్వడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ దేవాలయాల్లో ఏ ప్రాతిపదికన తీసుకుంటున్నారు, సీనియారిటీ ప్రకారం అయితే వీరికి ఎలిజిబిలిటి లేదా, అది ఒక చిన్న దేవాలయంగా, అధిక ఆదాయం లేదని భావనతో తీసుకున్నారా, లేదంటే matching fund అనేది అధికంగా చెల్లిస్తే తీసుకుంటారా.. మంత్రి గారు దీనిపై వివరణ స్పష్టంగా ఇవ్వాలని మీ ద్వారా అభ్యర్థిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ ః మినిస్టర్ గారూ..

శ్రీ పైడికొండల మాణిక్యాల రావు(తాడేపల్లిగూడెం) : అధ్యక్షా, [ప్రభాకర్ చౌదరి గారు అడిగిన దానికి, local contribution compulsory ఉండాలనేది Endowment Act. దీనిలో 30 శాతం developed areas or undeveloped areas నుంచి 20 శాతం కాం[టిబ్యూషన్ ఉండాలి. ఈ కాం[టిబ్యూషన్ పూర్తిగా చెల్లించినా కూడా మన దగ్గర ఉన్నా.. Total CGF పై కొంత అవగాహన గౌరవసభ్యులకు అవసరం. 2014-15 లో total CGF only Rs.25.71 crores మా[తమే Endowment Department కు వచ్చింది. రూ.42.67 కోట్లకు సంబంధించిన పనులకు [గాంట్లు ఇచ్చాం. పనులు నెమ్మదిగా నడుస్తుంటే, చెల్లింపులు దశల వారీగా ఇవ్వచ్చు అన్న ఉద్దేశంతో excess ఇవ్వడం జరిగింది. 2015-16 కు కొన్ని ఆక్షన్స్‌లో సభ్యులు సహకరించక అన్నిచోట్లా Active Trust Boards రావడం, ఆక్షన్స్ జరగడంలో టెంపుల్స్‌కు ఆదాయం పెరిగింది. సీజీఎఫ్ కూడా పెరిగి రూ.44.94 కోట్లు 2015-16కు వచ్చింది. ఆ సంవత్సరంలో కూడా రూ.45.79 కోట్లకు శాంక్షన్లు ఇవ్వడం జరిగింది. 2016-17 లో కొంత పెరిగి రూ.48.31 కోట్లు అయ్యింది. అయితే మన దగ్గర ఉన్న డిమాండ్‌కు, మనకు వచ్చే కాం[టిబ్యూషన్‌కు, CGF collection కు మధ్యన చాలా వ్యత్యాసం ఉండడం, ఎక్కువగా ఇవ్వడం కూడా జరుగుతోంది. CFG norms [ప్రకారం అయితే ఏదైతే లోకల్ కాం[టిబ్యూషన్, రాయలసీమలో 20 శాతం చెల్లిస్తే సరిపోతుంది. ఆ రకంగా అయినా ఆ గుడికి వచ్చేటప్పటికి 2008 లో రూ.3 లక్షలు, అంటే ఇంకా ముందు నుంచి కూడా పెండింగ్ ఉండడం జరిగింది. Local Contribution లేకుండా నామినల్‌గా ఎంతోకొంత పెట్టి దరఖాస్తు చేసినవి పెండింగ్‌లో ఉండి, 20 శాతం గానీ, Coastal Andhra లో మిగిలిన చోట్ల 30 శాతం కట్టేది ఉందో, కాం[టిబ్యూషన్స్‌తో వచ్చిన వాటిని తప్పకుండా మొదటి [ప్రాధాన్యత [క్రింద చేసే విధానం ఉంది. దీనిని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

సభ్యులు చౌదరి గారు అడిగాక, రూ.35 లక్షలతో ఎస్టిమేట్స్‌ను కూడా ఇన్‌ఫాం చేయడం జరిగింది. కాం[టిబ్యూషన్‌కు సంబంధించి, 2012లో రూ.60,000 లు, రూ.3.60 లక్షలు కాం[టిబ్యూషన్ ఉండడం జరిగింది. 20 శాతం అయితే Rs.7 lakhs Local contribution కావాలా, ఇది పెండింగ్ ఉంది, దీనిని తెలియజేయడం జరిగింది. కేవలం దీని రూపేనా పెండింగ్.. కాం[టిబ్యూషన్ 100 శాతం ఇచ్చినవి, మన దగ్గర ఉన్న వాటిలో కొంత constructions లో pay చేయవచ్చుననే.., వచ్చే ఇన్‌కం కంటే కూడా, కలెక్షన్ కంటే కూడా డిమాండును దృష్టిలో పెట్టుకొని ఎక్కువగానే శాంక్షన్స్ ఇస్తూ ఉన్నాం. దీనిని సభ్యులు దృష్టిలో పెట్టుకోవాలని మనవి చేస్తూ తప్పనిసరిగా ఈ విషయంలో సభ్యులు చౌదరి గారితో కూడా నేను మాట్లాడి, ఇలాంటి ఇబ్బందులు కొన్నిచోట్ల ఉన్నాయని నా దృష్టికి వచ్చాయి, తప్పనిసరిగా పరిశీలిస్తాం.

MR.SPEAKER : Question No: 3417 (93) is postponed.
Question No: 3354 Minister for Marketing.

మార్కెట్ యార్డులలో కొనుగోలు కేంద్రాలు

ప్రశ్న నెం. 3354(94)

శ్రీ జనార్ధన్ రెడ్డి, బి.సి., ఎమ్మెల్యే.

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలో ప్రత్యేకంగా రాయలసీమ ప్రాంతంలోని రైతులు వారి పంటల దిగుబడికి ఎటువంటి హామీదారు లేనప్పుడు తమ పంటలను విక్రయించుకునేందుకు మధ్యవర్తులపై ఆధారపడడం వల్ల ప్రతీ సంవత్సరం వారు తీవ్ర నష్టానికి గురవుతున్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, రైతులు ప్రభుత్వం ప్రకటించిన మద్ధతు ధరను పొందేలా చూడటానికి ప్రతీ మార్కెటు యార్డులో ప్రభుత్వం స్వయంగా గానీ లేదా మధ్యవర్తుల ద్వారా గానీ కొనుగోలు కేంద్రాలను తప్పకుండా ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా;

ఇ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ చదిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డి) గారి సమాధానం :

అ) లేదండీ.

ఆ) అవునండీ.

ఇ) వివరాలను సభాసమక్షంలో ఉంచడమయింది.

శాసనసభ ప్రశ్న నెం. 3354 లోని (సి) ఖండానికి సమాధానం

- ఎం.ఎస్.పి క్రింద సిసిఐ ద్వారా పత్తిని సేకరించేందుకు రాయలసీమ ప్రాంతంలో 10 కొనుగోలు కేంద్రాలు అంటే ; కర్నూలు జిల్లాలో 8, అనంతపురము జిల్లాలో 2 కేంద్రాలను ప్రారంభించడమయింది.
- కందిపప్పు, మినుములు, మొక్కజొన్న, పసుపు వంటి మిగిలిన పంటల కోసం ఎ.పి. మార్క్ ఫెడ్ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించింది.
- వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ధరల మద్ధతు పథకం క్రింద (6) మార్కెట్ యార్డులలో మిర్చి కొనుగోళ్లు చేయడమయింది.

ఏ.పి మార్క్ ఫెడ్ ప్రారంభించిన కొనుగోలు కేంద్రాల జాబితా				
వరుస సంఖ్య	సరుకు	జిల్లా	ప్రారంభించిన కేంద్రాల సంఖ్య	కేంద్రాల పేరు
1.	పప్పుధాన్యాలు			
ఎ)	కందులు	అనంతపురం	12	1) వద్దేపల్లి, 2) బత్తాలపల్లి, 3) కుడేర్, 4) రాప్తాడు, 5) తాడిపత్రి, 6) గార్లదిన్నె, 7) గుత్తి, 8) కల్యాణ్ దుర్గ్, 9) వజ్రాకరూర్, 10) గుంతకల్, 11) ఉరవకొండ, 12) రామగిరి,
		కడప	7	1)ఎం.ఎం.ఎస్. రామాపురం 2) ఎం.ఎం.ఎస్. చక్రాయపేట 3) ఎం.ఎం.ఎస్ ఎల్.ఆర్. పల్లి, 4) ఎం.ఎం.ఎస్ గాలివీడు, 5) డి.సి.ఎం.ఎస్ రాయచోటి, 6) డి.సి.ఎం.ఎస్ పొద్దుటూరు, 7) డి.సి.ఎం.ఎస్ కడప,
		కృష్ణా	13	1) కె.డి.సి.ఎం.ఎస్ జగ్గయపేట 2) కె.డి.సి.ఎం.ఎస్ నందిగామ, 3) కె.డి.సి.ఎం.ఎస్ కంచికచర్ల, 4) కె.డి.సి.ఎం.ఎస్ చౌటపల్లి, 5) పి.ఎ.సి.ఎస్ ఆల్లూరు, 6) పి.ఎ.సి.ఎస్ పెద్దాపురం, 7) పి.ఎ.సి.ఎస్ జయంతి, 8) పి.ఎ.సిఎస్ వీరులపాడు 9) కె.డి.సి.ఎమ్.ఎస్ మైలవరం 10) పి.ఎ.సిఎస్ తిరువూరు, 11) పి.ఎ.సిఎస్ సత్యాలమ్ పాడు, 12) పి.ఎ.సిఎస్ గంపలగూడెం, 13) పి.ఎ.సిఎస్ ఏ.కొండూరు.

		ప్రకాశం	25	1) రాజంపల్లి, 2) మార్టూరు, 3) సజ్జాపురం 4) కుందూరు, 5) కొమ్మినేనివారిపాలెం, 6) మన్నేపల్లి, 7) పొదిలి, 8) ఏ.ఆర్.ఎస్.కె – దర్శి, 9) మారెళ్లా, 10) ఏ.ఎం.సి-దర్శి, 11) వెల్లల చెరువు, 12) కుర్చేడు, 13) ధర్మవరం, 14) ఆరావలిపాడు, 15) బొడ్డికూరపాడు, 16) గొట్టగట్లు, 17) శంకరాపురం, 18) ఏ.ఆర్.ఎస్.కె-రాజెంపల్లి, 19) బెస్తవారిపేట, 20) పుల్లలచెరువు, 21) ముడ్లమూరు, 22) మర్రిపూడి, 23) వల్లికురవ, 24) వెలిగొండ, 25) గంగవరం.
		గుంటూరు	10	1) వినుకొండ, 2) నూజెండ్ల, 3) మాచెర్ల, 4) పిడుగురాళ్ళ, 5) ఈపూరు పి.ఏ.సి.ఎస్., 6) సావల్యపురం పి.ఏ.సి.ఎస్., 7) వెల్లతూరు, 8) మాచవరం, 9) చిలకలూరి పేట, 10) చేబ్రోలు,
		పశ్చిమ గోదావరి	11	1) కట్టుకూరు, 2) కొయిడ, 3) తాట్ గురుగాము, 4) వేలేరుపాడు, 5) భూదేవిపేట, 6) బండ్లబోరు, 7) మేడేపల్లి 8) చిగురుమామిడి, 9) కన్నయ్య గుట్ట, 10) కచారం, 11) వంకవారిగూడెం.
		కర్నూలు	16	1) కె.డి.సి.ఎం.ఎస్ పీపుల్లి, 2) ఏ.ఆర్.ఎస్.కె. గొందెండ్ల, 3) ఏ.ఆర్.ఎస్.కె చాగలమర్రి, 4) కె.డి.సి.ఎమ్.ఎస్ కర్నూలు, 5) ఏ.ఆర్.ఎస్.కె బేతంచర్ల, 6) కె.డి.సి.ఎమ్.ఎస్ బనగానపల్లి, 7) సిరివెల్ల ఐకెపి, 8) దుద్యాల ఐకెపి, 9) పాడిడ్యాలా ఐకెపి, 10) కె.డి.సి.ఎం.ఎస్ నందికొట్కూరు, 11) కె.డి.సి.ఎం.ఎస్ నంద్యాల, 12) కె.డి.సి.ఎం.ఎస్ ధోన్, 13) కె.డి.సి.ఎం.ఎస్ పత్తికొండ, 14) కె.డి.సి.ఎమ్.ఎస్ అత్మకూరు, 15) కె.డి.సి.ఎం.ఎస్ ఆళ్లగడ్డ, 16) డి.సి.ఎం.ఎస్ ఎమ్మిగనూరు
	మొత్తం		94	

బి)	మినుములు	కృష్ణా	5	1) కంచికచర్ల, 2) మైలవరం, 3) ఏ.కొండూరు, 4) బాపులపాడు, 5) పామర్రు
		గుంటూరు	6	1) నరసరావుపేట, 2) సత్తెనపల్లి, రొంపిచర్ల, 4) వినుకొండ, 5) పొన్నూరు, 6) తెనాలి
		ప్రకాశం	2	1) దర్శి, 2) జె. పాంగులూరు
		కర్నూలు	1	నంద్యాల
		పశ్చిమ గోదావరి	5	1) తాడెపల్లి గూడెం, 2) భీమడోలు, 3) గోపాలపురం, 4) ఎం.పోలవరం, 5) చింతలపాడు
	మొత్తం		19	

సి)	పెసలు	కృష్ణా	5	1) కంచికచర్ల, 2) మైలవరం, 3) ఏ. కొండూరు, 4) బాపులపాడు, 5) పామర్రు
		ప్రకాశం	2	1) దర్శి, 2) పుల్లచెరువు
	మొత్తం		7	

2.	మొక్కజొన్న	కర్నూలు	13	1) కర్నూలు, 2) నంద్యాల, 3) మహానంది, 4) నందికొట్కూరు, 5) ఆత్మకూరు, 6) పాములపాడు, 7) పగిద్యాల, 8) వెలుగోడు, 9) జె. బంగ్లా, 10) మిద్తూరు, 11) కొత్తపల్లి
		అనంతపురము	10	1) హిందూపూర్, 2) రోద్దం, 3) కనేకల్, 4) తాడిపత్రి, 5) పెనుగొండ, 6) గోరంట్ల, 7) లేపాక్షి, 8) చిలమతూరు, 9) యెల్లనూరు, 10) పుతులూరు
		విజయనగరం	3	1) గజపతినగరం, 2) చీపురుపల్లి, 3) పచ్చిపెంట
	మొత్తం		26	

3.	పసుపు			
		కడప	1	కడప
		గుంటూరు	2	1) దుగ్గిరాల, 2) వేమూరు
		నెల్లూరు	1	ఉదయగిరి
		కృష్ణా	1	కంకిపాడు
		కర్నూలు	1	నంద్యాల
	మొత్తం		6	

వ్యవసాయ మార్కెటింగు శాఖ ద్వారా మిర్చి కోసం ధరల మద్ధతు పథకాన్ని అమలు చేసిన మార్కెటు యార్డుల జాబితా				
4.	మిర్చి			
		గుంటూరు	2	1) గుంటూరు, 2) దాచేపల్లి
		ప్రకాశం	1	1) పర్చూరు
		కృష్ణా	2	1) నందిగామ, 2) జగ్గయ్యపేట
		కర్నూలు	1	1) కర్నూలు
	మొత్తం		6	

9.30 PM

మిస్టర్ స్పీకర్: బి.సి. జనార్థన్ రెడ్డి గారూ.

శ్రీ బి.సి. జనార్థన్ రెడ్డి (బనగానపల్లె): అధ్యక్షా, రైతు సంక్షేమం కొరకు గౌరవ ముఖ్యమం[తిగారు వ్యవసాయ రంగంలో ఎన్నో విప్లవాత్మకవమైన మార్పులు తెచ్చారు. అదే నవ్యాం[ధ[ప్రదేశ్‌లో అన్నపూర్ణ ఆం[ధ[ప్రదేశ్‌గా మార్చాలని చెప్పి, అటు ఇరిగేషన్ [ప్రాజెక్టుని, ఏవైతే పూర్వం రాయలసీమలో ఈ కుంటలు, చెరువులు వాటన్నింటిని నీరు–చెట్టు ద్వారా అన్ని బాగుచేయిస్తూ, [ప్రతీ నీటి బొట్టుని ఒడిసిపట్టాలని చెప్పి ఈ రాయలసీమలో భూగర్భ జలాలను పెంచడం జరిగింది. అదేవిధంగా [ప్రస్తుత [ప్రభుత్వం మద్దతు ధర [ప్రకటించినప్పటికీ కొనుగోలు సమయంలో దళారులు చేతుల్లో చాలా మంది రైతులు నష్టపోతున్నారు. మేము అడిగేది ఏమంటే రైతులకు సరైన ధర మద్దతు

ధర పలికేటప్పుడు ఏదైనా మార్కెట్ యార్డులో కొనుగోలు చేస్తే అక్కడ నియంత్రణ ఉంటుందని చెప్పి మంత్రిగారికి తెలియజేస్తున్నాను. ఎందుకంటే రైతులు కష్టపడి పండించుకున్నారో, ఆ మార్కెట్ యార్డులో ఎక్కడైన వసతులు కల్పించి, అక్కడే ఆ రైతుల ద్వారా కొనుగోలు తీసుకుంటే రైతులు నష్టపోకుండా ఉండడానికి అవకాశం ఉంటుందని తెలియజేస్తున్నాను. ఒక విచిత్రమైన పరిస్థితి. రైతు తాను పండించుకున్న పంట కొనేటప్పుడు, అమ్మేటప్పుడు తక్కువ ధరకి అమ్మవలసివస్తోంది. తనకు అవసరం వచ్చినప్పుడు కోనాలంటే ఎక్కువ ధర పెట్టి కోనాల్సి వస్తోంది. కాబట్టి నేను మంత్రిగారిని ఒక్కటే అడుగుతున్నాను. మీరు పంట ఏదైతే ఉందో ఆ మార్కెట్ యార్డులో కొనుగోలు చేసి అక్కడే ప్రభుత్వం ధర నిర్ణయించేలా ఏమైనా చేస్తారా? అదేవిధంగా ప్రపంచ మార్కెట్‌లో తాము ఉత్పత్తి చేసే వస్తువులకు ధరని నిర్ణయించే మొత్తం ఎవరైతే ఉంటారో వారికి ఉంటుంది. అదేవిధంగా ప్రపంచానికి అన్నం పెట్టే అన్నదాత కు తాను పండించిన దానికి మాత్రం ధరని నిర్ణయించే పరిస్థితిలో ఈరోజు రైతు లేడు. సమాజానికి ఎంతో అవసరమైన ఆర్థిక పరిస్థితి బాగుపడడానికి మార్కెట్ యార్డులో కొనుగోలు సెంటర్లు ఏర్పాటు చేసే ఆలోచన ఏదైనా ప్రభుత్వం దగ్గర ఉందా?

అలాగే ప్రస్తుతం సమాజంలో దళారులు సిండికేట్‌గా ఏర్పడుతున్నారు. దళారులు సిండికేట్‌గా ఏర్పడి ధరని వారే నిర్ణయిస్తారు. ఆ ధరని నిర్ణయించిన తరువాత రైతుల దగ్గరికి వెళ్లి 4, 5 గుంపుగా ఏర్పడటం, ఆ రేటు తీసుకోవడం, అదంతా చేయడం వల్ల రైతులు నష్టపోతున్నారు. అదేవిధంగా ప్రైవేటు గోడౌన్స్ గురించి మంత్రిగారు ఆలోచన చేయాలని మనవి చేస్తున్నాను. ఎందుకంటే, ఈ ప్రైవేటు గోడౌన్స్ అనేవి రైతులకు మనం ఎక్కువ అవసరం ఉన్న చోట గోడౌన్స్ కట్టించి, ప్రైవేటు గోడౌన్స్‌కి కూడా ఒక ధర నిర్ణయించాలని కోరుతున్నాను. మార్కెట్ ఉన్నప్పుడు ఇన్ని క్వింటాళ్లకి ఇంత ధర అని ఈవిధంగా ప్రమోట్ చేయడం వల్ల ఈ మార్కెట్ గానీ, ప్రభుత్వం అధికారంగా ఉండి వాళ్లకు ఏదో ఒక రేటుని ప్రకటిస్తే, ఆ రైతులు కూడా బాగుపడతారని మనవి చేస్తున్నాను. స్థానిక పరిస్థితులను గుర్తు పెట్టుకొని, ఏదైతే మండల హెడ్‌క్వార్టర్ ఉంటుందో ఆ మండల హెడ్‌క్వార్టర్లో గానీ, నియోజక హెడ్‌క్వార్టర్లలో గానీ ఉన్నటువంటి గోడౌన్స్‌లో ప్రభుత్వం ఒక ధరని నిర్ణయిస్తే బాగుంటుందని తెలియజేస్తున్నాను. మన మంత్రిగారు కూడా వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చారు. రాయలసీమలో అక్కడ రైతుల పరిస్థితి ఏవిధంగా ఉంది, అక్కడ ఏవిధంగా ఇబ్బందులు పడుతున్నారు. రైతు కుటుంబం నుంచి వచ్చిన మంత్రిగారు వారు కూడా ఆలోచన చేసి, ఈ రైతులకు ధర విషయంలో వాళ్లు చొరవ తీసుకోవాలని చెప్పి మీ ద్వారా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: రవికుమార్ గారూ.

శ్రీ గొట్టిపాటి రవికుమార్ (బుజ్జి) (అద్దంకి): అధ్యక్షా, మంత్రిగారు మొదటి ప్రశ్నకి సమాధానం చెబుతూ దళారుల వ్యవస్థ లేదని చెప్పడం జరిగింది. మంత్రిగారికి వాస్తవ విషయాలు తెలుసు. వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చారు. చాలా మంది సభ్యులు రైతు కుటుంబాల నుంచి వచ్చాం. ఇవాళ దళారి వ్యవస్థ రైతులను చీడపురుగులు పట్టినట్టు పడుతున్నారు. ఎందుకంటే చాలా చోట్ల చూస్తున్నాం. ఇవాళ సుబాబులు 4,400రూపాయలు మనం ధర నిర్ణయిస్తే ఇవాళ, దళారులు వ్యవసాయ భూమిలోకి వచ్చి రైతుల దగ్గరికి నేరుగా వెళ్లి 2300రూపాయలకు కొనే పరిస్థితి ఉంది. అదేవిధంగా గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో ముఖ్యంగా శనగ పండిస్తున్నారు. దళారులు రైతుల దగ్గరికి వెళ్లి రెండు మూడు వందలు రూపాయలు ఎక్కువ చెప్పి రైతులు మాకు రేట్లు వస్తున్నాయని చెప్పి ఆశపడి రైతులందరూ వెళ్లి దళారులకు ఇస్తున్నారు. వాళ్లు కోట్లు రెండు కోట్ల రూపాయలు తీసుకొని ఎగవేస్తున్న సంగతి మీ అందరికీ తెలిసిందే.

రైతు ఏదైతే పండించుకున్నాడో దానిని మార్కెట్ యార్డు ద్వారా కొనుగోలు చేయించాల్సిందిగా కోరుతున్నాను. దళారులు ఎవరైతే ఉన్నారో authorised persons ద్వారా రైతుల దగ్గరికి వెళ్లి కొనుగోలు చేసే పద్ధతిని తీసుకురావాలి లేకపోతే ఎవరు పడితే వాళ్లు రావడం గ్రామాల్లో తిరగడం, ఒకటి రెండు వందలు ఎక్కువ ఆశ చూపి రైతులు దగ్గర కొనడం, ఆ డబ్బులు ఇవ్వకుండా ఎగ్గొట్టి వెళ్లిపోవడం చాలామంది రైతులు ఈ బాటలో పడి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు, కచ్చితంగా మార్కెట్ వ్యవస్థని బలపరచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మార్కెట్ authorised persons ద్వారా సుబాబులు గానీ, శనగలు గానీ రైతు పండించిన పంటనిగానీ మొత్తం కొనుగోలు చేయించాలని చెప్పి మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: శ్రీ బాల వీరాంజనేయస్వామి గారూ.

డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి (కొండేపి): అధ్యక్షా, ఇప్పుడు గౌరవ సభ్యులు రవికుమార్ గారు చెప్పినట్లు సుబాబులు, జామాయిల్ ధర 2004వ సంవత్సరంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మార్కెట్ కమిటీల ద్వారా కొనుగోలు చేశారో, అప్పుడు గిట్టుబాటు ధర లభించి రైతులు సంతోషంగా ఉన్నారు. ఈరోజు దళారీ వ్యవస్థ వచ్చి మా కందుకూరి నియోజకవర్గంలో ఆయకట్టు నీళ్లు ఉండవు. జామాయిల్, సుబాబులు ఎక్కువ సాగు చేస్తున్నాం. 2300రూపాయలకి అక్కడ కొనుగోలు జరుగుతుంది. గుంటూరు, కృష్ణా జిల్లాలో 4వేల రూపాయలకు

కొనుగోలు చేస్తున్నారు. ఈ వ్యత్యాసం పోవాలంటే రాష్ట్ర వ్యాప్తంగా uniformity ఉండాలంటే మార్కెట్ కమిటీల ద్వారా 2004వసంవత్సరానికి ముందు ఏదైతే ఉందో, ఆవిధంగా కొనుగోలు చేసినట్లయితే ఈరైతులకు లాభదాయకంగా ఉంటుంది. అదేవిధంగా కంది, శెనగ ఈ మార్కెట్ కమిటీల ద్వారా కొనుగోలు చేసినట్లయితే రైతులకి నాణ్యమైన ధర వస్తుందని మీ ద్వారా గౌరవ మంత్రివర్యులకు తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ ః మినిస్టర్ గారూ.

శ్రీ చదిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డి (జమ్మలమడుగు)ః అధ్యక్షా, సభ్యులు శ్రీ రవికుమార్ గారు, శ్రీ స్వామిగారు ఇద్దరు చెప్పిన ప్రకారం సుబాబులు, యూకలిప్టస్‌పైన ఈరోజు మీటింగ్ కూడా పెట్టాం. రేటు వ్యత్యాసం ఉంది. ఇష్టం వచ్చినట్లు చేస్తున్నారు. మంత్రి శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు, శ్రీ సిద్దారాఘవరావుగారు, శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిగారు ఆయన అధ్యక్షతన కమిటీ దీనిపైన ఎలా నియంత్రణ చేయాలని మొన్న బుధవారంనాడు మీటింగ్ జరిగింది, ఈరోజుకి వాయిదా వేశాం. అందరి జిల్లా కలెక్టర్లని కూడా రమ్మని ఎట్లా చేస్తే పరిష్కారం అవుతోందనే ఉద్దేశంతో మీటింగ్ కూడా పెట్టాం. వారు చెప్పినది ఈవిషయంలో వాస్తవమే. సభ్యులు శ్రీ బి.సి. జనార్థన్‌రెడ్డి గారు చెప్పినట్లు అన్ని దాంట్లో దళారివ్యవస్థ అయితే లేదు. దానికోసం ఈనామ్ అనే సిస్టంని పెట్టాం. బోర్డు display చేసి ఏ రేటుకి అమ్మాలని, దళారి వ్యవస్థ ఉండదని, నేరుగా విక్రయదారుడు, కొనుగోలుదారుడు ఇద్దరు కలిసి అదేరేటుకి కొనాలి. హమాలీ పోయేది హమాలీలకు పోవాలి, మార్కెట్ సెస్‌కి వచ్చే అమౌంట్ మార్కెట్ సెస్‌కి రావాలి. రైతుకు వచ్చే రేటు వెంటనే ఆన్‌లైన్లో ఇవ్వాలి, ఇది ప్రభుత్వ ఉద్దేశం. కేంద్రప్రభుత్వం ఈనామ్ కోసం ఆరున్నర కోట్ల రూపాయలు మన రాష్ట్రానికి జమ కూడా చేసింది.

ముఖ్యంగా గుంటూరు జిల్లాలో 100శాతం ఈనామ్ సిస్టం మెయింటెయిన్ చేస్తున్నారు. చాలామంది సభ్యులు అమలు పరిచేందుకు ఆ బోర్డు అక్కడ పెట్టారా లేదా? ఎక్కడైనా అవకతవకలు ఉన్నాయా అని తెలియజేస్తే వాటిని కూడా సరిదిద్ది ఈనామ్ సిస్టంలో రైతులకు మంచి ధర ఇస్తాం. అదేగాకుండా చాలావరకు పెసలుగానీ, మినుములు గానీ ఈసంవత్సరం ఎంఎస్‌పిరేటుతో కొనుగోలు చేస్తున్నాం. అదేగాకుండా గత సంవత్సరం పసుపు, కంది కొనుగోలు చేశాం. ఈసారి అనంతపురం జిల్లా రైతులు కోరితే దాదాపు 30 చోట్ల వేరుశనగ 4,470 రూపాయలకి రేపటి నుంచి కొనుగోలు చేస్తాం. గతంలో నేను ఎమ్మెల్సీగా కౌన్సిల్‌లో ఉన్నప్పుడు రత్నాబాయిగారు ఇదే ప్రశ్న అడిగారు. దీనికి చంద్రన్న రాయితీ పథకం MIS ఏమైనా ఉందా?అని అడిగారు. చంద్రన్న రాయితీ పథకం అయితే లేదు గానీ,

చంద్రన్న బీమా పథకం మాకు అప్పజెప్పారు. ఎక్కడైనా రైతులకు ఇబ్బందులు ఉన్నప్పుడు వెంటనే కొనుగోలు చేయమని చెప్పారు. కాబట్టి ఈమూడున్నర సంవత్సరంలో ఈరాష్ట్రంలో MIS స్కీం లేనప్పటికీ 1650కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టడం కూడా జరిగింది. అంతకుముందు ఐదు సంవత్సరాల్లో 240కోట్ల రూపాయలు ఖర్చు పెడితే, మన ప్రభుత్వం ఈ మూడున్నర సంవత్సరంలోనే 1650కోట్ల రూపాయలు రకారకాలుగా ధాన్యాల కొనుగోలు కోసం పెట్టారు. ఒక్కొక్కసారి ఉల్లి ధర తగ్గినప్పుడు కొనడం, రేటు ఎక్కువైనప్పుడు కొని రైతులకు రైతుబజార్ల ద్వారా తక్కువ రేట్లకు సప్లై చేయడం జరిగింది. అదేకాకుండా టమాటాకి ఒడిదుడుకులు ఉన్నప్పుడు ఆ ఒడిదుడుకులకు తగ్గట్టుగా ప్రభుత్వం వెంట ఉందనే మాట వాస్తవం.

మిస్టర్ స్పీకర్: ది క్వశ్చన్ నెం. 3486 మినిస్టర్ ఫర్ ఉమెన్ డెవలప్‌మెంట్ అండ్ చైల్డ్ వెల్ఫేర్.

పిల్లలకు పోషకాహారం

ప్రశ్న నెం. 3486(95)

డాII ఆకుల సత్యనారాయణ,
శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు,ఎం.ఎల్.ఏ.లు.,

గౌరవనీయులైన మహిళాభ్యుదయం & శిశు సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తార;

అ) 5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు గల పిల్లలు పోషకాహార లోపంతో బాధ పడుతున్నరన్న విషయం ప్రభుత్వం దృష్టికి తేబడిందా;

ఆ) అయితే, 5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు గల పిల్లలకు పౌష్టిక ఆహారం సరఫరాకు ఏదైనా కార్యక్రమం వుందా;

ఇ) సదరు కార్యక్రమాన్ని సమర్ధవంతంగా అమలు పర్చడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

గౌరవనీయులైన మహిళాభ్యుదయం & శిశు సంక్షేమ శాఖ మంత్రి (శ్రీమతి పరిటాల సునీత)

అ) అవునండీ.

ఆ) సాధారణ స్థితికి చేరుకోవడానికి పిల్లలకు అదనపు సంరక్షణ మరియు పోషణతో ఎడబ్ల్యుసిల వద్ద ఎస్‌యుడబ్ల్యు (తీవ్రమైన బరువు తక్కువగా)/ ఎస్ఎఎం (తీవ్రమైన అసంతులిత ఆహారం)/ ఎఎం (మెస్తరు తీవ్రమైన అసంతులిత ఆహారం) క్రింద 7 మాసాల నుండి 5 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ప్రత్యేక సంరక్షణ మరియు పర్యవేక్షణతో కూడిన పోషణతో గోరుముద్దలు కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తున్నది.

ఇ) పై పోషకాహారలోపం గల పిల్లలందరికి గోరుముద్దలు కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తున్నది. తదుపరి పిల్లల పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు 24 గిరిజన ఐసిడిఎస్ ప్రాజెక్టులలో గిరిగోరుముద్దలు పథకం అమలు పరుస్తున్నది.

శ్రీమతి పరిటాల సునీత (రాప్తాడు): అధ్యక్షా, ఎ. ప్రభుత్వం దృష్టిలో ఉన్నది. బి. అతి తక్కువ బరువుతో మరియు పోషకలోపంతో బాధపడుతున్న 5సంవత్సరాలలోపు పిల్లలను సాధారణ స్థితికి తీసుకురావడానికి గోరు ముద్దల పథకం అమలు చేస్తున్నాము. అలానే ట్రైబల్ ప్రాంతం నుండి చిన్న పిల్లల కొరకు గిరి గోరు ముద్దల పథకం అమలు చేస్తున్నాం.

సి). రాష్ట్రంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఈగోరు ముద్దల పథకం ద్వారా తక్కువ బరువుతో పోషకలోపంతో బాధపడుతున్న పిల్లలకు పాలు, గుడ్డు వంటి అదనపు పోషక ఆహారం అందజేయడం జరుగుతుంది. అలాగే రాష్ట్రంలోని 24 ట్రైబల్ ప్రాజెక్టులు ఉన్నాయి. చిన్న పిల్లలందరికీ గోరు ముద్దల పథకం ద్వారా అదనపు పోషకాహారం అందజేయడం జరుగుతుంది.

9.40 AM

శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు: అధ్యక్షా, ప్రభుత్వం అమలుచేస్తోన్న పథకాలయితే చాలా మంచి పథకాలు. ఏదైనా చేద్దామని చిత్తశుద్ధితో చేస్తున్నప్పటికీ కుడా మనం అంగన్‌వాడీ కేంద్రాలను గతంలో చూస్తే, అవి కరెంటు లేక చీకటి గదుల్లో ఉండేవి. మరుగుదొడ్లు కూడా అక్కడ ఉండేవి కావు. విశాఖపట్నంలో అంగన్‌వాడీ కేంద్రాలను వీలైనంతవరకూ కమ్యూనిటీ హాళ్లలో నిర్వహిస్తూ, అక్కడ కరెంటు, మరుగుదొడ్లు, ఇతర సౌకర్యాలను సమకూరుస్తున్నాము. కొన్నిచోట్ల బాగా ఇరుకైన ప్రదేశాల్లో మహిళలు మరియు చిన్నపిల్లలకోసం ప్రభుత్వం అమలుచేస్తోన్న పథకాలు సరైన విధంగా ముందుకు వెళ్లడం లేదనేది నా ఉద్దేశం. దయచేసి మంత్రిగారు పూర్తిగా ఒకరోజు మా విశాఖపట్నంలో ఆకస్మిక

తనిఖీలను నిర్వహిస్తే బాగుంటుంది. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలు మరియు మహిళల పౌష్టికాహారం కోసం మనం సరఫరా చేసే కోడిగుడ్డు 50 గ్రాముల బరువు కలిగివుండాలనే నియమాన్ని పెట్టడం జరిగింది. కానీ, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇచ్చే కోడిగుడ్ల సైజు చిన్నవిగా అయిపోయి 30 గ్రాములు లేదా 20 గ్రాముల బరువు మాత్రమే ఉంటున్నాయని ఒక ఆరోపణ ఉంది. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలు మరియు గర్భిణీ స్త్రీల ఆహారం విషయంలో కూడా ఒక ప్రామాణికమైన ఆహారం పెట్టవలసిన అవసరముంది. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆహారాన్ని తయారుచేసే ఆయాలు తెలుసో, తెలియకో కారం ఎక్కువగా వేస్తుండడం వల్ల పిల్లలకు కూడా తినడానికి ఇబ్బందికరమైన పరిస్థితి ఉందని ఒక ఆరోపణ ఉంది. ప్రభుత్వం నిర్వహించే ఇతర కార్యక్రమాల్లో అంగన్‌వాడీ టీచర్లను కూడా ఇన్‌వాల్వ్ చేస్తూండడం వల్ల అంగన్‌వాడీ కేంద్రాల్లో కొన్నిసార్లు ఆయాలు మాత్రమే ఉంటున్నారు. మంత్రిగారు దయచేసి వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని తగిన చర్యలు తీసుకోవాలని నేను తమరిద్వారా వారిని కోరుతున్నాను.

అధ్యక్షా, అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నపిల్లలు ఉంటారు కాబట్టి ఆడుకోవడానికి ఆటవస్తువులను కూడా ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. వారికి ఏవో బొమ్మలు పెట్టి చూపించడమే కాకుండా చిన్న ఆటవస్తువులు కూడా పిల్లలకు ఇస్తే బాగుంటుందని నేను తమరిద్వారా మంత్రిగారికి సూచిస్తున్నాను. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నచిన్న మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం, నిరంతర నీటి సరఫరా ఉండే విధంగా చూడాలని నేను తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఏలూరి సాంబశివ రావు (పర్చూరు): అధ్యక్షా, తల్లి గర్భంలో ఉన్నప్పటి నుంచి 1000 రోజులపాటు ఒక మనిషి తీసుకునే ఆహారం యొక్క నాణ్యతపై వారి జీవితం మొత్తం వారి ఆరోగ్యం ఆధారపడి ఉంటుందని గుర్తించి గత సంవత్సరంలో శాసనసభ్యులందరినీ మహారాష్ట్రకు తీసుకువెళ్లడం అక్కడ దేశంలోనే best management practices ను మాద్వారా అబ్జర్వ్ చేయడం కోసం మీరు తీసుకున్న చొరవకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ అంశం గురించి మన రాష్ట్రంలో విజయవాడలో మీరు ఒక వర్క్‌షాపును కూడా నిర్వహించడం జరిగింది. ఒక స్ఫూర్తితో కొన్ని వందల అంగన్‌వాడీ కేంద్రాలను స్థానికంగా ఉన్న ప్రజాప్రతినిధులు మరియు శాసనసభ్యులు పాల్గొని బ్రహ్మాండంగా వాటిని అభివృద్ధి చేశారు. గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా ఈ అంగన్‌వాడీ కేంద్రాలపై ప్రత్యేకమైన శ్రద్ధ వహించి వాటికి మౌలిక సదపాయాలను కల్పించడం, అంగన్‌వాడీ కేంద్రాలకు నిధులను పెంచడం, ప్రజల్లో పోషకాహారంపై ఒక అవగాహన తీసుకురావడం జరిగింది. ఆనాడు విజయవాడలో జరిగిన వర్క్‌షాపులో తమరు మరియు గౌరవ ముఖ్యమంత్రి గారి సమక్షంలో కొన్ని

నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. స్టేట్ న్యూట్రిషన్ మిషన్‌ను అనౌన్స్ చేయడం కూడా జరిగింది. ఆనాడు ప్రకటించిన స్టేట్ న్యూట్రిషన్ మిషన్ ఏర్పాటు జరిగిందా లేదా అనే విషయాన్ని చెప్పాలని తమరిద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. రాష్ట్రంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలతోపాటు ప్రజల్లో అవగాహన తీసుకువచ్చే వరకూ నిరంతర చర్యలు తీసుకోవాలని నేను తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పెందుర్తి వెంకటేశ్ (రాజానగరం): అధ్యక్షా, గతంతో పోల్చితే, అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు విషయంలో చాలా మెరుగైన స్థితిలో ఉంది. అయితే, ఇప్పటికీ అంగన్‌వాడీ కేంద్రాల్లో సరఫరా చేసే ఆహారపదార్థాల విషయంలో కొన్ని ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. గౌరవసభ్యులు చెప్పినట్లు, కోడిగుడ్డు విషయంలో, పాల విషయంలో గానీ కొన్ని ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. మా నియోజకవర్గంలో మొట్టమొదటిసారిగా కోడిగుడ్లపై ఐ.సి.డి.యస్. అని ఒక ముద్ర వేయించి సరఫరా చేయడం మొదలుపెట్టాము. ఆ కార్యక్రమం మొదలుపెట్టినప్పుడు ఆ ముద్ర ఉండడం వల్ల గుడ్లు పాడైపోతున్నాయని అక్కడున్న సిబ్బంది కొంత ఇబ్బంది పెట్టారు. కానీ, నేడు జిల్లా అంతా అదే విధానాన్ని అమలుపరుస్తూ, గుడ్లను దుర్వినియోగం కాకుండా కాపాడడం జరుగుతోంది. చిన్న సమస్య ఏమిటంటే, టెట్రాప్యాక్‌లో పాలను ఇవ్వడం జరుగుతోంది. ఆ పాల ప్యాకెట్‌కు చీమల వల్ల లేదా వేరొక విధంగా రంధ్రాలు ఏర్పడితే ఆ పాలు చెడిపోయే పరిస్థితి వస్తోంది. దానిపై ప్రత్యేకశ్రద్ధను తీసుకుని వాటి నిల్వకోసం ప్రత్యేక కార్యక్రమాన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో చేయాలని నేను తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదేవిధంగా, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ల కొరత ఎక్కువగా ఉంది. ఉన్న సూపర్‌వైజర్లు కూడా వివిధ కారణాలతో సెలవులో ఉండడం వల్ల అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ కొంచెం భారంగా మారుతోంది. దీనిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తమరిద్వారా నేను మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి పరిటాల సునీతమ్మ: అధ్యక్షా, గౌరవసభ్యులు శ్రీ విష్ణు కుమార్ రాజుగారు అడిగిన ప్రశ్నకు సమాధానం, అంగన్‌వాడీ కేంద్రాల్లో త్రాగునీరు, విద్యుత్, మరుగుదొడ్ల వంటి మౌలిక సదుపాయాలు కూడా అంగన్‌వాడీకి వెలుగు కార్యక్రమం ద్వారా ఏర్పాటుచేయడం జరుగుతోంది. అంగన్‌వాడీకి వెలుగు అనే కార్యక్రమం నెలరోజుల క్రితమే ప్రవేశపెట్టడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యుత్ సరఫరా, మరుగుదొడ్లు, త్రాగునీరు మొదలైన మౌలిక సదుపాయాలను సమకూర్చడం జరుగుతోంది. ఇంగ్లీషు మీడియం పాఠశాలల్లో ఏవిధంగా ఉంటుందో

ఆ విధంగానే అంగన్‌వాడీ కేంద్రాల్లో రంగులతో బొమ్మలు వేయడం, పిల్లలు ఆడుకోవడానికి బొమ్మలను కూడా ఇస్తున్నాము. నిబంధనల ప్రకారం కోడిగుడ్డు 45 నుంచి 50 గ్రాముల బరువు ఉండాలి. కోడిగుడ్ల సరఫరాలోని లోపాలను అరికట్టడానికి బయోమెట్రిక్ విధానాన్ని కూడా అమలుచేయడం జరుగుతోంది. ఈ పద్ధతిలో కోడిగుడ్లు తీసుకునే అంగన్‌వాడీ సిబ్బంది వాటి బరువును చూసి తర్వాత వేలిముద్ర వేసి కోడిగుడ్లు తీసుకోవడానికి తగిన చర్యలు తీసుకుంటున్నాము. కోడిగుడ్లకు మూడు రకాల ముద్రలు వేయడం జరుగుతోంది. ఏ ప్రభుత్వం కూడా ఎప్పుడూ ఈ విధంగా చేయలేదు. చిన్నపిల్లలకు ఇచ్చే కోడిగుడ్లు బయటకు వెళ్లకూడదనే ఆలోచనతో కోడిగుడ్లు మీద సీల్ కూడా వేసి ఇస్తున్నాము. ఆ కోడిగుడ్లను ఏదైనా షాపువారు తీసుకువెళితే వెంటనే స్పందించి వారిపై కేసు పెడతారనే ఆలోచనతో కోడిగుడ్లపై మూడు రకాలుగా సీల్‌ను కూడా వేసి కోడిగుడ్లను పంపిణీ చేయడం జరుగుతోంది. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, చిన్నపిల్లలకు అంగన్‌వాడీకి వెలుగు మరియు అనేక సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నామని తమరిద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు శ్రీ ఏలూరి సాంబశివరావు గారు అడిగిన ప్రశ్నకు సమాధానం, 2016 సంవత్సరంలో రాష్ట్రంలో న్యూట్రిషన్ మిషన్‌ను కూడా ప్రారంభించడం జరిగింది. పిల్లల కోసం బాలామృతం కార్యక్రమాన్ని కూడా రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన విషయాన్ని నేను తమరిద్వారా వారికి తెలియజేస్తున్నాను. గౌరవసభ్యులు అడిగిన ఇతర ప్రశ్నలకు నేను వారికి విడిగా నోట్‌ను పంపిస్తాను.

శ్రీ వరుపుల సుబ్బారావు (ప్రత్తిపాడు, తూర్పుగోదావరి): అధ్యక్షా, ఈ మధ్య ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమానికి వెళ్లిన సందర్భంగా గ్రామాల్లోని కొన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు వెళ్లి చూస్తుంటే, చాలా కేంద్రాలు తాళాలు వేసి ఉంటున్నాయి. దానికి ఉదాహరణ మా ప్రత్తిపాడు మండలంలో టి.రాయవరం అంగన్‌వాడీ టీచర్ ఇంతవరకూ ఆ కేంద్రానికి తాళం కూడా తీయలేదని చెబుతున్నారు. అదే గ్రామానికి చెందిన ఎం.పి.పి. ఛైర్మన్‌గారు, సర్పంచ్ గారు కూడా ఆమెపై ఫిర్యాదుచేయడం జరిగింది. స్వయంగా నేను కూడా వెళ్లి చూడడం జరిగింది. ఈ విషయాన్ని శిశుసంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరక్టరు గారి దృష్టికి కూడా నేను తీసుకెళ్లడం జరిగింది. ఆ అంగన్‌వాడీ కేంద్రం పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉంది. కొన్ని గ్రామాల్లో ఏదైనా అంగన్‌వాడీ కేంద్రానికి ఉ. 10.30 లకు వెళితే, ఆ కేంద్రంలో ఎంతమంది పిల్లలు ఉన్నారని అడిగితే 20 మంది ఉన్నారని ఆ టీచరు చెబుతారు కానీ, అక్కడ ముగ్గురు లేదా నలుగురు పిల్లలు ఆ కేంద్రంలో కనిపిస్తారు. ముగ్గురు పిల్లలు మాత్రమే అంగన్‌వాడీ కేంద్రంలో ఉన్నారేమిటని అడిగితే, మధ్యాహ్నం 12 గంటలకు పిల్లలు వస్తారని

అంగన్‌వాడీ టీచర్లు చెబుతారు. వేరే గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రానికి మధ్యాహ్నం 12 గంటలకు వెళ్లి ఆ కేంద్రానికి ఎంతమంది పిల్లలు వస్తారని అడిగితే 25 మంది పిల్లలు అని చెబుతారు. కానీ, ఆ కేంద్రంలో ఐదుగురు పిల్లలు మాత్రమే ఉంటారు. పిల్లలు ఎక్కడ ఉన్నారని అడిగితే, ఆ పిల్లలు భోజనాలు చేసి వెళ్లిపోయారని అంగన్‌వాడీ టీచర్లు చెబుతున్నారు. ఇటువంటి పరిస్థితి అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉంది. మా నియోజకవర్గంలోని అంగన్‌వాడీ కేంద్రాలు చాలా అధ్వాన్నమైన పరిస్థితిలో ఉన్నాయి. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలపై ఎవ్వరూ ఎటువంటి శ్రద్ధ వహించడం లేదు. ప్రభుత్వం ఇచ్చే ఆహారపదార్థాలు వారికి పూర్తిగా అందని సందర్భాలు కూడా ఉన్నాయి. దయచేసి మా ప్రత్తిపాడు నియోజకవర్గానికి సంబంధిత అధికారులను పంపించి ఏ అంగన్‌వాడీ కేంద్రం ఏవిధంగా పోషకాహారాలు పిల్లలకు అందిస్తుందో తనిఖీ చేస్తే భవిష్యత్తులో అంగన్‌వాడీ కేంద్రాల పరిస్థితి మెరుగు పడుతుందని నేను తమరిద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

9.50 PM

మిస్టర్ స్పీకర్: అంగన్‌వాడీలకు సంబంధించిన ప్రశ్న ఉందమ్మా. తరువాత దానిలో సమాధానం చెప్పవచ్చు.

MR SPEAKER: Question NO.3482(96) is postponed as request of the Member.

MR SPEAKER: Question NO. 3339. Minister for Agriculture

రైతులకు రుణాల పంపిణీ

ప్రశ్న నెం.3339 (97)

సర్వశ్రీ కాకాని గోవర్ధన్ రెడ్డి,
చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి,
కొరముట్ల శ్రీనివాసులు,చింతల
రామచంద్రా రెడ్డి, ఎం.ఎల్.ఏ.లు,

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

ఎ) 2017-18 ఆర్థిక సంవత్సరంలో ఖరీఫ్ మరియు రబీ కాలాలలో రైతులకు రుణాల పంపిణీ విషయంలో ప్రభుత్వం నిర్ధారించిన లక్ష్యాల వివరాలేమిటి? పంపిణీ చేసిన రుణాల వివరాలేమిటి?

బి) 2014-15, 2015-16 మరియు 2016-17 ఆర్థిక సంవత్సరాలలో ఖరీఫ్ మరియు రబీ కాలాలలో ప్రభుత్వం నిర్ధారించిన లక్ష్యాల మేరకు రుణాలను పంపిణీ చేయడమయిందా? అయితే, ఆ వివరాలేమిటి?

సి) నిర్ధారించిన లక్ష్యాల మేరకు రైతులకు రుణ పంపిణీ జరగలేదన్న విషయం వాస్తవమేనా? అయితే, అందుకు గల కారణాలేమిటి? నిర్ధారించిన లక్ష్యాల మేరకు రుణాల పంపిణీ జరిగేటట్లు చూడటానికి ప్రభుత్వం చేపట్టనున్న చర్యలు వివరాలేమిటి?

డి) రుణాలను మాఫీ చేసిన రైతులకు ఖరీఫ్ మరియు రబీ కాలాలలో కొత్త పంట రుణాలను మంజూరు చేయడం కోసం పాటించిన విధివిధానాలేమిటి?

గౌ. వ్యవసాయ, అగ్రి-ప్రాసెసింగ్, ఉద్యానవనాలు మరియు పట్టు పరిశ్రమల శాఖ మంత్రి (శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి):

ఎ) వివరాలను సభాసమక్షంలో ఉంచడమయింది.

బి) అవునండీ. 2014-15 సంవత్సరంలో మినహా రుతుపవనాల జాప్యం కారణంగా మరియు 2014, ఖరీఫ్ కాలంలో చాలా మంది రైతులు వారి వ్యవసాయ రుణాలను నవీకరించని కారణంగా 71శాతం మాత్రమే లక్ష్యాలను సాధించడమయింది. వివరాలను సభాసమక్షంలో ఉంచడమయింది.

సి) 2014-15 సంవత్సరంలో మాత్రమే రుతుపవనాల జాప్యం కారణంగా మరియు 2014, ఖరీఫ్ కాలంలో చాలా మంది రైతులు వారి వ్యవసాయ రుణాలను నవీకరించని కారణంగా 71శాతం మాత్రమే లక్ష్యాలను సాధించడమయింది.

2014-15 సంవత్సరంలో మునుపటి సంవత్సరాల పంట రుణాలను తిరిగి చెల్లించిన రైతులకు బ్యాంకులు మరియు సహకార పరపతి సంస్థలు తాజా రుణాలను మంజూరు చేశాయి.

తాజా రుణాలను వినియోగించుకొనేందుకు, రుణ విమోచన క్రింద మాఫీ చేయనట్టి మిగిలిన మొత్తాలను తిరిగి చెల్లించాలని రైతులను కోరడమయింది.

2017-18 సంవత్సరంలో, ఇప్పుడే రబీ రుణాలను ప్రారంభించడమయింది, 2018, ఫిబ్రవరి నుండి 2018, మార్చి వరకు వరుసగా పంటలు మరియు కాలపరిమితి రుణాల జారీని

కొనసాగించడమవుతుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కూడా లక్ష్యాలను సాధించేందుకు అన్ని ప్రయత్నాలను చేయడమవుతున్నది.

డి) కొత్త రుణాలను మంజూరు చేయడంలో ఇతర రైతులతో సమానంగా పూర్తిగా రుణ మాఫీ చేసి రైతులకు బ్యాంకులు అదే విధానాన్ని పాటించడమవుతున్నది.

శాసనసభ ప్రశ్న నెం.3339 లోని (ఎ) అంశానికి సమాధానం

వ్యవసాయ పరపతి – 2017-18 ఖరీఫ్ కాలంలో రాష్ట్రంలో జిల్లావారీగా లక్ష్యాలు మరియు సాధించినవి

తేది : 13-11-2017 (రూ. కోట్లలో)

వరుస సంఖ్య	జిల్లా పేరు	పంట రుణాలు			అనుబంధ రంగాలతో పాటు వ్యవసాయ కాలపరిమితి రుణాలు			మొత్తం వ్యవసాయం		
		ఖరీఫ్ లక్ష్యం	సాధించినవి	శాతం	ఖరీఫ్ లక్ష్యం	సాధించినవి	శాతం	ఖరీఫ్ లక్ష్యం	సాధించినవి	శాతం
1	శ్రీకాకుళం	1518.29	1397.55	92.05	511.15	373.21	73.01	2029.44	1770.76	87.25
2	విజయనగరం	1295.00	1120.00	86.49	305.15	205.00	67.18	1600.15	1325.00	82.80
3	విశాఖపట్టణం	1600.00	1405.35	87.83	689.44	708.15	102.71	2289.44	2113.50	92.32
4	తూర్పు గోదావరి	4428.04	4694.00	106.01	1872.77	1050.00	56.07	6300.81	5744.00	91.16
5	పశ్చిమ గోదావరి	3198.67	*3500.00*	109.42	1267.48	*525.00*	41.42	4466.15	4025.00	90.12
6	కృష్ణా	3210.05	3368.00	104.92	1421.01	1144.00	80.51	4631.06	4512.00	97.43
7	గుంటూరు	5412.19	5492.00	101.47	1156.25	768.00	66.42	6568.44	6260.00	95.30
8	ప్రకాశం	2829.12	3576.42	126.41	923.92	786.73	85.15	3753.04	4363.15	116.26
9	నెల్లూరు	1818.81	1265.59	69.58	837.34	569.80	68.05	2656.15	1835.39	69.10
10	చిత్తూరు	2909.39	2950.00	101.40	938.58	990.00	105.48	3847.97	3940.00	102.39
11	వై.ఎస్.ఆర్ కడప	2954.28	2810.80	95.14	883.80	532.00	60.19	3838.08	3342.80	87.10
12	అనంతపురం	4264.53	4576.92	107.33	685.16	287.13	41.91	4949.69	4864.05	98.27
13	కర్నూలు	3297.68	3212.00	97.40	690.53	443.68	64.25	3988.21	3655.68	91.66
	మొత్తం	*38736.05*	*39368.63*	*101.63*	*12182.58*	*8382.70*	*68.81*	*50918.63*	*47751.33*	*93.78*

గమనిక : ఎస్.ఎల్.బి.సి తో సమన్వయీకరణ తరువాత ఖరీఫ్ వివరాలు ఖరారు చేయడమవుతుంది.

వ్యవసాయ పరపతి – 2017-18 రబీ కాలంలో రాష్ట్రంలో జిల్లావారీగా లక్ష్యాలు మరియు సాధించినవి 2

తేదీ : 27-11-2017 (రూ. కోట్లలో)

వరుస సంఖ్య	జిల్లా పేరు	పంట రుణాలు			అనుబంధ రంగాలతో పాటు వ్యవసాయ కాలపరిమితి రుణాలు			మొత్తం వ్యవసాయం		
		రబీ లక్ష్యం	సాధించినవి	శాతం	రబీ లక్ష్యం	సాధించినవి	శాతం	రబీ లక్ష్యం	సాధించినవి	శాతం
1	శ్రీకాకుళం	1012.19	175.42	17.33	511.15	66.10	12.93	1523.34	241.52	15.85
2	విజయనగరం	555.00	82.00	14.77	305.15	0.00	0.00	860.15	82.00	9.53
3	విశాఖపట్నం	600.00	340.25	56.71	689.44	317.25	46.02	1289.44	657.50	50.99
4	తూర్పు గోదావరి	2952.03	885.61	30.00	1872.77	561.83	30.00	4824.80	1447.44	30.00
5	పశ్చిమ గోదావరి	2949.88	510.00	17.29	1267.48	290.00	22.88	4217.36	800.00	18.97
6	కృష్ణా	2140.03	978.60	45.73	1421.01	413.79	29.12	3561.04	1392.39	39.10
7	గుంటూరు	3608.12	1012.00	28.05	1156.25	136.00	11.76	4764.37	1148.00	24.10
8	ప్రకాశం	2829.12	861.00	30.43	923.92	202.00	21.86	3753.04	1063.00	28.32
9	నెల్లూరు	2728.21	194.64	7.13	837.34	9.93	1.19	3565.55	204.57	5.74
10	చిత్తూరు	1894.50	570.00	30.09	938.58	121.00	12.89	2833.08	691.00	24.39
11	వై.ఎస్.ఆర్ కడప	985.30	426.80	43.32	883.80	278.60	31.52	1869.10	705.40	37.74
12	అనంతపురం	581.53	52.56	9.04	685.16	82.32	12.01	1266.69	134.88	10.65
13	కర్నూలు	1533.55	171.82	11.20	690.53	0.00	0.00	2224.08	171.82	7.73
	మొత్తం	24369.46	6260.70	25.69	12182.58	2478.82	20.35	36552.04	8739.52	23.91

శాసనసభ ప్రశ్న నెం.3339 లోని (బి) ఖండానికి సమాధానం

వ్యవసాయ పరపతి – 2014 నుండి 2017 వరకు రాష్ట్రంలోని లక్ష్యాలు మరియు సాధించినవి

3

(రూ. కోట్లలో)

వరుస సంఖ్య	సంవత్సరం	పంట రుణాలు						అనుబంధ రంగాలతో పాటు వ్యవసాయ కాలపరిమితి రుణాలు						మొత్తం వ్యవసాయం		
		ఖరీఫ్		రబీ		మొత్తం		ఖరీఫ్		రబీ		మొత్తం		మొత్తం లక్ష్యం	సాధించినవి	శాతం
		లక్ష్యం	సాధించినవి	లక్ష్యం	సాధించినవి	లక్ష్యం	సాధించినవి	లక్ష్యం	సాధించినవి	లక్ష్యం	సాధించినవి	లక్ష్యం	సాధించినవి			
1	2014-15	25888.01	10108.02	16089.76	19550.04	41977.76	29658.06	7021.00	3679.75	7020.41	6600.27	14041.41	10280.02	56019.17	39938.08	71.29
2	2015-16	29022.09	31978.82	19044.80	25105.78	48066.89	57084.60	8602.69	8279.63	8602.68	10083.87	17205.37	18363.50	65272.26	75448.10	115.59
3	2016-17	36580.42	34001.30	23419.53	24838.54	59999.95	58839.84	11501.83	9124.14	11501.61	10149.99	23003.44	19274.13	83003.39	78113.97	94.11

శ్రీ అత్తర్ చాంద్ బాషా (కదిరి): అధ్యక్షా, ధన్యవాదములు. ఇప్పటికే మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు రైతుల కోసం ఎన్ని రకాలుగా రుణాలను ఇవ్వాలో రైతులను ఏవిధంగా ఆదుకోవాలే అన్ని రకాలుగా ఆదుకుంటున్నారు. ప్రతి ఒక్క పథకం కూడా రైతుల సంక్షేమం కోసం రైతుల అభివృద్ధి కోసం చేస్తున్నందుకు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారికి ప్రత్యేక ధన్యవాదములు. ప్రత్యేకంగా మా జిల్లాలో ఈ సంవత్సరం ఇన్‌పుట్ సబ్సిడీ, క్రాప్ ఇన్సూరెన్సు ద్వారా రూ.1450కోట్లు కేటాయించి అందరికీ అందించడం జరిగింది. కానీ, 2015వ సంవత్సరం అక్టోబరు నెలలో వచ్చిన తుపాను వలన మా అనంతపురం జిల్లాలో ప్రధాన పంట అయిన వేరుశనగ పంట చేతికి వచ్చే సమయంలో పాడయిపోయింది. భూములలోనే మొలకెత్తడం వేరుశనక్కాయలు రంగు మారడంతో ఆనాడు తుపాను వలన చేతికొచ్చే పంట రైతుకు దక్కకుండా పోయినందుకు వారు చాలా కష్టాలలో ఉన్నప్పుడు ఆనాడు వ్యవసాయాశాఖామంత్రిగా ఉన్న ప్రత్తిపాటి పుల్లారావుగారు అనంతపురం జిల్లాకు వచ్చి ఎవరైతే వేరుశనగ పంటను నష్టపోయారో వారికి హెక్టారుకు రూ.5వేలు చెల్లిస్తామని చెప్పడం జరిగింది. దాని ప్రకారం అనంతపురం జిల్లా జాయింట్ డైరెక్టర్, అగ్రికల్చర్ ఒక నివేదిక తయారు చేసి రూ.23కోట్లు పరిహారం కోసం పంపించడం జరిగింది. ఈ పరిహారం చాలా రోజుల తరువాత కూడా అందక పోతే నేను మన గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లినప్పుడు వారు వెంటనే వ్యవసాయశాఖా మంత్రిగా ఉన్న ప్రత్తిపాటి పుల్లారావుగారిని పిలిచి హెక్టారుకు రూ.5వేలు చెల్లిసామన్నాము కాబట్టి మొత్తం రూ.23కోట్లు వెంటనే చెల్లించే ఏర్పాట్లు చేయమని ఆదేశించడం జరిగింది. 2015వ సంవత్సరం అక్టోబరు నెలలో వర్షాలకు వేరుశనగ పంట నష్టపోయిన రైతులకు ఇంతవరకూ ఆ నష్ట పరిహారాన్ని చెల్లించలేదు. కాబట్టి గౌరవ మంత్రివర్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిగారు వెంటనే రైతులకు రూ.23కోట్ల నష్టపరిహారాన్ని చెల్లిస్తే వారిని ఆదుకున్నవారమవుతామని విన్నవించుకుంటున్నాను. ఇప్పటికే పెద్ద మొత్తంలో రాష్ట్రంలో ఏజిల్లాలో లేని విధంగా అనంతపురం జిల్లాలోని రైతులను ఆదుకున్న ఘనత కూడా మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారిదే. వారు రైతు పక్షపాతి అనిపించుకున్నారు. గతంలో ఉన్న వారు రైతుల పేర్లు చెప్పి అన్ని పథకాలను కాజేసి వారి సొమ్ముదోచుకున్న సందర్భాన్ని చూశాము. కానీ, ఈరోజు అర్హులైన ప్రతి ఒక్క రైతుకు పథకాలను నేరుగా అందే విధంగా చర్యలు తీసుకున్నారు. కాబట్టి, ఇన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న ఈప్రభుత్వం ఈ చిన్న మొత్తాన్ని ఆనాడు వేరుశనగ పంట నష్టపోయిన రైతులకు హెక్టారుకు రూ.5వేల చొప్పున మొత్తం రూ.23కోట్లు ఇస్తామన్న ప్రతిపాదనను వెంటనే రైతులకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని మీద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

డా.బి.జయనాగేశ్వర రెడ్డి (ఎమ్మిగనూరు): అధ్యక్షా, ధన్యవాదములు. ఈరోజు రైతాంగం మీద గానీ, వ్యవసాయం మీద గానీ, రూ.24వేల కోట్లు రుణమాఫీ చేసినటువంటి ఘనత మన ప్రభుత్వానిదే. ఈరోజు ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమానికి వెళ్లినప్పుడు, క్షేత్రస్థాయిలో రుణమాఫీ జరిగిన రైతుల

ఇంటికి వెళ్లినప్పుడు రూ.25వేల నుండి రూ.40వేల వరకూ రుణమాఫీ జరిగినా కూడా బ్యాంకర్లు విపరీతంగా వేదిస్తున్నారు. కొత్త రుణాలను మంజూరు చేయడంలోను, జరిగిన రుణమాఫీలోనూ కూడా బ్యాంకర్లు చాలా ఘోరాతిఘోరంగా మాట్లాడుతున్నారు. చివరకు గౌరవ ముఖ్యమంత్రి గారి పేరుగానీ, గౌరవ మంత్రుల పేర్లు గానీ లేదా అక్కడ శాసనసభ్యుల పేర్లు గానీ వాడి, వారిచ్చారు కాబట్టి, కావాలంటే వారినే తీసుకోమనండి అని చెప్పి దుష్ప్రచారం చేసే స్థాయికి వెళుతున్నారు. దీని మీద తమ ద్వారా గౌరవ మంత్రిగారికి విజ్ఞప్తి చేసేదేమిటంటే ఇంత కష్టకాలంలో ఇన్ని వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసి కూడా ఆ ఫలితాన్ని దక్కకుండా ఈరకమైన దుష్ప్రచారం చేస్తున్నారు. దీనిని బ్యాంకర్ల ద్వారా కట్టడి చేసి రుణాలను సకాలంలో అందే విధంగా ఏర్పాటు చేయాలని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి (వ్యవసాయ శాఖామంత్రి): అధ్యక్షా, రుణాల మంజూరు వాటి టార్గెట్స్ గురించి ఇద్దరు గౌరవ సభ్యులు మాట్లాడారు. ఒకరు రుణమాఫీ గురించి, ఒకరు ఇన్‌పుట్ సబ్సిడీ గురించి మాట్లాడారు. గౌరవ సభ్యులు చాంద్‌బాషాగారు చెప్పినట్లు 2015వ సంవత్సరంలో జరిగిన నష్టానికి రూ.23కోట్లు వీలైనంత తొందరలో దానిని పరిష్కరిస్తామని తెలియజేస్తున్నాను. ఒక్క అనంతపురం జిల్లాకు రూ.1,030కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చాము. రూ.450కోట్లు ఇన్సూరెన్సు ఇచ్చాము. అనంతపురం మెట్ట ప్రాంతం. వర్షపాతం తక్కువ ఉండే కరవు ప్రాంతమని ఒకే సంవత్సరంలో రూ.1450కోట్లు మంజూరు చేసిన విషయాన్ని తమరి ద్వారా తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు నాగేశ్వరరెడ్డిగారు చెప్పినట్లు ఈ రుణవిముక్తి పథకంలో మనం రైతు సాధికార సంస్థ, గన్నవరంలో పిటీషన్స్ తీసుకుంటున్నాము. మనం ఇచ్చిన రూ.24,500కోట్లు కాకుండా దాదాపు 9లక్షల అర్జీలు మనం స్వీకరించాము. 5,80,000మంది పిటీషన్లు క్లియర్ చేశాము. రూ.545కోట్లు అదనంగా ఫిర్యాదులు స్వీకరించాము. బ్యాంకర్లు ఆధార్ కార్డు నెంబరు టైపింగ్ తప్పు చేసినా లేదా సర్వే నెంబరు తప్పు టైప్ చేసినా ఈ చిన్న చిన్న సాంకేతిక లోపాల కారణంగా జరుగుతున్నాయి. వాటిన్నింటినీ సవరించాము. రూ.545కోట్లు వారికి రుణాలను క్లియర్ చేశాము. అన్ని జిల్లాలలో ఫిర్యాదుల దినమని నెల్లూరు కలెక్టరేట్‌లో పెట్టగా 3000 పైగా ఫిర్యాదులు వచ్చాయి. వాటిని పరిష్కరించాము. తరువాత కడపలో 9000 పైగా ఫిర్యాదులు మూడు రోజులు పెట్టి క్లియర్ చేశాము. దాని వలన ఇంచుమించుగా రూ.21కోట్లు వారికి అదనంగా వస్తుంది. ప్రకాశం జిల్లాలో కూడా ఏర్పాటు చేశాము. అక్కడ కూడా వేల సంఖ్యలో వచ్చాయి. వీటన్నింటినీ స్పాట్‌లో రెక్టిఫై చేసి వారి ఖాతాలలోకి డబ్బులు వచ్చేటట్లు చర్యలు తీసుకుంటున్నాము. రుణాల విషయానికి వచ్చినప్పటికీ కొంత మంది ప్రతిపక్షాలు చంద్రబాబునాయుడుగారు రుణాలను బ్యాంకుల నుండి ఇవ్వద్దు అని చెబుతున్నారు. ఇస్తే ఆ వడ్డీ రాయితీ ప్రభుత్వం ఇవ్వవలసి వస్తుందని చెప్పి చాలా వక్రభాష్యం చెబుతున్నారు. ఇది ఎంత దురదృష్టమంటే ఒకరకంగా తమరు చూస్తే 2012-13, 2013-14 సంవత్సరాలలో టార్గెట్ రూ.49వేల కోట్లు. వ్యవసాయం ఖరీఫ్, రబీ, అనుబంధ రంగాలకు కలిపి రూ.49వేల కోట్లు ఉంటే

ప్రస్తుతం ఈ సంవత్సరం టార్గెట్ రూ.87వేల కోట్లు, ఇంచుమించుగా డబుల్ టార్గెట్ పెట్టి మనం అమలు చేసుకుంటూ పోతున్నాము. దీనిలో ఖరీఫ్ మనం ఇవ్వాల్సిన దాని కంటే ఎక్కువగా 101శాతం ఇచ్చాము. రూ.38,736కోట్లు ఇవ్వాల్సి ఉంటే ఖరీఫ్‌లో రూ.39,368కోట్లు, దాదాపుగా 101.63 శాతం మనం టార్గెట్ రీచ్ అయ్యాము. అదేవిధంగా రూ.12,182కోట్లు రబీలో ఇవ్వాల్సి ఉంటే ఇప్పటికే రూ.8,382కోట్లు వ్యవసాయ రుణాలు రబీలో ఇచ్చాము. 68.81శాతం వచ్చింది. రబీ రుణాలు మార్చి వరకూ Disbursement కొనసాగుతూనే ఉంటుంది. అధ్యక్షా, ఇది కూడా మనం 100శాతం రీచ్ అవుతామని తెలియజేస్తున్నాను.

ఉ.10.00

పరిస్థితులు ఈవిధంగా ఉంటే రైతులకు రుణాలు ఇవ్వవద్దని బ్యాంకులకు ముఖ్యమంత్రిగారు చెప్పారని చెప్పడం చాలా దుర్మార్గం. ఏ రాజకీయ పార్టీ కూడా ఏ రాజకీయ నాయకుడు గూడా వాస్తవాలకు దూరంగా ఇలా మాట్లాడడం కరెక్ట్ కాదు. ఆయన అలా మాట్లాడడంతో ఒక పత్రికలో పతాక శీర్షికలో రైతులకు రుణాలు ఇవ్వవద్దని ముఖ్యమంత్రి చెప్పారని రాయడం, 5కోట్లమంది ప్రజల నాయకుడిని గురించి వాస్తవాలు వక్రీకరించి అవాస్తవాలు ప్రచురించడం చాలా బాధకరం. రైతులు విషయంలో ఈ మూడున్నర సంవత్సరాల కాలంలో మన రాష్ట్రంలోని జనాభా ప్రాతిపదికగా మన చుట్టుపక్కల ఉన్న రాష్ట్రాలలో ప్రతి పథకం విషయంలో రైతులకు సంబంధించి అదనంగా మనం సాధించాం. చాలావరకు బడ్జెట్‌లో ఎటువంటి రెస్ట్రిక్షన్ లేకుండా బడ్జెట్‌కు మించి కూడా చేయడానికి ముఖ్యమంత్రి గారు ఫ్రీ హ్యాండ్ ఇచ్చారు. అన్ని అంశాలలో మనం తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు కంటే రైతులకు రుణాల విషయంలో గానీ, ఇన్‌పుట్ సబ్సిడీ విషయంలో గానీ, మెక్రోన్యూట్రియంట్స్ విషయంలో గానీ పెద్దయెత్తున సహాయం చేశామని మీద్వారా తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: ప్రశ్న నం.3456

రాష్ట్రంలో అంగన్‌వాడీలు

ప్రశ్న నెం. 3456 (98)

శ్రీ మోదుగుల వేణుగోపాల రెడ్డి, ఎం.ఎల్.ఏ.

గౌరవనీయులైన మహిళాభ్యుదయం & శిశు సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) పూర్వ-ప్రాథమిక స్థాయి, ప్లే స్కూల్ స్థాయి మరియు అంగన్‌వాడీలలోని పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన చర్యలు ఏమిటి;

ఆ) అంగన్‌వాడీలలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచేందుకు జిల్లాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని సమకూరుస్తున్నదా; అయితే, ఆ వివరాలు ఏమిటి;

ఇ) ఆంధ్రప్రదేశ్‌లో అంగన్‌వాడీల ప్రమాణాన్ని మెరుగుపరచాలని ప్రభుత్వం ప్రతిపాదిస్తున్నదా; అయితే, ఆ వివరాలేమిటి?

గౌ. మహిళాభ్యుదయం & శిశు సంక్షేమ శాఖ మంత్రి (శ్రీమతి పరిటాల సునీత)ః

అ) రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలలో (ఎడబ్ల్యుసిలు) సమగ్ర శిశు అభివృద్ధి సేవల (ఐసిడిఎస్) క్రింద పిల్లలకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నది. అంగన్‌వాడీ కేంద్రం (ఎడబ్ల్యుసి)లో రేషన్‌ను ఇంటికి తీసుకువెళ్లడం పథకం క్రింద 7 నెలల నుండి 3 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు బాలామృతాన్ని (వీనింగ్ ఆహారం), 3 సంవత్సరాల నుండి 6 సంవత్సరాల వయస్సు పిల్లలకు మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నది.

ఆ) అవునండీ. ఎడబ్ల్యుసి భవనాల నిర్మాణం కోసం ఏసిఐపి మరియు ఎంజిఎన్ఆర్ఇజిఏ క్రింద ప్రభుత్వం నిధులను సమకూర్చడమయింది.

ఇ) అవునండీ. మునిసిపల్ పరిపాలన & పట్టణాభివృద్ధిశాఖ ద్వారా 7662 ఎడబ్ల్యుసిలలో మరుగుదొడ్లు, త్రాగునీరు, ఎలక్ట్రిసిటి, పిల్లలను ఆకర్షించేటట్లు గోడలకు పెయింటింగులు (యానిమేషన్స్), అంగన్‌వాడీ వర్కర్లకు సామర్థ్య రూపకల్పన, పట్టణ ప్రాంతాలలో భోధనా మరియు అభ్యాసన సామాగ్రిని సమకూర్చడం వంటి మౌలిక సదుపాయాలను సమకూర్చడం ద్వారా అంగన్‌వాడీల ప్రమాణాలను మెరుగుపరచేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పంచాయతీరాజ్ మెరుగుపరచేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పంచాయతీరాజ్ & గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా ప్రధాన గ్రామ పంచాయతీలు, మండల ప్రధాన కార్యస్థానాలలో అవే కార్యక్రమాలను ప్రతిపాదించడమయింది.

శ్రీ మోదుగుల వేణుగోపాల రెడ్డి (గుంటూరు పశ్చిమం)ః అధ్యక్షా, మంత్రిగారి సమాధానం చూస్తే ICDS Programme is basically the foundation for health of the nation. ఇటీవల నిర్వహించిన ఫ్యామిలీ హెల్త్ సర్వేలో 35శాతం తక్కువ బరువు, 38శాతం ఎదుగుదలలేని పిల్లలు, 58 శాతం రక్తహీనతతో ఉన్న పిల్లలు జన్మిస్తున్నారని తెలిసింది. అయితే దీనిని అంగ్‌వాడీలకు ముందు తరవాత తీసుకుంటే మన రాష్ట్రంలో ఇంకా బాల్యవివాహాల జరుగుతున్నాయి. ఐసిడిఎస్, అంగన్‌వాడీ కేంద్రాలలో మీరు ప్రవేశం కల్పించేటపుడే మీరు 18 సంవత్సరాలలోపు వయసున్న గర్భిణీ స్త్రీలను కూడా మీరు చేర్చుకుంటున్నారా? బాల్య వివాహాల నిరోధక చట్టం, 2006 కింద ఇప్పటివరకు మీరెన్ని కేసులు పెడుతున్నారు? బాల్యవివాహాలను నిరోధించడానికి వెళ్లినపుడు అధికారులమీద దాడులు చేస్తున్నప్పుడు బాల్యవివాహాలను అరికట్టగలుగుతున్నారా? న్యూట్రిషన్ తక్కువగా తీసుకోవడంతో తక్కువ

బరువుతో పుడుతున్న పిల్లలు అంగన్‌వాడీ సెంటర్లలో చేరిన తరవాత వారికి ఆహారం పెట్టడంవలన వారికి ఏమి ఉపయోగం కలుగుతుంది? అంగన్‌వాడీల కంటె ముందు తీసుకోవాల్సిన చర్యలను తీసుకోవడంలేదు. దానివలన పూర్తి యంత్రాంగం విఫలమైనట్లు నేను భావిస్తున్నాను. దానికోసం కేంద్ర ప్రభుత్వం ఈరోజు రూ.7500కోట్లు మంజూరు చేస్తే మన రాష్ట్రానికి ఎంత నిధులు ఇచ్చారు? మౌలికసౌకర్యాలు లేని అంగన్‌వాడీ పాఠశాలలను మేం ప్రజాప్రతినిధులుగా వెళ్లి చూసినపుడు చాలా బాధాకరంగా ఉంటున్నది. నిన్ననే ముఖ్యమంత్రిగారు చొరవవల్ల ఐసీడిఎస్‌తో మునిసిపల్ పరిపాలన పట్టణాభివృద్ధి శాఖ ప్రీస్కూల్స్‌ను అంగన్‌వాడీ సెంటర్లను కలిపి చేయాలని నిర్ణయానికొచ్చారు. అంగన్‌వాడీ కేంద్రాలలో తెల్ల బియ్యం ఇవ్వడంవలన పోషకాలు అందడంలేదు. కాబట్టి చిరుధాన్యాలను ఏమైనా ఇవ్వబోతున్నారా అనేది చెప్పాలి. అదే విధంగా అంగన్‌వాడీ టీచర్లను ఎన్నికల విధులకు, ఇతర విధులకు వేస్తున్నారని మా దృష్టికి వచ్చింది. వారిని అంగన్‌వాడీలకు మాత్రమే వినియోగిస్తే బాగుంటుది. అంగన్‌వాడీ కేంద్రాలకు నెలకు రూ.3000 ఇంటి అద్దెగా చెల్లిస్తున్నారు. అయినా పిల్లలకు సరిపడినంత గాలి, వెలుతురు ఉండేలా ఆడుకోవడానికి సరైన స్థలం లేని ఇళ్లు కావడంవలన చాలా ఇబ్బంది కలుగుతున్నది. కాబట్టి మంత్రిగారు రాబోయే రోజులలో అంగన్‌వాడీ కేంద్రాలకు ఎటువంటి మౌలికసౌకర్యాలు కల్పించబోతున్నారు? ఇపుడు జీతం పెంచడంవలన అంగన్‌వాడీ టీచర్లు కూడా సంతోషంగా ఉన్నారు. అందుకు అవసరమైన మౌలికసవతులు కల్పిస్తే మంచి ఫలితాలు సాధించవచ్చు. సిఎస్‌ఆర్‌కింద ఐటిసి లాంటి సంస్థలు అంగన్‌వాడీ సెంటర్లను ఎందుకు దత్తత తీసుకోవడంలేదో అర్థం కావడంలేదు. మీరు మహారాష్ట్ర వెళ్లివచ్చారు. పది ప్యారామీటర్లలో వారు వివిధ కార్యక్రమాలు చేపట్టి వారు ఐఎస్‌ఓ సర్టిఫికెట్ సాధించి మన రాష్ట్రం కంటె చాలా ముందున్నారు. మన రాష్ట్రంలోని అంగన్‌వాడీ సెంటర్లకు కూడా ఐఎస్‌ఓ సర్టిఫికెట్ సాధించాలంటే సిఎస్‌ఆర్‌ను భాగస్వాములను చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. శాసనసభ్యులకు ఐసిడిఎస్ కార్యక్రమాల మీద పూర్తి అధికారం ఇస్తే మంచి ఫలితాలు వస్తాయి. కాబట్టి మంత్రిగారు స్పష్టమైన వైఖరితో సమాధానం చెప్పాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ గొల్లపల్లి సూర్యారావు (రాజోలు)ః అధ్యక్షా, అత్యంత చిరుప్రాయంలోనే అంటే మూడు సంవత్సరాల వయసులోనే చిన్నపిల్లలను అంగన్‌వాడీ సెంటర్లలో చేర్చి వారి భవిష్యత్తును తీర్చిదిద్దే ప్రయత్నం ప్రభుత్వం చేస్తున్నది. మూడు సంవత్సరాల వయసు అంటే ఆ బిడ్డకు తన పరిస్థితి ఏమిటో తనకే తెలియదు. అలా పిల్లల జీవితాలకు ప్రారంభ దశ అంగన్‌వాడీ కేంద్రాలు. నా నియోజకవర్గంలోని 64 అంగన్‌వాడీ కేంద్రాలకు భవన నిర్మాణం జరిగింది. కావలసిన కరెంటు, టాయిలెట్స్, తాగునీటి సదుపాయం కొన్ని కేంద్రాలకు లేనటువంటి పరిస్థితి ఉంది. అంగన్‌వాడీలలో పనిచేసే టీచర్లు, ఆయాలు అక్కడ పనిచేయడం వారి జీవితాలలో ఒక అదృష్టంగా భావిస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు అవసరమైన టీచర్లను, ఆయాలను మనం నియమించాం. రాజోలు నియోజకవర్గంలోని 64 అంగన్‌వాడీ కేంద్రాలకు ఒకేరోజు వంటపాత్రలను కూడా అందించడం జరిగింది. మూడు నుంచి ఆరు

సంవత్సరాలలోపు పిల్లలు మాత్రమే అంగన్‌వాడీ కేంద్రాలకు వెళతారు. ఆరు సంవత్సరాలనుంచి పిల్లలు రెగ్యులర్ పాఠశాలకు వెళతారు. అంగన్‌వాడీ సెంటర్లలో చేరే పిల్లల తల్లిదండ్రులను చూస్తే వారిలో ఎక్కువ మంది కూలీలు, వ్యవసాయ కూలీలు, కార్మికుల పిల్లలు మాత్రమే వాటిలో చేరుతున్నారు. మనం కూడా చిన్నప్పుడు మనకు చదువుల చెప్పిన ఉపాధ్యాయులను గౌరవిస్తుంటాం. ఇప్పటి పిల్లలు కూడా పెద్దవారైన తరవాత మేం అంగన్‌వాడీ కేంద్రాలలో చదువుకున్నామని చెప్పే పరిస్థితి ఈ రాష్ట్రంలో ఏర్పడింది. అంగన్‌వాడీ కేంద్రాలలో కావల్సిన మౌలికవసతులు కల్పించాలని కోరుతున్నాను. అవసరమనుకుంటే దానికోసం ప్రత్యేకంగా ప్రభుత్వం శ్రద్ధ చూపాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డా.కె.అప్పలనాయుడు (గజపతినగరం): అధ్యక్షా, ధన్యవాదాలు. మా జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి. చాలా కేంద్రాలలో పనులు ప్రారంభమయ్యాయి. కొన్ని కేంద్రాలలో మాత్రమే పనులు పూర్తికాక సగంలో ఆగిపోయాయి. ఎందుకని అడిగితే యాన్యువల్ ప్రోగ్రామ్ ఇంప్లిమెంటేషన్ ప్లాన్ (ఎపిఐపి) కార్యక్రమం కింద కేంద్ర ప్రభుత్వం నుంచి రావలసిన నిధులు రాకపోవడంవలన నిర్మాణాలు మధ్యలోనే ఆగిపోయాయని చెప్పారు.

10.10 AM

అధ్యక్షా, ఏదైతే ఎన్ఆర్ఈజిఎస్ కింద మనం అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణం చేపట్టామో అవి పూర్తయ్యాయి. APIP నుంచి తీసుకు వచ్చిన అంగన్‌వాడీ భవనాల నిర్మాణం పూర్తి కాలేదు. దానికి ఏదైనా నిధులు ఇచ్చి పూర్తి చేయవలసిన అవసరముందని మీద్వారా తెలియచేస్తున్నాను. పౌష్టిక ఆహారం విషయంలో మా గ్రామీణ ప్రాంతాల్లో తల్లిదండ్రులు ఇద్దరూ పనులకు వెళితే గానీ జరగని జీవన పరిస్థితులు ఉన్నప్పుడు కచ్చితంగా అంగన్‌వాడీ సెంటర్లకు పంపించడం కూడా జరుగుతున్నది. నేను చాలా సెంటర్లలో తిరిగి బియ్యం నాణ్యత చూశాను. నాణ్యత చాలా దారుణంగా ఉంది. ఆయా కేంద్రాల్లో బ్రోకెన్ రైస్ ఎక్కువగా ఉంది. High deskilled rice కూడా ఎక్కువగా రావడం వలన పిల్లల్లో మాల్ న్యూట్రిషన్‌కు దారితీస్తుంది. మాల్ న్యూట్రిషన్ వలన వచ్చే ఇబ్బందులు మీకు కూడా తెలుసు. అలాంటి ఇబ్బందులు రాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అంగన్‌వాడీ టీచర్లు 30 రోజులలో ఏడెనిమిది రోజుల నుంచి 10 రోజుల వరకు వివిధ స్థాయిలలో సమావేశాలకి వెళ్లడం వలన అక్కడ పిల్లలకు ఇబ్బంది అవుతుంది కాబట్టి అవన్నీ క్రమబద్ధీకరించి, పరిమితిగా ఒకటి, రెండు రోజుల సమావేశం పెట్టుకుని ఎక్కువగా పిల్లలను పౌష్టికాహారం ఇవ్వడంలో, మంచి క్రమశిక్షణ నేర్పడంలో మనం చర్యలు తీసుకుంటే బాగుంటుందని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః మినిస్టర్ గారూ, గౌరవ సభ్యులు సుబ్బారావు గారు ఇంతకు ముందు కూడా రెండు పాయింట్లు రెయిజ్ చేశారు. అవన్నీ వాస్తవాలు. ఎందుకంటే అంగన్‌వాడీల మీద ప్రభుత్వం ఎంత దృష్టి పెడుతుందో గ్రామస్తులు గానీ, గ్రామాల్లోని ప్రజా ప్రతినిధులు దృష్టి పెట్టకపోవడం వలన చాలా మిస్‌యూజ్ జరుగుతున్న మాట వాస్తవం. ఎందుకంటే ఏ అంగన్‌వాడీ కేంద్రానికైనా సర్‌ప్రైజ్ విజిట్‌కు వెళ్లండి. అటెండెన్స్ 80 శాతం, 90 శాతం రాస్తారు. కానీ అక్కడ పిల్లలు నలుగురైదుగురు మాత్రమే ఉంటారు. మిగతా రేషన్ మొత్తం తీసేసుకుంటున్నారు. అదే విధంగా భవనాలు లేకపోవడం వలన, అద్దె భవనాల్లోనో, పాకల్లోనో పెట్టుకోవడం లాంటి చాలా సమస్యలున్నాయి. ప్రభుత్వం చాలా ఫోకస్ చేస్తున్నప్పటికీ కూడా అమలు చేయడంలో మీరు శ్రద్ధ తీసుకోవలసిన అవసరముంది. Now I request the Minister.

(ఈ సందర్భంలో శ్రీ పి.విష్ణుకుమార్ రాజు మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతి గారిని కోరారు)

శ్రీ పి.విష్ణుకుమార్ రాజుః అధ్యక్షా, ఏదైతే అంగన్‌వాడీ కేంద్రాలున్నాయో కనీసం నాలుగు నెలలకొకసారి పిల్లలతో బాటు తల్లిదండ్రులకి కూడా ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాలు అన్నిచోట్లా అందుబాటులోకి వచ్చాయి కాబట్టి అక్కడ కూడా పరీక్షలు అన్నీ చేస్తే వాళ్ల భవిష్యత్తు బాగుంటుంది. కాబట్టి తప్పనిసరిగా చేయాలి.

(ఈ సందర్భంలో కొంత మంది సభ్యులు ట్రెజరీ బెంచెస్ నుంచి మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలని కోరసాగారు)

మిస్టర్ స్పీకర్ః చాలా మంది సభ్యులు మాట్లాడటానికి అవకాశం ఇవ్వమంటున్నారు. కానీ మినిస్టర్ గారూ, మీరు సమాధానం చెప్పండి. ఇది చాలా ముఖ్యమైన సబ్జెక్ట్. మహారాష్ట్రలో మేము చూశాం. ఆ ఊరిలో తల్లిదండ్రులు వెళ్లి ఆయా సెంటర్లలో కాసేపు కూర్చుంటారు. పిల్లలకు చదువు ఎలా చెబుతున్నారు, ఏమి పెడుతున్నారో చూస్తారు. ఆ ఊరిలో పెళ్లి జరిగినా లేదా ఏదైనా శుభకార్యం జరిగినా అంగన్‌వాడీ సెంటర్‌ను బలోపేతం చేయడం కోసం డొనేషన్స్ ఇస్తారు. బియ్యము, పాలు, పప్పు లాంటివి ఇస్తుంటారు. ఆవిధంగా అందరూ చేయాలి. ఇది చాలా ఇంపార్టెంట్ సబ్జెక్ట్. Kindly take care of and pay more attention. Minister garu....

శ్రీమతి పరిటాల సునీతమ్మః అధ్యక్షా, గౌరవ సభ్యులు వేణుగోపాల్ రెడ్డి గారు అడిగిన దానికి సమాధానం చెబుతున్నాను. 850 బాల్య వివాహాలను ఆపడం జరిగింది. గోరుముద్దల కింద 7 నెలల నుంచి 3 సంవత్సరాల పిల్లలకు సాధారణంగా ఇచ్చే బాలామృతంతో పాటు ప్రతీరోజు మినీభోజనం, వంద ఎం.ఎల్. పాలు, ఉడికించిన గుడ్డు, 5 గ్రాముల నూనె కూడా అదనంగా ఇవ్వడం జరుగుతుంది. 3 సంవత్సరాల నుంచి 6 సంవత్సరాల వయస్సు పిల్లలకు సాధారణంగా ఇచ్చే మధ్యాహ్న భోజనంతో బాటు ప్రతీ రోజు 100 ఎం.ఎల్.పాలు, ఉడికించిన గుడ్డు, 50 గ్రాముల బాలామృతం అదనంగా

ఇవ్వడం జరుగుతుంది. 42,642 మంది పిల్లలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూ.4.50 పైసలకు, రాష్ట్ర ప్రభుత్వం రూ.10.50 పైసలు కలిపి ఒక్కొక్కరికి రూ.15/- ఖర్చు చేయడం జరుగుతుంది. గోరుముద్దల కొరకు ప్రతీ నెలకు రూ.64 లక్షలు ఖర్చు చేస్తున్నాం. ఒక సంవత్సరానికి సుమారు రూ.8 కోట్లు ఖర్చు చేస్తున్నాం. కంపెనీలు, సిఆర్‌సి కింద అంగన్‌వాడీలను దత్తత తీసుకోవడం గురించి కూడా మాట్లాడారు. సభ్యులు ఇచ్చిన సలహాలు తీసుకుని ముందుకు వెళతాం. ఇప్పటికే విశాఖపట్టణం జిల్లాలో ఎన్‌ఆర్‌ఐలు ముందుకు వచ్చి అంగన్‌వాడీ స్కూళ్లను కూడా దత్తత తీసుకోవడం జరిగింది. గౌరవ సభ్యులు ఇక్కడే ఉన్నారు కాబట్టి నియోజక వర్గాల వారీగా ఎవరైనా ముందుకు వచ్చి దత్తత తీసుకుంటే బాగుంటుంది. ఇది చాలా మంచి ప్రోగ్రామ్. చాలా పేద పిల్లలు ఉంటారు కాబట్టి దత్తత తీసుకుంటే బాగుంటుందని మేము కూడా కోరుకుంటున్నాము. తక్కువ బరువున్న పిల్లలకు న్యూట్రిషన్ ఫుడ్ కూడా పెడుతున్నాము. ఎన్‌ఆర్‌సిలో పెట్టడం జరిగింది. భారత ప్రభుత్వం రూ.67 కోట్లు ఇవ్వడం జరిగింది. సిఎస్‌ఆర్ కింద విశాఖపట్టణంలో అంగన్‌వాడీ కేంద్రాలను అభివృద్ధి చేస్తున్నాం. సంపూర్తిగా టాయిలెట్స్ కూడా ఉన్నాయి. తాగునీరు ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలు కూడా ఉన్నాయి. తూర్పుగోదావరి, నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యుత్ పనులు కూడా పూర్తయ్యాయి. అంగన్‌వాడీలో విజయనగరం, తూర్పు గోదావరి, కృష్ణా, చిత్తూరు, నెల్లూరు జిల్లాల్లో కూడా పూర్తవుతున్నాయి. అంగన్‌వాడీలకి వెలుగు అనే ప్రోగ్రామ్ పెట్టి గతంలో ఉన్న విధంగా కాకుండా ఇప్పుడు బాగా వెలుగు వచ్చేలాగా మా గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ఆశీస్సులతో ప్రతీ అంగన్‌వాడీ స్కూళ్లకు కూడా వెలుగు రావాలనే ఆలోచనతో చాలా మంది ఎన్‌జిఓలు కూడా ముందుకు వస్తున్నారు కాబట్టి వాళ్ల ద్వారా కూడా మేము నిధులు తీసుకుని అంగన్‌వాడీలకి వెలుగు వచ్చేలా చేస్తున్నాం. ఒక మంత్రి, ఒక అధికారి అనే కాకుండా ఎంఎల్‌ఏలు గానీ, అక్కడుండే ప్రజా ప్రతినిధులు కూడా అక్కడకు వెళ్లి అంగన్‌వాడీ స్కూళ్లలో సక్రమంగా జరుగుతున్నదా, లేదా, అన్నం పెడుతున్నారా, లేదా, గ్రుడ్డు పెడుతున్నారా, లేదా అనే అంశాలు వాళ్లు కూడా తెలుసుకోవాలని మీద్వారా గౌరవ సభ్యులను కోరుతున్నాను. గౌరవ సభ్యులు సుబ్బారావు గారు అడిగిన దానికి, అక్కడ ఇబ్బందికరంగా ఉందని మా దృష్టికి కూడా వచ్చింది. విచారణ చేసి సంబంధిత అధికారులపై మేము చర్యలు తీసుకుంటాము.

ప్రశ్న నెం.3254(99) **టి.టి.డి.చే ఆర్జిత సేవా టిక్కెట్ల జారీలో అవకతవకలు**

శ్రీ చింతల రామచంద్రా రెడ్డి, ఎం.ఎల్.ఏ.,

గౌరవనీయులైన దేవాదాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) తిరుమలకు వస్తున్న భక్తులకు ఆర్జిత సేవా టిక్కెట్లను జారీ చేయడంలో పెద్ద ఎత్తున చోటు చేసుకున్న అవినీతి మరియు అక్రమాలను ప్రభుత్వం దృష్టికి తీసుకు రావడమయిందా ;

ఆ) కొంత మంది టిటిడి ఉద్యోగులు అట్టి అక్రమాలకు పాల్పడుతున్న విషయం వాస్తవమేనా ; అయితే, వారిపై ఏదేని చర్యను తీసుకోవడమయిందా ;

ఇ) భక్తులకు ఆర్జిత సేవా టిక్కెట్లను జారీ చేయడంలో అక్రమాలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టం చేయడానికి ప్రభుత్వం తీసుకునే చర్యలేమిటి ;

ఈ) ఆర్జిత సేవా టిక్కెట్లను జారీ చేయడంలో అక్రమాలను నియంత్రించడానికి టిటిడి ఏదేని వ్యవస్థను రూపొందించిందా ; అయితే, ఆ వివరాలేమిటి ?

దేవాదాయ శాఖ మంత్రి (శ్రీ పైడికొండల మాణిక్యాలరావు) :

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ) అక్రమాలు చోటు చేసుకోలేదు.

ఈ) అవునండీ. వెంకటేశ్వర స్వామి భక్తులకు వివిధ ఆర్జిత సేవల టిక్కెట్లను జారీ చేయడంలో అక్రమాలను నియంత్రించి/నివారించడానికి ఇది వరకే అవసరమైన చర్యలను తీసుకోవడమయింది.

శ్రీ పెందుర్తి వెంకటేశ్ : అధ్యక్షా, తిరుమల తిరుపతి దేవస్థానం టిక్కెట్ల విషయంలో ఏమి జరుగుతున్నది, ఎలా జరుగుతున్నదో అర్థం కాని విషయం. కొన్ని సందర్భాల్లో మనకు సంబంధించిన వారెవరైనా ఆర్జిత సేవా టిక్కెట్లు కావాలన్నా, లేదా రూ.300 టిక్కెట్లు కావాలన్నా అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. కానీ అక్కడ దళారులను పట్టుకుంటే వారికి ప్రోటోకాల్ వారికి వచ్చే దర్శనం కంటే మంచి దర్శనాలు అందుతున్నాయన్న విషయం చాలాసార్లు నా దృష్టిలోకి వచ్చింది. మనం ఆన్‌లైన్ విధానం పెట్టి రూ.300 టిక్కెట్లు ఇస్తున్నాం. మెట్లపై నడచి వచ్చే వారికి దర్శన సౌకర్యం కలిగించడం లేదు. అది కూడా ఎక్కువ మంది అయ్యారు 20,000 కు మించి ఇవ్వలేమని ఈ మధ్య కాలంలో దానిని కూడా తగ్గించడం జరిగింది. రూ.300 టిక్కెట్లు అందుబాటులోకి రాకపోవడం వలన నడిచైనా దర్శనం చేసుకోవాలనే సౌకర్యం చూసుకుని భక్తులు నడక దారిని ఎన్నుకుంటున్నారు. ఈ విషయంలో టిటిడి వారు చర్యలు తీసుకుని నడచి వచ్చే వారికి గానీ, అక్కడకు వెళ్లి కూడా అందరూ ఆన్‌లైన్‌లో తీసుకునే

పరిస్థితుల్లో లేరు. చదువుకోని వాళ్లు చాలా మంది ఉన్నారు. కాబట్టి అటువంటి వాళ్లకు కూడా దళారుల బెడద లేకుండా టిక్కెట్లు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పైడికొండల మాణిక్యాలరావు : అధ్యక్షా, వెంకటేశ్ గారు చెప్పిన దానికి ఇప్పుడు టిటిడిలో దళారీ వ్యవస్థకు అవకాశమే లేదు. గౌరవ సభ్యులు గానీ ఎవరైనా సిఫారసు లెటర్ ఇచ్చిన దానిని సమ్మతించినప్పుడు ఆ లెటర్ ఇచ్చిన వాళ్లకు కూడా మెసేజ్ వెళుతుంది. ఆ మెసేజ్ వెళ్లినప్పుడు ఒకవేళ వీళ్ల లెటర్ నుంచి కాకపోతే వీరు తెలియజేయడం వారిని అక్కడ పట్టుకోవడం కూడా జరుగుతుంది. అక్కడ ఆధార్ లింకప్ చేయడం, ఫింగర్ ప్రింట్స్ తీసుకోవడం, లెటర్‌ని ఎవరైతే సిఫారసు చేశారో వాళ్లకు పంపడం దీనిద్వారా టెక్నాలజీ పరంగా అన్నిరకాలుగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరిగింది. దీనితోపాటుగా సమగ్రమైన విజిలెన్స్‌ని కూడా వేసి ఆ విషయంలో కూడా అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతోంది.

10.20 AM

అట్లాగే గౌరవ సభ్యులు పెందుర్తి వెంకటేశ్ గారు చెప్పినట్లు నడిచి వచ్చే భక్తులు పెరిగిన మాట వాస్తవం. గతంలో రెండు మూడు వేల మంది వచ్చేవాళ్లు కానీ ఇవాళ ఇరవై నుంచి 25 వేల వరకు నడుచుకుంటూ భక్తులు వస్తున్నారు. అందుకే వీళ్లకు కూడా నడిచి వచ్చి మళ్లా క్యూలో వేచి ఉండే పరిస్థితి లేకుండా దార్లో వీళ్లకు ఒక స్లాట్‌ని ఇవ్వడం ద్వారా కరెక్టుగా టైమ్‌కే దర్శనం చేసుకునే విధంగా సౌకర్యాన్ని కల్పించే విధంగా ఆ రకమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. దీని విషయంలో గౌరవ సభ్యులు వెంకటేశ్ గారి దగ్గర ఇంకా ఏమైనా సమాచారం ఉంటే వ్యక్తిగతంగా వారితో మాట్లాడి ఎక్కడా లోపాలు లేకుండా చేయడం జరుగుతుంది. టిటిడి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని అన్ని రకాల చర్యలను తీసుకుంటోంది. దీనికి మించి ఇంకేదైనా సమాచారం గౌరవ సభ్యుల దగ్గర ఉంటే మాకు తెలియజేస్తే దానిని కూడా పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తాం.

MR.SPEAKER: Question No.3460 (100) is postponed at the request of the Member.

Now, Short Notice Questions.

Question No.186 is postponed at the request of the Member.

Now, Question No.208 Minister for Marketing.

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.208 (100–బి)

శ్రీ ఎస్.వి.ఎస్.వి.వర్మ, ఎమ్మెల్యే.

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రైతులు వారి వ్యవసాయ క్షేత్రాల నుండి ధాన్యాన్ని రవాణా చేసేందుకు వినియోగిస్తున్న కాలినడక రోడ్లు అందుకు అనుగుణంగా లేవన్న విషయం వాస్తవమేనా?

ఆ) రైతులు వారి వ్యవసాయ క్షేత్రాల నుండి ధాన్యం రవాణా పై బస్తా ఒక్కింటికి రూ.50/–ల నుండి రూ.70/– లు ఖర్చు చేస్తున్నారన్న విషయం వాస్తవమేనా?

ఇ) అయితే, గౌరవ ముఖ్యమంత్రిగారు చేపట్టిన పట్టిసీమ, పురుషోత్తమపట్నం ఎత్తిపోతల పథకాల క్రింద లక్షలాది ఎకరాలలో రెండవ పంటను పెంచడం వల్ల పెరుగుతున్న డిమాండును తీర్చే విధంగా అట్టి కాలినడక రోడ్లను అభివృద్ధి చేసేందుకు ఏదైనా ప్రతిపాదన ఉందా?

గౌరవనీయులైన మార్కెటింగ్, గిడ్డంగులు, పశు సంవర్ధకం, డెయిరీ అభివృద్ధి, మత్స్య అభివృద్ధి సహకార శాఖ మంత్రి (శ్రీ సిహెచ్.ఆదినారాయణ రెడ్డి)

అ) వాస్తవమే. ధాన్యాన్ని రవాణా చేసేందుకు వినియోగిస్తున్న కాలినడక రోడ్లు అనుగుణంగా లేవన్న విషయం వాస్తవమే.

ఆ) రూ.50/–ల నుండి రూ.70/– లు ఒక బస్తాకు ఖర్చు అవుతుందన్న విషయం వాస్తవం కాదు.

ఇ) గౌరవ ముఖ్యమంత్రి గారి చొరవతో పట్టిసీమ, పురుషోత్తమపట్నం ఎత్తిపోతల పథకాల క్రింద లక్షలాది ఎకరాలలో రెండవ పంటను పెంచడం వల్ల పెరుగుతున్న డిమాండును తీర్చే విధంగా పుంత రోడ్లు గానీ, కాలినడక రోడ్లను గానీ మా మార్కెటింగ్ కమిటీల ద్వారా ఏర్పాటు చేయలేదనే విషయం వాస్తవం.

శ్రీ ఎస్.వి.ఎస్.వి.వర్మ (పిఠాపురం): ధన్యవాదాలు అధ్యక్ష. ఇది వరకు తెలుగుదేశం పార్టీ హయాంలో 2004 సంవత్సరానికి ముందు, రైతులు చాలా వరకు వ్యవసాయ పొలాలకు సైకిళ్ల మీద, స్కూటర్ల మీద, ట్రాక్టర్ల మీద ధాన్యాన్ని తెచ్చుకోవడానికి చాలా పుంత రోడ్లను గౌరవ ముఖ్యమంత్రి శ్రీ

నారా చంద్రబాబు నాయుడు గారు శాంక్షన్ చేయడం జరిగింది. అప్పుడు కొంత వరకే అయ్యాయి. ఇప్పుడు ఇంకా చాలా వరకు పెండింగ్ ఉండిపోయాయి. ఇప్పుడు రైతులకు ఒక పంట కూడా పండలేని పరిస్థితికి మా నియోజకవర్గం వచ్చేసరికి, అటువంటి పరిస్థితుల్లో పురుషోత్తమపట్నం ద్వారా ఆయకట్టుకు సాగు నీరు ఇవ్వడం జరిగింది. దాదాపు 70 వేల ఎకరాల్లో రెండు పంటలు పుష్కలంగా పండే పరిస్థితి పిఠాపురం నియోజక వర్గం గానీ, పత్తిపాడు గానీ, అదేవిధంగా అన్ని నియోజకవర్గాల్లో వచ్చింది. ఇటువంటి పరిస్థితుల్లో రైతుకు కొంత మేలు జరగాలి. ఎందుచేతంటే 2014-15 సంవత్సరంలో ట్రాన్స్‌పోర్టుకు సంబంధించి రైతులకు చాలా డబ్బులు ఇవ్వడం జరిగింది. ఆ డబ్బులు కూడా అప్పుడున్న డిఎం సివిల్ సప్లైస్ రూ.7 కోట్లు రైతుల డబ్బులను మోటర్ సైకిళ్ల నెంబర్లు పూర్తి చేసి, వేరియస్ కార్ల నెంబర్లను పెట్టి ఆ డబ్బులన్నీ కాజేయడం జరిగింది. అది కూడా ఎంక్వైరీకి ముఖ్యమంత్రి గారు రాశారు. ఈ విధంగా మనం ట్రాన్స్‌పోర్టుకు ఖర్చు ఇచ్చే దాని కంటే, శాశ్వతంగా ఉండటానికి పుంత రోడ్లను హండ్రెడ్ పర్సెంట్ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నది. రూ.50/-లు ఖర్చు అవుతుందా అని ప్రశ్నలో అడిగితే లేదని మంత్రిగారు సమాధానమిచ్చారు అది కరెక్టు కాదు. మినిమమ్ రూ.50 లు ఖర్చవుతుంది. ఆ పొలాల నుండి తీసుకురావడానికి ఎడ్ల బండికి ఇస్తే బస్తాకు రూ.50 లేక రూ.70 అడుగుతున్నారు. దయచేసి తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరేదేమంటే, కనీసం ఒక్కొక్క మండలానికి ఒక నాలుగైదు పుంతలైనా సరే, ఎందుకంటే ప్రతి నియోజకవర్గంలో మూడు మండలాలు ఉంటాయి. కాబట్టి 15 పుంత రోడ్లైనా సరే ఇవ్వడం వలన రైతులను ఆదుకున్నట్లు అవుతుంది. ఎందుకంటే, చంద్రబాబు నాయుడు గారు అధికారంలోకి వచ్చిన తర్వాత ఇది రైతు ప్రభుత్వం. మరి రైతులను ఎన్నో విధాలుగా, ఇటు సాగు నీరు అటు వ్యవసాయ సబ్సిడీనిస్తూ, ఇన్ని రకాలుగా మనం మేలు చేస్తున్నాము. ట్రాన్స్‌పోర్టు మీద కూడా ముఖ్యమంత్రి గారు దృష్టి పెట్టి మాకు ఉపకారం చేయండని రైతులందరూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎమ్మెల్యేలను అడుగుతున్నారు. కాబట్టి దయచేసి మంత్రి గారు కనీసం మార్కెట్ యార్డ్ ఫండ్స్ నుంచైనా సరే, ఎందుకంటే మా నియోజకవర్గం మార్కెట్ యార్డులో ఫండ్స్ ఉన్నాయో, ఆ ఫండ్స్‌ను ఉపయోగించి నరేగాకు మ్యాచింగ్ చేస్తే రైతులకు ఎంతో మేలు చేసినట్లు అవుతుందని గౌరవ మంత్రి గారిని తమరి ద్వారా కోరుతున్నాను. ఎందుకంటే తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో కార్యక్రమాలను రైతు కోసం చేశాము. రైతులందరూ గ్రామాలకు వెళ్లినప్పుడు, ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం సందర్భంలో వెళ్లినప్పుడు కూడా ముఖ్యమంత్రి గారు గ్రామాల్లో రోడ్లు వేయిస్తున్నారు, అన్నీ చేస్తున్నారు, చంద్రన్న బాటలో బోలెడు రోడ్లు వస్తున్నాయి, కనీసం పొలాలకు వెళ్లడానికి మాకు పుంత రోడ్లను ఇవ్వమని అడుగుతున్నారు. కొన్ని నియోజకవర్గాల్లో అవకాశం లేకపోవచ్చు గానీ, మా

నియోజక వర్గంలో మా జిల్లాలో చాలా ఇబ్బంది పడుతున్నాము. కాబట్టి దయచేసి మంత్రి గారు వాస్తవానికి దగ్గరగా ఆలోచించి మార్కెట్ యార్డ్ నిధులను ఉపయోగించి, మా ప్రాంత రైతులకు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ని క్రియేట్ చేయడానికి రోడ్లకు ఇవ్వాల్సిందిగా తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ చింతమనేని ప్రభాకర్ (దెందులూరు)ః అధ్యక్షా, మార్కెట్ యార్డుల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని వేరే సభ్యులు ప్రశ్న వేయడం జరిగింది. కానీ నాకు ఉన్న అవసరాల దృష్ట్యా రైతాంగాన్ని దృష్టిలో పెట్టుకొని మా జిల్లాలో ఉన్న అప్‌ల్యాండ్ ఏరియాలో, ఈ కొబ్బరిలో కోకో పెంచుతారు. దానికి వచ్చే ఆదాయం ఎకరానికి డెబ్బై ఎనభై వేల వరకు వస్తుంది. పెద్దపెద్ద రైతులందరూ చిన్న చిన్న రైతాంగానికి ఆ పొలాలను కౌలుకిచ్చి బ్రతుకుతున్నారు. ఇప్పుడు వచ్చిన ప్రధానమైన సమస్య ఏమంటే, ఈ కోకో గింజలను ఒక్క క్యాడ్‌బరీ కంపెనీ వాళ్లే కొంటారు. వాళ్లందరూ ఒక్క మాట మీదకి వచ్చి 2014–15లో రూ.220 అమ్మే కోకో గింజలను, ఈరోజు రూ.100 లేక రూ.120కి మించి ఎవరు కూడా కొనుగోలు చేయడం లేదు. గౌరవ మంత్రి గారు ముఖ్యమంత్రి గారు కూడా సభలో ఉన్నారు కాబట్టి, దీని మీద చొరవ తీసుకొని అప్‌ల్యాండ్ ఏరియాస్‌లో ఏవైతే మార్కెట్ యార్డులు ఉన్నాయో, అక్కడ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి. ఈరోజు దేశీయ అవసరాల కంటే తక్కువ మన దగ్గర ఉత్పత్తి అవుతుంది. విదేశాల నుండి ఈ నట్స్‌ని దిగుమతి చేసుకుంటూ, ఇక్కడంతా సిండికేట్లుగా ఏర్పడి, దానిని ప్రోత్సహించి మనం సబ్సిడీనిచ్చి మొక్కలు పెంచి, కాసిన తర్వాత ఈరోజు రైతాంగమంతా నష్టపోయే పరిస్థితి వచ్చింది. పదే పదే రైతాంగం అడుగుతున్నారు. మార్కెటింగ్ శాఖా మంత్రి గారు తప్పనిసరిగా ఈ కోకో గింజలను కొనుగోలు చేసే కొనుగోలు కేంద్రాలను మా జిల్లాలో ఏర్పాటు చేయాల్సిందిగా తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ అయితాబత్తుల ఆనందరావు (అమలాపురం)ః ధన్యవాదాలు అధ్యక్ష. ఇప్పుడు రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి గారి నిర్ణయం వల్ల ఏ ఊరికాఊరు మినీ గోడౌన్స్‌ని మార్కెటింగ్ శాఖ వారు వ్యవసాయ సహకార సంఘాలకు ఇవ్వడం జరుగుతోంది. రూ.25 లక్షలను ఎన్‌ఆర్‌ఇజిఎస్ టైఅప్‌తో ఇస్తున్నారు. ఆ గోడౌన్స్ దగ్గరకు తెచ్చుకొని సరుకు అక్కడ పెట్టుకొని నిలువ ఉన్న తర్వాత, ధర పలికిన తర్వాత అమ్ముకోవాలంటే, ఎక్కడైతే పండిస్తారో అక్కడి నుంచి రావడానికి ఇబ్బందిగా ఉంది. ముఖ్యంగా అమలాపురం, మా కోనసీమ ప్రాంతాన్ని తీసుకున్నప్పుడు, మా లాంటి ప్రాంతాలు ఈ రాష్ట్రంలో ఇంకా ఉన్నాయోమో తెలియదు గానీ, ఏదైతే ఈ ఎన్‌ఆర్‌ఇజిఎస్ లీడ్ ఉంది. ఇప్పుడు అది అయిదు కిలో మీటర్లకు ఉంది. ఎన్‌ఆర్‌ఇజిఎస్ లీడు 5 కిలో మీటర్లకు ఉండటం వల్ల, మాకు గ్రావెల్ అనేది

అందుబాటులో లేకపోవడం వల్ల మేము రైతాంగానికి అవసరమైన రోడ్లను వేయడానికి ఇబ్బందిగా ఉంది. కాబట్టి ఎన్ఆర్ఇజిఎస్‌లో గనుక లీడ్ ఇస్తే ఈ గోడౌన్స్‌కి వచ్చే ధాన్యాన్ని ఈజీగా రావడానికి రైతుకు అయ్యే బర్డెన్ తక్కుతుంది. కాబట్టి ఆ లీడ్ ఇవ్వాల్సిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాము.

శ్రీ సిహెచ్.ఆదినారాయణ రెడ్డి : అధ్యక్షా, ముఖ్యంగా ఈ ఎన్ఆర్ఇజిఎస్ ఫండ్స్‌ని ముఖ్యమంత్రి గారి చొరవతో ఇంజనీరింగ్ కన్సల్‌టెంట్ల ద్వారా ఒక కిలో మీటర్‌కు రూ.2,60,000 లను అలౌ చేస్తున్నారు. 70 పర్సెంట్ మెటీరియల్ కాంపోనెంట్ 30 పర్సెంట్ వేజ్ కాంపోనెంట్. ఇది రాష్ట్ర వ్యాప్తంగా సర్క్యులర్ అన్ని చోట్లకు వచ్చింది. ఎవరైనా ఈ గ్రామీణ రోడ్లు పుంత రోడ్లు, మా సైడ్ అయితే మూల బస్తాలు అంటారు. ఎక్కడైనా రైతులకు గానీ లేదా ఆ సరుకు చేర్చడానికి, డిస్‌ప్లే బోర్డులను కూడా, అంటే ఈనామ్ సెంటర్ ద్వారా ఒక రేటును నిర్ణయించే దాని కోసం, గతంలో కూడా చెప్పడం జరిగింది. ఏ రేటు అయినా ఈనామ్ విధానాన్ని ప్రవేశపెట్టారు కాబట్టి, మార్కెట్ బోర్డులో రేట్లను ఫిక్స్ చేస్తారు. ఏమైనా తక్కువ రేట్లకు అమ్మితే మా మార్కెటింగ్ అధికారుల దృష్టికి తీసుకొచ్చినట్లయితే మేము సరిదిద్ది మళ్లీ రేటు వచ్చేలా చేస్తాము. ఇక డొంక రోడ్ల విషయానికి వచ్చినప్పుడు, నేను మా కమీషనర్ గారికి చెప్పడం జరిగింది. మా దగ్గర రూ.30 కోట్లు డబ్బులు, 191 ఏఎంసి సెంటర్లు ఉన్నాయి. వాటిని గతంలో మాదిరిగా ఎలౌ చేసి 20 పర్సెంట్ అమౌంటు రూ.30 కోట్లు ఉన్నది. ఆ రూ.30 కోట్లకు మరో రూ.30 కోట్లు ఎన్ఆర్ఇజిఎస్ నిధులను కేటాయించి, పిఠాపురం ఎమ్మెల్యే గారు చెప్పినట్లు ఆ డొంక రోడ్లను అమలు చేసేందుకు గానీ లేదా ఇనామ్ సెంటర్ల ద్వారా డిస్‌ప్లే బోర్డులకు గానీ పర్మిషన్ ఇవ్వడం జరుగుతుంది.

MR.SPEAKER: Papers included in the agenda are deemed to have been placed on the Table of the House.

PAPER PLACED:

A copy of the report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 28th November, 2017".

10.30 AM

MR.SPEAKER: **Now, let us take up the matter listed under Rule 74.**

Now, Statement by the Minister for Tourism, Telugu Language and Culture.

కుమారి భూమా అఖిలప్రియ (ఆళ్లగడ్డ): అధ్యక్షా,

పరిపాలన మరియు విద్యా రంగంలో తెలుగుభాష అమలు గురించి ఆంధ్రప్రదేశ్ శాసనసభ నియమావళిలోని 74వ నియమం క్రింద శ్రీ తెనాలి శ్రవణ్‌కుమార్, ఎం.ఎల్.ఎ ఇచ్చిన 23వ నోటీసుకు గౌరవనీయులైన పర్యాటక, తెలుగుభాష మరియు సాంస్కృతిక శాఖ మంత్రిగారు చేయు వివరణ.

పరిపాలనలో తెలుగుభాష అమలు :

ప్రభుత్వ వ్యవహారాలన్నింటిలో అధికార భాషగా తెలుగు భాషను అమలుచేయడానికి 1966 సంవత్సరం నుండి అధికార భాషా చట్టం అమలులో ఉంది. అధికార భాషా చట్టం క్రింద తెలుగుభాష అమలులో పురోగతిని సమీక్షించడానికి అధికార భాషా సంఘాన్ని ఏర్పాటుచేయడమయింది. అధికార భాషగా తెలుగు అమలును క్రమంగా మెరుగుపరిచేందుకు ప్రభుత్వానికి సిఫారసులు సమర్పించింది. అధికార భాషా చట్టం అమలును పర్యవేక్షించడం కోసం ప్రభుత్వంలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటుచేయడమయింది. ప్రస్తుతం ఇది వైఎటి & సి శాఖ నియంత్రణలో పనిచేస్తున్నది. తనిఖీ యంత్రాంగాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అధికార భాష అమలుకు సంబంధించి ఇద్దరు తనిఖీ అధికార్లు పనిచేస్తున్నారు. వారు రాష్ట్రంలోని క్షేత్ర కార్యాలయాలను /హెచ్ఓడి కార్యాలయాలను తనిఖీ చేసి అధికార భాషగా తెలుగు అమలుపై నివేదిక ఇస్తారు.

2. ప్రభుత్వ రంగంలో తెలుగుభాషను అధికార భాషగా ఉపయోగించడాన్ని మరింత మెరుగుపరిచే ఉద్దేశంతో మరియు 2012 సంవత్సరం డిసెంబరు 27 నుండి 29వ తేదీ వరకు తిరుపతిలో జరిగిన 4వ ప్రపంచ తెలుగు సభల సందర్భంగా తెలుగుభాష అమలుకోసం ప్రత్యేక శాఖను ఏర్పాటుచేస్తామని గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రకటించారు. తదనుసారంగా, విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక శాఖ డైరెక్టరు పరిధిని విస్తరింపచేసి ఆంధ్రప్రదేశ్ భాష సాంస్కృతిక శాఖ డైరెక్టరుగా తిరిగి పేరు పెట్టడమయింది. ఆంధ్రప్రదేశ్ భాష మరియు సాంస్కృతిక శాఖ డైరెక్టరు రాష్ట్రంలో తెలుగు భాష అభివృద్ధి విషయాలను చూస్తారు.

3. అంతేగాక, దిగువ పేర్కొన్న మేరకు ప్రభుత్వంలో మరియు ప్రజా విషయాలలో తెలుగు భాషను ఉపయోగించడానికి 14-09-2016 తేదీగల వైఎటి & సి (అధికార భాష) శాఖ, జి.ఓ.ఎంఎస్.నెం.11 ద్వారా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

* రాష్ట్రంలోని అన్ని పట్టణాలు, నగరాలలో గల అన్ని దుకాణాలు, వాణిజ్య సముదాయాలలో వాటి పేర్లను తెలుగు భాషలో తప్పనిసరిగా వ్రాయాలి. ఈ విషయాన్ని పర్యవేక్షించాలని ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖ కమీషనరును ఆదేశించడమయింది.
* అన్ని ప్రభుత్వ ప్రారంభోత్సవాలు/కార్యక్రమ మార్గదర్శకాలు/పునాదిరాయి పేరు బోర్డులు మున్నగువాటిని తెలుగుభాషలో తప్పనిసరిగా ప్రదర్శించాలి.

4. ప్రభుత్వం అధికారక మరియు ప్రజా విషయాలలో తెలుగుభాష వినియోగాన్ని మరింత పెంచే దృష్టితో దిగువ సభ్యులతో 14-09-2016 తేదీగల వైఎటి & సి శాఖ జి.ఓ.ఎంఎస్.నెం.10 ద్వారా ఈ విషయంలో అవసరమైన సిఫారసులు చేయడానికి అధ్యయన కమిటీని ఏర్పాటుచేసింది.

1.	శ్రీ పల్లె రఘునాథరెడ్డి భాష & సాంస్కృతిక శాఖ మంత్రి.	-	ఛైర్మను
2.	శ్రీ మండలి బుద్ధప్రసాద్ డిప్యూటీ స్పీకర్	-	సభ్యుడు
3.	డా॥ పరకాల ప్రభాకర్ ప్రభుత్వ సలహాదారు	-	సభ్యుడు
4.	డా॥ నాగులపల్లి శ్రీకాంత్ ప్రభుత్వ కార్యదర్శి	-	సభ్యుడు
5.	డా॥ జి.వి. రామకృష్ణరావు డైరెక్టరు, ఆర్కియాలజి	-	సభ్యుడు
6.	డా॥ డి. విజయభాస్కర్ డైరెక్టరు, సాంస్కృతిక శాఖ	-	సభ్య కార్యదర్శి

5. ఈ కమిటీ తమిళనాడు, కర్నాటక, ఒరిస్సా మరియు ఢిల్లీలను సందర్శించింది. కవులు, భాషావేత్తలు, మేధావులు, తెలుగుభాషను ప్రేమించే వారితో మరియు పరిపాలన, విద్యా రంగాలలో తెలుగుభాష అమలుకోసం ఉద్యమిస్తున్నవారితో సంప్రదింపులు జరిపి నివేదికను సమర్పించింది. అధ్యయన కమిటీ నివేదికను, సిఫారసులను ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

6. రాష్ట్రంలో తెలుగుభాష అభివృద్ధి కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగు భాష అభివృద్ధి ఆథారిటీ ఏర్పాటు విషయాన్ని ప్రభుత్వం చురుగ్గా పరిశీలిస్తున్నది.

విద్యరంగంలో తెలుగుభాష అమలు :

7. ప్రాథమిక, సెకండరీ విద్యా స్థాయిల్లో తెలుగుభాష వాడకాన్ని పెంచే ఉద్దేశంతో ప్రభుత్వం 02-07-2003 తేదీగల జి.ఓ.ఎంఎస్.నెం.86 ద్వారా క్రింది విధంగా తెలుగును మొదటి భాషగా లేదా రెండవ భాషగా చేసింది.

1. తెలుగు మీడియం పాఠశాలల విషయంలో 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు తెలుగు మొదటి భాషగా ఉంటుంది.
2. ఇంగ్లీషు మీడియం పాఠశాలల విషయంలో, మాతృభాష తెలుగు లేదా ఇంగ్లీషు గల విద్యార్థుల విషయంలో తెలుగు మొదటి భాషగా ఉంటుంది. మాతృభాష తెలుగుకాని 1వ తరగతి నుండి 10వ తరగతి చదివే విద్యార్థుల విషయంలో వారి మాతృభాషతోపాటు తెలుగును కూడా మొదటి భాషగా అనుమతించడమయింది.
3. ఇతర మీడియం పాఠశాలల (తెలుగు & ఇంగ్లీషు మీడియం పాఠశాలలు కానివి) విద్యార్థుల విషయంలో 6వ తరగతి నుండి 10వ తరగతి చదివే విద్యార్థులకు తెలుగు రెండవ భాషగా ఉంటుంది.

ఈరోజు తెలుగు భాష గురించి మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఈరోజు తెలుగు భాషను చిన్న చూపుచూసే వాళ్లున్నారు. అదే విధంగా తెలుగు భాష కోసం ప్రాణాలు ఇచ్చే వాళ్లు కూడా ఉన్నారు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడటానికి ఆరోజుల్లో నందమూరి తారక రామారావు గారు స్థాపించిన తెలుగుదేశం పార్టీలో మేమంతా ఉన్నందుకు మా అందరికి కూడా చాలా గర్వంగా ఉందని కూడా తెలియజేసుకుంటున్నాను. అదే విధంగా ఇప్పట్లో వచ్చే జనరేషన్‌కు తెలుగు భాష గురించి అవగాహన ఉండాలనే ముఖ్యోద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి గారు తెలుగు భాష అమలుకు సంబంధించిన శాఖను అప్పగించినందుకు కూడా నేను వారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, 1966వ సంవత్సరంలో Official Languages Act ను అప్పటి ప్రభుత్వం తీసుకురావడం జరిగింది. ఆ యాక్ట్ క్రింద Official Language Commission ను కూడా ఏర్పాటుచేయడం జరిగింది. తెలుగు భాష అమలును ముందుకు తీసుకువెళ్లాలని గానీ, ప్రభుత్వ పరిపాలనకు సంబంధించి ప్రభుత్వానికి గానీ, సంబంధిత శాఖలకు గానీ సూచనలు, సలహాలు ఇవ్వడంలో ఈ కమీషన్ దోహదపడుతుంది.

అదే విధంగా ప్రభుత్వ జి.వొ.నంబర్: 225 ద్వారా తెలుగు భాష అమలు పర్యవేక్షణ నిమిత్తం ఇద్దరు ఇన్స్పెక్షన్ ఇన్స్పెక్షన్ ఆఫీసర్లను కూడా నియమించడం జరిగింది. ఈ ఇద్దరు ఇన్స్పెక్షన్ ఆఫీసర్లు కూడా ప్రతి డిపార్ట్మెంటుకు వెళ్లి ఏ విధంగా తెలుగు భాషను ప్రమోట్ చేయడానికి గానూ సూచనలు, సలహాలు ఇవ్వడంతో పాటు ఏ విధంగా ప్రభుత్వ శాఖల్లో తెలుగు భాషను పరిపాలనపరంగా అమలుచేస్తున్నారనే విషయాన్ని పర్యవేక్షించడం జరుగుతుంది. ఆ తరువాత 2012వ సంవత్సరంలో తిరుపతి పట్టణంలో World Telugu Conference 2012, డిశంబర్ మాసంలో జరిగింది. ఆనాడు అధికారంలో ఉన్నటువంటి ముఖ్యమంత్రి గారు తెలుగు భాష అమలుకు సంబంధించి ప్రత్యేకంగా ఒక డిపార్ట్మెంట్ కూడా ప్రభుత్వంలో ఉండాలని చెప్పి వెంటనే తెలుగు భాషాభివృద్ధి, అమలుకు సంబంధించిన శాఖను ఏర్పాటుచేయడం కూడా జరిగింది. అదే విధంగా తెలుగు భాష వాడకాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, ప్రజల్లో తెలుగు భాషకు సంబంధించిన అవగాహనను కల్పించడానికి గానూ ప్రభుత్వం జి.వొ. నంబర్: 11 ను విడుదల చేయడం జరిగింది. ఆ జి.వొ. ప్రకారం అన్ని షాపుల్లోనూ, కమర్షియల్ కాంప్లెక్స్లోనూ ఉంచే బోర్డులపైన తెలుగు పేర్లనే ఉంచాలనే విధంగా ఆదేశాలివ్వడం జరిగింది. దీన్ని మానిటర్ చేయడానికి Commissioner of Labour వారికి అధికారం ఇవ్వడం జరిగింది. అదే విధంగా ప్రభుత్వ పరంగా జరిగే అధికారిక శంకుస్థాపనలకు గానీ, ప్రారంభోత్సవాలకు గానీ, శిలాఫలకాలపైన, నేమ్ బోర్డ్స్ పైన, ఆహ్వాన పత్రికల్లో గానీ, ఏ ప్రభుత్వ అధికారిక కార్యక్రమమైన తెలుగు భాషలోనే ఉండాలనే విధంగా గైడ్లైన్స్ను ఆ జి.వొ.లో ఇవ్వడం జరిగింది. కానీ, మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తెలుగు భాషాభివృద్ధి అంతటితో ఆగకుండా ఒక కమిటీని కూడా ప్రభుత్వం ఏర్పాటుచేయడం జరిగింది. ఆ కమిటీలో సభ్యులుగా ఉన్న వాళ్లు కూడా తెలుగు భాష అమలును ఏ విధంగా ముందుకు తీసుకువెళ్లాలనేటటువంటి ఒక ఆలోచనతో ఉన్న వాళ్లేననే విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఆ కమిటీలో సభ్యులుగా ఉన్న వాళ్లలో గౌరవ సభ్యులు శ్రీ పల్లె రఘునాథరెడ్డి గారు, గౌరవ ఉప సభాపతి, శ్రీ మండలి బుద్ధప్రసాద్ గారు, ప్రభుత్వ సలహాదారు శ్రీ పరకాల ప్రభాకర్ గారు, శ్రీ శ్రీకాంత్ నాగులపల్లి గారు, శ్రీ జి.వి. రామకృష్ణారావు గారు అదే విధంగా శ్రీ డి. విజయ భాస్కర్ గారున్నారు. ఈ ఆరు మందితో ఒక కమిటీని ఏర్పాటుచేయడం జరిగింది. ఆ ఆరు మంది సభ్యులతో కూడిన కమిటీ తమిళనాడు, కర్ణాటక, ఒడిశా, ఢిల్లీ వంటి ప్రాంతాల పర్యటనకు వెళ్లి అక్కడ ఉన్న తెలుగు భాషను ప్రేమించేవాళ్లను ప్రతి ఒక్కరినీ కలిసి ఏ విధంగా తెలుగు భాష అమలును మనం ముందుకు తీసుకువెళ్లాలి, ఏ విధంగా తెలుగు భాషను కాపాడుకోవాలని చెప్పి ఒక రిపోర్ట్ను కూడా ఆ కమిటీ తయారుచేయడం జరిగింది. ఆ రిపోర్ట్ను ప్రభుత్వానికి నివేదించడం కూడా జరిగింది. ఆ విధంగా రిపోర్ట్ను ఆ కమిటీ ప్రభుత్వానికి ఇచ్చిన తరువాత ఆ కమిటీ చేసిన సూచనలు, సలహాల మేరకు తెలుగు భాష డెవలప్మెంట్ అథారిటీ అనే ఒక విభాగాన్ని ఏర్పాటుచే యాలని కూడా ప్రభుత్వం ఆలోచించడం జరిగింది. ఆ అథారిటీ క్రింద ఏడు డివిజన్స్ను కూడా ఏర్పాటుచేసి, ఆ ఏడు డివిజన్స్లో కూడా ప్రత్యేకించి ఒక్కో డివిజన్కు ఒక్కో ప్రాధాన్యతను ఇవ్వడం కూడా జరిగింది. అందులో Official Language Division; Telugu Development Division;

E Telugu Division, Translation Division; Publication Division; International Telugu Division and Library Division లు ఉండేట్టుగా ఏడు డివిజన్స్‌ను తెలుగు భాష డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటుచేయడం జరిగింది. ఈ ఏడు డివిజన్స్‌లో మన రాష్ట్ర సచివాలయం నుంచి గ్రామ స్థాయి వరకు వెళ్లే ప్రతి ఉత్తరం కూడా, ప్రతి సమాచారం కూడా తెలుగు భాషలోనే ఉండాలనే విధంగా చెప్పడం జరిగింది.

అదే విధంగా ప్రభుత్వాధికారులు ఎవరైతే తెలుగు భాషను వారి వారి శాఖల్లో ప్రమోట్ చేయలేకపోతున్నారో, అటువంటి వారిని గుర్తించి వారిపైన చర్యలు తీసుకోవాలని చెప్పి ఇందులో ఉంది. అదే విధంగా ప్రతి జిల్లా స్థాయిలో తెలుగు భాషను ముందుకు తీసుకువెళ్లే విషయంలో ఒక అధికారిని ప్రత్యేకంగా ఏర్పాటుచేయాలని కూడా ఇందులో చెప్పడం జరిగింది. తెలుగు భాషను అమలుచేయాలని ఏదో ఒక డిపార్ట్‌మెంట్‌ను ప్రత్యేకంగా పేరుకు పెట్టామని కాకుండా కఠినతరంగా అమలుచేసే విషయంలో sufficient staff కూడా అవసరముంది కాబట్టి సిబ్బంది ఏర్పాటు కూడా అవసరమని ఇందులో చెప్పడం జరిగింది. ఇందాక నేను చెప్పినట్టుగా ప్రభుత్వపరంగా జరిగే అధికారిక కార్యక్రమాలైన శంకుస్థాపనలు, శిలాఫలకాల పైన తప్పనిసరిగా అక్షరాలు తెలుగు భాషలోనే ఉండాలని ఇందులో చెప్పడం జరిగింది. మనం చూస్తుంటాం. ఈరోజుల్లో ఎవరైనా విద్యార్థులు పాఠశాలల్లో గానీ, కళాశాలల్లో గానీ ఇంగ్లీషులోనే మాట్లాడాలి, తెలుగు భాషలో మాట్లాడకూడదని, తెలుగు భాషలో మాట్లాడితే punishment కూడా ఇస్తామని చెప్పే పాఠశాలలు, కళాశాలలు రాష్ట్రంలో కొన్ని ఉన్నాయి. బలవంతంగా తెలుగు భాషలో కాకుండా ఆంగ్ల భాషలో విద్యార్థులచేత మాట్లాడించే సందర్భాలు కొన్ని అథారిటీ దృష్టికి వచ్చాయి. కానీ, ఆ రీతిలో మాట్లాడి, విద్యార్థులను ఇబ్బందులు పెట్టే అధ్యాపకుల మీద గానీ, యాజమాన్యాల మీద గానీ యాక్షన్ తీసుకోవాలని చెప్పి ఇందులో మెన్షన్ చేయడం జరిగింది. డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు ప్రతి సెమిస్టర్‌లో తప్పకుండా తెలుగు భాషను ఇంప్లిమెంట్ చేయమని కూడా చెప్పడం జరిగింది. అదే విధంగా టెక్నికల్ కోర్సులేవైతే ఉన్నాయో ఇంజనీరింగ్, మెడికల్, లా కోర్సుల్లో ఎవరైతే విద్యార్థులు చదువుతున్నారో మొదటి, రెండవ సంవత్సరాల్లోని పాఠ్యాంశాల్లో తెలుగు భాష తప్పనిసరిగా ఉండాలని కూడా ఇందులో చెప్పడం జరిగింది. అదే విధంగా తెలుగు మీడియం చదివే విద్యార్థులకు ఉద్యోగాలు రావాలంటే కొంచెం ఇబ్బంది ఉంటుందనే విధంగా ఆలోచన చేసి అటువంటి విద్యార్థులకు చదువు పూర్తి అయిన తరువాత ఉద్యోగ నియామకాల్లో పది శాతం రిజర్వేషన్ కల్పించాలని కూడా ఇందులో సూచించడం జరిగింది. అదే విధంగా తెలుగు మీడియంలో చదువుకోవాలనే ఈ జనరేషన్ విద్యార్థులకు ముఖ్యంగా ఇప్పుడు ఎక్కువగా టెక్నాలజీ వాడుతున్నారు కాబట్టి online courses ను ప్రభుత్వం వైపు నుంచి కల్పించి అటువంటి విద్యార్థులకు సర్టిఫికేట్ కోర్సుల్లో శిక్షణనిప్పించాలనే ఒక ఉద్దేశంతో ఇటువంటి ఆలోచనను కూడా ప్రభుత్వం చేయడం జరిగింది. అదే విధంగా బార్డర్ గ్రామాలేవైతే ఉంటాయో ఉదాహరణకు తమిళనాడు, పశ్చిమ్ బంగా వంటి రాష్ట్రాలకు సంబంధించిన బార్డర్స్‌లో కూడా అక్కడ స్థిరపడిన తెలుగువారి పిల్లలకు తెలుగు భాషను నేర్పించిన సందర్భాలు గతంలో ఉన్నాయి. ఆ తరువాత కొంత కాలం తెలుగు భాషను నేర్పించడం

మానేశారు. దాన్ని మళ్లీ పునరుద్ధరించి, అక్కడున్న తెలుగువారికి ప్రభుత్వం తరఫున ఒక భరోసా ఇస్తూ, అటువంటి వారికి తెలుగు భాష నేర్పించాలనే ఆలోచన ఒకటి ప్రభుత్వానికి ఉంది. అదే విధంగా గౌరవ ముఖ్యమంత్రి గారి ఆలోచనతో పుట్టిన ఈ ఆరు అకాడమీలను కూడా ఏర్పాటుచేయాలని వారే సూచించడం జరిగింది. అందులో 1) ఆంధ్రప్రదేశ్ సాహితీ అకాడమి; 2) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంగీత అకాడమి; 3) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాటక అకాడమి; 4) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విజువల్ ఆర్ట్స్ అకాడమి; 5) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హిస్టరీ అకాడమి; మరియు 6) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రూరల్ అండ్ ఫోక్స్ ఆర్ట్స్ అకాడమిని ఏర్పాటుచేయాలని కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు మాకు ఆదేశాలివ్వడం జరిగింది. తప్పకుండా వాటినన్నింటిని ఈ రెండు, మూడు రోజుల్లోనే ఏర్పాటు చేయడం జరుగుతుందని కూడా నేను ఈ సందర్భంగా మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, తెలుగు భాషను మనం ఏ విధంగా పాఠశాలల్లో వాడుతున్నామనే విషయంలో విద్యా శాఖ తరఫున అధికారులు కొంత ఇన్ఫర్మేషన్ ఇవ్వడం జరిగింది. వాళ్లిచ్చిన ఇన్ఫర్మేషన్ ప్రకారంగా తెలుగు మీడియంలో చూసుకుంటే, ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు తప్పనిసరిగా 1st language క్రింద తెలుగు సబ్జెక్ట్ ఉంటుంది. ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు 2nd language క్రింద హింది సబ్జెక్ట్ తప్పనిసరిగా ఉంటుంది. అదే విధంగా ఆ తరగతులకు తప్పనిసరిగా 3rd language క్రింద ఆంగ్లం సబ్జెక్ట్ ఉంటుంది. అదే విధంగా ఇంగ్లీషు మీడియం విద్యార్థులకు ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు 1st language క్రింద తప్పనిసరిగా తెలుగు సబ్జెక్ట్ గానీ లేదా వేరే ఇతర భాషకు సంబంధించిన సబ్జెక్ట్‌ను గానీ విద్యార్థుల ఇష్టా ఇష్టాలను బట్టి ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుంది. ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు 2nd language క్రింద హింది సబ్జెక్ట్ గానీ, లేదా విద్యార్థులు మొదట్లో ఏదైతే సబ్జెక్ట్‌కు సంబంధించిన ఆప్షన్ చేసుకోలేదో అటువంటి వేరే సబ్జెక్ట్‌పైన ఆప్షన్ తీసుకునేందుకు అవకాశం ఉంటుంది. 3rd language క్రింద ఇంగ్లీషు సబ్జెక్ట్ ఉంటుంది. ఇంగ్లీషు, తెలుగు కాకుండా వేరే మీడియం స్కూల్స్ నందు ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు 1st language క్రింద ఆ మీడియం సబ్జెక్ట్ ఉంటుంది. 2nd language క్రింద 6th to 10th Class వరకు తెలుగు సబ్జెక్ట్ ఉంటుంది. 3rd language క్రింద ఇంగ్లీషు సబ్జెక్ట్ ఉంటుంది. కానీ, నిన్ననే ప్రభుత్వం ఒక జి.వొ.ను విడుదల చేయడం జరిగింది. ఆ జి.వొ. ఏమిటంటే, ఏ మీడియం అయినా సరే, ఒకటి నుంచి పదవ తరగతి వరకు తప్పనిసరిగా తెలుగు సబ్జెక్ట్ ఉండేట్టుగా నిన్ననే ప్రభుత్వం జి.వొ. ను ప్రభుత్వం విడుదల చేసిందనే విషయాన్ని కూడా ఈ సందర్భంగా మీద్వారా ఇక్కడున్న సభ్యులందరికి కూడా తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, ఈరోజు అందరికన్నా చిన్న వయస్సు నాకు ఉన్నప్పటికి కూడా చనువు తీసుకుని అందరికి కూడా ఒక చిన్న మాట చెప్పదలిచాను. మన అసెంబ్లీ నుంచి బయటకు వెళ్లే ప్రతి పేపరు గానీ, ఇక్కడ సభలో గౌరవ సహచర మంత్రివర్యులున్నారు. వారికి కూడా ఒక చిన్న మాటగా చెబుతున్నాను. మంత్రుల కార్యాలయాల్లో గానీ, సభలో నోటీసులు గానీ, బిల్లులను పాస్ చేసుకునేటప్పుడు ప్రతి

విషయంలో తెలుగు భాషను వాడితే ప్రయోజనకరంగా ఉంటుందని కూడా నేను ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను.

(ఆ సందర్భంగా సభ్యులు బల్లలు చరిచారు)

ఎందుకంటే, ''పంచదారకన్నా, పాయసాన్నంకన్నా, పాలమీగడకన్నా, పనసతొనలకన్నా తియ్యనైనది తెలుగు భాష'' కాబట్టి మన తెలుగు భాషను మనమందరం ప్రేమిస్తున్నాం కాబట్టి చిన్న చిన్న మార్పులు చేస్తే కూడా తెలుగు భాషను మనం ప్రమోట్ చేయడానికి అవకాశం ఉంటుందని నేను భావిస్తున్నాను. కాబట్టి, అందరు కూడా ఆ విషయంలో పాటిస్తే బాగుంటుందని గౌరవ సభ్యులందరికి కూడా సభాముఖంగా తెలియజేసుకుంటూ, నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటు ప్రసంగాన్ని ముగిస్తున్నాను.

10.40 AM

మిస్టర్ స్పీకర్ : శ్రావణ్ కుమార్ ..

శ్రీ తెనాలి శ్రావణ్ కుమార్ (తాడికొండ): ధన్యవాదాలు అధ్యక్షా, మంత్రి గారు చెబుతూ చక్కగా తెలుగు వర్ధిల్లుతున్నట్లుగా, ఎంతో కృషి జరుగుతున్నట్లుగా చెప్పారు. అయితే మనందరకూ తెలుసు నేతి బీరకాయలో నెయ్యి తరహాలోనే ఈ అమలు సంగతి మనందరకూ తెలుసు. ఎందుకంటే చాలామంది ప్రముఖులు భారతీయ పరిస్థితులపట్ల చెబుతుంటారు. మనం చట్టాలను బ్రహ్మాండంగా చేసుకుంటాం, కాని అమలుకు వచ్చే సరికి ఒకటి కూడా అమలు జరుగుటలేదు. ఇది తెలుగుదేశం పార్టీ, ప్రభుత్వ పరిపాలన అధ్యక్షా.. అన్న నందమూరి తారక రామారావు గారి మానస పుత్రిక.. అయిన తెలుగును ఇక్కడ తప్పకుండా అమలు జరపాల్సిన పరిస్థితి ఉంది. అయితే మనం చేసుకుంటున్న.. విడిపోయిన ఆంధ్రప్రదేశ్‌లో అనేక అంశాలలో చొరవ ఎక్కువగా ఉండాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని నేను స్పష్టంగా తెలియజేస్తున్నాను. ఎందుకంటే అన్నగారు తెలుగు విశ్వవిద్యాలయం స్థాపించారు. ఆ తెలుగు విశ్వవిద్యాలయం రాష్ట్ర విభజన చట్టం 10వ షెడ్యుల్‌లో ఉంది. దానిమీద జరుగుతున్న కృషి ఆశాజనకంగా లేదనే సంగతి మనందరకు తెలుసు. ప్రతి విషయంలో కూడా ముఖ్యమంత్రి గారు చొరవ చూపిస్తేనే ఇది జరుగుతుందనే ఆలోచన విడనాడి సంబంధిత డిపార్టుమెంట్స్ అన్నీ కూడా ఆ శాఖల మంత్రులు కాని, అధికారులు కాని అటు తెలుగు విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయడంలో కాని తెలుగు అకాడమి ఇక్కడకు తీసుకురావడంలో కాని మంత్రి వర్యులు చెప్పిన అనువాద విభాగం, ప్రచార విభాగం .. వంటి ఆరు ఏడు అంశాలున్నాయో వీటన్నింటికీ జవసత్వాలను తీసుకు రావడం లో పూర్తి

స్థాయిలో తీసుకు రావడంలో పూర్తి స్థాయిలో కృషి చేయాల్సిన అవసరం ఉందనేది తమ ద్వారా గౌరవ మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను.

అసలు ఇంగ్లీషు ఎప్పుడు వచ్చింది అధ్యక్షా, ఇంగ్లీషు రాక మునుపు శాతవాహనుల కాలం నుండి ఉన్న ఈ తెలుగుదేశంలో మధ్య భారతం పైనుండి కింది స్థాయి వరకున్న ఈ భారతదేశంలో క్రీస్తు పూర్వ 8వ శతాబ్ధం నుండి తెలుగు వారి పరిపాలన ఉంది. ఈ తెలుగు వారి పరిపాలన కాలంలో ఏ భాషలో పరిపాలన సాగేది 1834వ సంవత్సరం నకు పూర్వం ఇంగ్లీషు భాష ప్రవేశ పెట్టక పూర్వం ఏ భాషలో వేంగి రాజులు పరిపాలించారు. చాళుక్యులు పరిపాలించారు., కాకతీయులు, శాతవాహనులు పరిపాలించారు. అనేక మంది తెలుగు రాజుల పరిపాలనలో ఏ భాష వాడారు ? ఆలోచిస్తే, మొత్తం కలిసి ఇంగ్లీషు వారు వచ్చిన తరువాత ఇంగ్లీషు భాష వచ్చింది తప్ప.. ఆంగ్లేయుల పరిపాలనలో మన మీద బలవంతంగా రుద్దారు అధ్యక్షా... నేనొక ఉదాహరణ చెబుతాను ఇంట్లో దొంగలు పడ్డారు ... ఏం చేస్తాం అధ్యక్షా... మళ్లీ సర్దుకుంటాం, మన కార్యక్రమాలను యథావిధిగా కొనసాగించుకుంటాం. ఆ దొంగలు ఏమి చేశారో ఆపనులనే మనం ఇక్కడ కొనసాగిస్తున్న పరిస్థితి ఈరోజున కొనసాగుతోంది. అనేకమంది తెలుగుకు సంబంధించిన అనేక అంశాల మీద కృషి చేసిన వారు చాలామంది ఉన్నారు. అలాంటి పరిస్థితుల నుండి మనం దానిని కొనసాగించుకోవడంలో ఎప్పుడైతే, ఎక్కడైతే భాషాభివృద్ధి ఉంటుందో, ఎక్కడైతే భాష మీద ప్రేమాభిమానాలు ఉంటుందో ఆ భాషద్వారా ఆ భాషాభివృద్ధి, సంస్కృతి, సంప్రదాయాలు ఉంటాయి, కొనసాగుతాయని మనందరికీ తెలిసిన సంగతే. మమ్మీ అంటే ఏమాత్రం అర్థం వస్తుందో.. అది ఈజిప్ట్ మమ్మీ... యా .. లేదా మన ఇంటిలో ఉన్న మమ్మీ.. యా.. అమ్మా అన్న పిలుపులో ఉన్న ఆప్యాయత, అనురాగంను మనందరం గమనించాల్సిన అవసరం ఉందని మీ అందరకు తెలియజేయాల్సిన అవసరం ఉందని తెలియజేసుకుంటున్నాను. విషయం ఏమిటంటే అదిపోయి ఇదొక వ్యాపకంగా మారి ఈ రోజు తెలుగు చదివితే ఇంజనీరింగ్ సీట్లు రావని తెలుగు చదవడం వలన ఇతర దేశాల్లో, ప్రాంతాల్లో విద్యా, ఉపాధి అవకాశాలు పోతున్నాయని అపోహలు సృష్టించి ప్రస్తుతం ఉన్న విద్యా వ్యవస్థలో ఇటు తల్లిదండ్రులు తాతలు, బామ్మలు, ఆఖరుకు మనలాంటి శాసనసభలో ఉన్న వ్యక్తులు కూడా దీనిపై మాట్లాడుకునే పరిస్థితి రావడం చాలా దురదృష్టకరం. నేను ఒక సారి తమిళనాడుకు వెళ్లాను తమిళనాడులో ప్రతి ఊరికి ముందు Long Live Devine Classical Tamil అని ఆ ఊరి పేరుతో బోర్డు ఉంటుంది. మన రాష్ట్రంలో అలాంటి చర్యలు చేపట్టాలని నేను తమ ద్వారా సవినయంగా విజ్ఞప్తి చేసుకుంటున్నాను. ఈనాడు టెలివిజన్ ద్వారా మనం అంతర్జాతీయ సమావేశాలను చూస్తునాం .. భాషను పరిరక్షించుకో పోతే ... రష్యా అధ్యక్షులు వ్లాదిమిర్ పుతిన్, బరాక్

ఒబామా గారు, డొనాల్డ్ ట్రంప్ గారు జర్మనీ ఛాన్సలర్ గారు వారు మాట్లాడితే ఏ భాష మాట్లాడుతున్నారు అధ్యక్షా.. వారివారి భాషల్లోనే మాట్లాడుతున్నారు. మనవాళ్లు ఎవరో మాట్లాడుతూ అంటున్నారు. అమెరికాలో గడ్డం పెంచుకునేవాడు కూడా ఇంగ్లీషు మాట్లాడుతున్నారని గొప్పగా మాట్లాడుకునే పరిస్థితికి మనం వచ్చాం. అది వారి మాతృ భాష కాబట్టి మాట్లాడుతున్నారు అదేమి గొప్ప కాదు.

తెలుగు అనేది వేల సంవత్సరాల పూర్వం క్రీస్తు శకంనకు ముందు 8వ శతాబ్దం నుండి ఉన్న భాష. అలాంటి తెలుగు భాష ద్వారా ఉద్యోగాలు రావనే భావన కరెక్టు కాదు. రష్యన్స్‌కు రష్యా భాష వచ్చు చైనీస్ వ్యక్తికి చైనా భాషా, జర్మనీ వ్యక్తికి జర్మన్ భాష, జపానీస్‌కు జపాన్ భాష వచ్చు. వారికి ఉద్యోగాలు అంతర్జాతీయంగా రావడం లేదా అత్యధికంగా ఇతర దేశాల్లో ఉద్యోగాలు సంపాదిస్తున్న వారి సంఖ్యలో చైనా వారు మొదటిగా ఉన్నారన్న సంగతి మనందరం గమనించాలి. వారి మాతృ భాషలో నేర్చుకుంటేనే ఆ భావం అందులో ఉన్న ఆత్రుత, గొప్పతనం మనం మర్చిపోయి ఆంగ్ల భాష ప్రవేశపెట్టాలని ఆంగ్ల భాష ద్వారా మాత్రమే ఉద్యోగాలు వస్తాయనేది ఒక దురభిప్రాయం. మంత్రిగారు చెప్పారు అనువాద విభాగం సాంకేతిక అంతర్జాల విభాగం ఈతెలుగు డివిజన్ తెలుగు భాషాభివృద్ధి విభాగం పబ్లికేషన్ డివిజన్ వీటన్నిటి పరిశోధనా అభివృద్ధి విభాగాలు వీటిని పరిరక్షించడం ద్వారా వీటిని బలోపేతం చేయడం ద్వారా వీటికి జవసత్వాలు కల్పించడం ద్వారా దేశంలో ఎక్కడైనా అంతర్జాతీయంగా కాని ఎక్కడైనా ఉద్యోగావకాశాలు రావడానికి అవకాశాలు మెండుగా ఉంటాయి. అదేవిధంగా భాషను తప్పుగా ఉచ్ఛరించినా తప్పుగా పలికినా వారి గురించి ఇందాక మంత్రి గారు చెప్పారు స్కూల్స్‌లో, పాఠశాలల్లో ఇంగ్లీషు మాట్లాడకపోతే విద్యార్థులకు పనిష్‌మెంట్ ఇస్తున్న పాఠశాలల గుర్తింపును ఎందుకు రద్దు చేయరు, మనం ఎందుకు రద్దు చేయకూడదు ఇది తెలుగుదేశం ప్రభుత్వం.., తెలుగు నేలలో విపరీతపోకడలు పోతున్న స్కూల్స్ కాలేజి యాజమాన్యాల పట్ల కఠినంగా వ్యవహరించాల్సిన ఆవశ్యత ఎంతైనా ఉందని తమ ద్వారా తెలియజేసుకుంటున్నాను. తెలుగుకు ఔన్నత్యాన్ని తీసుకురావాలంటే తెలుగు కవులు, సాహిత్యం , సంస్కృతి మొదలైన అంశాల పట్ల మనందరం ముందుకు వెళ్లాల్సిన ఆవశ్యకత ఉందని నేను తెలియజేసుకుంటున్నాను.

గౌరవ ముఖ్యమంత్రి వర్యులు వచ్చిన తరువాత తెలుగు పండుగలను ఒక సాంప్రదాయ బద్ధంగా జరుపుకోవాలని, సంక్రాంతి పండుగను ఒక సంప్రదాయంగా జరపాలని గ్రామ స్థాయి నుండి తెలుగు పండుగలను జరపాలని నిర్ణయించుకోవడవం ఉగాది పండుగకు కవులను గొప్పవారిని సత్కరించుకోవడవం పెద్ద ఎత్తున జరుగుతోంది. అది గ్రామ స్థాయి నుండి జరిపించాల్సిన ఆవశ్యకత

ఎంతైనా ఉంది. ఎందుకంటే ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్ అని వారు చెప్పుకున్నారు, దేశ భాషలందు తెలుగు లెస్స అని శ్రీకృష్ణదేవరాయులు చెప్పారు. ఇటువంటి భాషకు రానురాను కచ్చితంగా మనం మాట్లాడటంలోకాని, పెంపొందించుకోవడం అభివృద్ధి చేసుకోవడంలో కాని ఆ భాష కనుమరుగై పోయే అవకాశం త్వరలోనే ఉంది. అది తెలుగు భాషకు మరింత త్వరగా వస్తుందని మనం గమనించి దానికి అనుగుణంగా కార్యక్రమాలను రూపొందించుకోవాల్సిన ఆవశ్యకత ఉన్నట్లుగా నేను భావిస్తున్నాను. మన రాష్ట్రానికి సరిహద్దున ఉన్న పర్లాకిమిడి, తమిళనాడు, కర్నాటకలో కాని మనం ఒకసారి చూసినట్లైతే తెలుగు భాష మాట్లాడే వారి సంఖ్య... మనందరం గర్వంగా చెప్పుకుంటా తెలుగు మీటింగులకు ఎంఎల్ఏలను, మంత్రులను పిలిచినా గొప్ప స్థాయి వారిని పిలిచినా మనం చెప్పుకునేది ఏమంటే హింది భాష తరువాత అత్యధికంగా మాట్లాడే భాష తెలుగు భాష అని చెప్పొచ్చు.

10.50 AM

మన తెలుగు రాష్ట్రాలు మాత్రమే రెండు ఉన్నాయని మనం గర్వంగా చెప్పుకుంటున్నప్పుడు తెలుగు భాషను అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి ఆ శాఖకు ఆధిపత్యం వహిస్తున్న మంత్రులతోపాటు, అధికారులతోపాటు ప్రతీ ఒక్కరూ కూడా దీంట్లో భాగస్వామ్యం వహించాల్సిన ఆవశ్యకత ఉంది.

(బెల్)

ఇటీవల మన భారతదేశంలో జరుగుతున్న పోకడలను కూడా మనం గమనించాలి. బెంగాల్‌లో ఒకసారి మనం గమనిస్తే, మొన్న ఈ మధ్య కాలంలో బెంగాలీ భాషను తప్పకుండా మాట్లాడాలి, కింది పాఠశాల స్థాయి నుంచి, శిశు మందిరాల స్థాయి నుంచి బెంగాలీ భాషను పెట్టాలని ప్రత్యేక ఉత్తర్వులు ఇచ్చి, దానిని బలవంతంగానైనా అమలుజరపాలన్న ఒక ఆలోచన. 1994-1995 లో కన్నడ ప్రాంతాల్లో ఆనాటి నుంచి ఈనాటి వరకు కచ్చితంగా పరిపాలకులందరూ, పార్టీలతో ప్రమేయం లేకుండా కన్నడ భాష ఔన్నత్యాన్ని ముందుకు తీసుకువెళ్లాలని, అన్ని స్థాయిలలోనూ అమలు జరపాలని ప్రత్యేక చర్యలు తీసుకున్న సంగతిని మనం గమనించాలి.

అదేవిధంగా తమిళనాడు సంగతి అయితే మనకు తెలియనది కాదు. ప్రతిఒక్కరు కూడా ఆ భాష మీద ఒక ప్రత్యేకమైన అభిమానాన్ని కలిగి ఉంటారు. అధ్యక్షా, నేను తమిళనాడు అన్నామలై విశ్వవిద్యాలయానికి వెళ్లాను. అక్కడున్న అప్పటి వైస్ చాన్సలర్‌గారు తెలుగువారు చిట్టిబాబుగారు అని, ఆయన ఇంగ్లీషులో మాట్లాడుతూ ఉంటే విద్యార్థులే గొడవ చేశారు. ఆయన తమిళ్‌లో మాట్లాడితే పిన్ డ్రాప్ సైలెంట్‌గా విన్న సంగతిని మనం గుర్తు చేసుకుంటున్నాము. భాష మీద ప్రేమాభిమానాలు

ఎప్పుడు వస్తాయి? ఉన్నతస్థానంలో ఉన్న ప్రతిఒక్కరూ కూడా దీనిమీద చిత్తశుద్ధిని ప్రదర్శించి, అమలులో గాని, చర్యల్లో గాని, మాట్లాడటంలో గాని, అన్నింటిలో కూడా తీసుకొచ్చినప్పుడు ఇది తప్పకుండా జరుగుతుందని నేను ప్రత్యేకంగా భావిస్తూ, డిగ్రీ స్థాయిలో గాని, ఏ స్థాయిలో అయినా సరే, మొట్టమొదటి భాషగా తెలుగు ఉండాలి, ఐచ్ఛికంగా ఇంగ్లీషు ఉండాల్సిన ఆవశ్యకత ఉంది.

అదేవిధంగా ఇంగ్లీషు నేర్చుకోవాలంటే, అవసరం అనుకుంటే ప్రత్యేకంగా నేర్చుకునే వారికోసం, ఇవాళ జపాన్ భాష , ఫ్రెంచ్ భాషలు నేర్పిస్తున్నాము, అలాగే ఇతర రష్యన్ భాషలు కూడా నేర్పిస్తున్న విధంగా, అవసరమైతే కాలేజీలలో ఇంగ్లీషు నేర్చుకునే వాళ్ల కోసం ప్రత్యేకంగా ఉండాలి. న్యాయాధికార సంస్థల్లో గాని, ఇవాళ కోర్టుల్లో గాని ఎక్కడైనా సరే ముందు తర్జుమా జరిపించాల్సిన ఆవశ్యకత ఉంది. దానికోసం పెద్ద ఎత్తున కృషిచేయాల్సిన అవసరం ఉంది.

తెలుగు అకాడమీని, తెలుగుకు సంబంధించిన అన్ని అంశాలకు సంబంధించిన కార్యక్రమాలన్నింటినీ కూడా వేగవంతం చేయాల్సిన ఆవశ్యకత ఉంది. ఇప్పుడు జరుగుతున్నవన్నీ.. నేను జరగట్లేదు అని అనటం లేదు. కాకపోతే చిత్తశుద్ధితో మరింత విస్తృతంగా అమలు జరపాల్సిన ఆవశ్యకత ఉందని నేను ప్రత్యేకంగా భావిస్తున్నాను.

ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కేవలం ఇంగ్లీషులో చదివితేనే ఇతర రంగాల్లో అభివృద్ధి సాధిస్తారనే ఒక దురదృష్టకరమైన సంస్కృతి ఉంది. పూర్తిగా మనం తెలుగు మర్చిపోయే పరిస్థితి వస్తోంది. ఆంగ్లం నేర్చుకుంటే ఆంగ్లేయులు లాగా ప్రవర్తిస్తున్న పరిస్థితులు ఈరోజున దాపురిస్తున్నాయంటే దానికి కారణం ఏమిటి? భాషను, సంస్కృతిని మరిచిపోబట్టే. ఎందుకంటే ఇంగ్లీషు నేర్చుకున్నాము, ఇంగ్లీషు అలవాట్లు, ఇంగ్లీషు పద్ధతులు, ఇంగ్లీషు వాడుక వ్యవహరిస్తున్నాము కాబట్టే ఈరోజున మనం ఆ పిలుపుల్లో కూడా మీరు ఇందాక చెప్పినట్లుగా మామయ్య అంటే తెలియదు, బాబాయి అంటే తెలియదు, అన్నిటికీ ఒకటే భాష “అంకుల్”.

(బెల్)

ఏంటి అంకుల్ అధ్యక్షా పెంకుల్ లాగ. అంకుల్ అంటే ఎవరు? బాబాయి, పిన్ని, లేకపోతే మామయ్య, పెదమామ, చినమామ, ఇలాంటి పిలుపులన్నీ కూడా అదృశ్యమయ్యే పరిస్థితిలో మనం పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా తమరికి గుర్తు చేస్తున్నాను.

అంతేకాదు అధ్యక్షా, తమిళనాడులో తెలుగుపాఠశాలలను మూసివేయమన్నప్పుడు ముఖ్యమంత్రిగారు చొరవతో జయలలితగారు బతికి ఉన్నప్పుడు వారితో మాట్లాడి, వాటిని తెరిపించి భాష పరిరక్షణ కోసం ఈ ప్రభుత్వం కృషి చేసిన సందర్భాన్ని కూడా మీకు గుర్తు చేస్తున్నాను. అంతేకాదు, కచ్చితంగా మనమందరం కూడా ప్రత్యేక దృష్టితో నడుం బిగించి, మన నాటకాలు, మన కవులు, మన సంప్రదాయాలపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి ముందుకు తీసుకువెళ్లాల్సిన ఆవశ్యకతను నేను ప్రత్యేకంగా తెలియజేసుకుంటూ, దీనిపై మాట్లాడేందుకు అందరికీ కొంచెం సమయం ఇచ్చి తమరు కూడా కోపరేట్ చేయాలని కోరుకుంటున్నాను. ఎందుకంటే తెలుగు భాష ద్వారా శాసనసభలో వ్యవహారాలన్నీ కూడా నడవాలని, దానికి సంబంధించిన నిఘంటువులు, దానికి సంబంధించిన పదకోశాలు, మన వ్యవహార పరిధిలోకి అన్నింటినీ తీసుకురావల్సిన బాధ్యత మనందరి మీదా ఉంది. చాలామందికి తెలుగు రాయటం రావడం లేదు. చిన్నప్పటినుంచి రూ.20,000 లు, రూ.30,000లు, రూ.50,000లు ఫీజులు కట్టి, మా అబ్బాయి ఫలానా స్కూల్లో చదువుతున్నాడు, మీ అబ్బాయికి ఇంగ్లీషు రాదా అని అనటం, తెలుగు మాట్లాడటం రాకపోవటం ఒక ఫ్యాషన్‌గా మారే పరిస్థితిని మనం పరిరక్షించాల్సిన ఆవశ్యకత మనందరి మీదా ఉంది.

మిస్టర్ స్పీకర్: దయచేసి పూర్తిచేయండి.

శ్రీ తెనాలి శ్రావణ్ కుమార్: కాబట్టి కొన్ని కళాశాలల్లో, ఆ కళాశాలల్లో కచ్చితంగా తెలుగు నేర్పించాల్సిన బాధ్యత ఉంది, కావున మేము ఈ సందర్భంగా తమరికి గుర్తు చేసేదేమంటే ఇంగ్లీషు లేకపోతే ఉపాధి లేదు అన్నది ఒక అపోహ మాత్రమే, వీళ్లు ఆత్మన్యూనతతో కలిగి ఉంటారు, ఇంగ్లీషు మాట్లాడకపోతే అంటే, మరి రష్యా అధ్యక్షుడికి ఇంగ్లీషు రాదా అండి!, చైనా అధ్యక్షుడికి ఇంగ్లీషు రాదా అండి, వాళ్లకు ఆత్మనూన్యత ఉందా, లేదు. మన భాష, దానిపట్ల గౌరవం, వీటన్నింటినీ మనం పెంపొందించుకోవలసిన బాధ్యత ఉంది. అది ఎప్పట్నుంచి వస్తుందంటే చిన్నస్థాయి నుంచే వస్తుంది. చాలామంది ఏమి అంటున్నారు... మాతృ భాషలో విద్యా బోధన కొనసాగితే మాత్రమే... అనేక పరిశోధనా గ్రంథాలు చెప్పినవి ఏంటంటే, భావ వ్యక్తీకరణ గాని, నేర్చుకోవటంలో గాని, మాతృభాష రానివాడికి పరాయి భాష రాదు. మరి దానిని ఎందుకు ఆచరణలో జరపటం లేదని మనమందరం కూడా ఆలోచించాలని కోరుకుంటూ, మాతృ భాషా దినోత్సవాల్ని ప్రత్యేకంగా జరపాలి. అంతర్జాతీయంగా యునైటెడ్ నేషన్స్ కూడా చెబుతూ ఉంది. అయినా కూడా మాతృ భాషా దినోత్సవం జరిపే తేదీని కూడా మనం ప్రత్యేకంగా నిర్ణయించుకోవాల్సిన ఆవశ్యకత ఉంది.

(బెల్స్)

తెలుగు అనేది ఒక ప్రాచీన భాషఅని మనందరికీ తెలుసు. జడ్జిమెంట్ కూడా వచ్చింది.

అధ్యక్షా. తెలుగు ఒక ప్రాచీన భాష అని, దానిమీద ఒక జడ్జిమెంట్ వస్తే ఆ రోజును అయినా కనీసం మన మాతృ భాషా దినోత్సవంగా, తెలుగు ప్రాచీన భాషగా గుర్తించారు. ఆ గుర్తింపు కోసం పోరాడిన అనేక మంది తమిళనాడులో ఉన్నారు, మన దగ్గర లేరు. కాబట్టి, దయచేసి అలాంటి ఒక ఆలోచనా విధానాన్ని కింది స్థాయి నుంచి, చిన్న స్థాయి నుంచి అని ఇందాక మనకు చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాలు, శిశుమందిరాల నుంచే ఇలాంటి వ్యవహార పరిజ్ఞానం ప్రారంభం కావల్సిన ఆవశ్యకత ఉందని తెలియజేసుకుంటున్నాను.

మనందరికీ గర్వకారణంగా అనేకమంది IAS Officers ఉన్నారు. వారు తెలుగులో రాసి, తెలుగు ఆప్షన్ తీసుకుని, తామంతా ఉన్నతంగా మూడో ర్యాంకు, రెండో ర్యాంకు, నాల్గవ ర్యాంకు సాధించామని చెబుతారు. మరి కేంద్రం నుంచి వచ్చే అధికారులందరికీ కూడా కచ్చితంగా తెలుగు నేర్పాలని, తెలుగు పరీక్ష పెట్టి ఈ రాష్ట్రానికి కేటాయించబడిన IAS Officers అందరికీ తెలుగు నేర్పిస్తూ ఉంటే ఇక్కడికి వచ్చిన తర్వాత వాళ్లు దర్జాగ ఇంగ్లీషులో మాట్లాడుకుంటున్నారు. అక్కడేమో వాళ్లు అవార్డులు, సర్టిఫికేట్లు సంపాదించుకుంటున్నారు.

(బెల్స్)

ఆంధ్రప్రదేశ్‌కు రాగానే తెలుగు మాట్లాడటం మానేశారు. అదే తమిళనాడులో ఒక IAS Officer తమిళ్ కాకుండా వేరేది మాట్లాడగలరా అని నేను అడుగుతున్నాను. కచ్చితంగా అధికారుల దగ్గర్నుంచి, మన దగ్గర్నుంచి, కింది స్థాయిలో పనిచేసే ప్రతీ ఒక్కరికి కూడా తెలుగు మాట్లాడటం విధిగా పెట్టి, తెలుగులోనే పరిపాలన సాగి, తెలుగులోనే ప్రత్యుత్తరాలన్నీ కూడా జరపాలి. అదేవిధంగా ప్రభుత్వం ఇచ్చే ఉత్తర ప్రత్యుత్తరాలు, జి.ఒ.లు తెలుగులోనే ఉండాలని, దానిని విధిగా అమలుజరపటానికి ప్రత్యేక పర్యవేక్షణా విభాగాన్ని పెట్టాలని, ఎవరైతే అమలు జరపట్లేదో, అమలు జరపని అధికారులు ఎవరైతే ఉన్నారో వారిపట్ల కఠినంగా వ్యవహరించే విధానాన్ని మనం రూపొందించుకోవాలని కోరుకుంటూ ధన్యవాదాలు తెలుపుతున్నాను అధ్యక్షా.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

(ఈ సందర్భంలో సభ్యులు శ్రీ గౌతు శ్యాంసుందర్ శివాజీగారు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు)

మిస్టర్ స్పీకర్: శివాజి గారు. దయచేసి క్లుప్తంగా మాట్లాడండి.

శ్రీ గౌతు శ్యాంసుందర్ శివాజి (పలాస): ధన్యవాదాలు అధ్యక్షా. ముఖ్యంగా మీరు సభాపతి పదవి అలంకరించిన తర్వాత, మనం అమరావతికి మారిన తర్వాత మీయొక్క ఆలోచనలతో, మన ముఖ్యమంత్రిగారి యొక్క ప్రోద్భలంతో, ప్రోత్సాహంతో అనేకమైన జాతీయ, అంతర్జాతీయ కార్యకలాపాలను ఇక్కడ నిర్వహించడం జరిగింది. అది మన రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి, అంతర్జాతీయ స్థాయిలో కూడా పేరు పొందింది. ఈ విషయం ఎందుకు చెబుతున్నానంటే, ఇప్పుడు ఏ సమస్యను అయితే చర్చ రూపకంగా సహచర సభ్యులు శ్రీ తెనాలి శ్రావణ్‌కుమార్‌గారు ప్రవేశపెట్టారో, వారు చెప్పినదానికి నేను పూర్తిగా ఏకీభవిస్తూ, ఇదే విషయాన్ని హైదరాబాదులో మీ ఆధ్వర్యంలో జరిగిన శాసనసభలో, ఇప్పుడు నేను తెలుగులోనే చెప్పాలి కాబట్టి, ఇంగ్లీషు పదాలు వాడకుండా ఉండాలని చెప్పే ప్రయత్నం చేస్తున్నాను. ఏమైనా పొరపాట్లు ఉంటే క్షమించండి. శూన్య గంటలో నేను ప్రస్తావించాను అది కూడా మీ అనుమతి తీసుకుని. శాసనసభ కార్యకలాపాల నిర్వహణలో తెలుగును మీ ఆధ్వర్యంలో మనం ప్రవేశపెడితే దానికి చాలా ప్రత్యేకత వస్తుందని చెప్పి..

11.00 AM

అసలు అధికారంలో ఉన్న మన పార్టీ పుట్టిందే తెలుగుకు ఒక స్పష్టమైన గుర్తింపు, ఆ ఉచ్ఛరణకు అంతర్జాతీయంగా పేరుప్రఖ్యాతులు తెచ్చిన మన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక నాయకుడు స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారు. తెలుగు జాతి ఆత్మగౌరవ నినాదంతో మనం అధికారంలోకి వచ్చాం. మన పార్టీ పేరులో 'తెలుగు' ఉందన్న విషయం మీ దృష్టికి తీసుకొస్తున్నాను. ఆ 'శూన్యగంట' లో నేను చెప్పాను. కనీసం ఇప్పుడైనా సరే, మనం ఈ అమరావతికి మారాం. ప్రతి దానికి అనేక బృహత్తరమైన, మహత్తరమైన, చారిత్రాత్మకమైన కార్యకలాపాలకు శ్రీకారం చుట్టాం. ఈ శాసనసభ నిర్వాహణ కార్యక్రమంలో కూడా, మీ హయాంలోనే, ముఖ్యమంత్రి గారు కూడా జోక్యం చేసుకొని పూర్తిగా తెలుగులోనే కార్యకలాపాలు నిర్వహిస్తుంటే బాగుంటుందని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

అలాగే మంత్రి గారు చాలా విషయాలు చెప్పారు. అయితే ఒకసారి మీరు చెప్పింది తెప్పించుకొని చూడండమ్మా (మంత్రి కుమారి భూమా అఖిలప్రియ గారిని ఉద్దేశించి). చాలా చిన్న చిన్న పదాలు ఇంగ్లీష్‌లో వాడారు. తెలుగు గురించి మాట్లాడినపుడు ఇంగ్లీష్‌లో.. ఇంగ్లీష్ అని కూడా అనకూడదు, ఆంగ్ల పదాలు వాడకుండా చూసుకొండమ్మా. ఎందుకంటే దీనికి సంబంధించిన మంత్రిగా మీరు ఉన్నారు. దీనికి సంబంధించి ప్రోత్సాహమే కాకుండా ఇంత చర్చ జరిగినందుకు మీరు అమలు చేస్తారని నేను మీకు తెలియజేసుకుంటున్నాను.

ఇందాకా ఒక ఉపమానం చెప్పారు, దానికి సంబంధించి ఒకే ఒక విషం చెప్పి, ఎందుకంటే నేను ఎక్కువగా మాట్లాడను, తమకూ తెలుసు అధ్యక్షా. ఏదైతే 'మమ్మి' సినిమా గురించి చెప్పారో, అది విడుదల అయినపుడు, సినిమాకు బయలుదేరుతుంటే.. అప్పుడు మా తండ్రి గారి వయస్సు 70 ఏళ్లు దాటింది, మా అమ్మ గారు స్వర్గస్తులయ్యారు. ఆ సినిమాకు వెళుతూ ఉంటే, నేనూ వస్తానని మా నాన్న గారు చెప్పారు. ఆయనను జాగ్రత్తగా తీసుకెళ్లి కూర్చోబెట్టాం. ఇది వాస్తవంగా జరిగింది అధ్యక్షా, అరగంట అయ్యాక 'ఏదిరా మమ్మి కనిపించడం లేదు' అని అన్నారు.

(సభలో నవ్వులు)

అంటే మమ్మి సినిమా పేరు బట్టి నాన్న గారు పొరపాటు పడ్డారు. ఆయన (సభ్యుల వైపు చూస్తూ) చెప్పగానే ఆ విషయం గుర్తుకొచ్చింది.

అలాగే మన రాజధానిలో అనేక కళాకృతులను మనం పెడుతూ ఉన్నాం. ఇందాక సభ్యులు చెప్పినట్లు, సంప్రదాయ పండుగలు మనం చేసుకుంటున్నాం. అలాంటప్పుడు ఒక దగ్గర నేను చూశాను. అది ఇంగ్లీష్ సినిమా 'అవతార్' అని అనుకుంటాను. దానికి సంబంధించిన నమూనాను అక్కడ పెట్టారు. అది నచ్చలేదు, దానిని మన ప్రభుత్వం వచ్చాకే పెట్టాం.

ఉన్నది ఉన్నట్లు చెప్పే మనస్తత్వం నాకుంది. ఎందుకంటే మన తెలుగు చారిత్రాత్మక రాజులు.. శాతవాహనుడు, ఆ పేరుతోనే ఇప్పటికీ మన తెలుగు పంచాగం కూడా నడుస్తోంది. అయితే మనం అంతర్జాతీయ స్థాయిలోని కాలమాన పరిస్థితులను బట్టి, కాలాలను కొలవడం అనేది ఇంగ్లీష్ నెలలకు, ఇంగ్లీష్ పదాలకు అలవాటు పడిపోయాం. కాబట్టి, ఒక యూనిఫార్మిటి.. ఇంగ్లీష్ వచ్చేసింది అధ్యక్షా, క్షమించాలి. అందరికీ తెలిసిన పదాలే మనం వాడుతున్నాం.

శాసనసభలో నా మిత్రులకు, మంత్రులకు అందరికీ నేను విజ్ఞప్తి చేసేది, ఇక్కడ మనం వాడే పదాలను మనం కొద్ధిగా ఇక్కడ నుండే అమలు చేయడానికి ఒక ప్రయత్నం చేద్దాం. దానివల్ల తెలుగుతనం ఉట్టిపడేటట్లుగా, మన తెలుగుదేశం నాయకుడు, వ్యవస్థాపకుడి తాలుకు కల అన్న విషయం మనందరికీ తెలుసు. ఆవిధంగామన కార్యక్రమం తెలుగులోనే ప్రస్ఫుటించేలా ఉండాలని కోరుకుంటూ సెలవుతీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ ః విష్ణుకుమార్ రాజు గారూ..

శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు ః అధ్యక్షా, తెలుగు జాతి గౌరవాన్ని కాపాడింది ఆనాటి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు గౌరవనీయ శ్రీ నందమూరి తారక రామారావు అధ్యక్షా.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

అలాగే రాజకీయంగా పార్టీకి పెట్టిన పేరు 'తెలుగుదేశం' అధ్యక్షా. తెలుగుదేశం పార్టీ అనే పేరు కాకుండా ఆంగ్లదేశం పార్టీ అని పెట్టి ఉంటే ఆరోజు పార్టీ అధికారంలోకి వచ్చేదా, రాదు, కేవలం తెలుగు ప్రజల మనోభావాల్ని, మనసులను దోచుకున్న చోరుడు ఎన్టీ రామారావు గారు అధ్యక్షా. ఆయన ఎంతో అభిమానంతో తెలుగు జాతిపై, తెలుగు ప్రజల మీద అభిమానంతో 'తెలుగుదేశం' పార్టీ పెట్టిన మహోన్నతమైన వ్యక్తి.

రాను రాను ఆంగ్ల భాష అత్యధిక ప్రాధాన్యత ఉండేటట్లు జీవోలను తీసుకొచ్చే పరిస్థితి ఏర్పడుతున్న సమయంలో మీరు ఈ Short Notice Discussion కు అనుమతించినందుకు మీకు నా హృదయపూర్వకమైన కృతజ్ఞతలు అధ్యక్షా.

మీరందరు నన్ను క్షమించాలి. నేను తెలుగు భాష గురించి మాట్లాడుతూ ఇంగ్లీష్‌లో ఉన్న మాటలను చెప్పాల్సిన అవసరం వస్తోంది. నేను ఐదో తరగతి వరకు తెలుగు మీడియంలో చదువుకున్నాను. ఆరవ తరగతి నుంచి ఇంగ్లీష్ మీడియంకు వెళ్లాక, స్టార్టింగ్ క్లాస్‌లో రావడం వెనుక బెంచీపై ఎక్కి నిల్చునేవాన్ని, ఎందుకంటే అది ఇంగ్లీష్ మీడియం స్కూల్, ఇంగ్లీష్ మనకు అర్థం కాదు. తరువాత నెమ్మది నెమ్మదిగా అలవాటు అయ్యింది. నేను నా మొత్తం జీవితాంతం కూడా చదువు మొదలుపెట్టినప్పటి నుంచి, టెన్త్ క్లాస్ నుంచి నేను National Merit Scholarship Holder ని. మెట్రిక్యూలేషన్‌లో 34వ ర్యాంక్ నాకు వచ్చింది. తరువాత ఎప్పుడడ distinction. తెలుగు భాషపై పట్టు

ఉన్న మూలాన ఐదో తరగతి వరకు, అదే పదవ తరగతి వరకు అయితే ఇంకా పట్టు ఎక్కువగా ఉండేది. అయినా అప్పుడప్పుడు ఆంగ్ల భాష మధ్య మధ్యన వస్తుంటుంది.

ప్రాథమిక విద్యార్థి దశలో కూడా తెలుగు భాష ఉండకూడదనే ఉద్దేశం ఉన్నట్లైతే, ఈ అసెంబ్లీలో రేపటి నుంచి.. future generation Assembly లో, తెలుగు రాష్ట్రమైన అసెంబ్లీలో కూడా అంగ్ల భాష తప్ప ఇక తెలుగు భాష ఉండదు. అది మాత్రం గ్యారంటీగా జరుగుతుంది.

ఇది (కొన్ని పేపర్లను చూపిస్తూ) UNESCO Report, దయచేసి క్షమించాలి ఇంగ్లీష్‌లో మాట్లాడుతున్నాను. Education in mother tongue is child's right. Sir, This is what UNESCO Report says and I quote from that.

All the international agencies like UNESCO, World Bank, World Declaration on Education for all, United Nations General Assembly's Convention on Child Rights etc., have stressed to educate Children, at least at primary level, using the mother tongue as a medium of instruction, because researches have shown that mother tongue based schooling has significantly improved learning. The paper is dedicated to the study of benefits of teaching in mother tongue, in the light of research studies. Sir, I would like to quote from this report.

Mother tongue instruction should be the best way for the children to learn, as it bridges the gap between home language and the language of instruction. Every language is significant enough to give high cognitive skills to its users and there are no major or minor languages. Therefore, mother tongue instruction should be extended as long as possible. A language of wider communication cannot be a substitute for the mother tongue and it should be avoided until the child fully acquires their mother tongue."

Sir, this is the UNESCO Report of 1953, which has been published in the year 2014 by the International Journal of Humanities and Management Studies.

అంటే పూర్వం నుంచి కూడా.. దీనిని కూడా మనం దృష్టిలో పెట్టుకోవాల్సిన అవసరం ఉంది. (పేపర్‌ను చదువుతూ) ఆనాడు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీ రామారావు గారు ఆంధ్రప్రదేశ్ పరిపాలనా విభాగం తరఫున 14-03-1988 లో ఒక జీవోను ఇవ్వడం జరిగింది. అందులో చాలా క్లియర్‌గా రాశారు. 'ఫైళ్లల్లో మాట్లాడే భాష రాయాలి, అవతలి వారికి, ప్రజలకు అర్థమయ్యేటట్లు పరిపాలనా భాషా ప్రయోగం చేయాలి. తెలుగులో అనుకొని, ఇంగ్లీష్‌లో రాయాలి. ఇంగ్లీష్‌లో ఉన్న పూర్వ దృష్టాంతం (precedents) కాగితాలను మార్గదర్శకంగా ముందుంచుకోవాలి కానీ వాటిని అనువాదం చేస్తూ తలలు పట్టుకోరాదు. తెలుగు పదం తప్పుగా ఉచ్చరించినపుడు ఇంగ్లీష్ మాటను తెలుగు లిపిలో రాయవచ్చు.

ఒక ఇంగ్లీష్ మాటను మన పదకోశాలలో తెలుగు మాట లభ్యం కానపుడు దానిని సరైన అనువాదం అనుకొని మనం ఒక తెలుగు మాట రాసినపుడు ఆ ఇంగ్లీష్ మాటను బ్రాకెట్‌లో చూపించాలి'.

11.10 AM

వారు very clear గా చెప్పడం జరిగింది. తెలుగు దినపత్రిక చదవడం అలవాటు చేసుకోవాలి. ఈ అలవాటు వల్ల ఒకరకంగా అన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని చెప్పి ఆనాటి గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా ఒక జీవో ఇవ్వడం జరిగింది.

(బెల్)

కొంచెం సమయం ఇవ్వండీ. very very serious issue sir.

MR. SPEAKER : Serious issue కాదని అనడంలేదు.

SRI. P. VISHNU KUMAR RAJU: This is the very serious issue pertaining to the entire culture of Telugu people.

(సభలో నవ్వులు)

ఆరవ తరగతి నుంచి ఇంగ్లీషు చదివాను మరి ఏమి చేస్తాను... అవసరమైతే ఇంకొక రోజుని పెంచండీ.

మిస్టర్ స్పీకర్: రాజుగారూ దీనికి సమయం ఇంతకన్నా కేటాయించలేం.

శ్రీ పి.విష్ణు కుమార్ రాజు : అవసరమైతే ఇంకొక రోజుని పెంచండి.

మిస్టర్ స్పీకర్: మీరూ ఇంకొక రూపంలో రండి.

శ్రీ పి.విష్ణు కుమార్ రాజు : ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం అధ్యయనం చేసింది. ప్రాథమిక తరగతుల్లో మాతృభాషలో చదువుకున్నవారు ఆంగ్లమాధ్యమంలో చదువుకున్నవారికన్నా మెరుగుగా రాణిస్తారని, అట్లాగే చాలా ఉన్నాయి, మీరు సమయం ఇవ్వడం లేదు కాబట్టి నేను తగ్గించవలసిన అవసరం ఉంది. ఇన్ని ఉన్నప్పటికీ కూడా, మన రాష్ట్రంలో ఒక జీవో ఎంఎస్‌నెం.14, తేదీ 02.01.2017 దాంట్లో మొత్తం therefore, the Government after careful examination is hereby decided to convert all the existing Telugu Medium Municipal Schools into English Medium schools from 1st standard to 10th standard, irrespective of the students strength, as well as the teachers strength, with immediate effect. అంటే ఒకటవ తరగతి నుంచి పదవ

తరగతి వరకు అప్పటి వరకు స్కూల్స్‌లో ఉన్న తెలుగు మీడియంలో ఉన్న వాళ్లందర్ని కూడా at a time shifting ఇది ఒక రాజకీయ పార్టీ నుంచి ఇంకొక రాజకీయ పార్టీలోకి షిఫ్టింగ్ ఇదంత సింపుల్ కాదు, ఇది భాష మారుతోంది. రాజకీయంలో ఒక ఎమ్మెల్యేలు ఒకపార్టీ నుంచి ఇంకొక దాంట్లోకి వెళొచ్చు, ఇది సింపులే, ఒక్క జీవోతో టోటల్ భాషనే మార్చేస్తున్నాం. దీనిమూలాన నార్మల్ ఇబ్బందులు కాదు. ఇది చాలా progressive State లో చేయవలసిన డెసిషన్, ఆ డెసిషన్స్ మానేసి మొత్తం ఇట్లా చేయడం అనేది కరెక్టు కాదు. దయచేసి దీని మూలాన 5వ తరగతి వరకు తెలుగులోనే ఉండాలి, ఆరు నుంచి 10వ తరగతి వరకు ఇంగ్లీషు మీడియం parallel medium of instructions ఇస్తూ ఏదైనా చేస్తే మనకు వాళ్లు బయటకు వచ్చేటప్పుడు, మారుతున్న ప్రభావాలకు సొసైటీ మారుతుంది కాబట్టి ప్రతిఒక్కరికి ఆంగ్లం భాగా మాట్లాడేందుకు స్కిల్స్ రావాలి కాబట్టి 5వ క్లాసు వరకు తెలుగుమీడియం కింద ఉంచి తరువాత ఆంగ్ల భాష పెట్టి ఏదైనా స్లోగా progressive గా చేస్తే బాగుంటుంది. తప్పనిసరిగా దీనిని పరిగణనలోకి తీసుకోవల్సిన అవసరం ఉంది.

ఇప్పుడు ప్రస్తుతం ఉన్న medium of instructions తెలుగు నుంచి ఇంగ్లీషులోకి మార్చేశారో, నేను మా నియోజకవర్గంలో ఉన్న స్కూల్ పిల్లల్ని ఇంటర్వ్యూ చేశాను. పాపం వాళ్లకి ఎనిమిదవ తరగతి చదువుతున్న పిల్లలు ఇమ్మిడియట్‌గా ఇంగ్లీషు మీడియంలో ఉన్న మూలాన వాళ్లు చాలా ఇబ్బంది పడుతున్నారు. గౌరవ మంత్రివర్యులని ఆరోజు వాళ్లందరూ మాట్లాడతారు మీరు వినండీ అని అంటే ఆనాడు ఆయనకి అర్జెంట్‌గా టైం అయిపోయిందని వెళ్లిపోయారు. అడగండీ నేను ఏమి అబద్దం మాట్లాడటంలేదు. వాళ్లకి చాలా ప్రాబ్లం ఉంది. వాళ్లు సైకలాజికల్లీ మేము ఎందుకు వస్తున్నామో తెలియడం లేదనే భావన వాళ్లు వ్యక్తపరిచారు. నేను విమర్శించడం .. నా దురదృష్టం ఏమిటంటే.. మీరు ఎప్పుడు చూసినా నేను ఇటుపక్కన (తన సీటు గురించి) ఉంటాను కాబట్టి నేను ప్రతీదానికి విమర్శిస్తున్నాననే భావన ఒకటి ఏర్పడింది. దయచేసి నేను విమర్శలు చేయడం లేదు. ప్రభుత్వాన్ని వ్యతిరేకించడం లేదు. ప్రభుత్వం చేసే పనుల్లో ఏదైనా కొన్ని సూచనలు చేసి కొంత చేయడం గురించే నా ప్రయత్నం తప్ప నా ఉద్దేశం ఇంకా ఏమి కాదు. తమరు కూడా దయచేసి మీరు నా వైపు కూడా కొంచెం చూస్తూ ఉండాలి.

(సభలో నవ్వులు)

మిస్టర్ స్పీకర్: మీరు మాట్లాడినంతగా సభలో ఎవరూ మాట్లాడలేదు.

(మరలా సభలో నవ్వులు)

శ్రీ పి.విష్ణు కుమార్ రాజు : అధ్యక్షా, ఫైనల్‌గా ఈ తెలుగుని కాపాడటం గురించి చాలా agitations కూడా జరుగుతున్నాయి. విశాఖపట్నంలో తెలుగుదండూ అని చెప్పి ఒక Agitation చేస్తున్నారు. అట్లాగే డా.యార్లగడ్డ లక్ష్మీప్రసాద్‌గారు, ఇంకా చాలామంది పండితులందరూ ఉన్నారు. కాబట్టి దీనిని చిన్న విషయం కింద కాకుండా, దయచేసి ఇంకా అవసరమైతే కొంత సమయం తీసుకొని ఏవిధంగా మన రాష్ట్ర పురోభివృద్ధితోబాటు మన పిల్లలు future generations కూడా ఇంటర్నేషనల్ సొసైటీకి ఉపయోగపడే విధంగా చేయడంలో ఏవిధంగా ప్రభుత్వం స్పందించాలో ఆవిధంగా ప్రభుత్వం స్పందించవలసిన అవసరం ఉందని చెప్పి తెలియజేసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్: ఇప్పటివరకు గౌరవ సభ్యుల మాట్లాడిన మాటాలు గానీ, భావాలు గానీ ఈ సభలో ఉన్న అందరి భావాలుగా భావిస్తున్నాను. మినిస్టర్ గారూ. లీడర్ ఆఫ్ ది హౌస్..

శ్రీ నారాచంద్రబాబునాయుడు (కుప్పం): అధ్యక్షా, రాష్ట్ర ప్రజల మనోభావాలు దృష్టిలో పెట్టుకొని ఇటీవల ఒక కమిటీ కూడా వేశాం. తెలుగు భాషని ఏవిధంగా పరిరక్షించుకోవాలని, తెలుగు భాషని ఏవిధంగా అభివృద్ధి చేయాలనే దానిపైన ఒక కమిటీ కూడా వేయడం జరిగింది. ఈ కమిటీ తెలుగు భాషా సంస్కృతుల అభివృద్ధి అధ్యయన కమిటీ ఒకటి వేసి, ఆరోజు మంత్రిగా ఉన్న శ్రీ పల్లె రఘునాథరెడ్డి చైర్మన్‌గా, శ్రీ మండలి బుద్ధ ప్రసాద్, శ్రీ పరకాల ప్రభాకర్, శ్రీ నాగులపల్లి శ్రీకాంత్, ప్రభుత్వ కార్యదర్శి శ్రీ జి.వి రామకృష్ణారావు, పురవస్తూ శాఖ సంచాలకులు, డా.డి విజయ్ భాస్కర్ భాషా సంస్కృతి సభ్యకార్యదర్శిగా పెట్టి ఒక కమిటీని వేశాం, కమిటీ రిపోర్టు కూడా ఇచ్చారు.

ఈరోజు సభ్యులు శివాజీగారు అయితే అచ్చ తెలుగులో మాట్లాడటానికి ఒక్క ఇంగ్లీషు పదం లేకుండా మాట్లాడటానికి ప్రయత్నం చేశారు. కానీ కూతురు మాత్రం అమెరికాలో ఉంది. అక్కడికిపోతే తప్పకుండా ఇంగ్లీషులో మాట్లాడాలి.

(సభలో నవ్వులు)

అయితే, ఇక్కడ గర్వించదగ్గ ఇంకొక విషయం. సభ్యులు శ్రీ.తెనాలి శ్రావణ్‌కుమార్ గారు చాలా గట్టిగా చెప్పారు. చాలా సంతోషం. ఆయన కూతురు బెంగుళూరులో ఇంగ్లీషు మీడియంలోనే చదివింది.

(సభలో సభ్యులు నవ్వులు మరియు బల్లలు చరిచారు)

అంటే.. ఇప్పుడు విష్ణుకుమార్ రాజుగారు మాట్లాడారు.

(సభలో నవ్వులు)

ఇంకా విష్ణుకుమార్ రాజుగారికి చెప్పడానికి చాలా ఉన్నాయి....కానీ, ఒక్క విషయం మనం గుర్తు పెట్టుకోవాలి. మనవాళ్లు ఇక్కడున్నప్పుడు భాష మీద, సంస్కృతి మీద ఎంత పట్టుదల ఉందో ఇక్కడున్న వాళ్లకంటే విదేశాలకు వెళ్లినవాళ్లకి ఎక్కువ పట్టుదల ఉంది. అమెరికాకు పోతే భాషని కాపాడుకోవడానికి, సంస్కృతిని కాపాడుకోవడానికి వాళ్లు ఎన్ని కార్యక్రమాలు చేస్తారంటే, అన్ని కార్యక్రమాలు చేస్తారు. అందుకనీ మీరు చూస్తే, కూచిపూడీ ఇక్కడ పుట్టింది గానీ, ప్రపంచమంతా కూచిపూడి బ్రహ్మాండంగా రాణించింది. వాళ్లు అయితే వేరే దేశంలో బ్రహ్మాండంగా చేశారు. నిన్న ప్రపంచ సుందరి కూడా రాధారెడ్డి, రాజారెడ్డి కూచిపూడీ నేర్చుకున్నామని చాలా స్పష్టంగా చెప్పారు. అది మనకు ఉండే సంస్కృతి. ఒకొక్కసారి కొన్ని కొన్ని విషయాలు వస్తుంటాయి. నిన్న నేను VIT college కి inauguration కి వెళ్లాను. ఆయన మాట్లాడుతూ ఒక మాట అన్నాడు. సర్ నేను అధ్యయనం చేశాను, ఆంధ్రప్రదేశ్‌లో ఇంకా ప్రాథమిక విద్యను కొంచెం అభివృద్ధి చేయవలసిన అవసరం ఉంది. సౌత్ కొరియా చాలా బాగా చేశారు. Finland ఎడ్యుకేషన్‌లో బాగా చేశారు. కానీ, నా పరిశీలన ఒకసారి చూస్తే, ఆంధ్రప్రదేశ్‌లో తల్లిదండ్రులు పిల్లల్ని చదివించడానికి చాలా కష్ట పడతారు, ఎక్కువ డబ్బులు ఖర్చు పెడతారు, చదువు మీద తల్లిదండ్రులకు చాలా ధ్యాస ఉంది, ఎట్టి పరిస్థితుల్లో మా పిల్లల్ని చదివిస్తే వారి జీవితాలు బాగుపడతాయనే ఆలోచిస్తారు. అందుకనీ ఎక్కువ డబ్బులు ఖర్చు పెట్టేది భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ అని చెప్పే పరిస్థితికి వచ్చారు. నెం. ఆఫ్ ఇంజనీరింగ్ కాలేజీలు పెంచాం. మెడికల్ కాలేజీలు పెంచాం. దాని పర్యావసానం ఈరోజు అమెరికాలో సిలికాన్ వ్యాలీ అని అందరూ మాట్లాడుతున్నారు. అక్కడ highest per capita income ఎవరైనా సంపాదిస్తున్నారంటే అది తెలుగు వాళ్లే సంపాదిస్తున్నారని గర్వ పడుతున్నాం.

(సభ్యులు బల్లలు చరిచారు)

అదే సందర్భంలో ఈరోజు ఇంగ్లీషు నేర్చుకోవాల్సిన అవసరం ఉంది కానీ, తెలుగుని నేర్చుకోకుండా అశ్రద్ధ చేయడం చాలా తప్పు.

11.20 AM

అది మన సంస్కృతిలో ఉండే గొప్పతనం. ప్రపంచంలో ఎక్కడాలేని కుటుంబ వ్యవస్థ మనవద్ద ఉంది. భారతదేశంలో చాలా భాషలు ఉన్నప్పటికీ మన రాష్ట్రంలో తెలుగుభాష ఉంది. తెలుగుదేశం పార్టీని స్థాపించి స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారు తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచం

మొత్తం చాటిచెప్పారు. దానికి నేను ఎంతో గర్వపడుతున్నాను. తప్పకుండా తెలుగుభాషను కాపాడుకోవలసిన బాధ్యత మనపై ఉంది. తప్పకుండా మనం తెలుగుభాషను కాపాడుకుంటాము. నేను కూడా ఒక మాటను చెప్పాను. ఆత్మగౌరవమే కాదు, ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళితే ప్రపంచాన్నే జయించవచ్చని నేను చెప్పాను. తెలుగువారు ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే కాదు, ప్రపంచంలో ఎక్కడ ఉన్నా వారికంటూ ఒక ప్రత్యేకమైన స్థానం వచ్చేవిధంగా ప్రయత్నం చేస్తాము.

అధ్యక్షా, ఈ కమిటీ కొన్ని సూచనలు చేయడం జరిగింది. సభ్యులంతా ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తే, దీనిలో ఉండే సూచనలు చూసిన తర్వాత ఈ సూచనలను అమలుచేసి తప్పకుండా తెలుగుభాషను కాపాడుకోవాలి. కంప్యూటర్‌లో కూడా తెలుగుభాష వచ్చేసింది. ఇంకా ప్రయత్నం చేస్తే, రాబోయే రోజుల్లో ఏ భాషలో ఉన్నా ఆటోమేటిక్‌గా తెలుగుభాషలోకి అనువాదం చేసే పరిస్థితి వస్తుంది. అది చాలావరకూ ఉపయోగపడుతుంది.

అధ్యక్షా, అసెంబ్లీ ప్రొసీడింగ్స్ చాలాసార్లు నేను చూశాను. అవి ఇంగ్లీషులో ఉండే పరిస్థితి ఉంది. చాలాసార్లు ఈ విషయాన్ని అసెంబ్లీలో సభ్యులు లేవనెత్తారు. కానీ, ఆ సమస్యను పరిష్కారం చేయలేకపోయాము. కానీ, ఇప్పుడు తెలుగును కూడా అనువదించే పరిస్థితి ఉంది కాబట్టి సభలో ఏది ఇచ్చినా వీలున్నంతవరకూ తెలుగుభాషలో ఇవ్వండి. అవసరమైన వారికి ఇంగ్లీషులో ఇవ్వండి. తెలుగు రాని వారు ఒక్క ఫిలిప్స్ తప్ప సభలో ఎవ్వరూ లేరు. ఆయనకు తెలుగు కొంచెం కొంచెం వచ్చు. ఆయన కూడా స్పెషల్ క్లాసులు తీసుకుని నేర్చుకుంటారు. కాబట్టి ఎటువంటి బాధలేదు. మన తెలుగుభాష గురించి కమిటీ ఇచ్చిన నివేదిక ప్రకారం 7 విభాగాలతో తెలుగు భాషాభివృద్ధి ప్రాధికార సంస్థను ఏర్పాటుచేయాలని చెప్పారు. ఆ 7 విభాగాలు అధికార భాషా అమలు విభాగం, తెలుగు భాషాభివృద్ధి విభాగం, ఇ–తెలుగు విభాగం, అనువాద విభాగం, ప్రచండ విభాగం, అంతర్జాతీయ తెలుగు భాషాభివృద్ధి విభాగం, గ్రంథాలయాల విభాగం అని కమిటీ చెప్పింది. పరిపాలనలో తెలుగుభాషను అమలుచేయాలని అధికార భాష అమలు విభాగం అని పెట్టి సచివాలయం నుంచి గ్రామస్థాయి వరకూ అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ కూడా తెలుగులో ఉండాలని కమిటీ సూచించింది. తెలుగు భాష అమలును నిర్లక్ష్యం చేసే అధికారులపై చర్యలు తీసుకోవాలని కూడా కమిటీ కోరింది. ప్రభుత్వ సమీక్షా సమావేశాల్లో తెలుగును అమలుచేసే తీరు ఒక చర్చనీయాంశంగా ఉండాలని కమిటీ చెప్పింది. ప్రతి జిల్లాలో ఒక అధికారికి అధికార భాష అమలు పర్యవేక్షణ బాధ్యతలను ఇవ్వాలని కమిటీ సిఫరాసు చేసింది. తెలుగు అమలుకు అవసరమైన సాంకేతిక శిక్షణ ప్రభుత్వ ఉద్యోగులకు ఎప్పటికప్పుడు

ఇవ్వాలని కమిటీ సూచించింది. పరిపాలనలో తెలుగుభాష అమలుకు తగిన సిబ్బందిని నియమించాలని కమిటీ చెప్పింది. తెలుగులో ప్రముఖంగా కనిపించేలా నామఫలకాలు లేదా శిలాఫలకాలు పెట్టమని కమిటీ చెప్పింది. ఉన్నతస్థాయిలో జరిగే ప్రభుత్వ సమావేశాలు కూడా తెలుగులో నిర్వహించాలని కమిటీ సిఫారసుచేయడం జరిగింది. బోధనలో కూడా తెలుగును పెట్టాలని చాలా స్పష్టంగా అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో ప్రాథమిక విద్యను తెలుగులోనే బోధించాలని, హైస్కూలు నుంచి ఇంటర్ వరకు రెండు మాధ్యమాలు సమాంతరంగా ఉండి మాధ్యమాన్ని ఎంచుకునే అవకాశం ఇవ్వాలని, ఇంగ్లీషు మాధ్యమంలో తెలుగు, తెలుగు మాధ్యమంలో ఇంగ్లీషు ఒక బోధనాంశంగా ఉండాలని, డిగ్రీ స్థాయిలో కూడా అన్ని సెమిస్టర్లలో తెలుగును తప్పనిసరిగా బోధించాలని కమిటీ సూచించింది. ఇంగ్లీషు, మెడిసిన్, న్యాయశాస్త్రం మరియు ఇతర వృత్తి కోర్సుల్లో కూడా తెలుగును పెడితే బాగుంటుందని కమిటీ సూచించింది. ప్రస్తుతం ఉన్న విధానంలో సంస్కృతం ఒక బోధనాంశంగా ఉంచి విద్యార్థులు ఏభాషలో అయినా సంస్కృతం పరీక్షను వ్రాసే విధంగా ఉంచడం వల్ల ఆ భాషను వ్రాయడం, చదవడం, మాట్లాడడం కూడా వస్తాయని కమిటీ అభిప్రాయపడింది.

అధ్యక్షా, ఆన్‌లైన్‌లో ఇ–తెలుగు పద్ధతిలో తెలుగు బోధన, అంతర్జాలంలో తెలుగు సాహిత్యం, శాస్త్ర సాంకేతిక గ్రంథాల వ్యాప్తి, శాసనాల డిజిటలైజేషన్, తెలుగులో వెబ్‌సైట్ల నిర్వహణ, కంప్యూటర్‌లో తెలుగు ఉపకరణాల అభివృద్ధి లాంటి చర్యలను వేగవంతం చేయాలని ప్రభుత్వ వ్యవహారాలలో యూనికోడ్ వాడకాన్ని ప్రవేశపెట్టాలని రాష్ట్రేతర ప్రాంతాల్లోనూ, విదేశాల్లోనూ తెలుగువారికి, తెలుగును నేర్చుకోవాలనుకునే ఇతరులకు ఆన్‌లైన్‌లో సర్టిఫికెట్ కోర్సులు నిర్వహించాలని కమిటీ సూచించింది.

అధ్యక్షా, సరిహద్దు రాష్ట్రాల్లో ఉన్న వారిని మనం గౌరవిస్తున్నాము. ఇప్పటికి కుడా శ్రీకాకుళంలో ఒరియాను బోధించే పాఠశాలలు, చిత్తూరు జిల్లాలో తమిళంలో బోధించే పాఠశాలలు ఉన్నాయి. పొరుగున ఏ రాష్ట్రాలయితే ఉన్నాయో అక్కడుండే జనాభాకు అనుకూలంగా వారి మాతృభాషకు మనం ప్రాధాన్యతనిస్తున్నాము. దురదృష్టం ఏమిటంటే, నేడు తమిళనాడు, కర్నాటక, ఒరిస్సా వంటి రాష్ట్రాలు మన పాఠశాలలను మూసివేసే పరిస్థితికి వస్తున్నాయి. అందువల్ల తప్పకుండా వారితో సంప్రదించి రెండవ అధికార భాషగా తెలుగును చేర్చే విధంగా ప్రయత్నం చేయాలని కమిటీ సూచించింది. దీని గురించి తప్పకుండా మేము ప్రయత్నిస్తాము. ఎక్కడ తెలుగువారు ఉన్నా తెలుగు నేర్చుకునే విధంగా ఆ ప్రభుత్వాలపై ఒత్తిడిని కూడా తీసుకువచ్చి న్యాయం చేయడం కోసం తెలుగు భాషను కాపాడుకోవడం కోసం, తెలుగువారికి తెలుగుభాషను అందుబాటులో ఉంచడం కోసం కృషిచేయవలసిన అవసరముంది.

అధ్యక్షా, త్రిభాషా సూత్రం ప్రకారం హిందీ రాష్ట్రంలో మూడవ భాషగా తెలుగు నేర్పే విధంగా కేంద్రప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలని కమిటీ సూచించింది. అవి కూడా జరుపుతాము. కేంద్ర అధికార భాషా సంఘం కేవలం హిందీకి మాత్రమే పరిమితం కాకుండా అన్ని రాష్ట్రాల అధికార భాషల్ని అభివృద్ధి చేసే విధంగా కేంద్రప్రభుత్వంతో సంప్రదింపులు చేయాలని కమిటీ సిఫారసు చేసింది. రాష్ట్రేతర ఆంధ్రులు, విదేశాల్లో ఉండే ఆంధ్రులు, భాషా సమస్యల పరిష్కారం కోసం కృషిచేయాలని, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ మొదలైన రాష్ట్రాల్లో తెలుగు బోధనను రద్దు చేసిన కారణంగా తెలుగు వారిలో తలెత్తిన ఆందోళన, అభద్రతాభావం తొలగించే విధంగా అక్కడ తెలుగుభాష పునరుద్ధరణకు కృషి చేయాలని కమిటీ కోరింది.

అధ్యక్షా, తెలుగు సాహిత్య, సాంస్కృతిక, గ్రామీణ సాంకేతిక, జానపద, మరియు చరిత్రకు సంబంధించి 6 అకాడమీలు ఏర్పాటుచేయాలని ఆ కమిటీ సూచించింది. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, ఆంధ్రప్రదేశ్ సంగీత, నృత్య అకాడమీ, ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ, ఆంధ్రప్రదేశ్ లలిత కళల అకాడమీ, ఆంధ్రప్రదేశ్ చరిత్ర అకాడమీ, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ సాంకేతిక మరియు జానపద కళల అకాడమీగా ఈ 6 అకాడమీలను ఏర్పాటుచేయాలని ఆ కమిటీ సిఫారసు చేసింది. ఈ సిఫారసును కూడా అమలుచేస్తాము.

అధ్యక్షా, ఒకప్పుడు తెలుగు ప్రాచీన భాష కావాలని చాలా పోరాడారు. అది తమిళానికి ఉంది, తమిళం కంటే చరిత్ర మనకు ఎక్కువగా అంది. మనకు కూడా ఇవ్వాలని మనం పోరాడాము. దాని గురించి పోరాటం చేసిన తర్వాత ఒప్పుకున్నారు. కానీ, దీనిని తీసుకుపోయి మైసూరు కేంద్రంగా తీసుకువెళ్లే పరిస్థితి వస్తే మళ్లీ మనం పోరాటం చేశాము. అక్కడ కాదు, మళ్లీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే తరలిస్తామని చెప్పారు కానీ, ఆరోజు సమైక్యాంధ్రప్రదేశ్ కూడా జరగలేదు. తప్పకుండా దీనిని కూడా మనం సాధించుకోవలసిన అవసరముంది. అమరావతిలో అన్ని వసతులను కల్పిస్తాము. ప్రాచీన భాషా కేంద్రం అమరావతికి వచ్చేవిధంగా ప్రయత్నం చేయవలసిన అవసరముందని కమిటీ సిఫారసు చేసింది. న్యాయపాలనలో తెలుగును అమలుచేయాలని కమిటీ సూచించింది. హైకోర్టు న్యాయమూర్తి అధ్యక్షతన ఒక ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటుచేసి న్యాయపాలనలో తెలుగు అమలుకోసం సత్వర చర్యలు తీసుకోవాలి. తెలుగులో తీర్పును వెలువరించేలా న్యాయమూర్తులను ప్రోత్సహించాలి. అదేమాదిరిగా, గ్రంథాలయ సంస్థ రాష్ట్రంలో గ్రంథాలయాల పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని వాటి నిర్వహణను తెలుగు ప్రాధికార సంస్థకు అప్పగించాలని గ్రంథాలయ జిల్లా కార్యదర్శిని, జిల్లా కలెక్టరు గారి ఆధ్వర్యంలో తెలుగు అధికార భాష అమలు పర్యవేక్షకునిగా అదనపు బాధ్యతలను ఇవ్వాలని, గ్రంథాలయాల్లో

ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు మరియు సమాచార కేంద్రాలుగా రూపొందించాలని, గత మూడు, నాలుగేళ్లుగా నిలిచిపోయిన పుస్తకాల కొనుగోలును వెంటనే చేపట్టాలని కమిటీ సూచించింది.

అధ్యక్షా, ఇవి మాత్రమే కాకుండా ఇతర సూచనలను కూడా కమిటీ చేసింది. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ప్రపంచ తెలుగు మహాసభలను నిర్వహించి గ్రామ, మండల, జిల్లా స్థాయిలో భాషా, సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా తెలుగు ప్రజల్లో భావ సమైక్యతకు, భాషా సాంస్కృతిక పర్యవేక్షణకు వారిని చైతన్యవంతులను చేయాలని, దేశ విదేశ పర్యాటకులను, పరిశోధకులను ఆకర్షించే విధంగా అమరావతిలో ఒక సమగ్ర భాషా సంస్కృతి కేంద్రాన్ని ఏర్పాటుచేయాలని, మ్యూజియం వంటి సంస్కృతికి సంబంధించిన భవన నిర్మాణాలు, తెలుగు, శిల్పకళ, సంస్కృతులు ప్రతిబింబించే విధంగా ఉండాలని కమిటీ సూచించింది.

11.30 PM

అధ్యక్షా, తెలుగువారి సంప్రదాయమైన పండుగలను వినాయకచవితిని రావణునిని చేధించిన దినోత్సంగానూ, శ్రీరామనవమిని కుటుంభోత్సవంగాను, దీపావళి పండుగను మహిళా సాధికార దినోత్సవంగాను, ఉగాది పండుగను తెలుగు సాంస్కృతిక మహోత్సవంగానూ, క్రిష్టమస్ పండుగను కారుణ్య మహోత్సవంగానూ, రంజాన్ పండుగను సౌహార్ద మహోత్సవంగానూ జరపాలని సూచించారు. ఈ రికమెండేషన్స్ చాలా బాగున్నాయి. తప్పకుండా వీటన్నింటినీ అమలు చేయడానికి ఈప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది. అన్ని విధాలుగా అమలు చేస్తామని కూడా ఈ సభ ద్వారా తెలుగుజాతి మొత్తానికి హామీ ఇస్తున్నాను.

(సభ్యుల హర్షధ్వానాలు)

అధ్యక్షా, ఇటీవల పాఠశాల విద్యను మీరు చూస్తే తెలుగు స్కూల్స్‌కు సంబంధించి మొన్ననే తేదీ.28.11.2017న జీ.వో. విడుదల చేశాము. ఇది కచ్చితంగా ఏపి స్టడీ ఆఫ్ తెలుగు ఇన్ ఇంగ్లీష్ ఎడ్యుకేషన్ స్కూల్స్ అని ఒక జీ.వో.ఎమ్.ఎస్.నెం.90 విడుదల చేశాం. ఇంటర్మీడియట్‌లో కూడా ఇవ్వడం కోసం ఆలోచిస్తున్నాము. దీని విషయమై కేంద్రప్రభుత్వంతో కూడా మాట్లాడుతున్నాము. మన రాష్ట్రంలో ఉన్న అన్ని స్కూల్స్‌లో కచ్చితంగా కేంద్రప్రభుత్వం గానీ, ప్రైవేట్ గానీ తెలుగు నేర్చుకునే విధంగా ఒక సబ్జెక్టు పెట్టడానికి ఈ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. అది ఏ స్కూల్ అయినా సరే కచ్చితంగా తెలుగు ఉండాలనే నిబంధన తప్పకుండా తీసుకొస్తామని చెప్పి నేను మీకు తెలియజేస్తున్నాను. అదే మాదిరిగా మునిసిపల్ స్కూల్స్‌లో కూడా. మీరంతా ఇక్కడ ఎన్ని మాట్లాడినా మీ పిల్లలు, మీ మనవళ్లు, మనుమరాళ్లను మాత్రం ఇంగ్లీష్ స్కూల్స్‌కు పంపిస్తున్నారు. దానిలో ఏమాత్రం రాజీ పడడంలేదు.

కారణం ఉద్యోగం కావాలంటే ఇంగ్లీష్ మీడియం స్కూల్స్‌లో చదువుకోవాలనే ఒక ప్రగాఢమైన విశ్వాసం వచ్చింది. దాని వలన చివరకు కూలీ పనులు చేసుకునే వారు కూడా పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని వారికి ఇంగ్లీష్ నేర్పించే పరిస్థితికి వస్తున్నారు. ఇంగ్లీష్ మీడియం స్కూల్స్‌కు పంపించే పరిస్థితికి వస్తున్నారు. అందువలన రానురాను ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పిల్లల సంఖ్య కూడా తగ్గిపోయే పరిస్థితి వచ్చింది. దీనిని దృష్టిలో పెట్టుకుని కచ్చితంగా తెలుగును నేర్చుకోవాలి. దానిలో రెండవ ఆలోచన లేదు. ఎట్టి పరిస్థితులలో తెలుగును ప్రోత్సహించి కాపాడుకోవాలి. మునిసిపల్ స్కూల్స్‌లో కూడా ఇంగ్లీష్ నేర్చుకుంటే నేర్చుకుంటారు కానీ కచ్చితంగా తెలుగు ఉంటుందని నేను మీకు తెలియజేసుకుంటున్నాను. ఆ జీవోను కూడా కరెక్టు చేశాము.

(సభ్యుల హర్షధ్వానాలు)

అధ్యక్షా, ultimate గా రాబోయే రోజుల్లో ఈ అసెంబ్లీలో ఇక్కడ నుండే పరిపాలనను ప్రారంభిద్దాం. నామఫలకాలు ఏర్పాటు చేద్దాము. అదేమాదిరిగా విద్యాసంస్థలలో ప్రారంభిద్దాం. ఇక్కడ నుండి ప్రారంభిస్తే ఆటోమేటిక్‌గా దీనికి ఎనలేని ప్రాముఖ్యతే కాకుండా తెలుగును కాపాడుకున్నవారమవుతాము. దానికి ఈ ప్రభుత్వం ఎట్టి పరిస్థితులలోనూ వెనుకాడదు. నేను ఇంతకు ముందు కూడా చెప్పాను. తెలుగు అనేది తెలుగుదేశం పార్టీయొక్క విధానం. అందుకే పార్టీ పేరులోనే తెలుగు ఉంది తెలుగుదేశం అని. ఎట్టి పరిస్థితులలోనూ దీనిని విస్మరించే పరిస్థితి లేదు. తెలుగును అన్ని విధాలా కాపాడుకుంటామని అలాగే కమిటీ ఇచ్చిన సిఫార్సులను అమలు చేసి ఇంకా పకడ్బందీగా ఏమి చేయాలో మీరిచ్చే సూచనలు కూడా తీసుకుని ఎప్పటికప్పుడు ముందుకు పోతామని తెలియజేసుకుంటున్నాను. తెలుగును అందరూ కూడా ప్రోత్సహించాలి. ఈ తెలుగుభాషను కాపాడుకుని ప్రోత్సహించే విధంగా అన్ని విధాలుగా సహకరించమని మరొకసారి ఈ సభ ద్వారా రాష్ట్రంలోనే కాకుండా ప్రపంచంలో ఉండే ప్రతి ఒక్క తెలుగువారిని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

(సభ్యుల హర్షధ్వానాలు)

MR.SPEAKER: Under Rule 344 to raise the matter regarding suicides by students in Educational Institutions in the State.

శ్రీ గంటా శ్రీనివాసరావు : అధ్యక్షా,

"ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విద్యా సంస్థలలో చదువుతున్న విద్యార్థుల ఆత్మహత్యలపై" శాసనసభ్యులు (1) శ్రీమతి వంగలపూడి అనిత (2) శ్రీ పల్లె రఘునాథ రెడ్డి (3) బి. శేషారావు (4) ఎం.గీత (5) టి. ఆదిత్య (6) కె. అప్పలనాయుడు (7) శ్రీ పి. విష్ణుకుమార్ రాజు గారలు 344వ నియమం క్రింద ఇచ్చిన నెం.57 & 58 నోటీసుపై మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రిగారు చేయు వివరణ.

రాష్ట్రంలో 9,18,211 మంది విద్యార్థులతో మొత్తం 3361 ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలలు ఉన్నాయి. వీటిలో 2,26,388 మంది విద్యార్థులతో 1143 ప్ర భుత్వ, ఇతర ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. 691823 మంది విద్యార్థులతో 2218 ప్రైవేటు అన్ ఎయిడెడ్ జూనియర్ కళాశాలలు ఉన్నాయి.

ప్రత్యేకంగా వృత్తిపరమైన ఇంజనీరింగు మరియు వైద్య విద్యా ప్రవేశ పరీక్షలలో అర్హత సాధించేటట్లు తీర్చిదిద్దడం కోసం ఏర్పాటు చేసిన కార్పొరేట్ కళాశాలల్లో ఎక్కువగా ఈ పరీక్షల్లో అర్హత సాధించాలనే అధిక ఒత్తిడి వల్ల మరియు తల్లిదండ్రుల నుండి కళాశాలల నుండి వత్తిడి కారణంగానూ కొంతమంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటూ ఆందోళనకరమైన, విచారించదగిన మరియు అసమంజసమైన తీవ్ర నిర్ణయం తీసుకుంటున్నారు.

ఆత్మహత్యలకు ప్రధాన కారణాలు

- తరచూ నిర్వహించే పరీక్షలలో అత్యధిక మార్కులు/మొదటి ర్యాంకు పొందే విధంగా యాజమాన్యం అలాగే తల్లిదండ్రులు విద్యార్థులను బలవంతపెట్టడం.
- ఐఐటి/నిట్ పరీక్షలకు సంబంధించిన ప్రవేశ పరీక్షలను ఎదుర్కోలేకపోవడం.
- విరామం లేకుండా ఎక్కువసేపు స్టడీ అవర్స్ మరియు తరచుగా పరీక్షలు పెట్టడం.
- ఆరోగ్య / వ్యక్తిగత సమస్యలు.
- కార్పొరేట్ కళాశాలల సెక్షన్ల గ్రేడింగ్.

- ఎటువంటి గ్రంథాలయ లేదా వినోద సదుపాయం లేకపోవడం/తల్లిదండ్రులతోనూ/ కుటుంబ సభ్యులతోనూ కలవడాన్ని పరిమితం చేయడం.
- తల్లిదండ్రులు మరియు విద్యార్థుల ఫిర్యాదులను పరిష్కరించేందుకు ఎటువంటి ఫిర్యాదుల విభాగం/సలహా కేంద్రం లేకపోవడం.
- యోగా మరియు ఇతర శారీరక వ్యాయామాలు మరియు ఆటలు ఏమీ లేకపోవడం.
- హస్టలు నియమాలకు కట్టుబడి ఉండకపోవడం.

2012 నుండి 2017 వరకు మొత్తం ఆత్మహత్య కేసుల సంఖ్య 37.

మొత్తం 37 ఆత్మహత్య కేసులలో ఎక్కువ భాగం దిగువ కార్పొరేట్ కళాశాలల్లో జరిగాయి.

1. నారాయణ యాజమాన్యం - 10
2. శ్రీ చైతన్య యాజమాన్యం - 15
3. ఎన్.ఆర్.ఐ యాజమాన్యం - 04
4. ఇతర యాజమాన్యాలు - 08

అందుచేత, ప్రభుత్వం ఈ క్రింది చర్యలు చేపట్టింది :-

శ్రీ డి. చక్రపాణి, ఐఎఎస్ (రిటైర్డ్) కమిటీ :

- ➢ శ్రీ డి. చక్రపాణి, ఐఎఎస్ (రిటైర్డ్) మరియు శ్రీమతి రత్నకుమారి మునుపటి విసి, పద్మావతి మహిళా విశ్వ విద్యాలయం, తిరుపతి సభ్యులుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 30-09-2015 తేదీన ద్విసభ్య కమిటీని నియమించింది.
- ➢ విద్యార్థులకు ఒత్తిడి కలిగించే కొన్ని అంశాలను కమిటీ సభ్యులు గుర్తించి దిగువ సిఫారసులు చేశారు.

1 రెండు కమిటీలను ఏర్పాటు చేయాలని సిఫారసు చేయడమయింది.

ఎ) కార్పొరేట్ కళాశాలల యొక్క ప్రతి బ్రాంచికి పర్యవేక్షణ కమిటీని ఏర్పాటుచేయాలి. ఆరోగ్య/మహిళా సంక్షేమం/ఇతర సంక్షేమ శాఖల నుండి పదవీ విరమణ చేసిన ప్రభుత్వ అధికారులు ఆ పర్యవేక్షణ కమిటీలో ఉండాలి. యాజమాన్య ప్రతినిధి,

3

సమీప ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, మహిళా పోలీసు అధికార్లు, స్థానిక కార్యకర్తలు కూడా ఆ కమిటీలో ఉంచవచ్చును.

బి) జిల్లా స్థాయిలో ప్రతి కార్పొరేట్ కళాశాల కోసం జిల్లా కలెక్టరు ఏర్పాటు చేసే నైతిక కమిటీ ఉండాలి. ఇందులో జాయింట్ కలెక్టరు, మహిళా సంక్షేమ అధికారి, ఆర్.జె.డి ఇంటర్మీడియట్ విద్య, ఇద్దరు విద్యావేత్తలు మరియు సివిల్ సొసైటి ప్రతినిధులు ఉండాలి.

2 కార్పొరేట్ కళాశాలలో విద్యార్ధిని చేర్చిన వెంటనే ఆ విద్యార్ధికి మానసిక ఆరోగ్యంతో పాటు సంపూర్ణ ఆరోగ్య పరీక్షలు చేయాలి.

3 హాస్టలు విద్యార్ధులను వారి సెల్ ఫోన్లను వారి వద్దనే ఉంచుకొనేందుకు అనుమతించాలి.

4 విద్యార్థులు సెలవులో ఇంటికి వెళ్లి తిరిగి వచ్చిన తర్వాత, ప్రవర్తనా విధానానికి సంబంధించి బలహీన విద్యార్ధులను నిశితంగా పర్యవేక్షించాలి.

5 ఉపాధ్యాయులు మరియు విద్యార్ధుల నిష్పత్తిని మెరుగుపరచాలి. ఏ తరగతిలోను విద్యార్ధుల సంఖ్య 40 కి మించరాదు.

6 కార్పొరేట్ కళాశాలల్లోని ఉపాధ్యాయుల పనిభారం బిఐఇ ఆదేశాల ప్రకారం ఉంచాలి.

7 ఒత్తిడి సమస్యను పరిష్కరించి విద్యార్ధులకు జీవన మెళకువలను అందించడానికి కార్పొరేట్ కళాశాలల యొక్క ప్రతి బ్రాంచి కోసం కౌన్సిలర్ ను నియమించాలి.

8 ఇంటర్మీడియట్ విభాగాలలో కూడా గ్రేడింగ్ పద్ధతిని ప్రవేశపెట్టే విషయాన్ని ప్రభుత్వం పరిశీలించనగును.

9 ప్రతినెలా ప్రతి సబ్జెక్టులో కేవలం ఒకే ఒక టెస్టు ఉండాలి.

10 నెలవారీ టెస్టులలో వారి ప్రతిభ ఆధారంగా తరచుగా ఒక సెక్షను నుండి మరొక సెక్షనుకు మార్చడం ఆపి వేయాలి. ప్రతి తరగతి స్థిరంగా అన్ని స్థాయిల ప్రతిభ గల విద్యార్ధులతో ఇమిడి ఉండాలి.

11 విద్యార్ధుల మార్కులను నోటీసు బోర్డులో ప్రదర్శించకూడదు.

12 ఏ కళాశాలలో కూడా ఉదయం 8 గంటలకు ముందు, సాయంత్రం 6 గంటల తరువాత ఎటువంటి బోధనలు ఉండరాదు.

13 ప్రతి కళాశాలలలో యోగా, మరియు ఇతర వ్యాయామ పద్ధతులను తప్పనిసరిగా ప్రవేశపెట్టాలి.

14 విద్యార్థి యొక్క వ్యక్తిత్వ వికాసంపై దృష్టి పెట్టాలి.

15 కార్పొరేట్ కళాశాలల్లో ఖచ్చితంగా గ్రంథాలయం, రీడింగు రూంలను నిర్వహించాలి.

16 ప్రతి కళాశాలకు ఒక ఆట స్థలం ఉండాలి.

17 కార్పొరేట్ కళాశాలల బ్రాంచీలు మరుగుదొడ్లను శుభ్రపర్చడం మొదలగు వాటికి కాలపట్టిక ఉండాలి. దీని కోసం ఉపకరణాలను కూడా ఉపయోగించాలి.

18 సౌకర్యవంతమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కలిగివుండేలా హాస్టలు రూంలలో విద్యార్థులకు తగినంత స్థలాన్ని సమకూర్చాలి.

19 రెండు అంతస్థులకు మించిన ప్రతి భవనానికి లిఫ్టులు ఉండాలి.

20 సంక్షేమ శాఖలకు చెందిన ప్రభుత్వ అధికారులు సక్రమంగా నిర్వహించబడేలా చూడటానికి వసతి గదులు, భోజనశాలలు, వంటగది, మరుగుదొడ్లు, స్నానపు గదులను మొదలగువాటిని నియతకాలిక సందర్శనలను చేపట్టాలి.

ఇంటర్మీడియట్ విద్యా మండలి తీసుకొన్న చర్య

- డి.చక్రపాణి కమిటీ సిఫారసులను ఖచ్చితంగా అమలుచేయడం కోసం 23-06-2017 తేదీగల ఆర్.సి.నెం.ఎస్.పి.ఎల్/జె.ఎస్(అకాడమిక్)/ఇ3/2015 ద్వారా కళాశాల యాజమాన్యాలన్నింటికి తెలియచేయడమయింది.
- పని గంటలను అమలు చేయడం కోసం 20-10-2017 తేదీగల ఆర్.సి.నెం.ఎస్.పి.ఎస్/12/ఇ3/2017-18 ద్వారా జూనియర్ కళాశాల యాజమాన్యాలన్నింటికి ఆదేశాలను జారీ చేయడమయింది.
- అన్ని కళాశాలల్లో పర్యవేక్షణ కమిటీలు, నైతిక ప్రవర్తన కమిటీలను ఏర్పాటు చేయడం కోసం 23-06-2017 తేదీగల సర్క్యులరు ఆర్.సి. నెం.ఎస్.పి.ఎల్/జె.ఎస్(అకాడమిక్)/ఇ3/2015 ద్వారా ఆదేశాలను జారీ చేయడమయింది.
- అన్ని కళాశాలల్లో ల్యాబ్ లను నెలకొల్పడం జరిగింది.

5

- నైతిక, మానవ విలువల సబ్జెక్టును ప్రవేశపెట్టడం జరిగింది.
- ఈ విద్యా సంవత్సరం నుండి గ్రేడింగ్ విధానాన్ని అమలు చేయడమవుతున్నది.
- డివిఇఓలు/ఆర్.ఐ.ఓ.లు/సీనియరు ప్రిన్సిపాలు మరియు సీనియరు లెక్చరర్లతో 13 బృందాలను ఏర్పాటుచేయడం జరిగింది.
- బృందాలు 706 కళాశాలలను తనిఖీ చేయడం జరిగింది. ఈ క్రింది ఉల్లంఘనలను గుర్తించడమయింది.
  - i. 205 కళాశాలల్లో సాయంత్రం 6.00 గంటల తరువాత అధ్యయన గంటలను నిర్వహించబడుతున్నాయి.
  - ii. కొన్ని కార్పొరేట్ కళాశాలలు ఇప్పటికే విద్యార్థులను సెక్షన్ వారీగా గ్రేడింగ్ విధానాన్ని పాటిస్తున్నాయి. మండలి నియమావళిని ఉల్లంఘించరాదని వారికి నోటీసులను జారీ చేయడమయింది.
  - iii. యోగా/ధ్యానం తరగతులు మొదలగు వాటిని నిర్వహించడానికి ప్రైవేటు కళాశాలల్లో వ్యాయామ డైరెక్టర్లు లేరు.
  - iv. 556 కళాశాలల్లో వ్యాయామ డైరెక్టర్లను నియమించబడలేదు.
  - v. చాలమటుకు కళాశాలల్లో గ్రంథాలయం/వార్తాపత్రిక సదుపాయాలను సమకూర్చబడలేదు.
  - 2017-18 విద్యా సంవత్సరంలో 811 జూనియరు కళాశాలలకు షోకాజ్ నోటీసులను జారీ చేయడం జరిగింది.
  - 237 కళాశాలలకు గుర్తింపును తొలగించడమయింది. అనుబంధ గుర్తింపును రద్దు చేయడమయింది.
  - పని చేయకుండా వున్న మరొక 31 కళాశాలలను కూడా రద్దు చేయడమవుతున్నది.
  - 27 కళాశాలల్లో మొదటి సంవత్సరంలో ప్రవేశాలు ఏమీలేవు. వాటిని ఈ విద్యా సంవత్సరం చివరినాటికి రద్దు చేయడం జరుగుతుంది.
  - అనధికార హాస్టళ్లను నిర్వహిస్తున్న 194 కళాశాలలకు నోటీసును ఇవ్వడం జరిగింది. వాటిలో 37 కళాశాలల యాజమాన్యాలు అనుమతి కోసం

అభ్యర్థించాయి. మిగిలిన 157 కళాశాలలను లోపాలను సరిదిద్దవలసిందిగా ఆదేశించడమయింది. అయితే శ్రీ చైతన్య లోపాలను సరిదిద్దడానికి 6 నెలల సమయాన్ని కోరింది.

- విద్యార్థుల నుండి ఫిర్యాధులు/ఇబ్బందులకు సంబంధించి అభ్యర్ధనలను తీసుకోవడానికి 1800 274 9868 అనే టోల్ ఫ్రీ నెంబరును వర్తింపులోకి తీసుకొనిరావడమయింది.
- రోజూ విద్యార్థుల నుండి 41 ఫోన్ కాల్స్ పైగా అందుతున్నాయి. "అదనపు గంటలతో తరగతుల నిర్వహణ, సెలవు దినాలలో తరగతుల నిర్వహణ" అనేది ప్రధాన ఫిర్యాదుగా ఉంది.
- అందువల్ల, అన్ని కళాశాలలు సమయాలు, సెలవు దినాలను ఖచ్చితంగా అమలు పర్చేలా చూడటానికి తనిఖీ బృందాలు అనేక కళాశాలలను సందర్శించాయి.

ప్రభుత్వం ఈ యువ విద్యార్థుల ఆత్మహత్యలను తీవ్ర సమస్యగా భావించడమే కాకుండా విజయం సాధించాలనే ఒత్తిడి కారణంగా యువత ప్రాణాలు తీసుకోకుండా నివారించాలనీ, హాస్టలు నిబంధనలు ఉల్లంఘించకుండా చూడాలనీ మరియు వినోద సదుపాయాలతో విశ్రాంతి సమయం ఉండేటట్లు, ఎలాంటి మినహాయింపు లేకుండా స్టడీ అవర్స్ కాలవ్యవధిని పాటింపచేసే విధంగానూ చూడాలని తీర్మానించింది. ప్రభుత్వ నిబంధనలు మరియు ఆదేశాలను ఉల్లంఘించినందుకు కళాశాల అనుబంధతను రద్దు చేయడమే కాకుండా వాడుకలో ఉన్న చట్టం ప్రకారం యాజమాన్యంపై క్రిమినలు చర్య కూడా తీసుకోవడం జరుగుతుంది.

శ్రీమతి వంగలపూడి అనిత (పాయకరావు పేట): అధ్యక్షా, ధన్యవాదములు. ఒక సున్నితమైన అంశం గురించి ఈ చర్చలో పాల్గొనే అవకాశం కల్పించినందుకు ధన్యవాదములు తెలియజేసు కుంటున్నాను. పోటీ తత్వం పెరుగుతున్న నేటి రోజులలో ప్రతిస్పందన సహకారభావన పెంపొందించేందుకు పాఠశాలలుగానీ, కళాశాలలు గానీ ఒక వేదిక కావాలి. విద్యావ్యవస్థకు పిల్లలు ప్రాతిపదిక కావాలి కానీ, అభ్యసనానికి, పరస్పర చర్యకు కూడా సహ అభ్యాసం అన్నది ప్రాదిపదిక కావాలి. దీనిని ప్రామాణికంగా చేసుకుని విద్యావ్యవస్థలో అనేకమైన మార్పులు తీసుకొస్తూ విద్యార్థులను, విద్యావ్యవస్థను పటిష్ఠం చేయడానికి విద్యార్థులలోని ఒక మానసిక పరిపక్వత నుండి మానసిక స్థైర్యాన్ని

కలుగజేయడానికి మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు, విద్యాశాఖామాత్యులు అందరూ కలసి మంచి నిర్ణయాలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా విద్యార్థుల ఆత్మహత్యల విషయంలో గతంలో అసెంబ్లీలో గొడవ చేసి ప్రతిపక్షం అసెంబ్లీను స్టాల్ చేసిన పరిస్థితి కూడా వచ్చింది. అటువంటి సందర్భంలో ఇలాంటి చర్చలు గురించి మాట్లాడుకుంటే ప్రజలకు మంచి విషయాలు తెలిసేవి. కానీ, అప్పుడు అవకాశం లేకపోయినప్పటికీ అదృష్టం కొద్దీ అప్పుడైనా, ఇప్పుడైనా, ఎప్పుడైనా ప్రతిపక్షం వారు అడిగినా, అడగక పోయినా ప్రజలకు మీ ద్వారా వాస్తవాలు తెలియజెప్పడం అన్నది బాధ్యతగా భావించి ఈరోజు ప్రత్యేకంగా దీనిని గురించి చర్చించుకుంటున్నామంటే ప్రభుత్వ చిత్తశుద్ధి మనందరికీ అర్థం అవుతుంది.

అధ్యక్షా, విమర్శించే నోళ్లకు మేము సమాధానం చెప్పాలి. మేము ప్రతిపక్షంలో ఉన్నాము కాబట్టి ప్రభుత్వం మీద ఏదోఒక బురద చల్లాలనే నేపథ్యంలో విద్యార్థుల ఆత్మహత్యలను, విద్యార్థుల మానసిక పరిస్థితులను కూడా రాజకీయం చేయడానికి చూసిన ప్రతిపక్షానికి సమాధానం చెప్పి బాధ్యతను గుర్తుచేయాలనే అంశం మీద ముందుకు వెళ్తున్నాము. దేశ జనాభా ప్రతి ఏటా సుమారుగా 17శాతం పెరుగుతుంటే ఆత్మహత్యలు 11శాతం పెరుగుతున్నవి. అంటే ఆత్మహత్యల పరిస్థితిని గానీ, వారి మానసిక పరిపక్వతను మనం అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఇందులో మనం తెలుసుకోవల్సింది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. దానికి గౌరవ ముఖ్యమంత్రివర్యులు రైతు రుణమాఫీ క్రింద రూ.24వేల కోట్లు వెచ్చించారు. మైక్రో ఫైనాన్స్ పేరిట చాలా మంది మహిళలు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఉంది. దానికి కూడా డ్వాక్రా సంఘాలద్వారా రుణమాఫీ చేసి వారిని కూడా బయటకు తీసుకువచ్చాము. కాకపోతే విద్యార్థుల ఆత్మహత్యలు అన్నది ప్రభుత్వం మాత్రమే ఏదో చేయాలనే దృక్పథంతో కాకుండా ప్రతిఒక్కరూ కూడా ఒక నైతిక బాధ్యత వహించి అటు ప్రభుత్వంగానీ, కుటుంబసభ్యులు గానీ, టీచర్స్‌గానీ, కో-స్టూడెంట్స్‌గానీ వీరంతా ప్రత్యేకమైన బాధ్యత తీసుకుంటేనే తప్ప ఈ విద్యార్థుల ఆత్మహత్యలు తగ్గవు. దీనిని ప్రామాణికంగా తీసుకోకుండా విద్యార్థుల ఆత్మహత్యలకు కూడా ప్రభుత్వమే బాధ్యత వహించాలని చెప్పడం అన్నది నిజానికి వారి అజ్ఞానికి ఒక ప్రతీక. 2010వ సంవత్సరంలో మనం చూసినట్లయితే జాతీయ సగటున 14.4శాతం ఆత్మహత్యలు జరిగితే , అప్పట్లో 2010వ సంవత్సరంలో 11.8శాతం కేవలం ఆంధ్రప్రదేశ్‌లోనే ఉండేవి. కానీ, ప్రస్తుతం 2016-17 వ సంత్సరపు పరిస్థితి చూస్తే జాతీయ సగటులో 10.6శాతం ఉంటే మన ఆంధ్రప్రదేశ్‌లో4.7శాతానికి ఆత్మహత్యలు తగ్గినవి. అంటే ప్రభుత్వం దీని మీద ఎంత మేరకు కృతనిశ్చయంతో ముందుకు వెళుతుందో ఈ విధానాలను బట్టి తెలుసుకోవచ్చు. National Crime Records Bureau ప్రకారం 2016వ సంవత్సరంలో సుమారుగా 136మంది, 2017వ సంవత్సరంలో సుమారుగా 110మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారు. అంటే ఆత్మహత్యల శాతం ప్రతి సంవత్సరం తగ్గుతున్నప్పటికీ కూడా ఆత్మహత్యల సంఖ్యను జీరోకు తీసుకురావడానికి, ప్రత్యేకంగా నిబంధనలు సవరించడానికి మన గౌరవ ముఖ్యమంత్రివర్యులు ముందున్నారని చెప్పడం అతిశయోక్తి

కాదు. ముఖ్యంగా మానసిక ఒత్తిడి వలనే చాలా మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. నేను ఇంతకు ముందే గణాంకాలు చూశాను. ఇందులో 110ఆత్మహత్యలలో సుమారుగా 44 ఆత్మహత్యలు కేవలం మార్కులు తక్కువగా వచ్చాయనో, మంచి ర్యాంకు రాలేదనో, తల్లిదండ్రులు తిడతారనో, కళాశాల యాజమాన్యం చిన్న చూపు చుస్తుందనే ఒకే ఒక్క భావనతో 44మంది చనిపోవడం అన్నది నిజంగా చాలా బాధాకరం. అందుచేత విద్యావ్యవస్థను కూడా ప్రక్షాళన చేయవలసిన అవసరం కూడా ఉంది. దానిలో భాగంగా గౌరవ ముఖ్యమంత్రివర్యులు ఒక కమిటీను ఏర్పాటు చేసి ఆ కమిటీ సూచనల మేరకు ముందుకు వెళ్తున్నారు. 44మంది విద్యార్థులు కేవలం మార్కులు తక్కువగా రావడం వలన చనిపోవడం అన్నది నిజంగా చాలా బాధాకరమైన పరిస్థితి. నేను ఒక టీచర్‌గా, ఒక తల్లిగా కూడా ఇక్కడ నేను చెబుతున్నాను. 10వతరగతి వరకూ చదివిన చదువు ఒక రకం అయితే 10వ తరగతి తరువాత ఇంటర్మీడియట్ స్థాయి నుండి వేరేరకంగా ఉంటుంది. పేరెంట్స్‌గానీ, టీచర్స్‌గానీ, కో-స్టూడెంట్స్‌గానీ చుట్టుప్రక్కల వారుగానీ ప్రతీ ఒక్కరూ ఒక భయానకరమైన వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. విద్యార్థులలో కో-ఆపరేటివ్‌గా ఉన్న కాంపిటీటివ్ స్పిరిట్‌ను బయటకు తీసుకురావాలి. ఈమధ్య ఒక సినిమాలో చూశాను చివరకు ఇంటర్మీడియట్ చదివే పిల్లలను బ్రాయిలర్ కోళ్లతో పోల్చే సందర్భాన్ని చూస్తున్నాము. బ్రాయిలర్ కోళ్లకు ఇంజెక్షన్ ఇచ్చి వాటి వెయిట్‌ను పెంచే విధంగా చేస్తున్నారు. అదే విధంగా విద్యావ్యవస్థలో మెయిన్‌గా యాజమాన్యం కూడా మొత్తం సిలబస్ అంతా ఒకేసారి పూర్తి చేయాలని చూస్తున్నారు. దీనితో విద్యార్థులకు భారం పెరుగుతుంది. చివరకు NCERT, SCERT Norms లేవు. విద్యార్థులకు టైము బాండులో పీరియడ్ ఉండాలి.

ఉ.11.40

విద్యార్థులకు నిర్ణీత సమయం అంటూ క్లాసులు నిర్వహించడంలేదు. ఉదయం ఆరు గంటలకు కళాశాలకు వెళితే రాత్రి 9.00గంటలకు వస్తారు. రాత్రి 9.00 తరవాత కూడా కేవలం చదువుపైనే దృష్టి పెడుతున్నారు తప్ప వారికి ఏవిధమైన రీక్రియేషన్ లేదు. అటువంటి అనేక సమస్యలు వారికి ఉన్నాయి. అదే విధంగా బోధించే పద్ధతుల్లో కూడా తేడాలున్నాయి. ఒకటో పాఠం చెప్పిన తరవాత ఆరో పాఠానికి వెళతారు. ఆ విధంగా కనెక్టివిటీ లేకుండా పోతుంది. కర్ణుని చావుకు సవాలక్ష కారణాలు అన్నట్లుగా విద్యార్థుల ఆత్మహత్మలకు పలు కారణాలున్నాయి. గతంలో మన ప్రభుత్వం ఉన్నప్పుడు విద్యార్థులకు మార్కులు తీసివేసి గ్రేడింగ్ విధానం తీసుకొచ్చాం. ఇంటర్మీడియట్‌లో తమ కళాశాల విద్యార్థులకు ఇన్ని మార్కులు వచ్చాయని పెద్ద డిస్‌ప్లే పెట్టేవారు. తరవాత గ్రేడింగ్ విధానం తీసుకొచ్చిన తరవాత ఎ గ్రేడ్ వచ్చినవారిని ఒక చోట, బి గ్రేడ్ వచ్చినవారిని ఒక చోట, సి గ్రేడ్ వచ్చినవారిని ఒక చోట, డి గ్రేడ్ వచ్చినవారిని ఒక చోట వేస్తున్నారు. ఆ విధంగా వారికి చదువు చెప్పే విధానం కూడా వేరుగా ఉంటుంది. చివరికి వారికి ఆదివారం కూడా సెలవు లేదు. ఇంటర్మీడియట్‌కు వచ్చేసరికి విద్యార్థుల తల్లిదండ్రులు

కూడా ఆవిధంగా తయారవుతున్నారు. ఒక పండుగ లేదు, పబ్బం లేదు, ఫంక్షన్ లేదు, చివరికి ఎటువంటి రీక్రియేషన్ కూడా ఉండడంలేదు.

పదవ తరగతి, ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులతోబాటు వారి తల్లిదండ్రులు కుడా చాలా వత్తిడికి గురవుతున్నారు. పిల్లల తల్లిదండ్రులు వారి ఉద్యోగాలకు పదిరోజులు మెడికల్ సెలవు పెట్టి పరీక్షల సమయంలో చదివిస్తున్నారు. తల్లిదండ్రులే అంత వత్తిడి అనుభవిస్తుంటే పసిమొగ్గలైన ఆ పిల్లలు ఎంత వత్తిడికి లోనవుతారో ఆలోచించవచ్చు. మన విద్యార్థులు నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాణకర్తలు. అటువంటివారిపై ఎంత వత్తిడి పెడుతున్నారో అర్థం చేసుకోవాలి. విద్యార్థులపై మానసిక ఒత్తిడి తగ్గించడానికి ప్రభుత్వపరంగా చర్యలు తీసుకొన్నప్పటికీ పిల్లలకు తల్లిదండ్రులకు, పిల్లలకు ఉపాధ్యాయులకు, పిల్లలకు పిల్లలకు మధ్య ఉన్న సంబంధం చాలా కీలకమైనది. బ్లూవేల్ అనే గేమ్‌వలన కొంతమంది ఆత్మహత్య చేసుకుంటున్నారని పత్రికల్లో చూశాను. పిల్లలకు తల్లిదండ్రులకు మధ్య బంధం దూరం కావడంవలన అటువంటి సంఘటనలు జరుగుతున్నాయి. కొన్ని సందర్భాలలో పిల్లల తెలివితేటల మధ్య ఉన్న అంతరాన్ని కొంతమంది ప్రస్తావిస్తుంటారు. అటువంటి కొన్ని మాటలు ఈ సభలో చెప్పలేను. పాజిటివ్ కంపారిటివిటీ కాకుండా వాళ్లు బాగా చదువుతున్నారు, నీవు బాగా చదవడంలేదని, నీవు పనికిరానివాడివని, పాఠశాల మానివేయమని, నీవు ఎందుకూ పనికిరానివాడివని టీచర్లు మోటివేట్ చేయకపోగా డీమోరలైజ్ చేస్తూ మాట్లాడుతుండడంతో పిల్లలు తీవ్ర చర్యలకు పాల్పడుతున్నారు. అదే విధంగా పిల్లల మధ్య మనమే కొంత గ్యాప్ సృష్టిస్తున్నాం.

బాగా చదివే విద్యార్థులను ఒక విధంగా, సాధారణంగా చదివే విద్యార్థులను ఒకరకంగా టీచర్లు, తల్లిదండ్రులు కూడా చూస్తున్నారు. బాగా చదవలేకపోయినవారిని మెరుగుపరచడానికి కూడా ప్రయత్నించరు. ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులున్నారు. కానీ ప్రైవేట్ కళాశాలలు, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు డిగ్రీ చదివినవారిని టీచర్లు, లెక్చరర్లుగా నియమిస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు ఇంగ్లీష్‌లో మాట్లాడగానే పిల్లలను వాటిలో చేర్పిస్తున్నారు.

ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక వసతులు కల్పించడంలో ముఖ్యమంత్రి వారికి వారే సాటి. ఇటీవలే మా వద్దకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు వచ్చారు, మౌలికవసతులు కల్పిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులలో కూడా పదికి పది పాయింట్లు వచ్చినవారు చాలామంది ఉన్నారు. అటవంటి వాటి గురించి ప్రజలకు సరైన ప్రచారం కల్పిస్తే ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలవైపు చాలామంది ఆకర్షితులవుతారు. ఇంతకు ముందు గౌరవ ముఖ్యమంత్రిగారు అందరూ సంతోషంగా ఉండాలని హ్యాపీ సండే పెట్టారు. కానీ పాపం విద్యార్థులు ఏమి పాపం చేశారో గానీ వారికి ఆదివారం కూడా సెలవు లేదు. ఉదయం ఆరు గంటలకే లంచ్ బాక్స్ తీసుకొని విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు వెళ్తుంటే తల్లిదండ్రులు కూడా బాధపడాలో, చదువుకుంటే వాడి బతుకు

బాగుపడుతుందని ఆనందపడాలో తెలియడంలేదు. వారికి కూడా తప్పకుండా ఆదివారం సెలవు ఉండేలా చేస్తే వారికి కొంత ఇబ్బంది తగ్గుతుంది. 9, 10 తరగతులతోబాటు ఇంటర్మీడియట్ చదివే విద్యార్థులకు పండుగ సెలవులు వచ్చి ఒక వారం ఇంట్లో ఉంటే రికార్డు రాయాల్సి ఉంటుంది. వచ్చే సంవత్సరం సబ్జెక్టులకు కూడా సెలవులలో బోధిస్తున్నారు. తద్వారా పిల్లలలో మానసికి ఒత్తిడి పెరగడానికి వనం పరోక్షంగా మద్దతు తెలిపినట్లవుతుంది. పిల్లలలో ఆత్మహత్మల విషయంలో ప్రతి కళాశాలలో సైక్రియాటిస్టును నియమించి పిల్లలలో తేడాను గమనించాలి. మానసిక వత్తిడికి గురవుతుంటే వారికి కౌన్సిలింగ్ ఇప్పించాలి.

మీడియా కూడా విద్యార్థుల ఆత్మహత్యల గురించి ఎక్కువగా ప్రచారం కల్పించడంవలన కొంతమంది ఎక్కువగా ప్రభావితమయ్యే పరిస్థితి వస్తుంది. కొన్ని టీవీ సీరియళ్లలో హత్య ఎలా చేయాలో, ఆత్మహత్య ఎలా చేసుకోవాలో చాలా క్లియర్‌గా చూపుతున్నారు. అలాంటి సీరియళ్లను నిషేధించాలి. వియన్నా లాంటి దేశాలలో కూడా విద్యార్థుల ఆత్మహత్యలను చూపించకూడదనే చట్టం కూడా ఉంది. దానిని సామాజిక బాధ్యతగా మీడియా భావించాలని కోరుతున్నాను. ప్రతిపక్ష నాయకులను విద్యార్థుల ఆత్మహత్యలను రాజకీయకోణంలో చూస్తున్నారు. మీద్వారా ప్రతిపక్ష నాయకులను కోరేదేమంటే, యువభేరి అని యువకులతో, విద్యార్థులతో చాలా సమావేశాలు నిర్వహిస్తున్నారు, ఆ మీటింగ్‌లలో ఎపుడూ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిగారిని నిందించడం తప్ప విద్యార్థులు ఇలా నడుచుకోవాలని, మానసికవత్తిడికి గురికాకుండా బయటికి రావాలని, వారి భవిష్యత్తుకు బంగారు బాట వేయాలని ఏరోజైనా ఒక్క సూచన అయినా చేయలేదు. అటువంటి వ్యక్తి ఈరోజు విద్యార్థుల ఆత్మహత్యలకు రాజకీయ రంగు పులిమి, వారు కూడా పిల్లల తల్లిదండ్రులనే విషయం కూడా మరచిపోయి మాట్లాడుతున్నారని గుర్తు చేస్తున్నాను.

ఇంతకు ముందు కూడా నారాయణ, చైతన్య, కార్పోరేట్ కళాశాలలున్నాయి. ఇప్పటికి 110 పిల్లలు ఆత్మహత్య చేసుకుంటే వారిలో నారాయణ, శ్రీచైతన్య కళాశాలలలోని విద్యార్థులు కేవలం 10మంది. నారాయణ గారు రాష్ట్రంలో మంత్రిగా ఉండడం, మానవరుల శాఖ మంత్రి వారి వియ్యంకులు కావడంతో కుటుంబ నేపథ్యాన్ని రాజకీయంగా చూస్తూ విమర్శలు చేయడం గతదు. విద్యార్థుల ఆత్మహత్యలు నిరోధించాలి. విద్యార్థుల ఆత్మహత్యలను రాజకీయకోణంలో చూడకుండా మానవతా దృక్పథంతో చూస్తే మనం వాటిని తగ్గించగలమనే నమ్మకం నాకుంది. గౌరవ ముఖ్యమంత్రిగారికి మీద్వారా ఒక విషయం చెబుదామనుకుంటున్నాను. ఇటీవలే మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఒక చట్టం తీసుకొచ్చినందున దానిని మేం స్వాగతిస్తున్నాం. 15 సంవత్సరాలలోపు పిల్లలపై చైల్డ్ అబ్యూజ్, సెక్సువల్ అబ్యూజ్ చేస్తే అటువంటివారి మీద కఠిన చర్యలు తీసుకొనేలా మన రాష్ట్రంలో కూడా చట్టం చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో మౌలికవసతులు అభివృద్ధి చేస్తే విద్యార్థుల ఆత్మహత్యలు తప్పకుండా తగ్గుతాయి. విద్యార్థులు ఎటువంటి ఇబ్బంది ఎదుర్కొంటున్నా టోల్ ఫ్రీ నంబరుకు డయల్ చేయవచ్చు.

డయల్ చేస్తే రియల్‌టైం గవర్నెన్స్ ద్వారా గంటలలోనే ఆ సమస్యకు పరిష్కారం లభిస్తుంది. విద్యావ్యవస్థ మీద ముఖ్యమంత్రిగారికున్న పట్టును అది చూపిస్తుది. విద్యార్థుల ఆత్మహత్యలు జరుగుతున్నాయని తెలిసిన వెంటనే ఎందుకు ఆత్మహత్యలు జరుగుతున్నాయనే విషయంలో రిపోర్టు తెప్పించుకొని ఆత్మహత్యల నివారణకు సూచనలు ఇవ్వడం హర్షణీయం. గ్రేడింగ్ విధానాన్ని మెరుగుపరడంలో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. రాబోయే కాలంలో విద్యార్థుల ఆత్మహత్యలను గణనీయంగా తగ్గించడంకోసం మనమందరం శాయశక్తులా ప్రయత్నం చేయాలని కోరుకుంటూ నాకు అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

11.50 AM

శ్రీ కూన రవి కుమార్ః అధ్యక్షా, ఈరోజు విద్యార్థుల ఆత్మహత్యల మీద మాట్లాడాల్సి రావడం బాధాకరమైన విషయమైనప్పటికీ, దీనికి కారణాలు విశ్లేషించాల్సిన అవసరముంది. వాటిని ఏ రకంగా పూర్తిగా నియంత్రించగలం, విద్యార్థుల్లో ఏ రకంగా ఆత్మస్థైర్యం నింపగలమనేటు వంటిది ప్రధానంగా మనం ఒకసారి ఆలోచించుకోవలసిన విషయం. ఈరోజు రాష్ట్రంలో ప్రభుత్వ కాలేజీలు గానీ, ప్రైవేటు కాలేజీలు గానీ 3361 కాలేజీలున్నాయి. అందులో 2200 పైచిలుకు ప్రైవేటు కాలేజీలున్నాయి. గత 10 సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏ రకంగా వ్యవస్థను నిర్వీర్యం చేశారో అందులో విద్యా వ్యవస్థ కూడా ఒకటి ఉంది. వాళ్లు చేసిన కార్యక్రమాల వలన దేశ సగటు రేటు 2010 నాటికి 11.5 శాతం ఆత్మహత్యలుంటే ఆనాడు ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంలో 11.6 శాతం ఉంది. అంటే సగటు రేటు కంటే ఎక్కువ ఆనాడు ఉంది. ఈరోజు తెలుగుదేశం ప్రభుత్వం, చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తరువాత సగటు రేటు చూస్తే దేశం మొత్తంలో ఉన్న సగటు రేటు కన్నా ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 4.7 శాతానికి వచ్చాం. అంటే ఆత్మహత్యలు బాగా తగ్గాయని చెప్పడానికి ఇదొక నిదర్శనంగా మనకు కనబడుతున్నాయి. అయితే విద్యార్థుల ఆత్మహత్యలకు కారణాలు రెండు, మూడున్నాయి.

మొట్ట మొదటిగా మనమందరం ఈ సభద్వారా ఆలోచన చేయవలసింది ఈ సభలో ఉన్న వాళ్లం గానీ, ఈ సభ ద్వారా తల్లిదండ్రులు గానీ అసలు ఇప్పుడున్న ప్రైవేటు విద్యా సంస్థల గురించి గౌరవ మంత్రి గారు కూడా చెప్పాలి. కోఆపరేటివ్ కాలేజీలా, కార్పోరేట్ కాలేజీలా? కోఆపరేటివ్ కాలేజీలు, కార్పోరేట్ కాలేజీలుగా ఎలా రూపాంతరం చెందుతున్నాయి? దీని మీద మంత్రి గారు స్పష్టంగా వివరణ ఇవ్వవలసిన అవసరముంది. ఒక కాలేజీ స్థాపన చేసేటప్పుడు దానికి ఫ్రాంచైజీని కూడా మనం కోఆపరేటివ్ వ్యవస్థ ప్రకారం, కోఆపరేటివ్ సొసైటీ రిజిస్ట్రేషన్ యాక్టు ప్రకారం కళాశాలను స్థాపించి వాటికి ఫ్రాంచైజీలు కూడా అనుమతులు తీసుకుంటారా, లేదా ఫ్రాంచైజీలకు అనుమతి లేకుండా ఒక కళాశాలను కోఆపరేటివ్ వ్యవస్థలో పెట్టుకోవడానికి తీసుకుని ఎన్నైనా పెట్టుకోవడానికి వెసులుబాటు ఉందా, లేదా అనేది గౌరవ మంత్రి గారు వివరణ ఇవ్వాల్సిన అవసరముంది. నిబంధనల ప్రకారం చూస్తే

నేను నిన్న ఒక వెబ్‌సైటులో చూశాను. ఒక కాలేజీకి అప్లికేషన్ పెట్టుకోవాలనుకుంటే 5 సెక్షన్లుంటే 8000 అడుగుల ఎస్ఎఫ్‌టి ఉండాలి. అసలు ఆ నిబంధనలను పాటిస్తున్నారా? కళాశాలకు అనుబంధంగా ఆట స్థలం ఉండాలి. నేను గౌరవ మంత్రి గారికి డిగ్రీ కాలేజీ కావాలని ప్రభుత్వానికి దరఖాస్తు చేస్తే 5 ఎకరాలుంటే గానీ మీకు డిగ్రీ కాలేజీకి అనుమతులివ్వం, లేదా ఇంటర్మీడియట్ కళాశాల పెట్టాలంటే 5 ఎకరాలు స్థలం ఉంటేనే గానీ ఇవ్వం అన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో, ప్రభుత్వం నడిపించడానికి ప్రభుత్వ భాగస్వామ్యం ఉండాల్సిన దాంట్లోనే ఇన్ని నిబంధనలు మనం అమలు చేసేటప్పుడు ప్రైవేటు కళాశాలలకు మనం ఈ నిబంధనలు తు.చ.తప్పకుండా పాటిస్తున్నామా, లేదా? అమలు చేస్తున్నామా, లేదా, ఫైర్ సేఫ్టీ మెజర్స్.... తమిళనాడులో ఒక సంఘటన జరిగింది. ఆరోజు అనేక మంది విద్యార్థులు అక్కడ చనిపోయారు. అందుకు కారణం కనీసం ఆ బిల్డింగు ఉన్న ఏరియాలో తిరగడానికి స్పేస్ కూడా లేని పరిస్థితి ఉందని ఆరోజు పత్రికల్లో మనకు ఆ సంఘటన రుజువు చేసింది. ఈరోజు ప్రైవేటు కాలేజీలు ఏవైతే నిర్వహణ చేస్తున్నారో, అందులో ఫైర్ సేఫ్టీ మెజర్స్ గానీ, అసలు ఫైర్ శాఖ అనుమతి గానీ ఉంటున్నదా, లేదా, వారి అనుమతి తీసుకుంటేనే మీరు అనుమతులు ఇస్తున్నారా? కాలేజీలు మంజూరు చేస్తున్నారా, లేదా చెప్పాల్సిన బాధ్యత గౌరవ మంత్రి గారి మీదుంది. పార్కింగ్ ఏరియా కూడా 8000 అడుగుల భవనం ఉంటే 1600 అడుగుల పార్కింగ్ భవనం ఉండాలి. కానీ మనం ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే కాదు, ఎక్కడ చూసినా పార్కింగ్ ఏరియా ఉన్న స్కూలు ఒక్కటి కూడా లేదు. ప్రభుత్వ పాఠశాల్లో 5 ఎకరాల స్థలం ఉంటుంది కాబట్టి పిల్లలు గానీ, అధ్యాపకులు గానీ వాళ్లు తీసుకు వెళ్లిన వాహనాలను, సైకిళ్లను అన్ని కాలేజీ గ్రౌండ్‌లో పెట్టుకుంటున్నారు గానీ మిగిలిన ప్రైవేటు పాఠశాలల్లో ఎక్కడా కూడా పార్కింగ్ ఏరియా అనేది పూర్తిగా లేకుండా ఉన్నాయి. ఎందుకంటే ఏ స్కూలు పక్కన చూసినా పార్కింగ్ అంతా రోడ్లపైనే కనిపిస్తాయి. ల్యాబ్‌లు ఉండాలి. బహుశా నేననుకోవడం ల్యాబ్‌లు కోఆపరేటివ్ నుంచి కార్పోరేట్‌గా మారిన ఏ కళాశాలలోనైనా కూడా ప్రత్యేకమైన ల్యాబ్‌లు ఉన్నాయని నేను అనుకోవడం లేదు. ల్యాబ్‌ల ద్వారా వాళ్ల జ్ఞానాన్ని పెంపొందించాలనే లక్ష్యం కూడా పూర్తిగా నెరవేరుతుందని కనిపించడం లేదు. ఒక్కొక్క సెక్షన్‌లో 40 మంది విద్యార్థులుండాలి. కానీ ఈరోజు ఒక్కొక్క సెక్షన్‌లో 80, 90 మంది ఉండే పరిస్థితి ఉంది. చాలా కళాశాలల్లో ప్రతి వారానికి విద్యార్థికి పరీక్షలు పెడుతున్నారు. ప్రతి వారానికి పరీక్షలు పెట్టి నీవు ఆ గ్రేడ్‌లో లేవు, ఈ గ్రేడ్‌కు వచ్చావు అని ఒక సెక్షన్ నుంచి ఇంకొక సెక్షన్‌కు మార్చడం, ఈ వారంలో మార్కులు రాలేదు కాబట్టి ఎ గ్రేడ్ నుంచి బి గ్రేడ్‌కు మార్చడం, బి గ్రేడ్‌లో ఉన్న విద్యార్థిని సి గ్రేడ్‌లోకి మార్చడం లేదా బి గ్రేడ్‌లో ఉన్న వాడిని ఎ గ్రేడ్‌లోకి మార్చడం ఇవన్నీ విద్యార్థుల తాలూకు చదువుకునే వాతావరణానికి కావలసిన మౌలిక సదుపాయాలు ఉండటం లేదు. మౌలిక వసతులు ఉండటం లేదు. అలాగే ఎడ్యుకేషన్ చెప్పే విధానంలో కూడా విపరీతమైన ఒత్తిడి. తల్లిదండ్రులు కూడా ఒక రకంగా ఒత్తిడికి గురవుతున్నారు. ఎందుకంటే కోఆపరేటివ్ అనే స్ఫూర్తి పోయి కార్పోరేట్ అనే స్ఫూర్తి ఎప్పుడైతే వచ్చిందో తల్లిదండ్రులు వేలు, లక్షల రూపాయలు అప్పులు చేసైనా సరే మా పిల్లలు ఇంజనీరింగ్ చదవాలి, డాక్టర్లు చదవాలి అని భావిస్తున్నారు. ఈ దేశంలో ఇంజనీర్లు, డాక్టర్లు తప్ప ఇంకేమీ లేదా? ఇంకేమి ఉద్యోగాలే లేవా? ఈ

దేశంలో గానీ, ప్రపంచంలో గానీ అనేక రంగాలున్నా, అనేక రంగాల్లో విద్యార్థులు చదువుకుంటున్నారు. నేను పత్రికల్లో చూశాను. ఈరోజు జిఎస్‌టి వచ్చిన తరువాత రిటర్నులు ప్రతీ ఒక్కరూ సబ్‌మిట్ చేయాలంటే 5 లక్షల మంది అకౌంటెంట్స్ కావాలి. అలాగే ఛార్టర్డ్ అకౌంటెంట్స్ కావాలి. అంటే అనేక రంగాలున్నాయి. ఆ రంగాల్లో అవకాశాలున్నాయి. కేవలం తల్లిదండ్రులకు ఇంజనీరింగ్ కాలేజీలు, మెడికల్ కాలేజీలు ఈ రెండూ మా బాబు డాక్టర్ కావాలి, మా పాప డాక్టర్ కావాలి, మా బాబు ఇంజనీర్ కావాలనే ఆలోచన కూడా మారాల్సిన అవసరముంది. ఆ పిల్లవాడు ఎందులోనైతే ఆసక్తి చూపిస్తున్నాడో తల్లిదండ్రులు ముందుగా గమనించాల్సిన అవసరముంది. ఎందుకంటే ఎవరూ కూడా బికామ్ చదవనివ్వరు. ఎవరూ కూడా బి.ఎ.చదవనివ్వరు. ఇంజనీరింగ్‌లో కూడా ఒకప్పుడు చూస్తే సివిల్ ఇంజనీరింగ్ కొన్నాళ్లపాటు బాగుండేది. నేను 1990 లో రిలీవ్ అయ్యేనాటికి ఎక్కడా ఉద్యోగావకాశాలు రాకపోతే 10 సంవత్సరాల పాటు సివిల్ ఇంజనీరింగ్‌కు సెక్షన్లు లేనటు వంటి పరిస్థితి సివిల్ ఇంజనీరింగ్‌కు ఉంది. ఈరోజు తల్లిదండ్రుల ఆలోచనా విధానంలో కూడా మార్పు రావాలి. తల్లిదండ్రులు కూడా పిల్లలు బాగా చదువుకోవాలి, బాగా చదువుకుని వారి భవిష్యత్తు బాగుండాలనే ఒక ఆకాంక్షతో ఎప్పుడైతే అప్పులు చేసి పిల్లలను చదివిస్తున్నారో తల్లిదండ్రుల మీద ఒత్తిడి పెరిగి ఆ ఒత్తిడిని ఆ పిల్లల మీదకు ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు. ఇవతల కాలేజీల్లో సరైన మౌలిక వసతులు లేకపోవడం, కాలేజీల్లో కూడా వారానికి ఒక పరీక్ష పెట్టడం, ఆదివారం సెలవు ఉండదు. పండుగపూట సెలవు ఉండదు. 365 రోజులూ ఉదయం నుంచి సాయంత్రం వరకూ ఒకటే విధానంగా బట్టీ పట్టిస్తున్నారు. అధ్యక్షా, ఆ ఎడ్యుకేషన్ విధానం కూడా గమనించారా?

(బెల్)

ఇక్కడ దానిని పర్యవేక్షించడానికి అధికార యంత్రాంగం ఉన్నారు. అధ్యక్షా, చిన్న పాయింట్స్ చెబుతాను. ఒక కాలేజీలో ఒక విద్యార్థిని నేను చూశాను. ఏదైనా ఒక తెలుగు సబ్జెక్టు గానీ, ఒక ఇంగ్లీషు సబ్జెక్టు గానీ అందులో 14 చాప్టర్లుంటే దీనిలో 220 రోజుల్లో 180 రోజుల్లో ఆ సబ్జెక్టును పూర్తి చేయాల్సినటు వంటి టీచర్లు దానిని 90 రోజుల్లోనే పూర్తి చేస్తున్నారు. ఏ విధంగానంటే ఛాప్టర్ 1 తీసుకుంటున్నారు. దానిలో 14 చాప్టర్లుంటే 2 చాప్టర్లుగా విడగొట్టి ఒకటో లెసన్ మొదటి రోజు చెబుతున్నాడు. తరువాత కంటిన్యూయేషన్ లేకుండా ప్యారలల్‌గా 7వ లెసన్ చెబుతున్నాడు.

12.00 noon

అంటే ఒకటే రోజు రెండు లెసెన్సు చెప్పడం, అట్లాగే అన్ని సబ్జెక్టులను తీసుకుంటే, ఒకే రోజు పది పదిహేను లెసెన్స్ ఆ విద్యార్థి బుర్రలోకి ఎక్కాలంటే, అది ఎంత ఒత్తిడిగా ఉంటుందో ఒక్కసారి ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది. దీని మీద ప్రభుత్వ యంత్రాంగం పర్యవేక్షణ పర్‌ఫెక్ట్‌గా ఉండాలి. మనం వేసే కమిటీలు కాలయాపనకో లేక కాలక్షేపానికో కాదు. ఎట్టి పరిస్థితుల్లో కూడా ప్రభుత్వ

యంత్రాంగం వాటి పైన సమగ్రమైన పరిశీలన చేయాలి. సమగ్రమైన పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఈ సభ ద్వారా తెలియజేస్తున్నాను. రెండోది సెక్షన్స్ కూడా మార్చడం జరుగుతోంది. నెలకొక సెక్షన్ వారానికో సెక్షన్ మార్చడం వలన విద్యార్థుల్లో ఆత్మన్యూనతా భావం కలుగుతోంది. నేను బాగా చదువుకోవడం లేదు కాబట్టి సి-సెక్షన్‌లో ఉన్నాను, వాడు బాగా చదువుతున్నాడు కాబట్టి ఏ-సెక్షన్‌లో ఉన్నాడు అనే విధంగా విద్యార్థుల్లో ఒక రకమైన భావం కలుగుతుంది. అలాగే ఈ ఆత్మహత్యలను చూస్తే, అందరూ చదువు కోసమే ఆత్మహత్యలు చేసుకున్న వారు కాదు. ఆత్మహత్యలు ఏ కారణం చేత చేసుకున్నారనేది చూస్తే, 2017వ సంవత్సరంలో ఇంతవరకు 110 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటే, వారిలో 61 మంది ఎగ్జామినేషన్‌లో ఫెయిల్ కావడం ద్వారా గానీ మంచి మార్కులు రాలేదనే బాధతో గానీ ఆత్మహత్యలు చేసుకున్నారు. అదర్ ఎఫైర్స్, ill health లేక other chronic diseases వల్ల కూడా ఆత్మహత్య చేసుకున్న వాళ్లు ఉన్నారు. అయితే ఈ రాష్ట్రంలో ఎప్పుడు ప్రతిపక్షం వారు మాట్లాడుతుంటారు. ఒక్క నారాయణ కళాశాలలోనే ఆత్మహత్యలు జరుగుతున్నాయని. ప్రతిపక్ష పార్టీ వారు కడపలో ఎక్కడో నారాయణ కళాశాలలో ఎవరైనా విద్యార్థి ఆత్మహత్య చేసుకుంటే వెళ్లి ధర్నా చేస్తారు. లేక ఇంకొక దగ్గర ధర్నా చేస్తారు. కానీ ఈ రాష్ట్రంలో 2200 ప్రైవేటు కళాశాలలు ఉన్నాయి. నారాయణ గారు నిన్న మంత్రి కావచ్చు ఎమ్మెల్సీ కావచ్చు, 40 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన విద్యా సంస్థ అది. అంటే ప్రతిపక్ష పార్టీ విద్యార్థుల ఆత్మహత్యలను కూడా రాజకీయం చేయాలని, దీనిని తెలుగుదేశం పార్టీకి ఆపాదించాలనే రాజకీయ దురుద్దేశంతోనే ఈ రకమైన వ్యాక్యలు వ్యాఖ్యానాలు చేస్తున్నారు. వారి మీడియాలో చూసుకుంటే పెద్ద బేనర్ పెట్టి సాక్షి పేపర్‌లో రాయడం, సాక్షి ఛానెల్‌లో విపరీతంగా దానిని ప్రచారం చేయడం, తద్వారా ఆత్మహత్యలను కూడా ఒక ఫ్యాషన్‌గా ప్రజల్లోకి తీసుకువెళ్లే దానికి ప్రతిపక్ష పార్టీ ప్రతిపక్ష నాయకుడు జగన్మోహన్‌రెడ్డి గారు ప్రయత్నం చేయడం, ఇది నీచమైన పరిస్థితి. దయచేసి, ప్రతిపక్షానికి నేను ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నాను. విద్యార్థుల ఆత్మహత్యలను నిరోధించాలి. దానికి తల్లిదండ్రుల ఆలోచనా విధానంలో మార్పు రావాలి. కళాశాల యాజమాన్యాలు తీసుకునే నిర్ణయంలో మార్పు రావాలి. ప్రభుత్వం కూడా దాని కోసమే ప్రత్యేకించి పటిష్టమైన యంత్రాగాన్ని ఏర్పాటు చేసి పర్యవేక్షించే విధంగా చర్యలు తీసుకుంటే ఈ ఆత్మహత్యలను నివారించవచ్చునేది నా సూచన. నా సూచగా తీసుకోవాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ గౌరవ మంత్రి గారు దీని మీద పూర్తి వివరాలను ఈ సభ ద్వారా ప్రజానీకానికి తెలియజేయాలని కోరుతూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ పి.విష్ణు కుమార్ రాజు: అధ్యక్షా పిల్లల ఆత్మహత్యల మీద మాట్లాడటం కొంచెం ఇబ్బందికరమైన సమస్య అయినప్పటికీ, ఇది ఏదో ప్రతిపక్షం వారా, మిత్రపక్షం వారా, అధికార పక్షం వారా లేక ప్రతిపక్షం వారు అధికార పక్షం మీద విమర్శలు చేయడం, నారాయణ గారి మీద విమర్శలు చేయడం, ఇది ఎవ్వరిది వ్యక్తిగతమైన సమస్య కాదు. ఇటువంటి ఆత్మహత్యలు భవిష్యత్తులో జరగకుండా చేయడానికి మనం ఏమి చేయాలి. That is the main issue. నారాయణ గారి కళాశాలలను నారాయణ గారు రాజకీయాల్లోకి రాకముందు నుంచి నడుపుతున్నారు. ఎన్నో లక్షల మంది విద్యార్థులకు విద్యాబుద్ధులను నేర్పించి, వాళ్ల ఉన్నత స్థితికి కారణమైన నారాయణ గారిని, ఏవో కొన్ని దుర్ఘటనలు జరిగిన మూలాన వారిని టార్గెట్ చేయడం కరెక్ట్ కాదు. ఒకవేళ ఎక్కడైనా మార్పులు చేసుకోవాల్సిన అవసరం ఉంటే, తప్పకుండా మార్పులు చేయాల్సిన అవసరం ఉంది. అదేవిధంగా ప్రభుత్వం కూడా జోక్యం చేసుకొని, దానికి సంబంధించిన విధివిధానాలను మార్పు చేయాల్సి ఉంటే, ఆ విధంగా కూడా చేయాల్సిన అవసరం ఉంది. ఇప్పుడు మన గౌరవ సభ్యులు చాలా విషయాలు చెప్పారు. మళ్లా ఆ విషయాలను నేను రిపీట్ చేయడం కరెక్టు కాదు. కానీ వాస్తవమేమంటే, ఏదైనా మన మంత్రివర్యులు గంటా శ్రీనివాసరావు గారు, వారికి తోచిన విధంగా, వారికి ఏదైతే సమాచారం వచ్చినప్పుడు, తప్పనిసరిగా వారు అది నారాయణ గారిదా లేక చైతన్య వారిదా లేక మరొక ప్రైవేటు కళాశాల యాజమాన్యం వారిదా అనేది చూడకుండా వ్యవహరిస్తున్నారు. లాస్ట్ టైమ్ అక్టోబర్ నెలలో నా నియోజకవర్గంలో రామాటాకీస్ అని ఉంది. దాంట్లో నారాయణ కళాశాల హాస్టల్లో ఇమ్మీడియట్‌గా స్పాట్‌లో అక్కడికి వెళ్లి సందర్శించి అనుమతి లేకుండా హాస్టల్‌ని నడుపుతున్నారని వారు ఫైన్‌డౌట్ చేసి ఫైన్ వేయడం జరిగింది. కానీ దాని మూలంగా నారాయణ గారి ప్రతిష్ట దెబ్బతీయడం అని అర్థం కాదు. అక్కడ ఉన్న ప్రాబ్లమ్స్‌ను బట్టి, ఎందుకంటే కొన్ని వందల ఇన్టిట్యూషన్స్ నడుస్తున్నాయి, దాంట్లో ఏదైనా తేడా ఉన్నప్పుడు దానిని రెక్టిఫై చేసుకోవాల్సిన అవసరం ఉంది. కానీ వాస్తవమేమంటే, పర్టిక్యులర్‌గా నారాయణ లేక చైతన్య అనేది కాదు. ఈ ప్రైవేటు కళాశాలల్లో హాస్టల్స్ పరిస్థితి చాలా ధారుణంగా ఉంటోంది. క్లాస్ రూములు సరిగ్గా ఉండవు. ఎందుకంటే క్లాస్ రూమ్ రేషియో, ఒక క్లాస్‌లో 40 మందో 50 మందో ఉండాల్సిన ఎక్కువ మందిని కూర్చోబెట్టి వాళ్లను చాలా మానసిక ఒత్తిడికి గురి చేయడం జరుగుతోంది. ముఖ్యంగా Toilet facility అనేది శూన్యం. ఎక్కడా టాయిలెట్స్ కావాల్సిన విధంగా ఉండటం లేదు. కారణమేమంటే ఆ కళాశాలలను డిసైన్ చేసినప్పుడు పర్టిక్యులర్‌గా స్కూల్‌కి, కళాశాలలకని డిజైన్ చేసినవి కావు. ప్రైవేటు అపార్ట్‌మెంట్స్‌లో కూడా ఈ కళాశాలలను నడుపుతున్న మూలానా ఆ ప్రాబ్లమ్స్ వస్తున్నాయి. అఫీషియల్‌గా ప్రభుత్వం రికగ్నిషన్ ఇచ్చిన బిల్డింగ్ ఒక చోట ఉంటుంది. దానికి ancillary buildings పెట్టి ఆ విధంగా చేస్తున్న మూలాన మానసిక ఒత్తిడికి పిల్లలు

గురవుతున్నారు. తర్వాత ఈ ప్రైవేటు కళాశాలలు, పాఠశాలల మేనేజ్‌మెంటు వారు కూడా, పిల్లల్ని ర్యాంకులు తెచ్చే యంత్రాలుగా వాడుకుంటున్నారు. పిల్లల్ని గ్రేడ్స్ క్రింద విభజించి వాళ్ల చేత చదువు బట్టీ పట్టించడం, ఒకే నెలలో మూడు నాలుగు సార్లు పరీక్షలు పెట్టడం. ఇది కూడా అంత మంచి పద్ధతి కాదు. అట్లాగే కొన్ని చోట్ల పిల్లల్ని హింసిస్తున్నారు, తిట్టడం, కొట్టడం చేస్తున్నారని ఏదో న్యూస్ పేపర్లో వస్తున్నా, but practically I don't think that is possible. కానీ ఏదైనా ఈ పిల్లలకి పాఠశాలల్లో గ్రౌండ్స్ లేవు. గ్రౌండ్స్ లేకపోవడం వలన ఒక ప్రశాంతమైన వాతావరణం వాళ్లకు ఉండటం లేదు. తర్వాత యోగా, ఎక్స్‌ట్రా కరికులమ్ యాక్టివిటీస్, ఫిజికల్ ఎక్సర్‌సైజెస్ తప్పకుండా మనం ప్రవేశ పెట్టాల్సిన అవసరం ఉంది. అది ఏర్పాటు చేయడం లేదు. ఎక్కడా కూడా అటువంటి situation లేదు. ఉన్నవి అని చెప్పి మాట కూడా అధికారులు మాట్లాడటం లేదు. నేను తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను. ఎక్కడైనా ఈ ప్రైవేటు ఇన్‌స్టిట్యూషన్స్‌లో యోగా గానీ, ఆట పాటలకు సంబంధించిన యాక్టివిటీస్ గానీ, ఎక్స్‌ట్రా కరికులమ్ యాక్టివిటీస్ గానీ, ఫిజికల్ ఎక్సర్‌సైజెస్ గానీ, అటువంటివి ఏమైనా చేయిస్తున్నారా? ఒక వేళ చేయించకపోతే మీరు ఏ విధంగా భవిష్యత్తులో చేయించే విధంగా చేస్తారు? తర్వాత తరగతి గదులకు వెంటిలేషన్ సరిగ్గా ఉండదు. ఆ గదుల్లో చాలా తక్కువ మంది కూర్చోవాల్సిన చోట ఎక్కువ మందిని కూర్చోబెట్టి ఇబ్బంది పెడుతున్నారు. అట్లాగే వారికి ఇస్తున్న ఆహారం కూడా సక్రమంగా ఉండటం లేదు. వాళ్లేదో రొటీన్‌గా వండటం, హాస్టల్స్‌లో ఉంటున్నారు కాబట్టి తప్పనిసరి పరిస్థితుల్లో తినాల్సిన అవసరం ఉంటుంది కాబట్టి వాళ్లు తినడం, ఆ ఆహారాన్ని రెగ్యులర్‌గా మానిటర్ చేసే వాళ్లు ఉండరు. తర్వాత పేరెంట్స్‌ని గానీ ఫ్రెండ్స్‌ని గానీ, స్నేహితులను గానీ మధ్య మధ్యలో కలిసి మాట్లాడటానికి ఫెసిలిటీ లేదు.

12.10 PM

కాబట్టి ఇవన్నీ మనం దృష్టిలో పెట్టుకోవాలి. ముఖ్యంగా ర్యాంకుల గురించి ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు విపరీతమైన stress విద్యార్థుల పైన పెడుతున్నాయి. తరువాత యాజమాన్యాలు నిర్దేశించే study hours చూస్తే, ఉదయం 5.00 గంటలకు బెల్ మ్రోగుతుంది. This is a I mean totally authenticate information which was published . ఉదయం 6.00 గంటల నుంచి 8.00 గంటల వరకు study hour ఉంటుంది. తరువాత 8.00 a.m. to 8.30 a.m. breakfast ఉంటుంది. తరువాత ఉదయం 8.30 a.m. to 1.00 p.m. classes without break. Continuous గా 8.30 a.m. to 1.00 p.m. non stop గా classes ఉంటాయి. తరువాత lunch break is from 1.00 p.m. to 2.00 p.m. ఉంటుంది. ఆ తదుపరి 2.00 p.m. to 5.00 p.m. revision classes ఉంటాయి. తరువాత సాయంకాలం 5.00 p.m. to 6.00 p.m. snakes break ఇస్తారు. మళ్లీ 6.00

p.m. to night 10.00 p.m. evening study hour ఉంటుంది. తరువాత మళ్లీ రాత్రి 11.00 p.m. వరకు కూడా extended timing study hours during examinations. దురదృష్టమేమిటంటే, ఆదివారాలు కూడా ఇదే కంటిన్యూ అవుతోంది. కాబట్టి దీన్ని బట్టి మనకు అర్థమవుతున్నదేమిటంటే, విద్యార్థులు రాత్రి 11.00 గంటల నుంచి పడుకున్న తరువాత మళ్లీ తెల్లవారుజామున 5.00 గంటలకు బెల్ మ్రోగుతుంది. అంటే కేవలం ఆరు గంటల సమయం పాటే విద్యార్థులకు నిద్ర ఉంటుంది. అంటే రాత్రి 11.00 గంటలకే విద్యార్థులకు నిద్ర వచ్చే పరిస్థితి ఉంటుంది కాబట్టి, immediate గా రాత్రి 11.00 గంటలకు విద్యార్థులు పడుకుంటారని అనుకున్నప్పటికి కూడా విద్యార్థులకు ఆరు గంటల సమయాన్ని నిద్రకు కేటాయించిన వాళ్లమవుతున్నాం. కానీ, World Health Organization ఉద్దేశం ప్రకారం, W.H.O. standards ప్రకారం కూడా minimum 8.00 hours నిద్ర మనిషికి ఉండాలి. తమరు కూడా డాక్టరు. విద్యార్థులకు కనీసం ఎనిమిది గంటల సమయం నిద్రకు కేటాయించవల్సి ఉంటుంది. విద్యార్థులకు సంబంధించిన నిద్ర సమయాన్ని కుదించడం వల్ల, continuous గా నిత్యం అదే routine system చేసిన కారణంగా, విద్యార్థులు ప్రత్యామ్నాయం లేక కళాశాలల యాజమాన్యాలు పెట్టే stress భరించలేక suicides చేసుకుంటున్నారు. విద్యార్థులు సూసైడ్ చేసుకునేందుకు tendencies దాని మూలానే ఏర్పడుతున్నాయి. కాబట్టి ప్రభుత్వం దీని పరంగా తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది.

అధ్యక్ష, చక్రపాణి గారు ఒక రిపోర్టును కూడా ఇవ్వడం జరిగింది. విద్యా శాఖ సెక్రటరీ గారైన ఉదయలక్ష్మి గారే అన్ని కాలేజీల యాజమాన్యాలకు పంపించడం జరిగింది. ప్రభుత్వ జి.వొ.నంబర్. 25, Dated: 23.05.2017 నాటిది అన్ని కళాశాలల యాజమాన్యాలకు పంపారు. దీంట్లో మొత్తం 18 పాయింట్లు ఇచ్చారు. అందులో టీచర్స్ స్టుడెంట్స్ రేషియో ఎట్లా ఉండాలని గానీ, టీచర్ వర్క్‌లోడ్ ఎట్లా ఉండాలని గానీ, ఏ నార్మ్స్ ప్రకారం ఫాలో కావాలని గానీ, మొత్తం 18 norms జి.వొ. లో ఇవ్వడం జరిగింది. అసలు ఈ జి.వొ. లో ఇచ్చిన నార్మ్స్ ప్రకారం ఎన్ని కాలేజీల యాజమాన్యాలు పాటిస్తున్నాయనేది తెలియాల్సి ఉంది. అది కూడా చాలా ఇంపార్టెంట్ విషయం.

అధ్యక్షా, ఇంకొకటేమిటంటే, విద్యార్థుల్లో inferiority complex విపరీతంగా పెరిగిపోతోంది. అందరినీ ఒకే చోట పెట్టి తరువాత గ్రేడింగ్స్ ప్రకారం ఉదాహరణకు ఒక స్టుడెంట్ జాయిన్ అయినాక పది రోజులో, పదహేను రోజులో ఒక క్లాసులో ఉంటాడు. పదహేను రోజుల తరువాత రెండో గ్రేడ్‌కు అంటే back benches. ఇది వరకు back benches ఉండేవి. కానీ ఇప్పుడు back rooms. Separate classes ఉంటాయి. అట్లాగా విద్యార్థిని down grade చేసుకుంటూ యాజమాన్యాలు వ్యవహరించడం మూలాన ఆ విద్యార్థి మానసిక వత్తిడికి గురి కావడం జరుగుతుంది. అలాంటి విద్యార్థికి ఆత్మస్థైర్యం ఎక్కడి నుంచి వస్తుంది.

MR SPEAKER: Please conclude...........

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు: అధ్యక్షా, ఒక నిమిషంలో ముగిస్తాను. ప్రైవేట్ విద్యా సంస్థలు కోఆర్డినేటర్స్ నియామకాలు చేస్తున్నాయి. ఇది చాలా ఇంపార్టెంట్. రేపొద్దున, రాబోయే కాలంలో ఇదే సిస్టమ్ కనుక కంటిన్యూ అయితే, పిల్లలే కాకుండా టీచర్స్ కూడా ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వస్తుంది. మంత్రి గారూ, దయచేసి వినండి.

టీచర్స్ కూడా ఆత్మహత్య చేసుకునే పరిస్థితి భవిష్యత్తులో వస్తుంది. ఎందుకంటే, కోఆర్డినేటర్స్ పేరుతో ఇంటర్మీడియెట్ చదువు పూర్తిచేసుకున్న వ్యక్తులను, లేకపోతే ఎక్కడ ఉద్యోగం లేనటువంటి వారిని కూడా కోఆర్డినేటర్స్ పేరుతో ప్రైవేట్ కళాశాలలు appointments చేస్తున్నాయి. కోఆర్డినేటర్స్ పని ఏమిటంటే, విద్యార్థుల్లో క్రమశిక్షణ పెంపొందించేందు కోసం ఏర్పాటుచేసిన వాళ్లు. వీళ్ల వేదింపులకు కూడా విద్యార్థులు గురౌతున్నారు. అన్ని కార్పొరేట్ కాలేజీల్లో విద్యార్థుల పైనే కాకుండా, ట్యూటర్స్, లెక్చరర్స్ పైన కూడా కోఆర్డినేటర్స్ పెత్తనం చెలాయిస్తున్నారు.

MR SPEAKER: Please conclude...........

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు: అధ్యక్షా, కార్పొరేట్ కళాశాల్లో జాయిన్ అయిన తరువాత విద్యార్థులు continuous గా ఉన్న సిస్టమ్ మూలాన విద్యార్థులకు కళాశాల చిన్న mini jail లాగా ఉంటుంది. ఈ మాట అనవచ్చో లేదో నాకు తెలియదు. విద్యార్థిని ఉదయం 5.00 గంటల నుంచి రాత్రి 11.00 గంటల వరకు study hours పెట్టి మానసిక వత్తిడికి గురిచేయడమనేది కరెక్టు కాదు. దయచేసి గౌరవ మంత్రివర్యులు అట్లాగే గౌరవ ముఖ్యమంత్రివర్యులు కూడా దీని మీద చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది. తరువాత ఎక్కడికక్కడ ఏ జిల్లాకు ఆ జిల్లా స్థాయిలో ఒక కోఆర్డినేటేషన్ కమిటీ క్రింద ఫార్మ్ చేసి దాంట్లో కొంత మంది ఎమ్మెల్యేలను ఇన్వాల్వ్ చేసి, sudden visits, surprise checks కనుక పెడితే తప్పనిసరిగా మనకు రిజల్ట్స్ వస్తాయి. జీవితంలో చదువు ఒక్కటే ముఖ్యం కాదు. సగటుగా average జీవిత కాలం ఇప్పుడు పెరిగింది కాబట్టి సగటున 75 సంవత్సరాలకు మనం జీవిత కాలాన్ని వేసుకున్నాక ఒకవేళ ఈ two years course కనుక ఎక్కువ అయిపోయి పాఠ్యాంశాలు అర్థంకాకపోతే కోర్సు కాలానైనా తగ్గించండి. లేకపోతే ఈ term నైనా కొంచెం extend చేసేందుకు, పని ఒత్తిడి ఉపాధ్యాయులకు లేకుండా, చదువు ఒత్తిడి విద్యార్థులపై పడకుండా ఉండే విషయంలో ఏ విధంగా చర్యలు చేపట్టాలనే విషయంలో ఒక వినూత్నమైన స్టడీ చేయాల్సిన అవసరముంది. కేవలం పేపర్స్‌కే పరిమితం కాకుండా ప్రాక్టికల్ రూపంలో కూడా మనం స్టడీ చేయవల్సిన అవసరముందని చెప్పి మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

MR SPEAKER: Now, the Minister ....

శ్రీ గంటా శ్రీనివాసరావు: అధ్యక్షా, సభ్యురాలు శ్రీమతి అనిత గారు అలాగే కూన రవికుమార్ గారు మరియు విష్ణుకుమార్ రాజు గారు కూడా విద్యార్థుల సూసైడ్‌కు సంబంధించిన అంశంపైన చాలా వివరాలు చెప్పడం జరిగింది. ముందుగా కొత్తగా ఏర్పడిన ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో Education కు

highest priority ఇవ్వాలి, ఈ రాష్ట్రాన్ని ఒక knowledge State గా, Education Hub గా మార్చాలి, విద్యార్థులకు morals, values తో కూడిన విద్యను అందించాలి, విద్యార్థులను ఒక responsible citizens గా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక deficit Budget లో కూడా, Education కు ఎక్కడ కూడా ఆ deficiency కనిపించకుండా highest budget allocation చేసి విద్యకు ఈ ప్రభుత్వం ఏ విధంగా ప్రాధాన్యతనిస్తొందో చెప్పడం జరిగింది. మీకు తెలుసు. రాష్ట్రం రూ.17 వేల కోట్ల లోటు బడ్జెట్‌లో ఉన్నప్పుడు కూడా దాదాపు రూ. 23,209.00 కోట్లు విద్యకు సంబంధించి ఈ ప్రభుత్వం ఖర్చు చేసింది. ఎందుకంటే, విద్యకు ఈ సమాజంలో అంతటి ఇంపార్టెన్స్ ఉంది కాబట్టి, ఈ సమాజాన్ని మార్చే శక్తి ఒక విద్యకే ఉందని నమ్మే వ్యక్తుల్లో గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక వ్యక్తి కాబట్టి విద్యకు అంతటి ప్రాధాన్యతనివ్వడం జరిగింది.

అధ్యక్షా, ఎవరైతే నోబుల్ బహుమతి పొందిన చిన్నారి మలాల U.N.O. లో మాట్లాడుతూ ఎడ్యుకేషన్ గురించి ఒక మాట చెప్పారు. ఆ మాటను ఇక్కడ చెప్పాల్సిన అవసరముంది. ఏమిటంటే, "The Teacher, The Student, The Book, The Pen can change the World" అని చెప్పారు. అటువంటి విద్యకు ఈ ప్రభుత్వం ఇంతటి ప్రాధాన్యతనిచ్చింది. విద్యపరంగా అనేక రిఫార్మ్స్‌ను ఈ ప్రభుత్వం తీసుకురావడం జరిగింది. ఇందాక కొంత మంది సభ్యులు మాట్లాడుతూ చెప్పారు. Infrastructure ను కొంత వరకు విద్యా సంస్థల్లో ప్రొవైడ్ చేయాల్సిన అవసరముందని సభ్యులు చెప్పారు. ఇండియాలోనే మొట్టమొదటిసారిగా ఎక్కడ ఏ రాష్ట్రంలో చేయని విధంగా ఒక hybrid annuity model లో ఏదైతే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న అన్ని స్కూల్స్ నందు basic infrastructure అంటే క్లాస్‌రూమ్స్ కావచ్చు, ఫర్నీచర్ కావచ్చు, టాయ్‌లెట్స్ కావచ్చు, కిచెన్ షెడ్స్ కావచ్చు ఇటువంటివన్నీ కూడా క్రియేట్ చేయడం కోసం ప్రభుత్వం రూ.5 వేల కోట్లు విద్యా శాఖకు నిధులను ప్రొవైడ్ చేయడం జరిగింది. ఇందులో గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని నిధులను కేటాయించారు. ఆ నిధులతో ప్రస్తుతం పనులు వివిధ దశల్లో జరుగుతున్నాయి. వీటితో పాటు virtual class rooms, అలాగే ఆడపిల్లలకు సైకిల్స్ పంపిణీ చేయడం జరుగుతోంది. ప్రభుత్వపరంగా కొత్త కొత్త ప్రొగ్రామ్స్ ద్వారా, అంటే "బడి పిలుస్తోంది" "అమ్మకు వందనం" వంటి కార్యక్రమాలను, రిఫార్మ్స్‌ను విద్యాశాఖ తీసుకురావడం జరుగుతోంది.

అధ్యక్షా, ఇవన్నీ చేస్తున్నప్పటికి కూడా విద్యార్థుల సూసైడ్స్ సంబందించి చెప్పుకోవాలి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ మధ్య కొన్ని సంఘటనలు జరగడం, దాని మీద ప్రభుత్వం వెంటనే సీరియస్‌గా దృష్టి పెట్టి యాక్చువల్‌గా ఎందుకు విద్యార్థులు సూసైడ్స్ వైపు వెళ్తున్నారనే కోణంలో ప్రభుత్వం ఆలోచించి, పూర్వాపరాలను తెలుసుకోవాలనే ఉద్దేశంతో గతంలో, ఇప్పుడు కూడా రాష్ట్రంలో రెండు పర్యాయాలు కమిటీలను ప్రభుత్వం వేయడం జరిగింది. ఆ రెండు కమిటీలు కూడా 1) నీరదా రెడ్డి గారి కమిటీ; 2) చక్రపాణి గారి కమిటి. శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలోనే ఆ రెండు కమిటీలను ఏర్పాటుచేయడం జరిగింది. ఎందుకు ఇవన్నీ చెబుతున్నామంటే, ఈ

ప్రభుత్వానికి ఈ ఇష్యూ పట్ల ఉన్న సీరియస్‌నెస్. స్టుడెంట్స్ ఎవరైతే మానసిక వత్తిడి కారణంగా సూసైడ్‌కు పాల్పడుతున్నారో ఆ ఇష్యూ పైన సీరియస్‌గా స్టడీ చేయాలి, దీనికి route cause కనుక్కోవాలి, ఆ route cause ఏమిటనేది తెలుసుకుని విద్యార్థుల సూసైడ్స్‌ను అరికట్టాలనే ఉద్దేశంతో 2002 వ సంవత్సరంలో నీరదారెడ్డి కమిటీని constitute చేయడం, అలాగే మొన్న మళ్లీ మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 2015 వ సంవత్సరంలో చక్రపాణి గారి ఆధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పాటుచేయడం జరిగింది. సీనియర్ ఐ.ఏ.ఎస్. ఆఫీసర్ గారైన చక్రపాణి గారి ఆధ్వర్యంలో రిటైర్డ్ వైస్ చాన్స్‌లర్ గారైన ప్రొ.రత్నకుమారిని ఆ కమిటీలో సభ్యురాలిగా చేర్చి ఆ విధంగా రెండు కమిటీలను constitute చేయడం జరిగింది. ఆ కమిటీలు extensive గా మొత్తం రాష్ట్రమంతటా తిరిగాయి. రాష్ట్రంలోని అన్ని కళాశాలలను తిరిగారు. స్టూడెంట్స్‌తో మాట్లాడారు. అలాగే పేరెంట్స్‌తో, అధ్యాపకులతో మాట్లాడారు. విద్యార్థి సంఘాలతో మాట్లాడారు. అందరితో మాట్లాడిన తరువాత వారు కమిటీ తరఫున ప్రభుత్వానికి ఒక రిపోర్ట్‌ను కూడా సమర్పించారు. ఆ రిపోర్ట్‌లో అనేక అంశాలపై మొత్తం వాళ్లు వాటి గురించి చెప్పారు. స్కూల్స్, కాలేజీల్లో విద్యార్థులు ఎలా మెలగాలి, విద్యా సంస్థల్లో infrastructure ఎలా ఉండాలి, faculty ratio ఏమిటి? ఇతర activities ఏమిటి అనే వంటి వాటిపైన కూలంకషంగా వాళ్లిచ్చిన రిపోర్ట్‌లో చెప్పడం జరిగింది. దానితోపాటు నేను కూడా స్వయంగా మేనేజ్‌మెంట్‌ను సమావేశానికి పిలిపించే ముందు ఒకసారి నేను కూడా ఫిజికల్‌గా చూడాలనే ఉద్దేశంతో ఒకరోజు కాలేజీలకు వెళ్లి నేను స్వయంగా చూడటం జరిగింది. ఇందాక మన ఎమ్మెల్యేలు కొంత మంది చెప్పారు. కళాశాలల్లో విద్యార్థుల టైమింగ్ గురించి చెప్పారు. దాని దగ్గర నుంచి అనేక అంశాలు నిజంగానే చాలా బాధాకరమైన విషయాలే తెలిశాయి. మార్నింగ్ 5.00 గంటలకు wakeup call పెడితే 5.00 a.m. to 6.00 a.m. study hours. అలాగే 6.30 a.m. to 7.00 a.m. breakfast. Again 7.00 a.m. to 12.30 p.m. classes. 12.30 p.m. to 1.00 p.m. lunch. 1.00 p.m. to 3.00 p.m. again study hours.

12.20 PM

నేను కాలేజీలను స్వయంగా చూశాను. చాలా బాధాకరమైన విషయాలు వెలుగుచూశాయి. విద్యార్థులు ఉదయం 5.00 గం.లకు నిద్ర లేవడం 5 నుండి 6 గం. ల వరకు స్టడీ, 6 గంటల నుండి 6.30 నుండి 7.00 గం.ల వరకు బ్రేక్ ఫాస్ట్, ఉ.7.00 గం.ల నుండి 12.00 గం.ల వరకు తరగతులు 12.30 నుండి 1.00 మధ్యాహ్న భోజన విరామం. 1-3 గం.ల వరకు స్టడీ అవర్స్, 3-7 గం. ల వరకు Classes for merit students ఇది అధనంగా పెట్టారు. సాయంత్రం 7-7.30 గం.ల వరకు డిన్నర్. తిరిగి రాత్రి 7.30 నుండి 11.00 గం.ల వరకు స్టడీ అవర్స్. అంటే ఉదయం 5 గంటల నుండి మొదలై రాత్రి 11.00 గంటల వరకు షెడ్యూల్ ఉంటుంది. దీనితోపాటు ఇంకా other activities ఇంతకు మునుపు గౌరవ సభ్యులు విష్ణుకుమార్ రాజు గారు చెప్పినట్లుగా యోగా, గేమ్స్, స్పోర్ట్స్ ఇటువంటివి ఏమి లేవు. కంప్లీట్‌గా ఒక రోబో.. లాగా మార్కులు పొందే విద్యార్థులుగా తయారు చేస్తున్నారు తప్ప వేరే ఏమి

లేదు. దీనికి తోడు విద్యార్థులు వారి స్నేహితులతో కాని, తల్లిదండ్రులతో కాని మాట్లాడుకునేందుకు అవకాశం కూడా ఉండదు. ఆదివారం రోజు ఎంటర్‌టైన్‌మెంట్ లేదు. ఉదయం నుండి రాత్రి వరకు చదువు చదువు తప్ప వేరే ఏమి లేదు.

నేను స్వయంగా పిల్లలతో మాట్లాడాను, ఆ సందర్భంలో కళాశాల మేనేజ్‌మెంట్ కాని, ఇంకెవరూ లేకుండా స్వయంగా ఒన్ టు ఒన్ మాట్లాడాను వారు చెప్పిన విషయాలు చాలా భయంకరంగా ఉన్నాయి. ఉదయం లేచిన తరువాత షెడ్యూల్ ఫాలో అవుతుండగా ఏదైనా 10 నిమిషాల పాటు బ్రేక్ వస్తే ఆ సమయంలో వాళ్లకు నిద్ర వస్తుంది, నిద్ర పోతున్నారు. అంటే అంతటి వత్తిడికి గురౌతున్న మాట వాస్తవమే. దానితోపాటుగా ఇతర మౌలిక సదుపాయాల కల్పన విషయానికి వస్తే, గౌరవ సభ్యులు చెప్పినట్లుగా రూం పరిమితికి మించిన విద్యార్థులతో తరగతి గది, వసతి గదులు కల్పించడం, సరిగా టాయ్‌లెట్స్ లేకపోవడం, కామన్ టాయ్‌లెట్స్, సరిపడ్డా నీరు ఉంచకపోవడం వంటి ఇబ్బందులున్నాయి. వీటన్నింటిపై వెంటనే మేనేజ్‌మెంట్‌ను పిలిచి ఒక మీటింగ్ పెట్టాలని ఒక నిర్ణయం తీసుకున్నాం. ఆ విషయంపై గౌరవ ముఖ్యమంత్రి గారు లేదు మనం సీరియస్ మెసేజ్ ఇవ్వాలి రాష్ట్రంలో విద్యార్థులు ఆత్మహత్యలు జరుగకూడదు. నా ఆధ్వర్యంలో మీటింగ్ జరుపుతాను వెంటనే కళాశాల యాజమాన్యాలను పిలిపించాల్సిందిగా చెప్పారు. చెప్పిన తరువాత మొత్తం కార్పొరేట్ కళాశాల యాజమాన్యాల అందరినీ పిలువడం జరిగింది. దానితోపాటు ఇతర ఎక్స్‌పర్ట్స్ అయిన వైస్ ఛాన్సలర్స్, ఎవరైతే ఎడ్యుకేషన్ ఎమినెంట్స్ ఉన్నారో వారిని కూడా పిలిచాం. వారితో సమావేశం పెట్టాం. ఆ సమావేశంలో అన్నీ విషయాలు సీరియస్‌గా రెవ్యూ చేసిన తరువాత ముఖ్యమంత్రి గారు కొన్ని డైరెక్షన్స్ ఇచ్చారు. ఆ డైరెక్షన్స్ ప్రకారం ఏదైతే మొట్టమొదటిది ఉందో .. ముఖ్యంగా ఇటువంటివి జరగడానికి ముఖ్య కారణం అయిన ఒత్తిడి అనే దానిని తగ్గించేందుకు ఏమేమి మార్గాలున్నాయో చూసి గ్రేడింగ్ విధానం తీసుకు రావడం జరిగింది. గ్రేడింగ్ తోపాటు ఒక టోల్ ఫ్రీ నంబరు పెట్టమన్నారు. ఆ టోల్ ఫ్రీ నంబరుః18002749868 ఇప్పటికే టోల్ ఫ్రీ నంబరుకు 41 ఫిర్యాదులు కూడా అందాయి. దానితోపాటు గేమ్స్ అండ్ స్పోర్ట్స్ కూడా విధిగా ఉంచాల్సిందిగా సూచించారు. టైమింగ్స్ ఖచ్చితంగా తగ్గించాల్సిందిగా సూచించారు. దీనితోపాటుగా విద్యార్థుల్లో మోరల్స్ పెరిగే విధంగా సైకాలజిస్ట్‌ల ద్వారా కౌన్సిలింగ్ ఇప్పించాల్సిందిగా సూచించారు. దానితొపాటు వసతులు అంటే తరగతి గదుల్లోనూ, వసతి గదుల్లోను ఉండాల్సిన సదుపాయాలను మెరుగుపర్చాల్సిందిగా చెప్పడం జరిగింది.

ఇక్కడ ఒక విషయం చెప్పాల్సిన అవసరం ఉంది. పేరెంట్స్ పాత్ర కూడా ఉంది. పిల్లల్లో కేవలం మార్కులు పొందే విధంగా ఉదయం నుండి రాత్రి వరకు చదివించాలంటున్నారు తప్ప ఏదైనా సమయం

ఇచ్చి ఆదివారం సమయం ఇచ్చి హోం వర్కులు ఇచ్చి ఇంటికి పంపిస్తే తల్లిదండ్రుల నుండి వెంటనే ఫిర్యాదులు వస్తున్నాయి. ప్రభుత్వం స్పష్టంగా ఒక నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి గారు ఆల్ ఇండియా లెవల్‌లో మంచి ర్యాంకులతో ఐఐటీస్‌లో, ఎన్ఐటీస్‌లో సీట్లు సంపాధించడం మంచిదే కానీ ఇవన్నీ కూడా Not at the cost of the student life. విద్యార్థి ప్రాణాలు తీసుకునే విధంగా వత్తిడి ఉండకూడదు. ఆ వత్తిడిని కచ్చితంగా తగ్గించమని చెప్పడం జరిగింది.

అయితే ఇక్కడ ప్రతిపక్ష పార్టీ, నాయకుడును గురించి ప్రత్యేకించి ఒక విషయం చెప్పుకోవాల్సి ఉంది. వాళ్ల పేపర్ సాక్షి పేపర్‌లో రాశారు. అందులో ప్రధానంగా ఏమి రాశారంటే కార్పోరేట్ కాలేజీల్లో ఆత్మహత్యలకు విద్యార్థులు, తల్లిదండ్రులే కారణం-రాష్ట్ర ప్రభుత్వ నివేదిక అని రాశారు. ఇది సాక్షి దినపత్రికలో మొదటి పేజీలో రాశారు అధ్యక్షా..

(ఈ సందర్భంలో విద్యాశాఖ మంత్రి (శ్రీ గంటా శ్రీనివాసరావు) తన చేతిలోని సాక్షి దిన పత్రిక మొదటి పేజి జిరాక్స్ కాపీని సభాపతి గారికి చూపించారు.)

మేము నివేదిక ఇచ్చింది క్లియర్‌గా మొదటి పాయింటే కార్పోరేట్ కాళాశాలల్లో ... మార్కుల కోసం వస్తున్న ఒత్తిడే ప్రధాన కారణం అని నివేధికను సబ్మిట్ చేయడం జరిగింది. అంటే దీనిద్వారా ఎంతటి అవాస్తవాలు ప్రజలకు చేరవేస్తున్నారో తెలియజేసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ మధ్య సోషల్ చిన్న కథనం వచ్చింది అధ్యక్షా.. అది .. ఒక న్యాయవాధి కోర్టులో తన వాదనలు వినిపించిన తరువాత జడ్జ్ ఫైనల్‌గా ఒక వ్యక్తికి ఉరి శిక్ష విధించిన తరువాత... ఉరి తీసేముందు ఆ వ్యక్తిని ఫైనల్ గా అడిగారంట నీకేంటి చివరి కోరిక చెప్పండి తీరుస్తామంటే నాకు రాహుల్ గాంధీ గారి పెళ్లి చూడాలని ఉంది అన్నారట. అంటే అదెట్ల అవుతుంది అది మా చేతుల్లో లేదు కదా అవుతుందో కాదో మాకు తెలియదు, మా చేతుల్లో లేదు ఉరి శిక్షను పోస్ట్‌పోన్ చేయలేం ఇంకొకటి ఏమన్నా అడుగమన్నారంట, అంటే వెంటనే నేను జగన్మోహన్ రెడ్డి గారిని ముఖ్యమంత్రిగా చూడాలని ఉంది అన్నారంట. అంటే అదే కాదు మా డౌట్ అంటే నూరు శాతం కాని విషయం ఇది మేము చేయలేం, నూవు చాలా తెలివిగా మాట్లాడుతున్నావు కాబట్టి నీకు ఒక శిక్ష వెయ్యాలి నీకు 24 గంటలు పాటు ఒక రూం లో కూర్చోపెట్టి సాక్షి టీవీని చూపిస్తామన్నారంట వెంటనే అతను నాకు సాక్షి టి.వి వద్దు, సాక్షి పేపర్ వద్దు ఉరి శిక్ష వెయ్యమన్నారంట.

(ఈ సందర్భంలో సభలో అధికారపక్ష సభ్యులచే చప్పట్లు)

అంటే ఇది ఎందుకు చెబుతున్నారంటే ఇది ఒక సీరియస్ ఇష్యూ దీనిలో ప్రభుత్వం ఒక్కరే బాధ్యులు కాదు ప్రభుత్వం ఒక కన్సరన్. ప్రభుత్వ సీరియస్‌గా తీసుకుంది. కచ్చితంగా దీనిని కంట్రోల్ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. దీంట్లో ప్రభుత్వంతోపాటు విద్యార్థి సంఘాలు, ప్రతిపక్షాలు, కార్పోరేట్ కాలేజీలు, విద్యార్థులు మీడియా అందరం కలసి ఒక కలెక్టివ్ వర్క్ తోటి చేస్తే, కచ్చితంగా దీనిని తగ్గిస్తాం నేషనల్ క్రైం రికార్డు బ్యూరో రికార్డు ప్రకారం చూసినా కూడా 2008 నాటి రిపోర్టు ఉంది. ఎవరైతే ప్రతిపక్ష నాయకులు ఉన్నారో వాళ్ల నాన్న ముఖ్యమంత్రిగా ఉండగా అప్పటి జాతీయ సగటు ఏంటి అందులో ఆంధ్రప్రదేశ్ లోని నేరాల సంఖ్య ఏంటి అనేది చూసుకుంటే అప్పుడెలా ఉంది ఇప్పుడెలా ఉంది ప్రక్క రాష్ట్రాల్లో ఎలా ఉంది అనేది తెలుస్తుంది. ఇది ఒక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే కాదు అలా అని దీనిని మేము సమర్థించడం లేదు. ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. దీనిని ఎలా అరికట్టాలనేదానిపై ఇప్పటికే చర్యలు చేపట్టాం. దీనిపై కార్పోరేట్ కళాశాలల్లో తనిఖీలు జరిపి పెనాల్టీలు కూడా వేయడం జరిగింది, కొన్ని కళాశాలలకు నోటీసులు ఇచ్చి మూసి వేయడం జరిగింది. నారాయణ జూనియర్ కళాశాల కడప రూ.50లక్షలు, నారాయణ జూనియర్ కళాశాల విజయవాడ, విశాఖపట్నంలలో రూ.50లక్షలు ఫైన్ విధించడం జరిగింది. శ్రీ చైతన్య కాలేజి నిడమానూరు. రూ.50లక్షలు పెనాలిటీ వేయడం జరిగింది. శ్రీ చైతన్య కాలేజి విజయవాడకు మరో రూ.50లక్షలు పెనాలిటీ వేశారు. ఎస్ ఆర్‌ఐ జూనియర్ కాలేజి గుంటూరుకు రూ.10లక్షలు పెనాల్టీ విధించడం జరిగింది. ఈ కార్పోరేట్ కళాశాలలు నియమ నిబంధనలను అతిక్రమిస్తున్నాయో ఆ కళాశాల యాజమన్యాలపై పెనాల్టీ విధించడం జరిగింది. వీటిలో కొన్నింటికి ప్రభుత్వ అనుమతులను రద్దుపరచడం జరిగింది. గౌరవ సభ్యులు కూన రవి కుమార్ గారు అడిగినట్లు ఏవైతే అనధికారికంగా కళాశాలలు పనిచేస్తున్నాయన్నారు. ఒక కళాశాలకు పర్మిషన్ తీసుకుని మరికొన్ని కళాశాలలు ఆ పర్మిషన్‌తో పనిచేస్తున్నాయి అంటున్నారు అలా ఎక్కడా లేవు.. ప్రతి ఒక్క కళాశాల కూడా అమమతి పొందాల్సిన అవసరం ఉంది. నిబంధనల మేరకు అనుమతులు పొందిన కళాశాలలు మాత్రమే పనిచేస్తున్నాయి. మొత్తం 13 జిల్లాలలో నూ కూడా ఆఐఓ, ఎడ్యుకేషనల్ ఆఫీసర్, సీనియర్ లెక్చరర్, ప్రిన్సిపల్ వంటి ఐదు మందితో కలిపి కమిటీని నియమించడం జరిగింది. ఆ కమిటీ దాదాపు 7-8 కళాశాలను తనిఖీలు చేశారు. నియమ నిబంధనలు అతిక్రమించిన కళాశాలకు నోటీసులు అందించాం. తల్లిదండ్రులకు సమాచారం పంపించాం. విద్యా సంవత్సరం మధ్యలో ఏదైనా కళాశాలను మూసివేసిచో విద్యార్థులకు తల్లిదండ్రులకు ఇబ్బంది కాబట్టి వచ్చే విద్యా సంవత్సరం నాటికి ఏవైతే రాష్ట్రంలో ప్రైవేట్ కళాశాలలు, కార్పోరేట్ కావచ్చు మిగతావి కావచ్చు అవన్నీ కూడా నూరు శాతం ప్రభుత్వ నియమ నిభందనలను అనుసరించే కళాశాలలే పనిచేస్తాయి. ప్రభుత్వ గుర్తింపు రద్దు చేయబడిన కళాశాలను అందరూ గుర్తించేందుకు నోటిఫై చేస్తాం తల్లిదండ్రులకు కూడా అప్పీల్ చేస్తాం.

ఇది సీరియస్ అంశం ఈ రాష్ట్రంలో ఆత్మహత్యలు తగ్గడం కోసం అందరూ సహకరించాల్సిందిగా కోరుతున్నాను.

MR. SPEAKER : Now, Introduction of the Government Bill.

(ఈ సందర్భంలో సభానాయకులు మరియు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు తన స్థానం నుండి లేచి మాట్లాడేందుకు మైకు ఇవ్వాల్సిందిగా గౌరవ సభాపతి గారిని కోరారు)

MR. SPEAKER : Leader of the House..

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా ఏది అయితే ఇటీవల కాలంలో జరిగినటువంటి, జరుగుతున్నటువంటి విద్యార్థుల ఆత్మహత్యలు చాలా బాధ కలిగిస్తాయి. మామూలుగా ఆత్మహత్య అనేది ఒక్కొక్క సారి మానసిక బలహీనత తో చేసుకునే చర్య. ఒక ప్రక్క రైతులు కావచ్చు లేదా ఇంట్లో కుటుంబ సభ్యులు కావచ్చు విద్యార్థులు కావచ్చు. ఎవరైనా సరే సమాజంలో ఒత్తిడి ఎక్కువ కావడం డిప్రెషన్‌కు లోను కావడం ప్రెజర్‌ను ఫేస్ చేయలేకపోవడం జీవితంలో ఫెల్యూర్ అయినా కూడా దానిని భరించలేక పోవడం ఇలాంటివి అన్నీ జరిగే పరిస్థితి వస్తుంది. ఇటీవల కాలంలో విద్యార్థులు కొంతమంది చదువులపైన వత్తిడితో ఎప్పుడు కూడా సున్నితమైన వయస్సు ఆ సున్నితమైన వయస్సులో సరిగా కనుక డీల్ చేయకపోతే ఇలాంటి అఘాయిత్యాలు చేసుకునే పరిస్థితి వస్తుంది. ఇక్కడ రీజన్స్ చూస్తే అనేక కారణాలు ఒకటి కార్పొరేట్ స్కూల్స్‌లో కూడా కాంపిటేషన్‌తో ముందుకు పోవడం.

12.30 PM

ఎక్కడైతే పిల్లలకు మంచి గ్రేడ్లు, మంచి ఇనిస్టిట్యూషన్స్‌లో అడ్మిషన్స్ వస్తాయి అనుకుంటే తల్లిదండ్రులు కూడా అక్కడే చేర్చి, కొంత ఒత్తిడి అయినా ఫర్వాలేదు... పిల్లల మీద దురుద్దేశం కాదు గాని, పిల్లల మీద అమితమైన ప్రేమతో, వీళ్లు బాగా చదువుకుంటే జీవితంలో స్థిరపడిపోతారు, బాగుపడిపోతారు అనే ఉద్దేశంతో అలాంటి స్కూల్స్‌లో చేరుస్తున్నారు. దానిపైన వాళ్లు కూడా కాంపిటేటివ్‌గా పోవడం, ఎక్కువ స్ట్రెస్ గాని, ప్రెజర్‌ను mount up చేయడం, అది తట్టుకోలేక కొంతమంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవడం, ఇంకోపక్క high standards ని cope up చేయలేకపోతున్నారు. ఈరోజు IIIT రావాలి, NEET Exams రాయాలి, ఇలాంటి competitive exams లో high standards ని cope up చేయలేకపోయి ఇలాంటి అఘాయిత్యాలకు పాల్పడుతున్నారు. కొంతమంది హాస్టల్స్‌లో ఉండటానికి ఇష్టపడటం లేదు. ఇలాంటి రీజన్స్ కూడా వస్తున్నాయి. టెస్టులు సెలవు దినాల్లో కూడా పెట్టి 5 గంటల నుంచి 10.30 గంటలవరకూ పరీక్షల మీద పరీక్షలు పెట్టి, కోచింగ్ మీద కోచింగ్, స్టడీ అవర్స్,

ఒక మెకానికల్‌గా, ఒక రోబోతో ఎట్లా అయితే పని చేపిస్తారో, ఆ విధంగా పని చేయించేటప్పటికి, ఆ ప్రెజర్ తట్టుకోలేకుండా చేస్తున్నారు.

ఇంకోపక్కన కనీసం ఫిజికల్ లిటరసీ బొత్తిగా ఏమీ లేకుండా, ఒక మనిషి అలసిపోయినప్పుడు change of work ఉండటం, లేకపోతే కాసేపు ఆడుకోవడం, కాసేపు రిలాక్స్ కావడం అలాంటివి ఉండాల్సిన అవసరం ఉంది. అలాంటివి ఏమీ లేవు, స్పోర్ట్స్ లేవు, గేమ్స్ లేవు, extra circular activities ఏమీ లేవు, social responsibility లేదు. ఏమీ లేకుండా చేసేదానివల్ల కూడా ఈ యొక్క ఒత్తిడి ఎక్కువ అయిపోతుంది.

ఇంకోపక్కన చూస్తే, ఈ విద్యార్థులందర్నీ performance grading చేయడం, అక్కడ నుంచి ఇంకా ఎక్కువ చెప్పడం, ఒకవేళ వాళ్లు ఏదైనా చెప్పుకోవాలంటే Grievance Cell mechanism లేకుండా పోవడం, కడాన బయటి ప్రపంచంలో ఏమి జరుగుతుందో న్యూస్ పేపర్ చదవడం గాని, టీవీలు చూడటం గాని అవకాశాలు లేకుండా చేయడం, ఇంకోపక్కన తల్లిదండ్రులతో ఏదైనా చెప్పుకోవాలంటే చెప్పుకునే అవకాశం రాకుండా పోవడం, హెల్త్, ఫ్యామ్లీ పర్సనల్ ప్రాబ్లమ్స్ కొన్ని యాడ్ కావడం ఇవి కూడా ఉన్నాయి. పిల్లలు అన్నాక సమాజం.. తల్లి, తండ్రి బాగా లేకపోతే వాళ్లయొక్క ప్రభావం పిల్లల మీద పడుతుంది. కుటుంబంలోని సమస్య పిల్లలపైన పడుతుంది. ఇలాంటి సమస్యలతో కూడా కొంతమంది.. కొన్ని దగ్గరగా చూశాము. ఒకసారి ప్రేమించడం, దాంట్లో విఫలం కావడం, ఇలాంటి various reasons అన్నీ వచ్చే పరిస్థితి వచ్చింది. ఒక్కొక్కసారి తలిదండ్రులు కూడా ప్రెజర్ పెట్టడం, నీకు తక్కువ మార్కులు వస్తున్నాయి, ఇంకా ఎక్కువ మార్కులు రావాలి, ఇలాంటివన్నీ కూడా చేసి ఇలాంటి ఆత్మహత్యలు జరిగే పరిస్థితి వచ్చింది. మంత్రిగారు ముందు మేనేజ్‌మెంట్‌తో మాట్లాడారు. ఆయన మాట్లాడిన తర్వాత కాదు, నేను కూడా మాట్లాడాలని రమ్మన్నాను, అందరూ వచ్చారు. వచ్చిన తర్వాత నేను చాలా స్పష్టంగా చెప్పాను. మీరు కార్పొరేట్ లెవెల్లో, లేకపోతే గవర్న్‌మెంట్‌లో గాని, పిల్లలకు ఇంకా బాగా చదువు వచ్చే విధంగా స్కిల్స్ నేర్చుకుని, అలాంటి స్కిల్స్, ఫండమెంటల్స్ ఏవిధంగా చెప్పాలో చెప్పడం గాని, new techniques in teaching తీసుకురావాలి తప్ప, ఎక్కువ hours together పెట్టి ఒక మిషన్స్ మాదిరిగా పని చేపిస్తే కరెక్ట్ కాదు. ఈరోజు Indian Education దృష్ట్యా మీరు ఒకసారి చూస్తే, అమెరికన్ ఎడ్యుకేషన్‌ను మనం చూస్తున్నాము. బెస్ట్ ఇనిస్టిట్యూషన్స్ డెవలప్ చేశారు. ఈరోజు మన హయ్యర్ ఎడ్యుకేషన్‌లో కూడా అలాంటి స్టాండర్డ్స్ ఉండే ఇనిస్టిట్యూషన్స్ మనం చేయలేకపోయాం. మనం top 100 లో ఎక్కడా లేని పరిస్థితి వస్తూ ఉంది. మొన్న కూడా ప్రధానమంత్రిగారు మాట్లాడుతూ World Class Institutions మన దగ్గర రావడం లేదు. అందుకనే ఈరోజు అవసరం అయితే

రూ.10,000 కోట్లు ఖర్చుపెట్టి, గ్రాంటు కూడా ఇచ్చి అలాంటి World Class Institutions తెప్పించాలనే పరిస్థితికి వచ్చారు. అంటే ఇక్కడికి వచ్చేటప్పుడు ఈ యొక్క ఎడ్యుకేషన్ విభాగంలో అనేకమైన మార్పులు వస్తున్నాయి. ఈరోజు టెక్నాలజీలో చాలా మార్పులు వచ్చాయి, Information Technology వచ్చింది. వర్చువల్ క్లాస్‌రూమ్స్ వస్తున్నాయి. కొంతమంది పిల్లలు అయితే చిన్నప్పుడే వినూత్నమైన ప్రయోగాలు కూడా చేస్తున్నారు, Entrepreneurs గా తయారవుతున్నారు. చాలా పెద్ద ఎత్తున కొత్త కొత్త విషయాలు కనుక్కొనే పరిస్థితికి వస్తున్నారు. ఇవన్నీ కూడా చూసినప్పుడు వాళ్లల్లో ఏదైతే అలాంటి స్కిల్స్, సృజనాత్మక శక్తి ఉందో ఆ శక్తిని ఉపయోగించాలి తప్ప, మీరు కూడా కొత్త కొత్త టెక్నిక్స్‌ని నేర్చుకుని, అలాంటి స్కిల్స్ అన్నీ వాళ్లకి imbibe చేసి, తద్వారా వాళ్లల్లో మెరిట్ రావాలి అనే ఉద్దేశంతో మీరు పోవాలి తప్ప, 24 గంటలూ రుద్దితే మాత్రం కరెక్ట్ కాదు అని చాలా క్లియర్‌గా చెప్పాము. ఈ ఆధునిక యుగంలో ఇలాంటి అరాచకాలు చేయడమో, లేకపోతే లేనిపోని సమస్యలు క్రియేట్ చేస్తే మాత్రం ప్రభుత్వం తరఫు నుంచి చాలా క్లియర్‌గా ఉన్నాము, చాలా గట్టిగా ఉంటామని చెప్పి ఒక కమిటీ కూడా వేశాము. ఆ కమిటీ వేసిన తర్వాత వాళ్లందరూ కూర్చుని మాట్లాడారు. కొంతమంది సెట్ అయ్యారు. కొంతమంది నుంచి ఇంకా అక్కడక్కడ రిపోర్టులు కూడా వస్తున్నాయి. ఇటీవల మీరు చూస్తే, నేను ఆరోజున తేది:16.10.2017న మీటింగ్ పెట్టుకున్నాను. ఆ తర్వాత 13 కమిటీలు కాన్‌స్టిట్యూట్ చేశారు, వాళ్లందరూ వెళ్లి 860 కాలేజీలు inspect చేశారు. అదేమారుగా 8 to 6 pm routine గా పెట్టాలి తప్పితే beyond that చేయవద్దని చెప్పాము. కొంతమంది ఇంకా గ్రేడింగ్ చేస్తున్నారని కూడా చెప్పారు. Show cause notice ఇచ్చారు. అదేమారుగా toll free number ఇస్తే 41 మంది ఫిర్యాదు చేశారు. ఇప్పుడిప్పుడే న్యూస్ పేపర్స్ గాని, టీవీలు గాని అన్నీ పెట్టామని చెప్పే పరిస్థితి వచ్చింది. 811 కాలేజీల్లో చూస్తే 268 కాలేజీలను de-recognize చేశారు., 194 కాలేజీలకు నోటీసులు ఇచ్చారు. 34 కాలేజీలు రెక్టిఫై చేసుకున్నారు. ఇంకా కొంతమంది రెక్టిఫై చేసుకోకపోతే మూడు నెలలు టైం ఇచ్చి దానిపైన కూడా యాక్షన్ తీసుకోవడానికి చాలా ఫర్మ్‌గా వెళుతున్నారు. రెండు కమిటీలు కూడా వేశారు. (1) నీరజా కమిటి, ప్రొఫెసర్‌తో ఒక కమిటీ వేశారు, ఇంకొక కమిటి చక్రపాణిగారు, రత్నకుమారిగార్లతో ఒక కమిటీ వేశారు. వాళ్లిద్దరూ వైస్ చాన్సలర్స్, పద్మావతి విశ్వవిద్యాలయం. వాళ్లు కూడా కొన్ని రికమెండేషన్స్ ఇచ్చారు. అన్ని రికమెండేషన్స్ తీసుకున్నాము. ఇప్పటికే అన్నీ పరిశీలించారు. నేను కొత్తగా social responsibility గా education ను తీసుకొస్తున్నాను. కనీసం, మనం చాలాసార్లు చూస్తే, స్కూల్లో చదువుకున్న పిల్లలు బయటి ప్రపంచంతో క్షేత్ర స్థాయితో ఏ మాత్రం సంబంధాలు లేకుండా పోయే పరిస్థితి వస్తోంది. బాగా పుస్తకాలు బైహార్ట్ చేస్తున్నారు, మార్కులు వస్తున్నాయి. ఇక్కడ చదివిన తర్వాత, మార్కులు వచ్చిన తర్వాత మళ్లీ వాళ్లు IIT కు వెళితే అక్కడ కంటిన్యూ చేయలేకపోతున్నారు. ఆ

స్టాండర్డ్స్ ఇక్కడ ఫౌండేషన్ ఏదైతే వేయాలో, ఆ ఫౌండేషన్ సరిగా వేయనందువల్ల ఇలాంటి సమస్యలు వస్తున్నాయి. ఇంకోపక్కన చూస్తే, బాగా చదువుకున్న వాళ్లు కూడా క్షేత్రస్థాయికి వెళ్లి ఒక సమస్యను పరిష్కారం చేసే పరిస్థితిలో కూడా ఉండబోతున్నారు. ఈరోజు మీరు ఒకసారి చూస్తే, అమెరికన్ విశ్వవిద్యాలయాలన్నీ ఎంత సమయం కాలేజీల్లో, యూనివర్సిటీల్లో, క్లాసు రూమ్‌లో ఉంటారో అంతే సమయం ప్రాక్టికల్‌గా బయటికి వెళ్తారు, వేరే దేశాలకు వెళ్తారు, కంపెనీల దగ్గరకి వెళ్తారు, అధ్యయనం చేస్తారు, సమస్యలు పరిష్కారం చేస్తారు, కేస్ స్టడీస్ చేస్తారు. దానివల్ల వాళ్ల ఎడ్యుకేషన్ more practical గా ఉంటుంది. ఆ ఎడ్యుకేషన్ వల్ల పిల్లల్లో ఎక్కడా లేని ఇంట్రస్ట్ క్రియేట్ అవుతుంది, Curiosity వస్తుంది. అది creativity కి దారి తీస్తుంది. మనది ఎంతసేపైనా క్షేత్ర స్థాయిలో సంబంధం లేకుండా, ప్రయోగాలపైన సంబంధం లేకుండా, క్లాస్ రూమ్‌లోనే చదువుతూ కూర్చుంటే, ఇవన్నీ బైహార్ట్ చేస్తే ఫలితాలు రావు అనేది నా అభిప్రాయం.

కాబట్టి social responsibility ఇచ్చినప్పుడు ODF లో involve చేశాము. ఒకసారి ODF లో involve చేసినప్పుడు మూడు, నాలుగు టాయిలెట్స్ కట్టించాల్సి వస్తే అక్కడ ఉండే లబ్దిదారున్ని కన్విన్స్ చేయడం, దాని లాభం చెప్పడం, అధికారుల దగ్గర్నుంచి శాంక్షన్ చేయించడం, అప్పుడు ఇతనికి లీడర్‌షిప్ వస్తుంది. అట్లా కాకుండా పుస్తకాలు చదివినంతమాత్రాన నాయకత్వం రాదు, లీడర్‌షిప్ వచ్చే పరిస్థితి వేరు. అందుకే social responsibility కింద ప్రైవేటు కాలేజీల్లో కూడా, ప్రైవేటు స్కూల్స్‌లో కూడా దీనిని తీసుకుపోవాలని అనుకుంటున్నాము. ఒకపక్క ODF కావచ్చు, traffic management కావచ్చు, traffic safety కావచ్చు, ఇంకోపక్కన అనేక విషయాల్లో వీళ్లని involve చేయాలని అనుకుంటున్నాము.

అదేమారుగా infrastructure చూస్తే ఒకప్పుడు పిల్లలు కూర్చొని కనీసం పరీక్ష రాయాలంటే బెంచీలు లేని పరిస్థితి. ఈరోజు I am very clear. నేను డబ్బులు కూడా శాంక్షన్ చేశాను. Annuity కింద రూ.4,500 కోట్లు అలాట్ చేశాము. ఏ స్కూల్లో కూడా infrastructure లేదు అనకుండా ఒక టాయిలెట్ గాని, వాళ్లకు కావలసిన క్లాస్ రూమ్స్ గాని, బెంచెస్ గాని, infrastructure అంతా ప్రొవైడ్ చేశాము.

ఇంకోపక్కన virtual classrooms. ఈరోజు టెక్నాలజీ వచ్చింది. ఎప్పుడూ కూడా మనం 10 సార్లు చెప్పడం కంటే ఒకసారి visual చూడడం వల్ల చాలావరకు జ్ఞాపకశక్తి, అదేమారుగా grasping పెంచుతుంది, ఇలాంటి అవకాశాలు అన్నీ ఉన్నాయి. దానికోసం ఈ కార్యక్రమం కూడా చేయమని చెప్పి ఒక 5,000 స్కూల్స్‌లో ఇమ్మీడియట్‌గా ఒక్కో డిజిటల్ క్లాస్‌రూమ్‌ను తీసుకొచ్చాము. వర్చువల్ క్లాస్ రూమ్‌ను తీసుకొచ్చాము. దానికి కంటెంట్స్ ప్రిపేర్ చేయమన్నాము.

ఇంకోపక్కన ఫిజికల్ లిటరసి. జీవితంలో మనుషులు చేసే పనికి కొంచెం రిలాక్సేషన్ ఉండాలి. అందుకే నేను happy Sunday తీసుకొచ్చాను. అదేమారుగా games & sports ను compulsory గా ప్రోత్సహించాలి. అంతేగాకుండా ఇటీవలి కాలంలో మీరు చూస్తే కూచిపూడి పెట్టాము.

12.40 PM

అదేవిధంగా Annual Day పెట్టాం. వాటిని తప్పనిసరి చేయమంటున్నాను. రాబోయే రోజుల్లో 'అమ్మకు వందనం' కార్యక్రమాన్ని తీసుకొస్తున్నాం. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో కొంత రిలాక్సేషన్, other activities చేయడం, ఒక చదువు విషయమనే కాకుండా మిగిలిన యాక్టివిటీస్ కూడా చేస్తే బాగా ఉపయోగపడతాయి. అదేవిధంగా విద్యార్థులను కౌన్సిలింగ్ చేయడం, ఇలాంటివన్నీ కూడా చేయాల్సిన అవసరం ఉంది.

నేను చాలా స్పష్టంగా ఈ సభ ద్వారా మేనేజ్‌మెంట్స్ వారందరికీ హెచ్చరిస్తున్నాను. I am very clear. మీరు పిల్లలకు చదువు చెప్పమంటే పిల్లల జీవితాలతో ఆడుకోవడం కాదు, టీచర్స్‌ను ఇంకా పెంచుకోండి. స్కిల్స్ అప్‌గ్రేడ్ చేయండి. సృజనాత్మకమైన స్కిల్స్ తీసుకొరాండి. పిల్లలలో క్రియేటివిటీని పెంచండి. Better performance చేయండి.

రోబోకు మనిషికి ఇప్పుడు తేడా తెలియడం లేదు. మీకు పని కావాలంటే ఇప్పుడు రోబోలు చాలా వచ్చాయి. మీకు కాఫీ కావాలంటే రోబోనే తెస్తుంది, మీకు ఏది కావాలంటే ఆ పని చేసే పరిస్థితి ఉంది. ప్రొడక్టివిటి పెరుగుతోంది. చెప్పిన పని punctual గా, క్రియేషన్‌తో పనిచేస్తారు. కానీ అది కాదు కావాల్సింది. ఎంత టెక్నాలజీ వచ్చినా మనషులు లేకుండా అంతా వేస్ట్ అవుతాయి. మనిషిని మనిషిగా చూడాల్సిన అవసరం ఉంది.

పిల్లలు భారతదేశంలో ఒక పెద్ద శక్తి. ప్రపంచంలో ఏ దేశానికి లేని యువ సంపద భారతదేశం సొంతం. ఈరోజు అమెరికా, చైనా, యూరప్, జపాన్ దేశాలలో యంగ్‌స్టర్స్ తగ్గిపోయారు. అలాంటి యువశక్తిని సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం మన దగ్గర ఉంది. మన రాష్ట్రంలో క్రియేటివిటీలో ముందుకు పోతున్నారు. కానీ ఇటీవల disturbance కలిగించే విధానం, విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవడం చాలా బాధ వేస్తోంది. అది ఎట్టి పరిస్థితుల్లో జరగడానికి వీలు లేదు.

రాష్ట్రంలో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారంటే, ఏ రైతు ఆత్మహత్య చేసుకున్నా రూ.5 లక్షలు ఇస్తానని నేను ధైర్యంగా చెప్పి, ఆత్మహత్యలు చేసుకోకుండా ఉండడానికి ఏమేమి చేయాలో అవన్నీ

నిర్ణయాలు చేశాను. ఈరోజు గణనీయంగా రైతుల ఆత్మహత్యలు తగ్గించానని ఈ సభ ద్వారా తెలియజేస్తున్నాను.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

దానికి World Bank Aid తీసుకొచ్చాను. అన్నీ అధ్యయనం చేస్తున్నాం. రైతులకు ఎక్కడ ఇబ్బందులు వస్తున్నాయి. ఆదాయానికి మించి అప్పులు ఎందుకు తీసుకొస్తున్నారు. దానివల్ల మానసికంగా దెబ్బతింటున్నారు. ఇవన్నీ ఎలా అడ్రస్ చేయాలో చేశాం. ఇంకా కొన్ని చేయాల్సిన అవసరం ఉంది, అది కూడా చేస్తాం. ప్రజలందరికి ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను, చదువు అనేది ఒక ఫన్, ఎంజాయ్‌మెంట్, నిన్న విట్ (VIT) కు పోయినపుడు 'పిల్లలు చదువుకొనే వయస్సు అన్నింటికంటే ఆనందమైన వయస్సు' అని చెప్పాను. అందుకే నిన్న ఉపరాష్ట్రపతి శ్రీ వెంకయ్య నాయుడు గారు ఒక మాట అన్నారు. నాకు భగవంతుడు కనపడి నీకు ఏ వరం కావాలో కోరుకోమంటే 'నా చిన్నతనం నాకు ఇచ్చేయి' అని అడుగుతానని చెప్పారు. That is a reality. పిల్లలు ఒకటే ఆలోచిస్తారు, తల్లిదండ్రులు చదువుకోమంటే చదువుకుంటారు, చదువుకొనే సమయంలో ఏంజాయ్ చేయవచ్చు, అదేమాదిరిగా చదువుపై దృష్టి పెట్టే పరిస్థితి ఉంటుంది. ఒక ప్రక్క చదువు, ఒక ప్రక్క క్రియేటివిటి, ఒక ప్రక్క వారి బాల్యాన్ని ఏవిధంగా ఏంజాయ్ చేయాలో చేసే పరిస్థితి ఉండాలి తప్ప వారిని మిషన్ల మాదిరి ఉపయోగించరాదని తెలియజేస్తున్నాను.

మేనేజ్‌మెంట్ వారందరికీ నేను హెచ్చరిస్తున్నాను, ఎక్కడ ఆత్మహత్య జరిగినా దానిని అధ్యయనం చేస్తాం, సీరియస్‌గా తీసుకుంటాం. పూర్వాపరాలను తెలుసుకుంటాం, ఒకవేళ మీ ప్రవర్తనలో మార్పు లేకపోతే కఠినంగా శిక్షిస్తామని హెచ్చరిస్తున్నాను. మీరందరూ (సభ్యులను ఉద్దేశించి) చేయాల్సింది అధైర్యాన్ని పెంచడం కాదు, ధైరాన్ని పెంచాల్సిన అవసరం ఉంది. నియోజకవర్గాల్లో స్కూల్స్‌కు, కాలేజీలకు వెళ్లండి, ఈ విషయాన్ని కూడా మాట్లాడండి, తప్పులేదు.

శ్రీ విష్ణుకుమార్ రాజు గారు ఇంకో మాట అన్నారు. మరలా ఎమ్మెల్యేలతో కమిటి వేయమని అన్నారు. అన్నింటినీ ఎమ్మెల్యేల కమిటి వేసుకుంటూ పోతే, అసలు చదువుకొనే వాళ్లను చదువుకోనట్లు చేస్తాం. అందుకే స్కూలుకు పోతే ఒక మాట అంటారు, ఇదేమన్నా అసెంబ్లీయా అని, అంటే అసెంబ్లీ అంటే గోల చేయడానికి ఉందని అనుకుంటున్నారు. రాజకీయ నాయకులకు విలువలు ఇంకా పెరగలేదు. మనం కూడా ఇంకా ఆదర్శం కాలేదు. ఇంకా సమయం పడుతుంది. అలాంటి విలువలతో కూడిన రాజకీయం మనం చేసినపుడు పిల్లలకు మనం ఆదర్శమవుతాం.

నేను ఇటీవల కాలంలో చాలా మంది పిల్లలకు అడుగుతున్నాను. నీవు పెద్ద అయిన తరువాత ఏమవుతావంటే ఒక్కరు కూడా ఎమ్మెల్యే అవుతామని చెప్పడం లేదు.

(సభలో నవ్వులు)

నాకే ఆశ్చర్యం వేస్తోంది. నేను ఎస్సై, టీచర్, ఐఏఎస్, ఐపీఎస్ అవుతానని అంటున్నారు గానీ, ఎమ్మెల్యే అవుతావా అంటే ఎవరూ మాట్లాడలేక పోతున్నారు. వారిని మనం ఇన్స్పైర్ చేయలేకపోతున్నాం. ఆ విషయం కూడా మనం గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉంది. మనం ఆదర్శంగా ఉంటే వారిలో కూడా ఒక స్ఫూర్తి వస్తుంది. ఆ దిశగా ముందుకు పోవాలని కోరుకుంటూ, ఇప్పటి నుంచి ఈ రాష్ట్రంలో విద్యార్థుల ఆత్మహత్యలు మాత్రం ఎట్టి పరిస్థితుల్లో జరగడానికి వీలులేదు. అత్మహత్య ఎక్కడ జరిగినా, ఏ కారణం వల్లనైనా జరిగినా, దానిని చాలా సీరియస్‌గా తీసుకొని దానికి బాధ్యులైన వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని మరొక్కసారి హామీ ఇస్తూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు నమస్కారాలు అధ్యక్షా, థాంక్యూ.

MR.SPEAKER : Now, Government Bill.

I request the Deputy Chief Minister and Minister for Revenue to move "the Right to Fair Compensation and Transparency in Land Acquisition, Rehabilitation and Resettlement (ANDHRA PRADESH AMENDMENT) Bill, 2017." for introduction.

DEPUTY CHIEF MINISTER AND MINISTER FOR REVENUE (SRI K.E. KRISHNA MURTHY): Sir, I beg to move:

"That leave be granted to introduce the Right to Fair Compensation and Transparency in Land Acquisition, Rehabilitation and Resettlement (ANDHRA PRADESH AMENDMENT) Bill, 2017."

MR. SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Right to Fair Compensation and Transparency in Land Acquisition, Rehabilitation and Resettlement (ANDHRA PRADESH AMENDMENT) Bill, 2017."

(PAUSE)

The motion was adopted and the Bill was introduced.

MR. SPEAKER: Now, tea- break for 10 minutes.

(Then the House adjourned for tea break at 12.46 PM)

1.10 PM

(స్వల్ప విరామనంతరం సభ మధ్యాహ్నం 1.10ని.లకు ప్రారంభమైంది)

(గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

MR.SPEAKER: A Short discussion on Outstanding Public Debt. Yeluri Sambasivarao garu.

శ్రీ ఏలూరి సాంబశివరావు (పర్చూరు) : థ్యాంక్యూ సర్. ఈ outstanding Public Debts మీద మాట్లాడే అవకాశం కల్పించినందుకు మీకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఒకసారి మనం గతాన్ని గమనించినట్లయితే, అన్యాయంగా, అక్రమంగా, అనాలోచితంగా, రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం రాష్ట్ర విభజన జరిగింది. ఈ రాష్ట్ర విభజన జరిగినప్పుడు 16వేల కోట్ల రూపాయల లోటు బడ్జెట్‌తో మన రాష్ట్రం ఏర్పడింది. దీంతోబాటు వారసత్వంగా మనకి ఒకలక్ష 56వేల కోట్ల రూపాయలు అప్పు కూడా ఈరాష్ట్రంలోని 13జిల్లాల్లో ఉన్న 5కోట్ల మంది ప్రజానీకం మీద భారం పడింది. అయితే ఒకవైపు అప్పుల బాధలో ఉన్న రాష్ట్రం రాజధాని కూడా లేని రాష్ట్రం. ఈరాష్ట్ర ప్రజానీకం ఒకవైపు నిరాశ, నిస్పృహలతో కొట్టు మిట్టాడుతోంది. అలాగే 16వేల కోట్ల రూపాయల లోటు బడ్జెట్, ఒకలక్ష 56వేల కోట్ల రూపాయలు అప్పు భారం ఈరాష్ట్రానికి ఉంటే, అలాంటి సమయంలో కూడా ప్రజలు తీసుకున్న ఒక అద్భుతమైన నిర్ణయంతో అపారమైన రాజకీయ అనుభవం, ధృఢ రాజకీయ సంకల్పం, సమర్థవంతమైన నాయకత్వం, భవిష్యత్తుని ఊహించగలిగే వ్యక్తిత్వం దార్శనీయక నేత శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండటం వలన ఇప్పుడు ఈ మూడున్నర సంవత్సరాల కాలంలో మనం ఎంతో కొంత ప్రగతివైపుకు వెళుతున్నాం. మన తెలుగుజాతీ ప్రజలు కూడా ఆరోజు నిరాశ, నిస్పృహల నుండి ఈరోజు చైతన్యం, ప్రగతివైపు, అభివృద్ధి వైపు చూస్తున్నాం.

ఈ అప్పులు ఎలా వచ్చాయని చూస్తే, ఈ రాష్ట్ర విభజన చాలా అశాస్త్రీయంగా, అన్యాయంగా జరిగింది. దీంట్లో అప్పులన్నీ కూడా జనాభా ప్రాతిపదికన కేటాయించారు. ఆస్తులు మాత్రం ఏ ప్రాంతంలో ఏ ఆస్తి ఉంటే, ఆ ప్రాంతానికి చెందేట్టుగా తీసుకున్నారు. ఇందులో భాగంగానే 58.32శాతం జనాభా ఉన్న మన రాష్ట్రానికి, ఒక లక్ష 20వేల కోట్ల రూపాయలు ఉన్న అప్పు మనకు వారసత్వంగా సంక్రమించింది. దీంతోబాటు 9వ, 10వ షెడ్యూల్‌లో ఉన్న సంస్థలు చేసిన అప్పులు గానీ, వరల్డ్ బ్యాంకు ఏదైతే అప్పు ఇచ్చిందో దానిని కూడా కలిపితే.. అదొక 33,478కోట్ల రూపాయలని కలిపితే 1,56,000కోట్ల రూపాయల అప్పు 2014 సంవత్సరానికి ఈ రాష్ట్రానికి వారసత్వంగా సంక్రమించింది.

అయితే 2014వ సంవత్సరానికి ముందు ఒకసారి పరిస్థితి మనం గమనించినట్లయితే, 2004లో కంబైన్డ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్న శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు 2004వ సంవత్సరానికి 58,778కోట్ల రూపాయల అప్పు భారంతో 23జిల్లాల రాష్ట్రాన్ని 2004లో కాంగ్రెస్ ప్రభుత్వానికి వైఎస్ రాజశేఖర్‌గారికి అప్పజెపితే, ఆయన 2009వసంవత్సరం కల్లా ఆనాడు రాష్ట్రంలోని అప్పుల్ని 1,09,343కోట్ల రూపాయలకి పెంచారు. సుమారుగా 50వేల కోట్ల రూపాయల అప్పు భారాన్ని ఆరోజు రాష్ట్రం మీద రుద్దారు. ఐతే, ఎప్పుడైనా ఒక ఇన్‌స్టిట్యూట్ గానీ, ఒక ప్రభుత్వం గానీ ఎవరైనా చేస్తే ఆ అప్పు ద్వారా ఆ ఆస్తి సృష్టించబడి, దాని ద్వారా ఆ రాబడి పెరిగితే, ఆ అప్పు తీసుకున్న దానికి ఒక సార్థకత ఏర్పడుతుంది. కానీ, ఆరోజు రాజశేఖర్‌రెడ్డిగారి హయాంలో చేసిన ఈ 55వేల కోట్ల రూపాయల అప్పు, కేవలం ఆనాడు జలయజ్ఞాన్ని, ధనయజ్ఞంగా మార్చి తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని రాజకీయ నాయకులు దోచుకున్నారు, జగన్మోహన్‌రెడ్డిగారు గానీ, వారి అనుచరులు గానీ,వీరందరూ కూడా దోచుకున్న 43వేల కోట్ల రూపాయలు అని సిబిఐ రిపోర్టులో తెల్చింది. అంటే ఆనాడు కూడా ప్రభుత్వాలు అప్పులు చేశాయి. కానీ, ఆరోజు చేసిన అప్పుల్ని వారు ఏవిధంగా కొల్లగొట్టారో తరువాత జరిగిన ఎంక్వైరీలో మనం స్పష్టంగా చూశాం.

ఈనాడు 2014వసంవత్సరం తరువాత ఇప్పుడున్న తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రతీ సంవత్సరం రమారమీ 20వేల కోట్ల రూపాయలు అప్పు చేయబడింది. అయితే ఇప్పటికే మన రాష్ట్రంలో 2,16,026కోట్ల రూపాయలు మొత్తం అప్పు ఇప్పటివరకు ఉంటే, మనకి ఇందులో వారసత్వంగా 1,56,000కోట్ల రూపాయల అప్పు సంక్రమిస్తే, ఈ మూడు సంవత్సరాల కాలంలో ఒక అభివృద్ధి కోసం గానీ, నీటిపారుదల నిర్మాణం కోసం గానీ, అలాగే రైతు రుణమాఫీ చేయడం కోసం గానీ అలాగే మహిళా సాధికారత కోసం గానీ, ఎన్నో రకాలుగా మన రాష్ట్రంలో ఒక infrastructure development కి సంబంధించి గానీ, లేకపోతే 13వేల కిలోమీటర్ల సిమెంటు రోడ్డు వేయడానికి గానీ, ఒక గ్రామాల్లో గానీ, అలాగే పట్టణాల్లో గానీ మౌలిక సదుపాయాల కల్పనకి గానీ దాదాపు 60వేల కోట్ల రూపాయలు మనం సుమారుగా అప్పు చేయడం జరిగింది. అయితే మనం చేసిన అప్పు వలన, రాష్ట్ర రాబడి పెరగడం, అలాగే పెట్టుబడులు infrastructure ని డెవలప్ చేసుకోవడం వల్ల ఈ పెట్టుబడులు ఆకర్షించడం జరిగి మొత్తం మీద ముఖ్యమంత్రిగారు ఒక డబల్ డిజిట్ గ్రోత్‌ని టార్గెట్‌గా పెట్టుకొని ఎక్కడెక్కడ గ్రోత్ ఇంజన్లు ఉన్నాయో వాటిని identify చేసి ఈ performance key factors ని ఎప్పటికప్పుడు మానిటర్ చేసుకుంటూ అభివృద్ధి దిశగా ఈరాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళుతున్నారు కాబట్టి మనం కొంతమేరకు అప్పు చేసినప్పటికీ, మనం అభివృద్ధి విషయంలో, మనం రాబడి

పెంచుకోవడం ద్వారా, ఆదాయాన్ని పెంచుకోవడం ద్వారా, ప్రభుత్వ రెవిన్యూని పెంచుకోవడం ద్వారా, మనం ముందుకు వెళుతున్నాం. అయితే ప్రతిపక్షాలు మనం విపరీతంగా అప్పులు చేస్తున్నామని చెప్పి ఒక దుష్ప్రచారాన్ని ప్రభుత్వం మీద చేస్తున్నాయి. జిడిపిలో మూడు శాతం కన్నా అప్పు చేసే అవకాశం FRBM చట్టంలో ఇవ్వలేదు. ఈమధ్య కాలంలో ఒక కమిటీ రిపోర్టు కూడా ఇచ్చింది. దీంట్లో భాగంగానే మనకు కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. కాబట్టి 3.5శాతం వరకు Fiscal Responsibility and Budget Management కింద GDP లో మనం అప్పు చేసుకునేందుకు అవకాశం ఉంది. అయితే ఈ సభ ద్వారా మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ ప్రభుత్వం చేసే అప్పు గానీ, ఆస్తి గానీ భవిష్యత్ తరాలకు ఉపయోగపడాలి. భవిష్యత్‌లో ఈ ప్రాంతానికి మన ప్రజలకి ఒక ఆదాయాన్ని, రాబడిని సృష్టించే కార్యక్రమంలాగా ఉండాలనే ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రిగారు ఎన్నో రకాలుగా మన రాష్ట్రంలో మిగిలిపోయిన ఇరిగేషన్ ప్రాజెక్టులు కూడా సకాలంలో పూర్తి చేస్తామన్నారు. 30కిపైగా ఇరిగేషన్ ప్రాజెక్టులు పట్టిసీమతోబాటు, అటు రాయలసీమకిగానీ, ఇటు అన్ని ప్రాజెక్టులు పూర్తి చేసే విధంగా, ఆ పూర్తి చేసిన ప్రాజెక్టులు దాదాపు ఇరిగేషన్‌లో 40వేల రూపాయలు ఇప్పటికే ఖర్చు పెట్టడం జరిగింది. ఆ పూర్తి చేసిన ప్రాజెక్టు పట్టిసీమ వలన వేల కోట్ల రూపాయల సంపదని మన రైతాంగం తయారు చేస్తూ ఉంది. ప్రతీ రైతు జీవితంలో ఎంతో కొంత వ్యవసాయం లాభసాటిగా తయారు అవుతోంది. అదేవిధంగా దాదాపు ఈరైతు రుణమాఫీ కింద ఇప్పటికే మనం 15వేల కోట్ల రూపాయలు రైతాంగానికి అందించడం జరిగింది. దాదాపు రాష్ట్రంలోని 36లక్షల రైతు కుటుంబాలకి ఈ లబ్ధి చేకూరింది. దాదాపు 7వేల కోట్ల రూపాయలు ఈ మహిళా సాధికారత కింద మహిళలకు అంధించడం జరిగింది. దీనితోబాటు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు గానీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ కులాలకు సంబంధించిన ఆ డెవలప్‌మెంట్‌లో ఈ మూడున్నర సంవత్సరాల కాలంలో రెండు లక్షల కోట్లకు పైగా, వారికి నిధులు కేటాయించడం జరిగింది. వీటన్నింటిని మనం ఒకసారి చూసుకుంటే, మనం చేస్తున్న అప్పు ఒకవైపు, infrastructure ని అభివృద్ధి చేసుకోవడానికి , రెండవవైపు ఈ ప్రాజెక్టులన్ని పూర్తి చేసుకొని, దాని ద్వారా వ్యవసాయ ఉత్పత్తిని పెంచి, రాష్ట్ర ఆదాయాన్ని పెంచడానికి వ్యవసాయపరంగా కాంట్రిబ్యూషన్ పెంచడానికి ఉపయోగిస్తున్నారు.

రెండవ వైపు వెల్ఫేర్ యాక్టివిటిస్ కోసం, ఏదైతే అణగారిన వర్గాలు లేకపోతే లేటు వయసులో వృద్ధాప్యంలో ఒక ఆసరా కోరుకునే వర్గాలకు కూడా వారికి ఒక స్వాంతన కల్పించడం ద్వారా ఈ ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా దాదాపు లక్షలాది మందికి వెల్ఫేర్ యాక్టివిటిలు జరుగుతున్నాయి.

1.20 PM

అధ్యక్షా, 2017-18 సంవత్సరానికి సంబంధించి మన రాష్ట్ర ఆదాయం 1.27 లక్షల కోట్లు అయితే, ఖర్చు 1.57 లక్షల కోట్లు ఉంటే, రూ. 30 వేల కోట్లు మనం లోటుబడ్జెట్‌లో ఉన్నాము. అయితే, ఇప్పటివరకూ మనం చేసిన అప్పు మొత్తం కూడా టోటల్ రెవెన్యూలో 28 శాతంగా ఉంది. కానీ, మనం చేసిన అప్పు ద్వారా, సృష్టించిన ఆస్తుల ద్వారా ఆదాయం పెరుగుతుందనేది ఒక వాస్తవం.

అధ్యక్షా, మొన్ననే హైదరాబాదులో ఒక గ్లోబల్ బిజినెస్ సమిట్ జరిగింది. శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ (హెచ్.ఐ.సి.సి.) అని వరల్డ్ క్లాస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కన్వెన్షన్ సెంటర్‌ను అక్కడ అభివృద్ధి చేశారు. భారతదేశంలో నిర్వహించాలనుకున్న గ్లోబల్ బిజినెస్ సమిట్‌ను హైదరాబాదు నగరంలో నిర్వహించడానికి ప్రధానకారణం మన ముఖ్యమంత్రి గారు అభివృద్ధి చేసిన హెచ్.ఐ.సి.సి. అని చెప్పవచ్చు. అక్కడ 6500 చదరపు మీటర్ల విస్తీర్ణంలో, దాదాపు 12 మీటర్ల ఎత్తుతో దేశంలో ఎక్కడా లేని విధంగా ఒక పెద్ద కాన్ఫరెన్స్ హాలు ఉండడమే కాకుండా అన్ని రకాల మౌలిక సదుపాయాలు అక్కడ ఉండడ వల్ల దాదాపు 6 వేల మంది అంతర్జాతీయ ప్రతినిధులతో బ్రహ్మాండమైన సదస్సును హెచ్.ఐ.సి.సి. హైదరాబాదులో ఉండడం వల్ల అక్కడ నిర్వహించడం జరిగింది. ఆ సదస్సుకు అమెరికా దేశానికి సలహాదారుగా ఉన్న శ్రీమతి ఇవాంకా ట్రంప్ గారు, మన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు ఇంకా అనేక జాతీయ, అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలు హాజరైనారు.

అధ్యక్షా, నేను కూడా గతంలో ఒక ప్రభుత్వ ఉద్యోగిగా ఉద్యానవన శాఖలో పనిచేయడం జరిగింది. 2003-04 సంవత్సరంలో హెచ్.ఐ.సి.సి.లో ఒక అగ్రికల్చర్ ఎగ్జిబిషన్‌ను నిర్వహిస్తే రైతులను తీసుకుని నేను కూడా ఆ కార్యక్రమానికి వెళ్లాను. హెచ్.ఐ.సి.సి.లో రైతులకోసం ఆనాటి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారు పెట్టిన ఎగ్జిబిషన్‌కు రైతులను తీసుకుని వెళితే, అప్పటికే గ్రామాలను అభివృద్ధి చేయకుండా మొత్తం హైదరాబాదులో పెట్టారని విషప్రచారం చేస్తోన్న రాజశేఖర రెడ్డి గారి వల్ల ఆనాడు హైదరాబాదు వచ్చిన కొంతమంది రైతులు కూడా అపోహపడడం జరిగింది. దానివల్ల 2004 సంవత్సరంలో వారు చేసిన విషప్రచారం వల్ల తెలుగుదేశం ప్రభుత్వం అధికారాన్ని కోల్పోయింది. కానీ, ఎప్పుడైతే ఒక దార్శనిక నాయకుడి ముందుచూపును మనం అర్థం చేసుకోలేమో మనం కూడా వెనుకబడి పోతాము. 2003 -04 సంవత్సరంలోనే హైదరాబాదులో బ్రహ్మాండమైన హెచ్.ఐ.సి.సి. నిర్మాణం చేయడమే కాకుండా 2003 సంవత్సరంలోనే హైదరాబాదు మెట్రో రైలు నిర్మాణాన్ని ప్రారంభించడం, అవుటర్ రింగ్ రోడ్డు, శంషాబాద్ ఎయిర్‌పోర్టు మొదలైనవన్నీ కూడా

భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఆనాటి ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడుగారు చేసిన పనులకు ఈనాడు ఆ రాష్ట్రంలో మంచి ఫలితాలు వస్తున్నాయి.

అధ్యక్షా, ఈరోజు డబల్ డిజిట్ గ్రోత్‌రేటును టార్గెట్‌గా పెట్టుకుని పనిచేయడం ఒక వైపు, ప్రజలపై పన్నులభారం పడకుండా రాష్ట్ర ఆదాయాన్ని పెంచుతూ మరొకవైపు, రాష్ట్రంలో ఉన్న వనరులను రక్షించుకుంటూ పెట్టుబడులను ఆకర్షించడం ఇంకొకవైపు, అనవసర ఖర్చులను తగ్గించుకుంటూ, ప్రజల జీవన ప్రమాణాలను పెంచుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఒక కరవురహిత రాష్ట్రంగా తయారుచేయడమే కాకుండా టెక్నాలజీని ఉపయోగించుకుని, ప్రభుత్వ పరంగా పారదర్శకతను పెంపొందించి, అవినీతిని తగ్గించి, దార్శనిక దృష్టితో భవిష్యత్తుకోసం మంచి ప్రణాళికలను రచించుకుంటూ మెరుగైన పరిపాలనను మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు రాష్ట్రప్రజలకు అందించడం జరుగుతోంది.

అధ్యక్షా, అద్భుతమైన ప్రజా రాజధాని నిర్మాణం నేడు మన గౌరవ ముఖ్యమంత్రిగారు చేపట్టడం జరిగింది. దానిని కూడా చాలామంది విమర్శిస్తున్నారు. పెట్టుబడులను ఆకర్షించే రాజధాని, అలాగే ఉపాధి అవకాశాలను కల్పించే రాజధాని, ప్రజల యొక్క ఆత్మగౌరవాన్ని ఇనుమడింపచేసే రాజధాని ప్రజా రాజధాని అమరావతిని విశ్వనగరంగా అభివృద్ధి చేయడంలో గౌరవ ముఖ్యమంత్రి గారు చేస్తోన్న కృషిని రాష్ట్రప్రజలు, మనమంతా అర్థంచేసుకుని వారికి అన్నివిధాలా సహాయసహకారాలు, అండదండలు అందించాలని కోరుకుంటూ, ఈ అవకాశం కల్పించినందుకు తమరికి నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ గన్ని వీరాంజనేయులు (ఉంగుటూరు): అధ్యక్షా, నవ్యాంధ్ర శాసనసభలో తొలిసారిగా, రాష్ట్ర ఆర్థికరంగం అప్పులు అనే అంశంపై సభలో నాకు మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ముందుగా తమరికి నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మన ప్రతిపక్షం ఎక్కడకు వెళ్లినా చంద్రబాబు నాయుడుగారి ప్రభుత్వం రూ. 2 లక్షల కోట్లు అప్పులు చేసిందనే ఒక దుష్ప్రచారానికి శ్రీకారం చుట్టి ప్రజల్లో అభద్రతాభావం సృష్టిస్తూ, లేనిపోని ఆరోపణలు చేయడం జరుగుతోంది.

అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ ఇటీవల చేపట్టిన ఇంటింటికీ తెలుగుదేశం అనే కార్యక్రమం చివరిరోజున మా నియోజకవర్గంలో జిల్లా ఇంఛార్జి మంత్రి గారు మరియు సుమారు పదివేల మంది నియోజకవర్గ ప్రజలు పాల్గొన్నారు. వారందరి సమక్షంలో మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారు అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయన పేదప్రజల సంక్షేమం మరియు అభివృద్ధి కోసం చేపడుతున్న కార్యక్రమాల గురించి మేము చెప్పడం జరిగింది.

అధ్యక్షా, మొదటిది, రైతు రుణమాఫీ పథకం ద్వారా 36500 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో 5 విడతలుగా రూ. 180 కోట్ల రుణమాఫీని మా నియోజకవర్గంలో చేస్తే మొదటి మూడు విడతలుగా సుమారు రూ. 100 కోట్లు మా ఉంగుటూరు నియోజకవర్గంలో రైతులకు చెల్లించాము. 59 వేలు డ్వాక్రా సంఘాలున్న మా నియోజకవర్గంలో ఒక్కొక్కరికి మొదటిసారి రూ. 3 వేలు, రెండవసారి రూ. 3 వేలు సుమారు రూ. 40 కోట్లు డ్వాక్రా మహిళల ఖాతాల్లో జమచేయడం జరిగింది. 24500 మంది పెన్షనర్లకు ప్రతి నెల రూ. 3 కోట్లు చొప్పున ఈ 40 నెలల కాలంలో సుమారు 120 కోట్లు మనం చెల్లించాము. 28 వేల మందికి మరుగుదొడ్లు, 26 వేల మందికి గ్యాస్ కనెక్షన్లు, 9 వేల మందికి రేషన్ కార్డులు ఇచ్చాము. వారిలో కాపు, బీసీ, ఎస్సీలకు చెందిన 6 వేలమందికి పైగా లబ్దిదారులు ఉన్నారు. 4 వేల మందికి గృహరుణాలు ఇచ్చాము. గత మూడున్నర సంవత్సరాల కాలంలో ఒక్క ఉంగుటూరు నియోజకవర్గంలోనే సుమారు 180 కిలోమీటర్ల సిమెంటు రహదారులను నిర్మించిన ప్రభుత్వం శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి ప్రభుత్వమే అని ప్రజలందరికీ తెలుపుతూ, గత మూడున్నర సంవత్సరాల కాలంలో మా ఉంగుటూరు నియోజకవర్గంలో సుమారు రూ. 800 కోట్లకు పైగా అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ప్రభుత్వం శ్రీ చంద్రబాబునాయుడు గారి ప్రభుత్వం అని నేను తమరిద్వారా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, మీరంతా శ్రీ చంద్రబాబు నాయుడుగారి సమర్థతను గుర్తించాలంటే, సుమారు రూ. 16 వేలు కోట్లు లోటుబడ్జెట్‌తో, రూ. 1.50 లక్షల కోట్ల అప్పుతో ఈ రాష్ట్రాన్ని మనకు అప్పజెప్పినపుడు ఒక సమర్థుడైన ముఖ్యమంత్రి, ఒక అనుభవజ్ఞుడైన ఆర్థికమంత్రి మనకు ఉండడం వల్లనే ఈ సంకేమం మరియు అభివృద్ధి కార్యక్రమాలన్నీ కూడా సాధ్యమవుతున్నాయని నేను తమరిద్వారా సభకు, రాష్ట్రప్రజలకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబునాయుడు గారు 80 శాతం పైబడి మనకు సంతృప్తి కావాలని వారు కోరుకుంటున్నారు. అనేక సంక్షేమ కార్యక్రమాలతో పాటు పోలవరం ప్రాజెక్టు, రాజధాని నిర్మాణం, చదువుకున్న మన పిల్లలకు ఉద్యోగావకాశాలు, పరిశ్రమల కోసం గానీ ముఖ్యమంత్రి గారు చేసే శ్రమకు అప్పులు చేయవలసిన అవసరం ఉందా, లేదా అని మేము ప్రజలను అడిగినపుడు, శ్రీ చందబాబునాయుడు గారు చేసే పనులన్నీ కూడా మౌలిక సదుపాయాల కల్పన కోసం గానీ, సంక్షేమ కార్యక్రమాల కోసం గానీ తప్పనిసరిగా అవసరమైనపుడు అప్పులు చేయవలసిన అవసరముందన్న వాస్తవాన్ని ప్రజలంతా కూడా గ్రహించారు. ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమం కోసం మేము

వెళ్లినపుడు ప్రజలంతా కూడా శ్రీ చంద్రబాబు నాయుడు గారి విధానాలను సమర్థిస్తున్నారు. రాబోయే రోజుల్లో ఈరాష్ట్రానికి ఒక దశ, దిశను ఇచ్చే నాయకుడు శ్రీ చంద్రబాబు నాయుడుగారు మాత్రమే అని ప్రజలంతా నమ్ముతున్నారని మా క్షేత్రస్థాయి పర్యటనలో సుస్పష్టంగా అర్థమైంది. ప్రతిపక్షానికి ఈ సభద్వారా నేను ఒక విషయాన్ని విజ్ఞప్తిచేస్తున్నాను. వారు గ్రీన్ ట్రిబ్యునల్‌లో అబ్జక్షన్లు, ప్రపంచబ్యాంకుకు ఆకాశరామన్న ఉత్తరాలు, రాజధాని రైతులందరినీ కన్‌ఫ్యూజన్‌లో పెట్టడం లాంటి కార్యక్రమాలకు స్వస్తి చెప్పి రాబోయే రోజుల్లో ఈ ప్రభుత్వం చేసే మంచి కార్యక్రమాలన్నింటికీ సపోర్ట్ చేస్తేనే కనీసం వారికి ప్రతిపక్షహోదా అయినా దక్కుతుందని, లేనట్లయితే రానున్న రోజుల్లో ప్రతిపక్షం అడ్రస్ లేకుండా పోతుందని తమరిద్వారా ప్రతిపక్షం వారికి తెలియజేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో ఈ రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతున్న వాస్తవాన్ని ప్రజలంతా కూడా నమ్ముతున్నారని తెలియజేసూ సెలవుతీసుకుంటున్నాను. జైహింద్.

1.30 PM

శ్రీమతి ఉప్పులేటి కల్పన (పామర్రు): అధ్యక్షా, రాష్ట్ర ఆర్థికరంగం అప్పులు అనే అంశం పైన మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదములు తెలియజేస్తున్నాను. 2014వ సంవత్సరంలో రాష్ట్ర విభజన జరిగినప్పుడు, ఆ తరువాత రాష్ట్ర ఆర్థికపరిస్థితి ఏవిధంగా ఉందో విజ్ఞులు, విద్యావంతులైన ప్రతిఒక్కరికీ తెలుసు. ఈ విభజన జరగడం అసాధారణం. ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా అధిక ఆదాయ లోటు, ఆర్థికలోటును కల్పించడం జరిగింది. నవ్యాంధ్రప్రదేశ్ ఏర్పడే నాటికి రూ.16వేల కోట్ల పైచిలుకు రెవెన్యూ లోటు రూ.1,50,000కోట్లకు పైగా అప్పులతో మనకు అప్పగించడం జరిగింది. ఇంతటి ప్రతికూల పరిస్థితులలో రాష్ట్రాన్ని సమగ్రాభివృద్ధి చేయగలిగే సమర్థత, పరిపాలనా దక్షత ఉన్న నాయకుడు మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారేననే నమ్మకంతో 5కోట్ల మంది ఆంధ్రులు ఆ బాధ్యతను మన గౌరవ ముఖ్యమంత్రిగారికి అప్పగించడం జరిగింది. ఈ ఆర్థిక పరిస్థితులను గాడిలో పెట్టడం ఎంతో క్లిష్టమైనప్పటికీ నిర్దిష్టమైన లక్ష్యాలను పెట్టుకుని అధికారంలోకి వచ్చిన మూడేళ్లలోనే అత్యధిక స్థూలఉత్పత్తి వృద్ధిరేటు ఉన్న రాష్ట్రాల సరసన ఈ రాష్ట్రాన్ని నిలబెట్టిన ఘనత మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారిదే. 2015-16 సంవత్సరంలో ఇది 10.96 శాతంగా ఉండగా 2016-17 సంవత్సరంలో 11.6 శాతంగా దేశంలోనే రెండవ స్థానంలో నిలిచింది. ఈ పరిస్థితిని మెరుగుపరచిన మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారికి, అదేవిధంగా ఆర్థికశాఖ మంత్రి శ్రీ యనమల రామకృష్ణుడుగారికి అభినందనలు తెలియజేస్తున్నాను. భవిష్యత్తులో రాష్ట్ర స్థూల ఉత్పత్తి వృద్ధి రేటు 12శాతం పైగా సాధించడం కోసం అనేక ప్రణాళికలను రచించి దాని కొరకు 2014-15నుండి విజన్ 2029 అనే

ప్రణాళికను అమలు చేస్తూ ప్రభుత్వం కృషిచేస్తోంది. 2013-14 సంవత్సరంలో 13జిల్లాల ఆంధ్రప్రదేశ్ తలసరి ఆదాయం ప్రణాళిక విభాగం చేపట్టిన సామాజిక ఆర్థిక సర్వే అంచనాల ప్రకారం రూ.85,797/- ఉంటే మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రూ.1,22,376/-కు చేరడం ఎంత అభివృద్ధిని కనపరుస్తుందో మనం ఒకసారి ఆలోచించాలి. వ్యవసాయం, నీటిపారుదల, పెట్టుబడుల ఆకర్షణ , ఉపాధి హామీ, ఉద్యోగ అవకాశాలు పెంచుట ఇలాంటి సెక్టారులలో సుస్థిరమైన అభివృద్ధిని సాధించటంవలనే ఈ అభివృది సాధ్యం అయ్యిందని తెలియజేస్తున్నాను. మన గౌరవ ముఖ్యమంత్రిగారు అభివృద్ధిని, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావిస్తూ దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దాలని అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ అవినీతికి తావులేకుండా అమలు చేస్తున్నారు. అయితే ఎంతో అన్యాయంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన జరిగిన తరువాత జనాభా ప్రాతిపదికన అప్పులు, ప్రాంతాల ప్రాతిపదికన ఆస్తులు పంచడం వలన మనకు రూ.1,20,812/-కోట్లు అప్పులు మన నెత్తిన వేయడం జరిగింది. అదేవిధంగా 9,10వ షెడ్యూల్‌లో ఉన్న ఆస్తులను ఇతర విభజింపరాని ప్రపంచబ్యాంకు అప్పులు మొత్తం రూ.33,478/-కోట్లు రెండూ కలిపి రూ.1,54,290/-కోట్ల అప్పులను అప్పగించడం జరిగింది. ఈ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత లక్షకోట్ల రూపాయలకు పైగా అప్పులు చేశారని ప్రతిపక్షం దుష్ప్రచారం చేయడం జరుగుతుంది. ప్రతిపక్షనాయకుడికి ఈ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పైన గానీ రాష్ట్రంలో నెలకొని ఉన్న ప్రజల సమస్యలపైగానీ, ఏమైనా అవగాహన ఉంటే ఆయన పాదయాత్రలో 45 సంవత్సరాలకే పెన్షన్ ఇస్తానని, రూ.2,000/- పెన్షన్ ఇస్తానని, ఒకవేళ చంద్రబాబునాయుడుగారు రూ.2,000/- పెన్షన్ ఇస్తే, నేను అధికారంలోకి వస్తే రూ.3,000/- ఇస్తానని, ఆయన రూ.3,000/- ఇస్తే నేను రూ.4,000/- ఇస్తానని చెప్పి ఇదేదో వేలంపాటలాగా ప్రకటిస్తున్నారు. ఇందంతా చూస్తే ఆయనకు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పైన ఏమాత్రం కూడా అవగాహన లేదనే విషయం పూర్తిగా అర్థమవుతుంది. ప్రజలకు కూడా అర్థం అవుతుంది. అయితే ఈ మూడున్నర సంవత్సరాలలో సుమారు రూ.40కోట్లు నీటిపారుదల ప్రాజెక్టులకు, రూ.15వేల కోట్లు రైతు రుణమాఫీకు, రూ.7వేల కోట్లు మహిళల సంక్షేమం కోసం, మహిళా సాధికారతకు ఖర్చు చేయడం జరిగింది. అయితే గత మూడేళ్లలో రూ.19.85వేల కోట్లు అప్పుచేయడం జరిగింది. అంతేకాకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీ, బడుగు బలహీనవర్గాల సంక్షేమం కోసం రూ.2లక్షల కోట్లు ప్రభుత్వం ఖర్చు చేయడం జరిగింది. గత ప్రభుత్వాలు అప్పులు చేశాయి. మనం ఏవిధంగా అభివృద్ధి, సంక్షేమం కోసం ఖర్చు పెడుతున్నామో ఆవిధంగా కాకుండా గతంలో వారు చేసిన అప్పులు వారి జేబులు నింపుకోవడం కోసం మాత్రమే అప్పుల్ని ఖర్చు పెట్టి వాటన్నింటికీ దొంగ లెక్కలు చూపించారు. 2009వ సంవత్సరంలో ఉమ్మడి రాష్ట్రం అప్పు రూ.1,09,343కోట్లు అయితే ఆ లెక్కల ప్రకారం 5సంవత్సరాలకు రూ.58.77వేల కోట్లు ఉన్న రాష్ట్ర అప్పు 5సంవత్సరాలలో రెట్టింపు అయ్యింది. 2004వ సంవత్సరంలో ఉమ్మడి రాష్ట్రంలో వై.యస్. రాజశేఖర్‌రెడ్డిగారి చేతికి వచ్చేసరికి రూ.58,778వేల కోట్లు ఉన్న అప్పు రెట్టింపు అయ్యి రూ.1,09,343కోట్లకు పెరిగింది. దీనిని బట్టి మనకు అర్థం అవుతుంది. గతంలో వారు అప్పులు చేసి అభివృద్ధికి, సంక్షేమానికి ఉపయోగించకుండా దానిని అవినీతి ద్వారా వారి జేబులు నింపుకోవడానికి

మాత్రమే ఉపయోగించారు. వారు చేసిన అప్పుల వల్ల రాష్ట్రానికి ఒరిగిందయితే ఏమీ కనపడలేదు. కానీ, ప్రస్తుతం మన ప్రభుత్వం అప్పులు చేసినా వాటిని ఆస్తులుగా, ఆస్తులను ఏర్పాటు చేసి, ప్రజల సంక్షేమం కోసం ఉపయోగించడం జరుగుతోంది. వై.యస్. రాజశేఖర్‌రెడ్డిగారి తనయుడు ప్రస్తుత ప్రతిపక్ష నాయకుడు వై.యస్.జగన్మోహన్‌రెడ్డిగారు రూ.43వేలకోట్ల అవినీతికి పాల్పడ్డారని, ప్రజా సొమ్ము కాజేసారని సి.బి.ఐ. దాఖలు చేసిన ఛార్జ్‌షీట్ దానికి నిదర్శనమని చెప్పి తెలియజేస్తున్నాము. అయితే మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారి పరిపాలనలో మనం ఇతర రాష్ట్రాలతో పోల్చుకుంటే పొరుగు రాష్ట్రాలైన తెలంగాణ, మహారాష్ట్ర, తమిళనాడు వంటి మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాలు మనకంటే ఎక్కువ మొత్తాలలో ఉన్నాయని చెప్పడం దీని వలన గౌరవ ముఖ్యమంత్రిగారి పరిపాలనా దక్షత ఎలాంటిదో మనకు అర్థమవుతుంది. అయితే FRBM Rules ప్రకారం, కేవలం రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో 3.5శాతం మాత్రమే అప్పుగా చేయాలనేది రూల్ అయితే ఆ నిబంధనలకు అనుగుణంగానే మనం అప్పులు చేస్తున్నాము కానీ, అంతకంటే ఎక్కువగా అప్పులు చేయడం లేదు. అది రాష్ట్ర ప్రజలంతా గమనిస్తున్నారు. ప్రతిపక్షం చేసే అసత్య వాక్కులను ప్రజల్లోకి తీసుకెళ్లాలనేది తెలియజేస్తున్నాను. అయితే ప్రతిపక్షాలు చేసే అసత్య ఆరోపణలు అదే విధంగా అమలు చేయలేని హామీలు ఈ పాదయాత్రలో ప్రతిపక్ష నాయకులు జగన్మోహన్‌రెడ్డిగారు ఇవ్వడాన్ని ప్రజలు గమనిస్తున్నారు. ఇవన్నీ కూడా వారి అవివేకానికి నిదర్శనం. అదే విధంగా ప్రభుత్వ ఆర్థికపరిస్థితి మీద అవగాహనలేమికి నిదర్శనమని తెలియజేస్తున్నాము. ప్రజలు ఇవన్నీ గమనించి గతంలో 2014వ సంవత్సరంలో ఆయనను పరిపాలనకు దూరంగా పెట్టారు. ఆయన ఆరోజు ముఖ్యమంత్రి పదవి కోసం ఉవ్విళ్లూరారు. అయినప్పటికీ వారికి అవగాహనలేమి ఉందని, ఈ రాష్ట్రాన్ని సమగ్రాభివృద్ధి చేయడం వారివల్ల కాని పని అని చెప్పి ఆరోజు వారికి అధికారం ఇవ్వలేదు. రేపు రాబోయే రోజుల్లో కూడా ఇలాంటి అసత్య ఆరోపణలు, అమలు చేయలేని హామీలు వారు ఇస్తున్నందుకు ప్రజలంతా కూడా నవ్వుకుంటున్నారు. కాబట్టి రానున్న రోజులలో కూడా ఇదే విధంగా ప్రతిపక్ష నాయకుడ్ని ప్రజలు అధికారానికి దూరంగా ఉంచుతారని అనడంలో ఏమాత్రం కూడా సందేహం లేదు.

మ.1.40

కాబట్టి రానున్న రోజులలో కూడా ఇదే విధంగా ప్రతిపక్ష నాయకుడిని ప్రజలు అధికారానికి దూరంగా ఉంచుతారనడంలో ఏమాత్రం సందేహం లేదు. అనాలోచితంగా రాష్ట్ర విభజనవలన నవ్యాంధ్రప్రదేశ్‌కు ఆర్థిక లోటు రూపేణా ఇంకా ఇబ్బందిగా ఉన్నప్పటికీ వాటిని అధిగమిస్తూ, పెట్టుబడులను ఆకర్షిస్తూ రాష్ట్రాభివృద్ధికి ప్రభుత్వం పాటుపడుతుంది. అదే విధంగా 2016-17లో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో మొదటిస్థానానికి మన రాష్ట్రం వచ్చింది. ఆర్థికాభివృద్ధికి సంబంధించి కాగ్ రిపోర్టు చూస్తే మనకు అర్థమవుతుంది. ఈ అభివృద్ధిని అడ్డుకోవడానికి ప్రపంచ బ్యాంకుకు ఆకాశరామన్న లేఖలు రాసి అక్కడనుంచి మన రాష్ట్రానికి ఆర్థిక సహాయం అందకుండా ఉండేందుకు ప్రతిపక్షం కుట్రలు చేస్తున్నది. వారి కుట్రలను మనం ప్రజలలోకి తీసుకెళుతున్నాం, ఇంకా కూడా

తీసుకెళ్లాలి. ఇంకా కూడా కుట్రలు చేసినా, కుయుక్తులు పన్నినా రాబోయే ఐదేళ్లలో రాష్ట్రాన్ని రెవెన్యూ లోటు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడంకోసం, పోలవరం ప్రాజెక్టుతోబాటు రాజధాని నిర్మాణంతోబాటు పారిశ్రామిక ఆర్థిక వికేంద్రీకరణ లక్ష్యంగా ముందుకు వెళుతోంది కాబట్టి రానున్న కాలంలో ఈ రాష్ట్రం ఆర్థికలోటు లేని రాష్ట్రంగా అభివృద్ధి చెందుతుందని, కచ్చితంగా మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారి ఆధ్వర్యంలో రాష్ట్రం సమగ్రాభివృద్ధి చెందుతుందని ప్రజలు కూడా పూర్తి నమ్మకంతో ఉన్నారని తెలియజేస్తూ నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ యనమల రామకృష్ణుడు (ఆర్థిక మరియు శాసన వ్యవహారాల శాఖ మంత్రి): అధ్యక్షా, గౌరవసభ్యులు రాష్ట్ర అప్పుల మీద మాట్లాడినందుకు చాలా సంతోషం. సభ్యులకు, ప్రజలకు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి తెలియజేయాల్సిన అవసరముంది. ఇంతకు ముందు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కూడా రాష్ట్ర ఆర్థికపరిస్థితి గురించి శ్వేతపత్రాన్ని కూడా విడుదల చేయడం జరిగింది. ఎప్పటికప్పుడు రాష్ట్ర అభివృద్ధి గానీ, సంక్షేమ కార్యక్రమాలు ఎలా జరుగుతున్నాయో అందరం తెలుసుకోవాలి. అందరికీ తెలియజేయాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. కొంత మంది బాగా అర్థం చేసుకోవచ్చు, కొంతమంది సరిగా అర్థం చేసుకోలేకపోవచ్చు. కొంత మందికి అర్థం కాకపోయినా అర్థమై నట్లు నటించి కొంతమంది విమర్శలు కూడా చేయవచ్చు. ఈ మధ్య రాష్ట్ర ఆర్థికపరిస్థితిపై ప్రధాన ప్రతి పక్షం నిరంతరం విమర్శలు చేస్తున్నది.

అప్పులు చేస్తున్నారనే వాందరికీ ఒకటే సమాధానం. నిధులు లేనపుడు, అభివృద్ధిని కోరు కుంటున్నప్పుడు పేద ప్రదలకు సంక్షేమ పథకాలు అందించాలనుకున్నప్పుడు ఆర్థికాభివృద్ధి చెందాలను కున్నప్పుడు తప్పకుండా డబ్బు అవసరముంటుంది. రాష్ట్రానికి రెవెన్యూలో ఎక్కడైనా తగ్గినా, ఇతర మార్గాలనుంచి మనకు రావలసిన నిధులు సక్రమంగా రాకపోయినా, రెవెన్యూ గ్రోత్ రేటు సరిగా లేకపో యినా కూడా దానివలన లోటు ఏర్పడుతుంది. లోటు ఉన్నప్పుడు అప్పు తెచ్చుకోవాల్సిన అవసరం ఏర్పడుతుంది. లోటు ఉందని సంక్షేమాన్ని, అభివృద్ధిని ఆపలేం, ఆర్థికాభివృద్ధికోసం జరుపుకోవాల్సినవి కూడా జరపకుండా ఆపలేం. అవి ఆగితే రాష్ట్రాభివృద్ధి కుంటుపడడానికి అవకాశముంది.

రాష్ట్ర విభజన తర్వాత అన్ని కష్టాలతోబాటు ఆర్థికపరమైన కష్టం కూడా వచ్చింది. రాష్ట్ర విభజన తర్వాత రెవెన్యూ రాబడికి రెవెన్యూ ఎక్స్‌పెండిచర్‌కు మిస్‌మ్యాచ్‌ను రెవెన్యూ డెఫిసిట్ అంటాం. మనం అధికారంలోకి రాక ముందే గవర్నర్‌గారి పాలనలో వారే అంచనా వేసి 2014-15లో దాదాపు రూ.17వేల కోట్లు రెవెన్యూ డెఫిసిట్ ఉందని భారత ప్రభుత్వానికి పంపించారు. 14వ ఆర్థికసంఘం కూడా దాదాపు అదే మొత్తాన్ని ఐడెంటిఫై చేసింది. మనం అధికారంలోకి వచ్చిన తరవాత రెవెన్యూ లోటు దాదాపు రూ.16వేల కోట్లు ఉంటుందని కేంద్ర ప్రభుత్వానికి పంపించాం, కానీ వారు మన లెక్క లను అంత సుముఖంగా తీసుకోలేదు, అలాగని నెగటివ్ కూడా చేయలేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాకుండా కాగ్ కూడా అంచనా వేసింది. మనం ఇచ్చిన లెక్కలను కాగ్‌తో వెరిఫై చేపిస్తామని, వారు చెప్పిన

లెక్కల ప్రకార ఇస్తామంటే రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది. మన రాష్ట్రం చెప్పినట్లుగానే దాదాపుగా కాగ్ కూడా అవే లెక్కలు చెప్పింది. కాబట్టి కాగ్ చెప్పినట్లుగా రూ.16వేల రెవెన్యూ డెఫిసిట్ ఇవ్వమని మేం అడిగాం. అప్పటినుంచి చర్చలు జరుగుతున్నాయి, కొంత మొత్తం ఇచ్చారు. కానీ కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన పథకాలను ఒక్కొక్కటి అందులోనుంచి తొలగించారు. మీరు పింఛన్లు పెట్టారు, మాకు సంబంధంలేదు, రైతు రుణమాఫీతో, డ్వాక్రా సంఘాల రుణమాఫీతో మాకు సంబంధం లేదు, మరో పథకం పెట్టారు మాకు సంబంధం లేదని అంటున్నారు. అవన్నీ తీసివేసి దాదాపు రూ.7వేల కోట్లు మాత్రమే లేటు ఉందని ఒక సందర్భంలో చెప్పడంతో ఆ మొత్తం అయినా వస్తుందని ఆశించాం. దానిలో సుమారు రూ.4వేల కోట్లు 2014-15లో రెవెన్యూ లోటు కింద మన రాష్ట్రానికి వచ్చింది. మనం బడ్జెట్ లో పెట్టుకొన్నది వేరు, ఇక్కడ వచ్చినది వేరు.

మనకు ఇప్పటికీ కూడా రూ.7వేల కోట్లు రాలేదు కాబట్టి చర్చలు నిరంతరాయంగా జరుగుతు న్నాయి. మీకు ఇవ్వవలసినది రూ.7వేల కోట్లు కాదు, కేవలం రూ.138కోట్లేనని చెబుతూ లేఖ రాశారు, కానీ రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించలేదు. రాష్ట్రంలో గవర్నర్ పాలనలో ఉండగా రెవెన్యూ లోటు రూ.17వేల కోట్లు ఉందని నిర్ణయించారు. దానిని తరవాత రూ.7వేల కోట్లకు తీసుకొచ్చారు. దానిలో రూ.4వేల కోట్ల పైచిలుకు ఇచ్చి ఇపుడు రూ.138కోట్లు మాత్రమే వస్తుందంటున్నారు. 2014 రాష్ట్ర విభజన చట్టం ప్రకారం మనకు రెవెన్యూ లోటు మన రాష్ట్రానికి రావాలి, కాని వారి లెక్కలలో మనకు రావలసినది కూడా తగ్గిపోయినది. అది బ్యాక్‌లాగ్‌లాగా మనలను వెంటాడుతోంది. ఈ సంవత్సరం కూడా మనం బడ్జెట్‌లో రూ.3500కోట్లు రెవెన్యూ లోటు పెట్టుకున్నాం. బడ్జెట్‌లో చూపించిన దానికి వాస్తవంగా వస్తున్నదానికి మధ్య తేడా వస్తున్నప్పుడు, రెవెన్యూ గ్రోత్ రేటు కూడా పడిపోతున్నది. మనం వాణిజ్యపన్నుల శాఖలో దాదాపు గ్రోత్ రేటు 21శాతం చూపించాం. కానీ ఇప్పటికి చూస్తే అది పది నుంచి పదకొండు శాతం మాత్రమే ఉంది, అంటే అందులో 50శాతం డ్రాప్ ఉంది. దానికి పలు కారణాలుండవచ్చు. కలెక్షన్‌లో తేడా రావచ్చు, లేకపోతే ప్రస్తుతం జీఎస్టీ వచ్చింది కాబట్టి ప్రారంభంలో కొంత వ్యత్యాసముండవచ్చు. రెవెన్యూ ఖర్చులోనుంచి రెవెన్యూ రిసీట్స్ తేసివేస్తే రెవెన్యూ డెఫిసిట్ వస్తుంది. ఈ రాష్ట్రానికి రెవెన్యూ డెఫిసిట్ నిరంతరంగా ఉంటుంది 14వ ఆర్థికసంఘం చాలా స్పష్టంగా చెప్పింది. 14వ ఆర్థిక సంఘం కాలపరిమితి 2020వరకు ఉంటుంది. 2020తర్వాత రెవెన్యూ డెఫిసిట్ ఉండే పెద్దరాష్ట్రాలలో ఆంధ్రప్ర దేశ్ ఒకటి.

1.50 PM

2019-2020 తరువాత కూడా రెవెన్యూ డెఫిసిట్ ఉండే పెద్ద రాష్ట్రాల్లో మన రాష్ట్రం ఒకటి. మిగతావి చిన్న చిన్న రాష్ట్రాలు జమ్మూ, కాశ్మీర్ లాంటివి ఉంటాయి గానీ మన రాష్ట్రంలో 2019-20 తరువాత కూడా రెవెన్యూ డెఫిసిట్ ఉంటుంది. అందుచేత రెవెన్యూ డెఫిసిట్ అనేది ఇక్కడ ప్రధానమైన అంశం. దీనివలన ఏర్పడే లోటు ఇదొకటి. రెవెన్యూ ఎక్స్‌పెండిచర్ కూడా మనకు విపరీతంగా పెరిగిపోతున్నది. దీనికి కారణం విభజన

అంశం ఒక్కటే కాదు, ప్రభుత్వం ఏర్పడిన తరువాత కొన్ని కొత్త నిర్ణయాలు తీసుకోవడంతో దానివలన ఈ అప్పులన్నీ పెరిగిపోయాయి. 10వ పిఆర్సీ వలన మనకు అదనంగా భారం పడింది. కాంట్రాక్టు ఉద్యోగులు గానీ, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు గానీ, మిగతా కేటగిరి ఉద్యోగులు చాలా మంది, పింఛన్లు పెంచడం, రైతులకు రుణాలివ్వడం, మహిళలకు రుణాలివ్వడం, దీనితోబాటు డ్వాక్రా గ్రూపులకు రుణమాఫీ ఇచ్చాం. అంగన్‌వాడీ వాళ్లకు జీతాలు పెంచాం. అందువలన శాశ్వత ఉద్యోగులు కాకపోయినప్పటికీ కూడా వివిధ కేటగిరిల వాళ్లు ఎవరైతే ఉన్నారో ప్రభుత్వానికి రిప్రజెంట్ చేసినప్పుడు వాళ్లను అసంతృప్తికి గురి చేయకూడదనే ఉద్దేశంతో చేశాం. వాళ్లు గత ప్రభుత్వంలో కూడా అవన్నీ చేయలేకపోయారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలు పరిపాలించిన తరువాత కూడా ఎవరికీ ఏ విధమైనటు వంటి రుణమాఫీ చేయలేదు. జీతాలు పెంచలేదు. కానీ మేము వచ్చాక 11 మంది కంటిజెంట్ ఉద్యోగుల సర్వీసుని క్రమబద్ధీకరించాం. వాళ్లు ఉద్యోగులకు సంబంధించి ఏదీ చేయలేదు. ఈ భారం అంతా విభజన జరిగాక రాష్ట్ర ప్రభుత్వం మీద పడింది. దాని వలన రెవెన్యూ ఎక్స్‌పెండిచర్ బాగా పెరిగింది. కానీ రిసీట్స్ తక్కువగా ఉండటంతో తదుపరి సంవత్సరాల్లో కూడా ఈ రెవెన్యూ డెఫిసిట్ పెరిగింది. రెవెన్యూ డెఫిసిట్ పెరగడానికి ఇవన్నీ ప్రధానమైన కారణాలు. అభివృద్ధి వైపు చూస్తే, మన గౌరవ సభ్యులు కూడా చెప్పారు. ఎన్ఆర్ఇజిఎస్ మనకు వచ్చినప్పటికీ కూడా కన్వర్జన్స్ ఇవ్వడం వలన మనకు వేరియస్ స్కీములలో సంక్షేమం, అభివృద్ధిలను ప్రధానంగా తీసుకుంటే గత ప్రభుత్వంలో పది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పటికీ కూడా, అంతకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ కూడా ఈ మూడు సంవత్సరాలలో జరిగిన అభివృద్ధి ఎప్పుడూ జరగలేదు. దానిని కూడా అసెస్‌మెంటు చేసుకోవలసిన అవసరముంది. వాళ్లు అప్పుల గురించే మాట్లాడుతున్నారు. అప్పులు చేయవలసిన అవసరముంది. ఎంత వరకు చేయాలో అంత వరకే అప్పులు చేస్తున్నాం. దానిని ఈ ప్రభుత్వం సక్రమంగా ఖర్చు పెడుతున్నది. ఈ విధంగా ఖర్చు పెడుతున్నాము కాబట్టే ఈరోజున గ్రామాల్లోకి వెళితే సిసి రోడ్లు వస్తున్నాయి, మంచినీటి కార్యక్రమాలు చేపట్టాం, గ్రామాల్లో ఏ కార్యక్రమం చేయాలన్నా చేపట్టకలిగిన సత్తా కలిగిన నాయకత్వంలో ఈ మూడు సంవత్సరాల్లో అభివృద్ధి జరిగిందనే మాట వాస్తవమని మీకు ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ఎన్ఆర్ఇజిఎస్ కింద దాదాపు రూ.8000 కోట్లు వస్తే దానికి మ్యాచింగ్ గ్రాంటుగా డిపార్ట్‌మెంట్స్ పెట్టుకోవడం జరిగింది. అర్బన్ డెవలప్‌మెంటు కూడా మనం చూశాం. అర్బన్ డెవలప్‌మెంట మాత్రమే కాకుండా మొత్తం అభివృద్ధి చేస్తున్నాం. సిటిజన్స్‌కు కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అంతా ప్రొవైడ్ చేయడంలో ఈ మూడు సంవత్సరాల్లో సుందరమైన ప్రాంతాలుగా తీర్చిదిద్దిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కింది కాబట్టి మనకు డబ్బులు అవసరమయ్యాయి. అందుచేత ఉన్న దాంట్లో సరిపెట్టుకోమని అన్నట్లైతే మనకు అభివృద్ధి జరుగదు. ఈనాడు ప్రపంచంలోని అన్ని దేశాలు కూడా, అభివృద్ధి చెందిన దేశాలు కూడా ఈనాడు అప్పుల్లో ఉన్నాయి. అప్పుల్లో ఉండటం పెద్ద సమస్య కాదు. అప్పులు తెచ్చిన తరువాత ఆ డబ్బులు ఎట్లా ఖర్చు పెడుతున్నారనేది చాలా ప్రధానమైన అంశం. ఈనాడు జపాన్ లాంటి అభివృద్ధి చెందిన దేశం కూడా వాళ్ల జిఎస్‌డిపి శాతం చూస్తే వాళ్ల అప్పులు విపరీతంగా ఉన్నాయి. అమెరికా, యు.కె., జర్మనీ ఏ దేశం చూసినా కూడా ఈ ప్రపంచంలో 5 దేశాలు

మాత్రమే అప్పులు లేని దేశాలు. అవి కూడా బ్రిటీష్ ఐల్యాండ్ గానీ, ఆయిల్ కంట్రీ బ్రునాయ్ గానీ వాళ్లు అప్పులకు వెళ్లలేదు గానీ ప్రపంచంలోని 180 దేశాల్లో 5 చిన్న దేశాలు తప్ప, మిగతావన్నీ కూడా మనకన్నా విపరీతమైన అప్పుల బాధలో ఉన్నాయి. అందుచేత అప్పు అనే దానిని తప్పుడు ప్రచారం చేసి ప్రతిపక్షం అభివృద్ధి మీద మాట్లాడటం లేదు. అప్పులు చేశారని అంటున్నారు. అప్పులు ఎవరు చేయలేదు? 1956 నుంచి అప్పులను తీసుకుంటే ఆరోజు నుంచి చూస్తే ఏదైతే కాంగ్రెస్ పార్టీ 10 సంవత్సరాల పాలన జరిగిందో ఆ పీరియడ్‌తో ఇప్పుడు తీసుకుంటే తక్కువగానే అప్పులు చేశాం, బాగా అభివృద్ధి చేశాం. ఫిగ ర్స్ అన్నీ సభ్యులకు సబ్‌మిట్ చేశాం. కావాలంటే ఫిగర్స్ కూడా చెబుతాను.

సంక్షేమానికి సంబంధించి ఎన్ని కార్యక్రమాలు చేశామో ఒకసారి ఆలోచించవలసిన అవసరముంది. ఇందాక బి.సి. మంత్రి గారు చెప్పారు. బి.సి. సబ్‌ప్లానుకు రూ.10,000 కోట్లు ఎలకేట్ చేసి పక్కాగా ఖర్చు పెట్టిన ప్రభుత్వం ఏ ప్రభుత్వం లేదు. ఇక్కడ చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం ఈ మూడు సంవత్సరాల్లో ఖర్చు పెడుతున్నాం. ఎస్సీలకు దాదాపుగా రూ.9000 కోట్లు బడ్జెట్ ఇచ్చాం. ఎస్టీలకు దాదాపుగా రూ.3000 కోట్లు బడ్జెట్ ఇచ్చాం. సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతనిచ్చి సంక్రాంతి కానుక లాంటి కార్యక్రమాలు పెట్టడం జరిగింది. ఇది సంక్షేమ ప్రభుత్వం. సంక్షేమ దేశంలో సమానంగా సంక్షేమానికి ప్రాముఖ్యత ఇచ్చేందుకు గాను పేదరికం నిర్మూలించేందుకు గాను కృషి చేస్తున్నాం. మనకుండే ఎకనమిక్ ఇన్ ఈక్వాలిటీస్ కూడా తొలగించాలనే ఉద్దేశంతో సంక్షేమాన్ని కూడా టాప్ ప్రయారిటీలో తీసుకోవడం జరిగింది. ఒకవైపు అభివృద్ధి చేస్తున్నాం. సంక్షేమం మరొక వైపు చేస్తున్నాం. మరొకవైపు ఆదాయం అనుకున్న రీతిలో రాలేదు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే devolutions as per norms వస్తాయి. కానీ మిగతా గ్రాంట్స్ ఇన్ ఎయిడ్ కూడా మనకు అంత పెద్దగా రావడం లే దు. ఆరోజున 14వ ఆర్థిక సంఘం నివేదిక ఇచ్చిన తరువాత మనం చూస్తే మేము 42 శాతం డెవల్యూషన్స్ రాష్ట్రాలకు ఇచ్చాం అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ పథకాల నెంబర్లు తగ్గించాం, రీ ఆర్గనైజ్ చేశామని చెప్పి ఓవరాల్‌గా రాష్ట్ర ప్రభుత్వాలను బలోపేతం చేస్తున్నామని చెప్పారు గానీ వాస్తవానికి that is not source. 14 వ ఆర్థిక సంఘంలో 10 శాతం పెంచారు. 10 శాతం పెంచారు గానీ కేంద్ర ప్రభుత్వ పథకాల వాటాలో తేడా వచ్చింది. దాదాపుగా 75 – 25 శాతం ఉండే పథకాలన్నీ కూడా 60 – 40 కి తీసుకుని వచ్చారు. కొన్ని పథకాలు 50 – 50 తీసుకుని వచ్చారు. అక్కడ కోత పెట్టి ఇక్కడ 10 శాతం పెంచినట్లు 14వ ఆర్థిక సంఘంలో పెట్టారు. అది ఇన్‌టోటో కేంద్ర ప్రభుత్వం అవలంబించింది. దీనివలన ఓవరాల్‌గా కేంద ప్రభుత్వ పథకాలకి గ్రాంట్స్ ఇన్ ఎయిడ్, అదేవిధంగా డెవల్యూషన్స్ ఇవన్నీ పోల్చి చూస్తే 42 శాతంలో మనకు విభజన వచ్చిన తరువాత 4.03 శాతం మనకు వస్తుంది. ఇదంతా ఓవరాల్‌గా చూసినట్లైతే 14వ ఆర్థిక సంఘం సిఫారసు కూడా అంత అనుకూలంగా రాష్ట్రాలకు లేదు. 10 శాతం డెవల్యూషన్ రేటు పెంచామన్నారు తప్ప మొన్న కూడా ఇంటర్ స్టేట్ కౌన్సిల్ సమావేశంలో అందరం రైజ్ చేశాం. మీరేదో చెబుతున్నారు గానీ మాకంత న్యాయం జరుగలేదని చెప్పాం. స్పెషల్ ప్యాకేజీలో కూడా మనకు నిధులు విడుదల కావలసి ఉంది. అవి కూడా వస్తే కొంత వరకు మనం ఫిల్ చేసుకోవడానికి

అవకాశం ఉంటుంది. అందువలన అనేక సమస్యలున్నాయి. అలాంటి సందర్భంలో అప్పులు తీసుకోవడమనేది ప్రత్యామ్నాయ మార్గం. అందువలన డెఫిసిట్ ఫైనాన్సింగ్ అంటే అప్పు చేయడమే. ఫిస్కల్ డెఫిసిట్ ఓవరాల్ ఎక్స్‌పెండిచర్ గ్రోత్ రేటు పెరుగుతుంది. Overall Revenue Receipts including Government of India Grants–in–Aid గానీ డెవల్యూయేషన్స్ గానీ మనకు స్టాగ్నేట్ అయ్యాయి. ఈ రెండింటికీ గ్యాప్ వచ్చింది కాబట్టి మనకు ఫిస్కల్ డెఫిసిట్ వచ్చింది. ఫిస్కల్ డెఫిసిట్‌కు మనం ఫైనాన్స్ చేయాలంటే లేదు మేమేమీ అప్పులు తీసుకు రాము, డెఫిసిట్‌లో అలాగే ఉంచుతాం, ఏమీ చేయమని అంటే ఇంక ఆ బండి అక్కడే పడుకుంటుంది. ఇంక చేసేది ఏమీ లేదు. ఎంఎల్‌ఏలు చేసేదేమీ లేదు, మనం ఏమీ చేసేది లేదు. జీతాలు ఇచ్చుకుని కూర్చునే పరిస్థితి వస్తుంది. అట్లా కాకూడదనే ఉద్దేశంతో ఏ ప్రభుత్వమైనప్పటికీ కూడా ఇందాక చెప్పాను. ప్రపంచంలో ఉన్నటు వంటి అన్నీ ప్రభుత్వాలు అప్పులు చేస్తున్నాయి. బ్రిటీష్ వ్యక్తి Keyns Economist అనే ఆయన డెఫిసిట్ ఫైనాన్సింగ్‌ను కనుగొన్నాడు. అందుచేత ఇది దాదాపు 1939 నుంచి డెఫిసిట్ ఫైనాన్సింగ్ మొదలు పెట్టి జరుగుతోంది. అన్నీ దేశాలు అడాప్ట్ చేసుకున్నారు. మనం కూడా అడాప్ట్ చేసుకున్నాం. 1956లో తెచ్చిన అప్పు దాదాపు రూ.15,000 కోట్లు. అక్కడి నుంచి ఆ అప్పు pile up అవుతోంది. ఏ పీరియడ్‌లో చూసినప్పటికీ కూడా గత 10 సంవత్సరాల కాంగ్రెస్ పీరియడ్‌తో చూస్తే ఈ పీరియడ్‌లో తక్కువ.

2.00 PM

యావరేజ్ పర్ ఇయర్ బారోయింగ్స్ చూస్తే తక్కువ ఉంది. అందుచేత borrowing is inevitable. కానీ బారోయింగ్ వచ్చిన తర్వాత దానిని ఖర్చు పెట్టే విధానంలో ఈ ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధను చూపిస్తున్నాము. మూడో ఇష్యూ వచ్చేటప్పటికీ Capital Expenditure. రెవెన్యూ ఎక్స్‌పెండీచర్ పెరిగింది దానిని ఎట్లాగో మీట్ అవుతున్నాము. Capital Expenditure అనేది, నేను దాదాపు 35 సంవత్సరాల నుంచి ఇక్కడ ఉన్నాను. దాదాపు ఫైనాన్స్ మినిస్టర్‌గా ఇది ఎనిమిదో సంవత్సరం నాకు. చాలా బడ్జెట్‌లను ప్రవేశ పెట్టాము. ఏ ప్రభుత్వంలో చూసినా, గతంలో నేను ఫైనాన్స్ మినిస్టర్‌గా ఉన్నప్పుడు చూసినా, అంతకు ముందు ఎప్పుడు చూసినా కూడా Revenue deficit లు fiscal deficit లు ఎప్పుడూ ఉన్నాయి. దాంట్లో ఎవరికీ అనుమానం లేదు. ఎందుచేతంటే ఆరోజు Capital Expenditure గానీ ఈరోజు Capital Expenditureని గానీ చూస్తే, ఆ రోజు ప్లాన్ ఎక్స్‌పెండీచర్ ఉండేది. లాస్ట్ టైమే దానిని తీసేసి Capital Expenditureని పెట్టాము. కాబట్టి ప్రస్తుతం Revenue expenditure, Capital Expenditure రెండే కేటగిరీస్ ఉన్నాయి. లేకపోతే ప్లాన్ నాన్–ప్లాన్ రెవెన్యూ ఎక్స్‌పెండీచర్ అని ఉండేది. ఆ విధానాన్ని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా తీసేసింది. వాళ్లనే మనం ఫాలో అవుతున్నాము. అందుచేత క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ ఎప్పుడు చూసినా, లేక ప్లాన్ ఎక్స్‌పెండీచర్ ఎప్పుడు చూసినా, బైఫర్‌కేషన్ కంటే ముందు since 1956 నుంచి చూసినా కూడా, ఎప్పుడు కూడా

ప్లాన్ ఎక్స్‌పెండీచర్ హండ్రెడ్ పర్సెంట్ చేసిన సంవత్సరం ఏ ప్రభుత్వంలో లేదు. తెలుగుదేశం ప్రభుత్వంలో లేదు, కాంగ్రెస్ ప్రభుత్వంలో లేదు, ఏ ప్రభుత్వంలో కూడా లేదు. ఏమిటంటే అప్పటి పరిస్థితి అట్లా ఉండేది. అందుచేత ఇప్పుడు ఈ మూడు సంవత్సరాలను చూస్తే, క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ ప్రతి సంవత్సరం విపరీతంగా more than hundred percent అవుతుంది. It indicates that we are spending money which is borrowed from various sources is being spent for the development. అనేది చాలా స్పష్టంగా తెలుస్తుంది. ఈ రోజు పోలవరం ప్రాజెక్టును నిర్మించినా, పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని నిర్మించినా, రోడ్లను వేసినా we are creating assets, we have started creating assets in rural areas as well as in the urban areas. ఎప్పుడైతే అసెట్స్‌ని మనం క్రియేట్ చేస్తున్నామో, ఈ క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ క్రింద వస్తుంది. ఇప్పటికీ హాఫ్ ఇయరే అయ్యింది. ఈ హాఫ్ ఇయర్‌కి క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ పది వేల నుంచి పదకొండు వేల కోట్లు ఖర్చు అయ్యింది. అందుచేత అనుకున్న బడ్జెట్ కంటే ఎక్కువగా క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ జరుగుతోంది. బడ్జెట్ అలోకేషన్ కంటే ఎక్కువగా క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ జరుగుతోంది. ఈ క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ ఎప్పుడైతే ఎక్కువగా జరిగిందో డెవలప్‌మెంటు జరుగుతుందనే ఇండికేషన్ ఈ రాష్ట్రంలో ఉంది. ఆ విధంగానే వెల్ఫేర్ ఎక్స్‌పెండీచర్ జరుగుతోంది. అందుచేత పేదరిక నిర్మూలన జరగాలి. Inequalities పోవాలనేది వెల్ఫేర్ ఎక్స్‌పెండీచర్స్ చెబుతున్నాయి. అన్నింటికంటే ముఖ్యం ప్రతిపక్ష నాయకులు ఇక్కడ లేరు గానీ, తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. ఈనాడు డబ్బును ప్రాపర్‌గా ఖర్చు పెడితేనే మనకు Economic Development కనిపిస్తుంది. అందుచేత జిఎస్‌టిపి ఆదాయం ఎట్లా ఉందో కనిపిస్తుంది. అదేవిధంగా పర్ క్యాపిటా ఇన్‌కం ఎట్లా ఉందో కనిపిస్తుంది. ఈరోజు జిఎస్‌టిపి గత మూడు సంవత్సరాల్లో చూస్తే యావరేజ్‌గా మనం ఏదైతే హామీనిచ్చామో డబుల్ డిజిట్ గ్రోత్ అని, ఇవాళ డబుల్ డిజిట్ గ్రోత్ నడుస్తోంది. గత సంవత్సరం 11.72 ఉంది. ప్రస్తుతం కూడా డబుల్ డిజిట్ గ్రోత్ నడుస్తోంది. హాఫ్ ఇయర్ ఇంకా పూర్తిగా రాలేదు గానీ, వచ్చిన తర్వాత మళ్లా హౌస్ ముందు పెడతాము. FRBM(Fiscal Responsibility and Budget Management) Act ప్రకారం ఫస్ట్ క్వార్టర్‌ది ఇక్కడ హౌసులో పెట్టాలి. అది కూడా అప్రూవ్ చేశాము అది కూడా త్వరలోనే హౌస్ ముందు పెడతాము. అయితే మనకు రిస్ట్రిక్షన్స్ ఉన్నాయి. FRBM(Fiscal Responsibility and Budget Management) Act ప్రకారం 3% of GSDP మనం బారో చేసుకోవడానికి అవకాశం ఉంది. As on today చూసినట్లయితే, 3.5 పర్సెంటు వరకు మన స్టేట్ క్రాస్ అయ్యింది. అందుచేత 5.5 పర్సెంట్ మనకు పర్మిషన్ ఇవ్వమని కేంద్ర ప్రభుత్వాన్ని అడగటం జరిగింది. మనం కూడా ఒక బిల్లును తెచుకుంటాము. కేంద్ర ప్రభుత్వం ఒక స్టేజ్‌లో వాళ్లు కూడా అమెండ్ చేయడానికి అవకాశం ఉంది.

ఎన్‌కె సింగ్ గారని FRBM (Fiscal Responsibility and Budget Management) Act ను రెవ్యూ చేయడానికి అతనికి ఇచ్చారు. అతను రెవ్యూ చేసి రెకమండేషన్స్‌ని ఇచ్చారు. రాష్ట్రాల్లో కూడా ఎక్కడైతే రీజనబుల్ ప్రాబ్లంసు ఉన్నాయో, రీజనబుల్‌గా ఎక్కడైతే చేసుకోగలమో, అక్కడ రీజన్స్‌ని చూపించి, 3 పర్సెంటు మనకు ఏదైతే స్టిప్యులేషన్ ఉందో, అది క్రాస్ అవడానికి అవకాశం ఉందన్నట్లుగా రిపోర్టు ఇచ్చారు. మొన్న కూడా నేను రెయిజ్ చేస్తే, అది స్టేట్ గవర్నమెంటుకు సంబంధించింది సెంట్రల్ గవర్నమెంటుకు సంబంధం లేదన్నట్లు మాట్లాడారు.

అందుచేత We are also bringing separate legislation to amend FRBM act with the concert of Government of India. అందుచేత దాంట్లో మనకు, ఎందుచేతంటే మేము below 4%ఉండాలని ప్రపోజల్స్‌ని పెడుతున్నాము. కానీ ఎంత వరకు చేయాలనేది మళ్లా ఆలోచిస్తాము. అందుచేత 3 %of borrowings GSTPలో చేస్తే మనకు ఎంత వస్తుంది? ఉదాహరణకు, 2016-17, ఈ సంవత్సరం చూస్తే దాదాపు మనం అనుకున్న జిఎస్‌టిపి కన్నా పెరిగింది. జిఎస్‌టిపి పెరిగితే యాక్చువల్ టర్మ్స్ కూడా మనకు అప్పు తెచ్చుకునే కెపాసిటీ పెరుగుతుంది. గత సంవత్సరం దాదాపు వెయ్యి కోట్ల వరకు పెరిగింది. అందుచేత అనుకున్న దాని కంటే వెయ్యి కోట్లను అప్పు తెచ్చుకోవడానికి అవకాశం వచ్చింది. ఈ సంవత్సరం కూడా ఎక్స్‌పెక్ట్ చేస్తున్నాము. ఎందుచేతంటే, ఈనాడు అగ్రికల్చర్ బ్రహ్మాండంగా ఉంది, ఇండస్ట్రియల్ ఇన్వెస్ట్‌మెంటు రాబోతోంది, సర్వీస్ సెక్టర్ కూడా బాగుంటుంది. అందుచేత దాదాపు 12 పర్సెంట్ వరకు మనం సాధించుకోగలిగితే, 12 పర్సెంట్ గ్రోత్ రేటు ఉన్నట్లయితే, దాదాపు ఇప్పుడు రూ.7,93,000 కోట్లు జిఎస్‌టిపి ఉంది. ఇది దాదాపు రూ.10 లక్షల కోట్ల వరకు రీచ్ అయితే, 3 పర్సెంట్ వేసినా 3.5 పర్సెంట్ వేసినా అప్రూవ్డ్ బారోయింగ్ కెపాసిటి ఈజీగా ఉంటుంది. అందుచేత మనకు ప్రాబ్లం ఉంటుంది. గౌరవ సభ్యులందరికీ మనవి చేసేదేమంటే ఈనాడు మనం within limits లోనే ఉన్నాము. కొద్దిగా ఇబ్బంది ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం నుండి కావాల్సిన నిధులను తెచ్చుకొని, పెద్ద ప్రాబ్లం లేకుండా, అయితే అభివృద్ధికి గానీ, సంక్షేమానికి గానీ, ఏ విధమైన ఆటంకం లేకుండా మ్యానేజ్ చేయగలిగాం. ఇందాక చెప్పాను Salaries point of view చూస్తే జీతాలు విపరీతంగా పెరిగాయి. దాని వల్ల దాదాపు State own tax revenueలో 84 పర్సెంట్ శాలరీస్‌కి పెన్షన్లకు పోతోంది. ఇక మిగిలేది 16 పర్సెంటు మాత్రమే. ఆ 16 పర్సెంట్‌తోనే మిగిలిన కార్యక్రమాలను చేయాలి. అందుచేత, where there is a gap that is deficit. అక్కడ బారో చేసుకోవడమనేది inevitable. ఏ కంట్రీకైనా, ఏ రాష్ట్రానికైనా, మన రాష్ట్రానికైనా, గత కంబైన్డ్ రాష్ట్రానికైనా, మొదటి నుంచి మనకు రాష్ట్రం అంటే 1956 నుంచి తమిళనాడు నుంచి బయటకు వచ్చిన తర్వాత,

అప్పటి నుంచి కూడా ఉంది. అప్పులు చేశారు, అప్పులు చేశారు అంటున్నారు. అప్పులు కూడా రెండు కేటగిరీలుగా ఉన్నాయి. Long term borrowings, Short term borrowings. అంటే సభ్యులందరికీ తెలియాలి. Short term borrowings ఎక్కువ ఉన్నట్లయితే తొందరగా డెట్ ట్రాప్ వస్తుంది. Long term borrowings ఎక్కువ ఉన్నట్లయితే డెట్ ట్రాప్ గానీ ఏ విధమైన ప్రమాదం ఉండదు. అందుచేత మన స్టేట్ వరకు కూడా లాంగ్ టర్మ్ బారోయింగ్సే ఎక్కువ ఉన్నాయి. షార్ట్ టర్మ్ డెట్ చూసినట్లయితే పది లేక పదిహేను పర్సెంటు ఉంటుంది. తర్వాత మనం గ్యారంటీస్ ఇవ్వడానికి అవకాశం ఉంది. టోటల్ రెవెన్యూలో చూసినట్లయితే, 90 పర్సెంట్ ఆఫ్ గ్యారంటీ ఇవ్వొచ్చు. ఆ గ్యారంటీని ఇవ్వడం కూడా ఒక ఫెసిలిటీ మనకు. అందుచేత ఇవాళ క్రొత్తగా నిర్ణయం తీసుకోవడం జరిగింది. అన్నీ బడ్జెట్ బారోయింగ్సే కాకుండా ఆఫ్ బడ్జెట్ బారోయింగ్స్ కూడా చేయాలి. ఆఫ్ బడ్జెట్ బారోయింగ్స్ అంటే వివిధ కార్పోరేషన్లు ఉన్నాయి. ఉదాహరణకు డిస్కాం ఉంది. ఈ మధ్య గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఒక నిర్ణయం తీసుకుంది. ఉదయ్ బాండ్స్ అన్నీ మీకు ట్రాన్స్‌ఫర్ చేస్తామని. మనం కూడా సరిగ్గా ఎగ్జామిన్ చేయకుండా ఒప్పుకున్నాము. చాలా రాష్ట్రాలు ఒప్పుకున్నాయి. ఒప్పుకోవడం వలన ఉదయ్ బాండ్స్ భారం అధికంగా దాదాపు రూ.8 వేల కోట్లు పై చిలుకు మన మీద భారం పడింది. అది వాళ్ల ఎఫ్ఆర్‌బిఎం యాక్ట్ క్రింద తీసుకువస్తామని మొదట్లో చెప్పారు. కానీ ఇప్పుడు లేదు లేదు అయిదు సంవత్సరాల తర్వాత మీరే బరాయించాలి అంటున్నారు. కాబట్టి అవుట్‌స్టాండింగ్ డెట్స్‌లో ఇటువంటివన్నీ కలిసొస్తున్నాయి. ఎందుచేతంటే డిస్కాం అప్పు చేసిందంతా కూడా, ఈనాడు స్టేట్ గవర్నమెంటు మీద భారం పడే పరిస్థితి వచ్చింది. రూ.8 వేల పై చిలుకు కోట్లు. అందుచేత ఇటువంటివన్నీ చూసిన తర్వాత, వేరియస్ ఛానెల్స్ నుంచి బర్డెన్ ఎక్కువ కావడం వల్ల, ఈనాడు ఈ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్రిటికల్ స్టేజ్‌లో ఉంది. ఈ క్రిటికల్ స్టేజ్ నుంచి ఎట్లా ఓవర్‌కమ్ కావాలనేది, మా ఫైనాన్స్ డిపార్ట్‌మెంటు, ముఖ్యమంత్రి గారు, మేము కూడా నిత్యం ఆలోచిస్తున్నాం. Anyhow, దీనిని క్రిటికల్ స్టేజ్ నుంచి రాబోయే నెలలో బయట పడతామనే ఒక నమ్మకం మాకు ఉంది. ఇవన్నీ వేరియస్ ఫ్యాక్టర్స్‌ని అర్థం చేసుకోకుండా, ప్రతిపక్షమంతా ఏదో దుమ్మెత్తి పోయాలనే విధానాన్ని మానుకోవాల్సిన అవసరం ఉంది. మీకు అర్థం కాకపోతే ఎవరైనా ఎకామిస్ట్ దగ్గర ట్యూషన్ తీసుకోండి. అర్థం చేసుకొని మాట్లాడితే బాగుంటుంది. అర్థం కాకుండా మాట్లాడితే మాత్రం సరైన విధానం కాదు. అందుచేత ఈనాడు డెవలప్‌మెంట్‌ని, బారోయింగ్ మనీని, స్టేట్ రెవెన్యూస్‌ని, ఇవన్నీ కలిపి చూడాల్సిన అవసరం ఉంది. ఏమి చేయకపోతే జిఎస్‌టిపి డబుల్ డిజిట్ గ్రోత్ మూడు సంవత్సరాలు ఎట్లా వస్తుంది? జిఎస్‌టిపి డబుల్ డిజిట్ గ్రోతే కాకుండా, ఈనాడు పర్ క్యాపిటా ఇన్‌కం యావరేజ్ మీద మూడు సంవత్సరాల్లో 13 పర్సెంట్ గ్రోత్ రేటు ఉంది. అందుచేత ప్రభుత్వం కూడా

ఇవన్నీ చూడాలి. పర్ క్యాపిటా ఇన్‌కం గ్రోత్ రేటు బాగుంది. గ్రామాల్లో కూడా ఈ పర్ క్యాపిటా ఇన్‌కం గ్రోత్ రేటు పెరగాలని ప్రభుత్వం ఆలోచిస్తుంది. అలాగే ఇంక్లూజివ్ గ్రోత్ రేటుకు కూడా టాప్ ప్రయారిటీని ఇస్తున్నాము. అందుచేత పాలసీస్ విజన్ 2020, 2029ని దృష్టిలో పెట్టుకొని, ఈ పాలసీస్‌ని ఫ్రేమ్ చేస్తున్నాము. అందుచేత ఈ పాలసీస్‌ని ఫ్రేమ్ చేస్తున్నప్పుడు దానికి మనీ రిక్వైర్‌మెంటు ఉంటుంది. అందుచేత ఈ పెన్షన్ స్కీమ్ మాది కాదు, వేవర్ మాది కాదు, ఇంకొకటి మాది కాదు అనడం కరెక్ట్ కాదు. These are the policies of the State Government, we are bound to pay the cost of the policies భరిస్తున్నప్పుడు మాకు రావాల్సిన అమౌంట్స్ మొత్తం మాకు రావాలని కేంద్ర ప్రభుత్వాన్ని నిత్యం అడుగుతున్నాము. It is a fiscal process. అందుచేత fiscal రిలేషన్స్‌లో ఈరోజే అంతా వచ్చేయాలని అనుకోము. వచ్చేది వస్తూ ఉంటుంది ఆ విధంగా అడుగుతూ ఉంటాము. It is a fiscal policy between the State Government and the Central Government. అందుచేత దీనిని ఈ విధంగా అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది. అందుచేత ఎవరికైనా డిటెయిల్స్ కావాలంటే సభ్యులందరికీ పంపిస్తాను. ఆల్‌రెడీ కొంత సమాచారాన్ని సభ ముందు ఉంచాము. ఎవ్వరు కూడా తప్పుగా అర్థం చేసుకోవాల్సిన అవసరం లేదు. రియల్‌గానే ప్రాబ్లంలో ఉన్నాము. ఆ ప్రాబ్లం నుంచి బయటకు రావడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నాము. Thank you very much.

2.10 PM

MR. SPEAKER: Now, let us take up the Government Bills.

I request the Minister for Agriculture to move "the Andhra Pradesh Panchayat Raj (AMENDMENT) Bill, 2017" for consideration.

GOVERNMENT BILLS

MINISTER FOR PANCHAYAT RAJ, RURAL DEVELOPMENT, INFORMATION TECHNOLOGY, ELECTRONICS AND COMMUNICATIONS (SRI NARA LOKESH): Sir, I beg to move:

"That the Andhra Pradesh Panchayat Raj (AMENDMENT) Bill, 2017 be taken into Consideration."

శ్రీ నారా లోకేశ్ (పంచాయతిరాజ్ శాఖా మంత్రి): అధ్యక్షా, 2017 ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ సవరణ బిల్లును పరిశీలనలోకి తీసుకువచ్చేందుకు ప్రతిపాదిస్తున్నాను.

MR. SPEAKER: Motion moved. Now, Minister will explain the salient features of the Bill.

శ్రీ నారా లోకేశ్: అధ్యక్షా, కొన్ని రోజులుగా మనం గమనిస్తున్నాం. చాలా చోట్ల వీధి కుక్కలు గానీ, పందులు గానీ ముఖ్యంగా గ్రామాల్లో చిన్న పిల్లల వెంట పడటం మరియు పశువుల మీద పడి గాయపర్చడం తద్వారా చనిపోవడం వంటి సంఘటనలను మనం గమనించడం జరిగింది. అందులో భాగంగానే మొన్ననే గుంటూరు జిల్లాలోనో నిన్న గాక మొన్న చిన్న పిల్లవాడు ఆరు సంవత్సరాల వయస్సు గల పిల్లవాడి వెంట వీధి కుక్కలు మీద పడి చంపేసిన సంఘటన జరిగింది. ఈ విషయాన్ని గమనించిన గౌరవ ముఖ్యమంత్రి గారు చాలా స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. దాంట్లో భాగంగా సెక్షన్ 92, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ యాక్ట్ 1994 యాక్ట్‌లో వీధి కుక్కలను, పందులను నియంత్రించడానికి అధికారాన్ని జిల్లా మేజిస్ట్రేట్‌కు ఇవ్వాల్సినట్టుగా పేర్కొనబడింది. ఈ సవరణను ఇప్పుడు ఎందుకు తీసుకువచ్చామంటే, ఈ అధికారాన్ని గ్రామ పంచాయతీలకు ఇవ్వడానికి ఉద్దేశింపబడింది. గ్రామ పంచాయతీలకు అధికారాన్ని ఇస్తే, ఆ గ్రామ పంచాయతీలు గ్రామంలో ఎఫెక్టివ్‌గా ఈ సమస్యను నియంత్రించడానికి అవకాశం ఉంటుంది. దాని కోసమే ఈ సవరణను సభ ముందు పెట్టడం జరుగుతోంది.

(ఆ సందర్భంగా సభ్యులు బల్లలు చరిచారు)

మిస్టర్ స్పీకర్: డేవిడ్ రాజు గారూ.

శ్రీ పాలపర్తి డేవిడ్‌రాజు (ఎర్రగొండపాలెం): అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు పెట్టినటువంటి సవరణ బిల్లు ఏదైతే ఉందో, వీధి కుక్కలు, పందుల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో చాలా ఎక్కువగా ఇబ్బందికర పరిస్థితులున్నాయి. తద్వారా ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అట్లే మీద్వారా గౌరవ మంత్రివర్యులకు నేను ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. వీధి కుక్కలు, పందులతో పాటు కోతుల బెడద కూడా గ్రామాల్లోచాలా ఎక్కువగా ఉంది. దయచేసి ఆ సవరణ బిల్లులో కోతులను కూడా చేర్చి వాటిబారీ నుంచి ప్రజలను కాపాడవల్సినటువంటి అవసరం కూడా చాలా ఉంది. గ్రామాల్లో చాలా ఎక్కువగా కోతుల బెడద ఉంది. దయచేసి ఆ విషయాన్ని గమనించమని తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

(ఆ సందర్భంగా సభలో నవ్వులు)

మిస్టర్ స్పీకర్: చిరంజీవులు గారూ.

శ్రీ బి.చిరంజీవులు (పార్వతీపురం): ధన్యవాదాలు అధ్యక్షా, ఏదైతే ఇప్పుడు సవరణ చట్టం చేస్తున్నారో మాది పార్వతీపురం మండలం మునిసిపాలిటీకి అందుబాటులో ఉంది. పార్వతీపురం పట్టణం మునిసిపల్ పరిధిలో ఉన్నప్పటికి కూడా స్లమ్ ఏరియాల్లో ఎక్కువగా కుక్కలు ఉండటం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మా ప్రాంతంలో పందుల బెడద కూడా ఎక్కువగానే ఉంది. కాబట్టి మా ప్రాంతాన్ని కూడా అందులో భాగస్వామిని చేయమని మీద్వారా గౌరవ మంత్రి గారిని వేడుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్: యామినీబాల గారూ.

శ్రీమతి బి.యామినీబాల (శింగనమల): ధన్యవాదాలు అధ్యక్షా, శింగనమల నియోజకవర్గంలోని ఎల్లనూరు, పుట్లూరు మండలాల పరిధిలోని గ్రామాల్లో రైతులు వేసిన పంటనంతా అక్కడ ఉన్నటువంటి జింకలు తినేయడం వలన ఇబ్బందులు రైతాంగం ఇబ్బంది పడుతోంది. గౌరవ వ్యవసాయ శాఖ మంత్రి గారు మరియు గౌరవ ముఖ్యమంత్రి గారు ఎంత ఆర్థికంగా సహాయం చేసినప్పటికి, ఎన్ని వసతులు రైతాంగానికి కల్పించినప్పటికి కూడా రైతులు వేసినటువంటి శనగపంటను మొత్తానికి మొత్తం అక్కడే గుట్టల్లో ఉన్నటువంటి దాదాపు ఐదు వేల జింకలు పంట మీద పడి నాశనం చేస్తున్నాయి. డ్రిప్ ఇరిగేషన్ క్రింద ఏర్పాటుచేసిన డ్రిప్ వైర్లను కూడా జింకలు కొమ్ములతో తీసివేయడం వల్ల హార్టికల్చర్ క్రింద రైతులు వేసిన బత్తాయి తోటలను కూడా నాశనం చేస్తున్నాయి. తద్వారా పంటంతా దెబ్బతింటోంది. ఆ విషయాన్ని పదే పదే రైతులు ఏ కార్యక్రమం క్రింద గ్రామాలకు పోయినా అదే విషయాన్ని చెబుతున్నారు. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం క్రింద ఆ యా గ్రామాలకు వెళ్లినప్పుడు కూడా రైతాంగం ఆ సమస్యను ప్రస్తావించడం జరిగింది. ఆ రెండు మండలాల ప్రజల విజ్ఞప్తి మీద్వారా గౌరవ మంత్రి గారికి తెలియజేస్తున్నాను. జింకలను కూడా ఆ సవరణలో చేర్చవల్సిందిగా కోరుతున్నాను.

(ఆ సందర్భంగా సభలో నవ్వులు)

మిస్టర్ స్పీకర్: సుబ్బారావు గారూ.

శ్రీ వరుపుల సుబ్బారావు (ప్రత్తిపాడు, తూర్పు గోదావరి జిల్లా): సార్, మొన్నటి రోజున గౌరవ ముఖ్యమంత్రి గారి పేరు మీద ఉన్నటువంటి చంద్రబాబు సాగర్ గురించి చెప్పారు. అదే రీతిలో అప్పుడు చంద్రబాబు నాయుడు గారు 2003 వ సంవత్సరంలో తోట వెంకటాచలం పుష్కర ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేశారు. ఇవాల్టికి ఇంచుమించు 14 సంవత్సరాలైంది. ఆ ఎత్తిపోతల పథకం ద్వారా సుమారు 1 లక్ష 80 వేల ఎకరాల భూమికి సాగునీరు అందించే పథకం. ఆ పథకానికి సంబంధించి ప్రభుత్వం సుమారు రూ.600.00 కోట్ల వరకు నిధులను వెచ్చించడం జరిగింది. తద్వారా ప్రత్తిపాడు, జగ్గంపేట మరియు తుని నియోజకవర్గ పరిధిలో సాగునీరు అందించే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది.

మిస్టర్ స్పీకర్: దయచేసి కూర్చోండి. It is irrelevant. మీరు ప్రస్తావించే అంశం దీనికి సంబంధించినది కాదు. దయచేసి కూర్చోండి. మినిస్టర్ గారూ, ఏదైనా చెబుతారా?

శ్రీ నారా లోకేశ్: అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు రెండు విషయాలను చెప్పడం జరిగింది. కోతులను మరియు జింకలను నియంత్రించడానికి సంబంధించిన సవరణలను చట్టంలో చేర్చినట్లైతే బాగుంటుందని వారు చెప్పడం జరిగింది. కానీ, వారు ప్రస్తావించిని అంశం ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్

పరిధిలోకి వస్తుందని నేను భావిస్తున్నాను. పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్ పరిధికి వారు ప్రస్తావించిన అంశం రాదు. కానీ, తప్పనిసరిగా గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి వారు ప్రస్తావించినటువంటి కోతులు, జింకల బెడద విషయాన్ని తీసుకువెళ్లడం జరుగుతుంది. ఎందుకంటే కోతుల బెడద అక్కడే కాకుండా ప్రతిచోట ఉంది. కోతులు పంట పొలాలమీద పడి పంటను నాశనం చేయడమనేది జరుగుతోంది. కోతులు మరియు జింకల బెడద నుంచి పంట పొలాలను కాపాడే విషయమై నేను తప్పకుండా సంబంధిత అటవీ పర్యావరణ శాఖ మంత్రి గారైన శ్రీ శిద్దా రాఘవరావు గారితో ప్రత్యేకంగా చర్చించి సమస్య పరిష్కారానికి చర్యలు ప్రభుత్వపరంగా చేపట్టడం జరుగుతుందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR. SPEAKER: Now, the question is:

"That the Andhra Pradesh Panchayat Raj (Amendment) Bill, 2017 be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill was Considered.

MR. SPEAKER: Now, I will put the clauses to vote.

"There are no amendments to Clause 2, Clause 1, Enacting Formula and Long Title and they are before the House."

Motion Moved. Now, the question is:

"Clause 2, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

Motion was adopted and Clause 2, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR. SPEAKER: Now, I request the Minister to move the bill for passing.

శ్రీ నారా లోకేశ్: అధ్యక్షా, ఈ బిల్లును ఆమోదించవల్సిందిగా ప్రతిపాదిస్తున్నాను.

MR. SPEAKER: Motion moved. Now, the Question is:

"That the Andhra Pradesh Panchayat Raj (AMENDMENT) Bill, 2017 be passed."

(PAUSE)

Motion was adopted and the Bill was passed.

(ఆ సందర్భంగా సభ్యులు బల్లలు చరిచారు)

MR. SPEAKER: I request the Deputy Chief Minister for Revenue to move " the Andhra Pradesh Agricultural Lands, Conversion for Non Agriucltural Purposes Amendment Bill, 2017" for consideration.

Deputy Chief Minister for Revenue, Registrations and Stamps (Sri K.E. Krishna Murthy):I beg to move:

"that the Andhra Pradesh Agricultural Lands, Conversion for Non Agriucltural Purposes Amendment Bill, 2017 be taken into Consideration."

MR. SPEAKER: Motion moved. Now, Minister will explain the Salient features of the Bill.

శ్రీ కె.ఇ.కృష్ణమూర్తి (పత్తికొండ): స్పీకర్ సార్, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ భూమి వ్యవసాయేతర ప్రయోజనం కొరకు మార్పు చట్టం, 2006 సంవత్సరం నుంచి అమలులో ఉంది. దీన్ని నాల చట్టం అని కూడా పిలుస్తారు. ఆశించిన మేరకు ఈ చట్టం పారిశ్రామికీకరణకు మరి ముఖ్యంగా నూతనంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మౌలిక సదుపాయలు, రూపకల్పన నాలఅనుమతుల కోసం విపరీతమైన జాప్యం జరుగుతుందనేది కారణమైతే చెల్లించవల్సిన మార్పిడి పన్ను అధికంగా ఉన్న ఉద్దేశంతో నాల చట్టానికి సవరణలో ఈ బిల్లును ఆమోదం నిమిత్తం సభ ముందుకు తెస్తున్నాం. ఈ బిల్లు వలన అనుమతుల కోసం పెట్టుబడిదారులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం తప్పుతుంది. నూతన రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి ఈ సవరణ బిల్లు ఉద్దేశింపబడినది. రాష్ట్రాదాయానికి నష్టం వచ్చినా కూడా పారిశ్రామికాభివృద్ధి కోసం, విద్య, వైద్య మరియు సాంకేతిక పరిజ్ఞానాభివృద్ధికి దోహదపడగలదని ఈ బిల్లును రూపొందించాం. దీని ఫలితంగా పారిశ్రామిక రంగం అభివృద్ధి చెందడంతో పాటు రాష్ట్రంలో ఉత్పత్తి పెరుగుతుంది. తద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన జరుగుతుంది. ఇంతేకాకుండగా రాష్ట్ర జి.డి.పి. గణనీయంగా పెరుగుతుంది. Ease of doing business లో భాగంగా ఈ బిల్లును తీసుకువస్తున్నాం.

అధ్యక్షా, ఈ బిల్లులోని సవరణలకు సంబంధించిన ముఖ్యాంశాలు: ఈ బిల్లు వల్ల రెవెన్యూ అధికారుల ఆమోదం కోసం ఎదరుచూడనవసరం లేదు. నిర్ణీత పన్ను చెల్లిస్తే ఆమోదం లభించినట్లే. ఒకవేళ దరఖాస్తుదారుడు నిర్ణీత పన్ను చెల్లించకపోయినట్లైతే సంబంధిత అధికారి ఆ దరఖాస్తుదారుడి దృష్టికి తీసుకువస్తాడు. పూర్తి పన్ను చెల్లించిన పిదప ఆమోదం లభిస్తుంది. చెల్లించవల్సిన పన్నును కూడా గణనీయంగా తగ్గించడం జరిగింది. విజయవాడ, విశాఖపట్టణం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న భూముల కన్వర్షన్ ట్యాక్స్ ప్రస్తుతం 5 శాతం నుంచి 2 శాతానికి, అలాగే రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాల్లో ప్రస్తుతం అమలులో ఉన్న 9 శాతం నుంచి 3 శాతానికి తగ్గిస్తున్నాం. అలాగే, ఎ.పి.ఐ.ఐ.సి. కేటాయించిన భూములను కన్వర్షన్ ట్యాక్స్ నుండి పూర్తిగా మినహాయింపు ఇస్తున్నాం. వ్యవసాయ

భూమిని మార్పిడి చేసినంత మాత్రాన యజమాని యొక్క యాజమాన్య హక్కుకు ఎటువంటి భంగం వాటిల్లదు. ప్రభుత్వ దేవాదాయ మరియు అటవీ భూములు దురాక్రమణకు గురికాకుండగా చర్యలు తీసుకుంటూ విధి విధానాలను రూపొందిస్తున్నాం. భూ మార్పిడి కోసం అభ్యర్థన చేసిన యజమాని తన యాజమాన్య హక్కును నిరూపించుకోవాల్సి ఉంటుంది. భూమి వినియోగ మార్పిడి పన్ను వల్ల వచ్చిన ఆదాయం రాష్ట్ర రెవెన్యూ శాఖకు యూజర్ చార్జెస్ నిమిత్తం కేటాయించబడుతుంది. గత సమావేశంలో ఈ బిల్లును నేను ప్రవేశపెట్టాను కానీ, సమయభావం వల్ల ఈ బిల్లు పరిశీలనకు రాలేదు. అందుకే ఆర్డినెన్స్ కోసం పంపించాం. కానీ, ఇప్పుడు సమయం ఉంది కాబట్టి ఈ బిల్లును ప్రవేశపెడుతున్నాం. ఇది చాలా మంచి బిల్లు. తప్పనిసరిగా అందరూ ఈ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించవల్సిందిగా కోరుతున్నాను.

2.20 PM

మిస్టర్ స్పీకర్ ః విష్ణుకుమార్ రాజు గారు..

శ్రీ పి. విష్ణుకుమార్ రాజు (విశాఖపట్నం ఉత్తరం) ః అధ్యక్షా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధికి ఈ బిల్లు ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పడానికి ఎంత మాత్రము అతిశయోక్తి లేదు. ఇది వరకు ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు కూడా ఏదైతే భూ వినియోగ మార్పిడి కోసం చెల్లించే నాలా ట్యాక్స్ 9 శాతం 5 శాతంగా ఉందో దానిని తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం జి.వొ. ఎం.ఎస్. నం.4 తేదిః 05-01-2016లో మార్పిడి చేసింది. అంటే జనవరి 2016లోనే ఆ మార్పిడి 9 శాతం నుండి 3 శాతానికి తీసుకు వచ్చింది. అలాగే 5 శాతం నుండి 2 శాతానికి తీసుకు రావడం జరిగింది. మన గౌరవ ముఖ్యమంత్రి గారికి వినతి పత్రాలు సమర్పించడం, రాష్ట్రంలోని ప్రజలు కూడా ఎవరైతే వ్యాపారం చేద్దామని అనుకుంటున్నారో వారు కూడా వినతి పత్రాలు సమర్పించినందు వలన మంత్రివర్యులు స్పందించి రెవెన్యూ శాఖా మంత్రి వర్యులు గౌరవ ముఖ్యమంత్రి గారికి మేము ప్రజలు తరఫున ధన్యవాదములు తెలియజేసుకోవలసిన బాధ్యత నాకుంది.

కారణం ఏమిటంటే ఇదివరకు ఏదైతే వ్యవసాయ భూములున్నాయో ఆ భూములలో ఏదైనా ఒక పరిశ్రమ కాని, లే అవుట్ కాని ఏర్పాటు చేయాలి అని అనుకుంటే 9 శాతం సొమ్ము కట్టవలసిన పరిస్థితి వచ్చేది. తొమ్మిది శాతం అంటే 10 ఎకరాలు భూమిని కన్వర్షన్‌కు పెట్టుకోవాలంటే అందులో 9 శాతం అంటే ఒక ఎకరం పోయినట్లే సుమారు 90 సెంట్లు విక్రయించగా వచ్చిన సొమ్ము ప్రభుత్వానికి చెల్లిస్తేనే కాని ఆ భూమికి నాలా ట్యాక్స్ కన్వర్షన్ ఉండేది కాదు. అదొక్కటే కాకుండా నాలా కన్వర్షన్ కావాలంటే ముందుగా మనం ఆర్‌డిఓ గారికి కలెక్టరు గారికి ఎంఆర్ఓ గారికి దరఖాస్తు చేయాలి.

అందుకు చాలా సమయం పట్టేది. దీనిని సులభతరంగా కన్వర్షన్ చేసేంటందుకు మీ ముందు ఉంచిన బిల్లును మాత్రం మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నాం. దీనిద్వారా ప్రభుత్వ ఆదాయం తగ్గుతుందని చెప్పారు. దానిని మాత్రం నేను ఏకీభవించడం లేదు. కారణం ఏమిటంటే ఇప్పుడు సిటీ పెరుగుతోంది. ఏదైతే వ్యవసాయ భూమి కింద ఉన్నాయో అవన్నీ ఒక సిటీ డెవలప్‌మెంట్ ఉన్నప్పుడు వ్యవసాయ భూములు కూడా అభివృద్ధి చేసుకునే అవసరం ఏర్పడుతుంది కాబట్టి చాల మందికి ఈ కన్వర్షన్ చేసుకుని దాని వలన ప్రయోజనం పెరుగుతుంది. ఇది ఒక్కటే ఎవరో బిల్డరుకు ప్రయోజనం వస్తుందని కొన్ని పేపర్స్‌లో రాశారు. అది తప్పు అధ్యక్షా.. టోటల్ దట్ ఈజ్ నాట్ కరెక్ట్ కారణం ఏమిటంటే ఎప్పుడైతే సిటీ నుండి బయటకు వెళ్లి లే అవుట్స్ వేసుకుని సులభంగా ఉండేటట్లు సులభతరంగా ఉండేట్లు ట్యాక్స్ చెల్లించింది 5 నుండి 2 శాతం వరకు 9 నుండి 3 శాతానికి తగ్గింపు చేసిన కారణంగా చాలామంది భూములను కన్వర్షన్స్ చేసుకున అక్కడ అపార్ట్‌మెంట్స్ కట్టుకున్న తరువాత అది బయట ప్రజలకు కూడా అక్కడ ఉపయోగపడుతుంది. ఇది ఆహ్వానించదగిన బిల్లు. ఈ బిల్లును పూర్తిగా మేము సమర్థిస్తున్నాము. అందరూ సమర్థిస్తారని మీ ద్వారా నేను తెలియజేసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ : రవి కుమార్..

శ్రీ కూన రవికుమార్ (ఆముదాలవలస): అధ్యక్షా ఉప ముఖ్యమంత్రి మరియు రెవెన్యూ మంత్రి గారు చెప్పినట్లు ప్రభుత్వం ఆదాయం అయితే కోల్పోతుంది, గౌరవ విష్ణు కుమార్ రాజు గారు ఆదాయం కోల్పోలేదు అన్నారు కాని ఆదాయం అయితే కోల్పోయినట్లే. డిపార్టుమెంట్ పరంగా చూస్తే ఆదాయం కోల్పోతుంది ఓవర్ ఆల్ డెవలప్‌మెంట్‌లో ఆదాయం పెరుగుతుంది. multiplied development వస్తుంది. భవన నిర్మాణం చేసే వారికి కాని, లే అవుట్స్ వేసే వారికి కాని తప్పనిసరిగా సులువుగా ఉంటుంది. ఇందులో రెండు, మూడు అంశాలు గౌరవ మంత్రి గారికి తెలియజేయవలసిన అవసరం ఉంది. చలానా కడితే సరిపోతుంది అన్నారు. చలానా ఎంత కట్టాలనేది ఎవరు చెబుతారు. అది ఒక ఇండివిడ్యువల్ పర్సన్‌కు ఆ మొత్తం ఎంత అనేది ఎలా తెలస్తుంది. ఇంతకు మునుపు దరఖాస్తు చేసుకుంటే ఆర్‌డివో గారు నాలా ట్యాక్స్ 9 నుండి 3 శాతానికి తగ్గించారు. 5 శాతం నుండి 2 శాతానికి తగ్గించారు. చెల్లించాల్సిన 2 శాతం పన్ను ఎంత అవుతుందనేది ఎవరు తెలియజేస్తారు? ఏరకంగా ఇండివిడ్యువల్‌కు తెలుస్తుంది. చలానా అనేది ఏ రూపంలో చెల్లించాలి. ఆ హెడ్స్ కూడా రూపొందించాల్సిన అవసరం ఉంది. ఈ రెండూ క్లారిటీ ఇస్తే ఇంకా సులభతరం అవుతుంది. ప్రజలకు సులభతరంగా ఉండాలని ఏదైతే మనం ఆశిస్తున్నామో దీనిపై వివరణ ఇవ్వాల్సిందిగా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్ గారు..

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి : అధ్యక్షా.. దాదాపు రెవెన్యూ డిపార్టుమెంట్ నుండి ప్రభుత్వానికి రావల్సిన రూ.40 కోట్లు దీనివలన నష్టపోతున్నాం. అయినా కూడా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు త్వరగా ముందుకు రావాలనే ఉద్దేశంతో విష్ణుకుమార్ రాజు గారు చెప్పినట్లు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి విడిపోయిన తరువాత మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పరిశ్రమలు రావాలనే ఉద్దేశంతోనే ఇవన్నీ తీసుకువచ్చాం. ఇప్పుడు రవి గారు చలానా ఎంత కట్టాలనో ఎవరు చెబుతారు అని అడుగుతున్నారు. ఈ వివరాలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో తెలుస్తాయి. ఏహెడ్ కింద రూపొందించడం జరుగుతుందనేది మేము సపరేట్‌గా గైడ్‌లైన్స్ ఇస్తాం. ఆ గైడ్‌లైన్స్ ప్రకారం తీసుకోవాల్సి ఉంటుంది. ఇంకా అధికారి ఎవరన్నా ఉన్నారా దీనికి సంబంధించి అంటే మేము సీ.సి.ఎల్.ఏ గారిని ఇందుకు జవాబుదారుగా ఉంచుకున్నాం. ఎదైనా సందేహం ఉన్నప్పుడు వారిని సంప్రదించినట్లైతే సంపూర్ణంగా వివరించగలరు. ఈ బిల్లు చాలా ఉపయోగకరం అయినది కాబట్టి అందరూ దీనిని అంగీకరించాల్సిందిగా తమద్వారా నేను కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : రవి కుమార్..

శ్రీ కూన రవికుమార్ : మనం ఒక ప్రక్క సులభతరం చేస్తున్నామని చెబుతూనే మళ్లీ సీ.సిఎల్ గారిని సంప్రదించమంటే అది సులభతరం ఎలా అవుతుంది అధ్యక్షా.. ఆర్‌డీఓ గారు, కలెక్టరు గారిని తీసివేసి మనం సీసిఎల్ ఎ అని అంటే అది సులభతరం ఎలా అవుతుంది. ఇక్కడ చాలా స్పష్టంగా .. ప్రాక్టికల్‌గా చూస్తే, హైవే ప్రక్కన ఉన్న భూములు చదరపు గజాల్లో ఉంటాయి, అదే భూమి ఎక్కడో వ్యవసాయ భూమిగా మధ్యలో ఉండే భూములు చదరపు గజాల రేటుతో ఉండే భూములు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ రికార్డుల్లో ఉన్నాయి. కాబట్టి దీనిపై కొంచం అస్పష్టత ఉంది. దీనిపై స్పష్టమైనటువంటి నిబంధనలు రూపొందించాలి. ఎవరో ఒక అధికారి రేపు సబ్ రిజిస్ట్రార్‌కు అయినా అధికారాలను అప్పగించండి. స్పష్టంగా దీనికి ఇంత ఫీజు అంటూ నిబంధనలలో పొందుపర్చండి. రెండది ఎక్కడో వ్యవసాయ భూముల మధ్యలో ఉండే భూములు కూడా చదరపు గజాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో వాటి రేట్లు కనిపిస్తుంటాయి. అటువంటి క్లిష్ట పరిస్థితులో ఆ ఇండివిడ్యువల్ ఎవరిని సంప్రదించాలి అవి కూడా నిబంధనల్లో పొందుపర్చాల్సిన అవసరం ఉంది. ఇది సీ.సిఎల్ఏ వరకు పెట్టడం అంటే ఇది సులభతరం కాదు, డిఫికల్ట్‌గానే ఉంటుంది. జిల్లా స్థాయిలో కలెక్టర్ గారినో లేదా జాయింట్ కలెక్టరు గారినో ఉంచితే బెటర్‌గా ఉంటుందని తమద్వారా నా సూచన.

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్ గారు..

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి : అధ్యక్షా ఇంతకు మును ఆర్‌డిఓ కార్యాలయాల చుట్టూ తిరగలేమంటూ చాలా ఫిర్యాదులు వచ్చాయి. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రేట్ల వివరాలు ఇవ్వాలని స్పష్టంగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అదే కాకుండా మీ సేవ సెంటర్ నుండి కూడా దీని లబ్ధి పొందవచ్చునని తెలియజేసుకుంటున్నాను. ఏ హెడ్ కింద అనేది రూల్స్‌లో గైడ్‌లైన్స్‌లో పొందుపరుస్తామని చెప్పాను. తెలుసుకోవచ్చని కూడా తమ ద్వారా తెలియజేసుకుంటున్నాను. సీసీఎల్ఏ గారికి ఎందుకు ఇచ్చారని అంటే జవాబు దారిగా పై అధికారి అంటూ ఒకరు ఉండాలి. వారికి ఈ బాధ్యత అప్పగించడం అంటే అన్నీ అతను చూసుకుంటారని కాదు, మిగతావన్నీ కూడా ఇప్పుడు చెప్పినట్లుగా సబ్ రిజిస్ట్రార్, ఇవన్నీ చెప్పిన తరువాత ఇంకా ఏమైనా సందేహాలుంటే సీసీఎల్ఏ గారి దగ్గరకు పోతే వివరంగా తెలియజేస్తారని కూడా తెలియజేసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ : అంటే రవి కుమార్ గారి ఒపీనియన్ సామాన్యుడు సీసీఎల్ఏ గారి దగ్గరకు వెళ్లలేడు కదా అందుకని ఎవరిని కింద డిజిగ్నేట్ చేస్తున్నారు అనేది తెలిస్తే సింప్లిఫై అవుతుందని.

(ఈ సందర్భంలో సభ్యులు శ్రీ కూన రవి కుమార్ ఆ డిజిగ్నేటెడ్ ఆఫీసర్ డిస్ట్రిక్ లెవల్‌లో ఉండాలి అన్నారు.)

MR.SPEAKER ; Is it clear now..

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి : సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం.

మిస్టర్ స్పీకర్ : విష్ణుకుమార్ రాజు గారు..

శ్రీ పి. విష్ణుకుమార్ రాజు : అధ్యక్షా నాలా ట్యాక్స్ తగ్గించిన తరువాత వేకంట్ ల్యాండ్ ట్యాక్స్ పురపాలక శాఖామంత్రి గారి శాఖ దగ్గరకు వస్తుంది ప్రస్తుతం 3 శాతం ఉంది. కన్వర్షన్ చేసుకున్న తరువాత కూడా భూమి ఖాళీగా ఉంటే ఏమన్నా ఆర్థికపరమైన ఇబ్బందులుతో అక్కడ బిల్డింగ్స్ కాని పరిశ్రమలు కాని ఏర్పడని సమయంలో 3శాతం అనేది ఒక అపోహ ఉంది. ఏదైతే వేకంట్ ల్యాండ్ ట్యాక్స్ 3 శాతం గా ఉందో దానిని కూడా ఒక సంవత్సరం కాలానికి.. అర శాతానికో... తీసుకు రావాల్సిన బాధ్యత ఉంది అధ్యక్షా..

మిస్టర్ స్పీకర్ : అది సఫరేట్ కదా.. దీనిలో రాదు అది.

శ్రీ పి. విష్ణుకుమార్ రాజు ః మంత్రిగారు ఉన్నారు కాబట్టి చెబుతున్నాను.

2.30 PM

MR. SPEAKER: That is different subject, దీంట్లో రాదు అది.

శ్రీ పి. విష్ణుకుమార్ రాజుః అది సెపరేటే. మంత్రిగారు ఉన్నారు కాబట్టి చెబుతున్నాను.

MR. SPEAKER: Now, the question is:

"That the Andhra Pradesh Agriculture Land (Conversion for Non-Agricultural Purposes) (AMENDMENT) Bill, 2017 be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

MR. SPEAKER: Now, I will put the clauses to vote.

"There are no amendments to Clause 2 to Clause 6, Clause1, Enacting Formula and Long Title and they are before the House."

Now, the Question is:

" that Clause 2 to Clause 6, Clause1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

Motion was adopted and Clauses 2 to 6, Clause1, Enacting Formula and Long Title were added to the Bill.

MR. SPEAKER: Now, I request the Minister to move the for passing.

DEPUTY CHIEF MINISTERAND MINISTER FOR REVENUE,STAMPS AND REGISTRATION (Sri K.E. Krishna Murthy): Sir, I beg move:

"That the Andhra Pradesh Agriculture Land (Conversion for Non-Agricultural Purposes) (AMENDMENT) Bill, 2017 be passed."

MR. SPEAKER: Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Agriculture Land (Conversion for Non-Agricultural Purposes) (AMENDMENT) Bill, 2017 be passed."

(PAUSE)

The motion was adopted and the Bill was passed.

MR.SPEAKER: Now, I request the Minister for Municipal Administration to move " the Andhra Pradesh Capital Region Development Authority (Amendment) Bill, 2017" for consideration.

MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT, URBAN WATER SUPPLY AND URBAN PLANNING AND URBAN HOUSING (Dr. P. Narayana) : Sir, I beg to move

" that the Andhra Pradesh Capital Region Development Authority (Amendment) Bill, 2017 be taken into Consideration."

MR. SPEAKER: Now, the Minister will explain the salient features of the Bill.

డా. పి. నారాయణ (మునిసిపల్ శాఖా మంత్రి): అధ్యక్షా, CRDA Act లో CRDA Commissioner ను పెట్టడానికి కలెక్టరుగా పనిచేసిన వ్యక్తిని ఇంతవరకు ఉంచాలని Section 21 లో ఉంది. అయితే ఇప్పుడు ఒక సవరణను ఏమని ప్రతిపాదిస్తున్నామంటే కలెక్టరుగా పనిచేయకపోయినా, కలెక్టరుగా అర్హత ఉన్న ఏ అధికారినైనా నియమించటానికి ప్రతిపాదిస్తున్నాము. అదేవిధంగా Section 25 (1)(a) లో ఈ రాజధాని మొత్తం 8,333 చదరపు కిలోమీటర్లు, అందులో క్యాపిటల్ సిటీ వచ్చి 217 చదరపు కిలోమీటర్లు, ఈ క్యాపిటల్ సిటీ లోని ల్యాండ్‌ని ల్యాండ్ పూలింగ్ ద్వారా రైతుల దగ్గర్నుంచి తీసుకున్నాము కాబట్టి దీనికి సెపరేటుగా ఒక అకౌంట్‌ను మెయింటెన్ చేయాలని, actual గా Section 25(1)(a) లో ప్రపోజ్ చేయటం అయింది, అదేవిధంగా Section 25(3)(a) లో అంటే ఈ యొక్క ల్యాండ్ పూలింగ్ ద్వారా ప్రభుత్వానికి ఒక 23 శాతం ల్యాండ్ వస్తుంది. దానిమీద వచ్చే ఆదాయాలు గాని ఏదైనా ఈ యొక్క ప్రత్యేకమైన ఈ నిధిలో పెట్టాలని ప్రతిపాదించడం జరిగింది. అదేవిధంగా Section 25(3)(b), (3)(c) లో ఈ యొక్క ఆస్తులు, నిధులు, బకాయిలు అన్నీ కూడా రాష్ట్ర ప్రభుత్వానికే చెందుతాయని, అదేవిధంగా Section 57(2) లో మిగిలిన భూమి ఏదైతే ఉంటుందో అది ఇంతవరకూ అథారిటీ కంట్రోల్‌లో ఉండేది. అయితే ఇప్పుడు ప్రభుత్వం యొక్క ఆధీనంలో ఉండేటట్టుగా, CRDA దానిని మేనేజ్ చేసేటట్టుగా ప్రతిపాదించడం జరిగింది.

MR. SPEAKER : Now, the question is :

"That the Andhra Pradesh Capital Region Development Authority(Amendment) Bill, 2017 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was Considered.

MR. SPEAKER : Now, I will put the clauses to vote.

There are no amendments to Clauses 2 to 5, Clause 1, Enacting Formula and Long Title and they are before the House.

Now, the question is :

"that Clauses 2 to 5, Clause-1, Enacting formula and Long Title do stand part of the Bill.

(Pause)

The motion was adopted and Clauses 2 to 5, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR. SPEAKER : Now, I will request the Minister to move the bill for passing.

MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT, URBAN WATER SUPPLY AND URBAN PLANNING AND URBAN HOUSING (Dr. P. Narayana) : Sir, I beg to move

" that the Andhra Pradesh Capital Region Development Authority (Amendment) Bill, 2017 be Passed."

MR. SPEAKER : Motion moved. Now, the question is :

" that the Andhra Pradesh Capital Region Development Authority (Amendment) Bill, 2017 be Passed."

(Pause)

The motion was adopted and the Bill was Passed.

MR.SPEAKER : I request the Minister for Municipal Administration to move " the Andhra Pradesh Municipalities (Amendment) Bill, 2017" for consideration.

MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT, URBAN WATER SUPPLY AND URBAN PLANNING AND URBAN HOUSING (Dr. P. Narayana) : Sir, I beg to move :

"that the Andhra Pradesh Municipalities (Amendment) Bill, 2017 be taken into Consideration."

MR. SPEAKER: Motion moved and Now, the Minister will explain the salient features of the Bill."

డా. పి. నారాయణః అధ్యక్షా, మునిసిపాలిటి యాక్ట్ 1965 ది ఈరోజు అమలులో ఉంది. అదేవిధంగా మున్సిపల్ కార్పోరేషన్స్ యాక్టు వచ్చి 1994. విశాఖపట్నం కార్పోరేషన్ 1979,

విజయవాడ కార్పోరేషన్ యొక్క 1980 ఉంది. అయితే ఈరోజు మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బిల్డింగ్ అప్రూవల్స్‌కు ఆన్‌లైన్ అప్రూవల్ తీసుకొచ్చాము. దాదాపు 52,000 మంది అప్లై చేసుకోవడం, దాదాపు 47,000 మందికి ఆన్‌లైన్ బిల్డింగ్ అప్రూవల్ ఇచ్చాము. అదేవిధంగా లేఅవుట్స్‌కు కూడా ఆన్‌లైన్ లేఅవుట్స్ అప్రూవల్ ఇవ్వాలంటే కొన్ని అమెండ్‌మెంట్ చేయాల్సి వచ్చింది. అందుకని Section -184, sub section 1, clause 2, 4 లోనూ, అదేవిధంగా Section -185, sub section clause 3, 4 లోనూ, "కౌన్సిల్" అనే పదం బదులు "కమిషన్" అని చేర్చడం జరిగింది. దానికి కారణం ఏమంటే, మున్సిపల్ కార్పోరేషన్లలో అయితే లేఅవుట్ పర్మిషన్స్ కమిషనర్‌గారు ఇస్తారు. మునిసిపాలిటీలలో అయితే కౌన్సిల్ ఇస్తుంది. ఈ యొక్క అమెండ్‌మెంట్ చేయటం వల్ల ఆన్‌లైన్లో లేఅవుట్లు అప్రూవ్ చేయటానికి సులభం అవుతుంది. దానివల్ల లేఅవుట్ అప్రూవల్స్ కూడా ఏవిధంగా అయితే బిల్డింగ్ అప్రూవల్స్ ఆన్‌లైన్లో సులభతరం చేశామో, అదేవిధంగా చేయటానికి వీలవుతుందని ఇది ప్రతిపాదించడం జరిగింది.

(ఈ సందర్భంలో సభ్యులు శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ గారు మాట్లాడటానికి అవకాశం ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ (పొన్నూరు): స్పీకర్ సర్. ఇప్పుడు జనరల్‌గా మున్సిపాలిటీల్లో లేఅవుట్స్ అప్రూవల్ గానీ, ప్లాన్స్‌గానీ ఇవన్నీ కౌన్సిల్‌కు ఉంటాయి. కానీ, కౌన్సిల్‌కు ఉన్న అధికారాల్ని తీసివేయడం ఎంతవరకు సబబు అనేది ఆలోచించవలసిందిగా, కౌన్సిల్‌కు ఉన్న అధికారాల్ని తీసివేస్తూ, కమీషనర్లకి అధికారాలు అప్పజెప్పడం అనేది స్థానికంగా ఉండే స్థానిక సంస్థల్లో ఎవరైతే ఎన్నికైన వారు ఉన్నారో, వారికున్న అధికారాన్ని తీయటం అనేది కరెక్ట్ కాదు. దయచేసి మంత్రిగారు పునఃపరిశీలన చేస్తే బాగుంటుందని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఎందుకంటే, ఈ ప్లాన్స్ ఇచ్చేదానిలో కూడా, ఆన్‌లైన్ ప్లాన్స్‌లో కూడా, ఎవరికైతే ఆన్‌లైన్లో ప్లాన్స్ వచ్చాయో వినియోగదారులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉన్నారు. ఎందుకంటే ఆన్‌లైన్ ప్లాన్స్ అప్రూవల్ వాళ్లు అప్‌లోడ్ చేసిన తర్వాత ప్లాన్స్ అప్రూవ్ అయినట్టే లెక్క. కానీ దాని వెరిఫికేషన్‌కు ఎప్పుడు వస్తున్నారు, బిల్డింగ్ కట్టి అయిపోయిన తర్వాత వస్తున్నారు. బిల్డింగ్ కట్టి అయిపోయిన తర్వాత అధికారులు వాటిని పరిశీలించటానికి వచ్చి, మీరు ఇచ్చిన ప్లాన్‌లో ఈ violations ఉన్నాయి, ఇవి ఉన్నాయి, అది చేయాలి, ఇది చేయాలని చెప్పి, అప్పటికే బిల్డింగులు కట్టుకుంటారు. అధికారులు ఎప్పుడైనా సరే బిల్డింగ్ ప్లాన్ ఆటోమేటిక్‌గా మనం ఏదైతే మనం ఆన్‌లైన్లో అప్లై చేస్తే అనుమతులు వస్తున్నాయో, వచ్చిన తర్వాత వాటిమీద పర్యవేక్షణ చేస్తే బాగుంటుంది గానీ, అప్పుడు రాకుండా మొత్తం NoC ఎప్పుడైతే కావాలని ఉంటుందో అప్పుడు అధికారులు వచ్చి పరిశీలించిన తర్వాత, అప్పటికే బిల్డింగ్ కట్టడం అయిపోతుంది. దానివలన

వినియోగదార్లు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పట్టణ ప్రాంతాల్లో . ఆవిధంగా అధికారులు వచ్చి... మళ్లీ మామూలు అయిపోయింది. ఎక్కడైతే violations ఉన్నాయో ఆన్‌లైన్ అనుమతులు అని మనం అంటున్నాము, ఆన్‌లైన్ అనుమతులు ఇస్తున్నామని అంటున్నాము, కానీ వారియొక్క NoC ఇచ్చినప్పుడు మాత్రం అధికారులు రావటం మూలాన ఈ యొక్క బిల్డింగులు కట్టిన వాళ్లు ఎవరన్నా ఉన్నా వాళ్లు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దయచేసి నేను గౌరవ మంత్రిగారిని కోరేదేమంటే స్థానిక సంస్థలు ఏవైనా ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులతో కూడిన వ్యవస్థ. అటువంటి వ్యవస్థకు ఉన్న అధికారాల్ని హరించేవిధంగా కమీషనర్లకు ఇది అప్పజెప్పడం అనేది కరెక్టు కాదు. కౌన్సిల్ పర్యవేక్షణ ఉంటేనే బాగుంటుందనేది నా సూచన.

మిస్టర్ స్పీకర్‌: వినియోగదార్ల ఇబ్బందులే కాదు, లిటిగేషన్స్ కూడా ఎక్కువ అవుతాయి.

(ఈ సందర్భంలో బిజెపి ఫ్లోర్ లీడర్ శ్రీ పి. విష్ణుకుమార్ రాజుగారు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు)

విష్ణుకుమార్ రాజుగారు.

శ్రీ పి. విష్ణుకుమార్ రాజు: అధ్యక్షా, ఏదైతే ఆన్‌లైన్ విధానం, అప్రూవల్స్ విధానం పెట్టారో, ఇక్కడ చూస్తే ఆన్‌లైన్లో పెడుతున్నారు. కరెక్టుగా, యాక్చ్యువల్‌గా as per the Act ఏవిధంగా ఉండాలో అదేవిధంగా ప్లాన్స్ పెట్టేస్తున్నారు. పెట్టిన తర్వాత construction చేసేటప్పుడు ఏమో విపరీతమైన deviations చేస్తున్నారు. కన్‌స్ట్రక్షన్స్ deviations చేస్తున్నప్పటికీ కూడా అధికారులు వారికి సరైన strength, manpower లేని మూలాన పర్యవేక్షణ ఆలస్యం అవుతోంది. ఆలస్యం అవుతున్నప్పుడు వాళ్లు కరెక్టుగా కట్టలేదు, తీసేయాలని చెబితే వాళ్లు ఇమ్మీడియట్‌గా కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకుని బిల్డింగ్ కట్టేస్తున్నారు. అనధికారికంగా మనం ఎంతో పారదర్శకతతో వాళ్లకి ఇబ్బంది లేకుండా ఉండాలనే ఉద్దేశంతో ఈ ఆన్‌లైన్ అప్రూవల్స్ పెట్టినప్పట్టికీ కూడా దానిని చాలామంది దుర్వినియోగం చేస్తున్నారు. కోర్టులకు వెళ్లి ఆ కన్‌స్ట్రక్షన్‌ని ఆపకుండా ఎవరైతే మునిసిపల్ కార్పోరేషన్ వాళ్లు ఆపకుండా చేసేటట్టు చేస్తున్నారు. అలాగే మున్సిపల్ కార్పోరేషన్స్‌లో బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్లు చాలా తక్కువగా ఉన్నారు. అట్లాగే పర్యవేక్షణ చేసే వాళ్లు ACP లు చాలా తక్కువమంది ఉన్నారు. ఇంత తక్కుమంది ఉన్నప్పటికీ ఈ సమస్యలు వస్తున్నాయి కాబట్టి..

2.40 PM

తరువాత బిల్డింగ్స్ చేస్తున్నప్పటికీ ఇన్ని సమస్యలు వస్తున్నాయి. ప్లాన్ లేఔట్ అప్రూవల్ ఆన్‌లైన్‌లో పెట్టి చేయాల్సిన అవసరం ఉందా లేదా అనేది మంత్రి గారు ఒకసారి పునరాలోచించాల్సిన అవసరం ఉంది. Land Layout Approval online లో పెడితే అప్రూవ్ అయిన తరువాత కొన్ని వందల మంది ఆ approved plots తీసుకోవాల్సిన అవసరం ఉంది. కొనుక్కోడానికి అవకాశం ఉంటుంది. కానీ ఆ అప్రూవల్‌లో ఆన్‌లైన్‌లో పెట్టి ఇదేవిధంగా కోర్టుకు వెళ్లి స్టే తీసుకొచ్చి ఆ అప్రూవల్‌ను అధికారులు ఎవరూ పర్యవేక్షించడానికి లేదని, ఆ స్టేతో మీరు ఏవైనా అమ్ముకొని ఉంటే రేపు కొనుగోలుదారులు కూడా ఇబ్బంది పడతారు. Plan approval individual applications ఇళ్లు చాలా ఉంటాయి కాబట్టి ఆన్‌లైన్‌లో పెట్టేదానికి కొంత.. చూసే దానికి బాగుంది. కానీ లేఅవుట్ అనేది online approval అవసరం ఉందని మాత్రం నేననుకోవడం లేదు. దయచేసి మంత్రి గారు పునరాలోచించాల్సిన అవసరం ఉంది.

అలాగే సభ్యులు నరేంద్ర గారు చెప్పినట్లు, ప్రజాప్రతినిధులుగా ఎన్నికై, మున్సిపాలిటీలలో వచ్చి, Comparators, Councilors గా ఉండి, వారికున్న అధికారాన్ని తీసుకొని వెళ్లి ఒక Municipal Commissioner లేకపోతే పై అధికారికి అప్పచెప్పడమనేది అంత కరెక్ట్ కాదేమో అనేది మా ఉద్దేశం. దయచేసి దానిపై ఆలోచించాల్సిన అవసరం ఉంది.

మిస్టర్ స్పీకర్ : జోగేశ్వర రావు గారూ..

శ్రీ వేగుళ్ల జోగేశ్వర రావు (మండపేట) : నమస్కారం అధ్యక్షా, ఇప్పుడు మనకు ఈ లేఅవుట్ అప్రూవల్ కావాలంటే Council only recommendation sir, అంతేతప్ప కౌన్సిల్ ఎప్పుడూ కూడా అప్రూవల్ ఇవ్వదండి. ఆ రెకమెండేషన్‌తో DTCP వరకు ఫైల్ వచ్చిన తరువాత అప్రూవల్ ఇస్తున్నారు. దానిని Municipal Commissioner కు ఇచ్చినందువల్ల సమయం బాగా కలిసివస్తుంది, చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఈ బిల్లును నేను పూర్తిగా సమర్థిస్తున్నాను. దానితోపాటు ఒక land conversion చేయాలంటే దాదాపు ఒక సంవత్సర కాలం పడుతోంది. దానికి కూడా ఒక సింపుల్ విధానాన్ని తీసుకొరావల్సిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్ గారూ..

శ్రీ పి.నారాయణ : అధ్యక్షా, Post verification 10 days లో పూర్తి చేసేవిధంగా ఆర్డర్స్ ఇవ్వడం జరిగింది. దీనిలో ఏదైతే online approve అవుతుందో దానిని కౌన్సిల్ ముందు పెట్టేటట్లు చట్టంలో

ప్రపోజ్ చేసే ప్రకటన జరిగింది. Land conversions జరిగాయి. దానిని కూడా చట్టాన్ని త్వరలో తీసుకొరాబోతున్నాం.

MR. SPEAKER: Now, the question is:

"That the Andhra Pradesh Municipalities (Amendment) Bill, 2017 be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill be Considered.

MR. SPEAKER: Now, I will put the clauses to vote.

"There are no amendments to Clause 2 and 3, Clause 1, Enacting Formula and Long Title and they are before the House."

Motion moved. Now, the question is:

"Clause 2 and 3, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

Motion was adopted and Clause 2 and 3, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill."

MR. SPEAKER: Now, I request the Minister to move the Bill for passing.

MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT, URBAN WATER SUPPLY AND URBAN PLANNING AND URBAN HOUSING (Dr. P. Narayana) :sir, I beg to move:

"That the Andhra Pradesh Municipalities (Amendment) Bill, 2017 be Passed."

MR.SPEAKER : Motion moved. Now, the question is :

"That the Andhra Pradesh Municipalities (Amendment) Bill, 2017 be Passed."

(Pause)

Motion was adopted and the Bill was Passed.

MR.SPEAKER : I request the Minister for Municipal Administration to move "the Andhra Pradesh Residential and Non-Residential Premises Tenancy Bill, 2017" for consideration.

Minister for Municipal Administration and Urban Development, Urban Water Supply and Urban Planning and Urban Housing (Dr. P. Narayana): Sir, I beg to move:

"That the Andhra Pradesh Residential and Non-Residential Premises Tenancy Bill, 2017, be taken into consideration."

MR. SPEAKER: Motion moved. Now, the Minister will explain the salient features of the Bill.

శ్రీ పి.నారాయణ : అధ్యక్షా, జెఎన్ఎన్ఆర్ఎం ప్రాజెక్ట్‌ను 2005-06 లో కేంద్ర ప్రభుత్వం ప్రపోజ్ చేసి రూ.50,000 కోట్లు ఖర్చు పెట్టేటట్లుగా మునిసిపాలిటీలు, కార్పోరేషన్స్‌లలో ఎక్కడైతే బేసిక్ నీడ్స్, ఫెసిలిటీస్ ఉన్నాయో వాటిని ప్రొవైడ్ చేయడానికి 7 years program గా పెట్టారు. అది పెట్టినపుడు రాష్ట్ర ప్రభుత్వాలకు ఎవరికైతే నిధులు ఇస్తున్నారో వారికి 7 mandatory issues, 9 optional issues actual గా పెట్టారు. దానికి మనం చేస్తామని ఎంఓయూ కూడా చేశాం. అయితే 2008 కల్లా 7 mandatory issues ను పూర్తి చేయమని చెప్పారు. అయితే 2011 దాకా పొడిగించారు. అందులో ముఖ్యమైన అంశం ఏమంటే Rent Control Bill, 2011 లో శాసనసభ పాస్ చేసి పంపడం, అయితే పంపించిన దానిలో ఒక ముఖ్యమైన క్లాజ్ ఏమంటే mutual understanding అంటే building owner ఎవరో, అద్దెకు వచ్చేవాళ్లు ఎవరో, ఇద్దరి సమ్మతితో అద్దె నిర్ణయించాలని కేంద్ర ప్రభుత్వం ప్రపోజ్ చేసింది. మనం పంపించిన దానిలో భవనం కట్టేదానికి అయ్యే ఖర్చులో రెసిడెన్షియల్ అయితే ఆరు శాతం ఒక సంవత్సరం పాటు అద్దెగా ఫిక్స్ చేయమని, కమర్షియల్ అయితే 9 శాతం ఫిక్స్ చేయమన్నారు. కేంద్ర ప్రభుత్వం అబ్జెక్ట్ చేసి తిరిగి పంపారు. ఈ సభలో ఆ బిల్లును క్యాన్సిల్ చేసి మరలా కొత్తగా ఈ బిల్లును తీసుకొస్తున్నాం.

ఈ బిల్లులో ముఖ్యంగా మొదటిదిగా mutual understanding అంటే ఇద్దరూ mutual understanding తో అద్దె ఫిక్స్ కావాలని, దానిని సెక్షన్ 4లో పెట్టడం జరిగింది. Already existing rent తో ఎవరైతే ఉన్నారో అది కంటిన్యూ అవుతూ ఆరు నెలలలోపు వాళ్లు అగ్రిమెంట్ చేసుకోవాలని, దానిని సబ్ రిజిష్ట్రార్ దగ్గర గానీ, నోటరీ దగ్గర గానీ చేసుకోవాలి, దానిని కూడా సెక్షన్ 4లో పెట్టడం జరిగింది. ఇది both residential and commercial కు అని, దానిని కూడా సెక్షన్ 4లో పెట్టడం జరిగింది.

సమస్యలను త్వరగా పరిష్కారం చేయడానికి rent authority, rent court, rent tribunal తీసుకొరావడం జరిగింది. రెంట్ అథారిటీకి డెప్యూటి కలెక్టర్ స్థాయికి తగ్గకుండా ఉండే ఒక అధికారిని

పెట్టడం జరిగింది. మునిసిపల్ కార్పోరేషన్‌లోనూ, మునిసిపాలిటీలలోనూ, నగర పంచాయతీలలో Head Quarter of Praja Parishad లో కూడా ఈ రెంట్ యాక్ట్ అనేది తీసుకొరావడం జరుగుతోంది.

అదేవిధంగా Government, Companies, Universities, Charitable Institutions కు ఈ చట్టం వర్తించదు. ఎవరైనా అద్దె రెండు నెలలు కంటిన్యూగా చెల్లించకుంటే, వారిని ఖాళీ చేయించే అథారిటీ ఈ చట్టంలో ఇవ్వడం జరిగింది. Persons release from the Government Services, Armed Forces, Widows, Senior Citizens వీరు ఎవరైనా అద్దెకు ఇచ్చి ఉంటే వారు ఒక నెల నోటీస్‌తో ఖాళీ చేయమని చెప్పవచ్చు. ఈవిధంగా ఈ సవరణలతో ఈ బిల్లును సభ ముందుకు తీసుకొరావడం జరిగింది.

మిస్టర్ స్పీకర్ ః రాజు గారూ..

శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు ః ఇది చాలా మంచి బిల్లు అధ్యక్షా. కారణమేమంటే ఈమధ్య కాలంలో చూస్తున్నాం గుండాయిజం ఎక్కువ అయ్యింది. ఇల్లు అక్కుపై చేసుకున్న తరువాత రిటైర్డ్ అయిన వారు, వారి జీవితమంతా కష్టపడి ఇల్లు నిర్మించుకున్న తరువాత, ఏదో గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్‌ఫ్లోర్ నిర్మించుకుంటే, ఫస్ట్‌ఫ్లోర్‌ను అద్దెకు ఇస్తున్నారు. అద్దెకు తీసుకున్న తరువాత, ఓనర్స్ మాకు కావాలని, ఖాళీ చేయమని చెబితే, ఖాళీ చేయకపోవడం మనేది నిరంతరమైన ప్రక్రియ క్రింద అయిపోయింది. ఇది ఒక రకమైన సిట్యుయేషన్ క్రియేట్ అయ్యి, గట్టిగా ఖాళీ చేయమని అడిగితే, వారు ఎక్కడికి పోవాలో తెలియడం లేదు. పోలీస్ డిపార్ట్‌మెంట్ దగ్గరకు వెళితే, వారు మాకు సంబంధం లేదు, కోర్టులో చూసుకోవాలని అక్కడికి పంపుతున్నారు. కోర్టుకు వెళితే మీకు తెలియంది ఏముంది అధ్యక్షా, సంవత్సరాల కాలం పడుతుంది. అందుకు ఈ బిల్లు తీసుకొరావడం చాలా మంచి పరిణామం.

ఆంధ్ర రాష్ట్రంలో ease of doing business క్రింద ఎంత బాగా అభివృద్ధి చెందుతుందో అదేవిధంగా, ఇల్లు కట్టుకునే వారికి ఒక సెక్యూరిటీ వస్తుంది, అద్దెకు ఉండేవారికి కూడా ఒక సెక్యూరిటీ వస్తుంది. ఇక్కడ మనం ఇంటిని కట్టుకొని బయట రాష్ట్రాల నుంచి వచ్చిన వారికి కూడా ఇవ్వడానికి, వారికి ఉపయోగపడే విధంగా ఈ బిల్లు వచ్చింది కనుక మంత్రివర్యులను మేము మనస్ఫూర్తిగా సమర్థిస్తున్నాం.

2.50 PM

మిస్టర్ స్పీకర్ః కూన రవికుమార్ గారూ.

శ్రీ కూన రవికుమార్ : అధ్యక్షా, సభ్యులు శ్రీ విష్ణుకుమార్ రాజు గారు చెప్పినట్లుగా ఈబిల్లు నిర్మాణ రంగాన్ని ఇంకా వేగవంతం చేయడానికి అవకాశం ఉంటుంది. ఎందుకంటే, కేంద్రప్రభుత్వం గానీ, రాష్ట్ర ప్రభుత్వం గానీ, అందరికీ ఇళ్లు ఉండాలనేటువంటి కార్యక్రమంలో ఈరోజు mutual consent. ప్రధానంగా చాలా ప్రాంతాల్లో ముగ్గురికి ఇళ్లు ఎవరు కూడా అద్దెకివ్వరూ. రాజకీయ నాయకులకి, లాయర్లకి, పోలీసులకి. వీళ్ల ముగ్గురికి ఇల్లు అంత తొందరగా ఎవ్వరూ అద్దెకివ్వరూ, భయపడతారు. ఈరోజు గౌరవ మంత్రిగారు ప్రవేశ పెట్టిన బిల్లు ద్వారా ఇంటి యజమానికి ఒక భరోసా దొరికింది. ఎంతటివారైనా, పోలీసు డిపార్ట్‌మెంట్ అయినా, లా డిపార్ట్‌మెంట్ అయినా, పొలిటీషన్ అయినా, ఎవరైనా సరే mutual consent కి ఎక్కువగా ప్రాధాన్యత ఇచ్చి, అవసరం అనుకుంటే రెండునెలల్లోగానీ ఎంతటి వారైనా అద్దె చెల్లించకపోతే, తక్షణమే ఖాళీ చేయించే వెసులుబాటు, అవకాశం ఇంటి యజమానికి కల్పించే అవకాశం ఈ చట్టం ద్వారా కలిగింది. రాష్ట్రంలో ప్రతీ ఒక్కరికి కూడా ఇల్లు దొరకడానికి అవకాశం ఉంటుంది. ఇది నిజంగా ప్రజలందరికీ ఉపయోగమైనటువంటి బిల్లు. ఈ బిల్లును నేను మనస్ఫూరిగా సమర్థిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ః సత్యనారాయణగారూ.

శ్రీ పీలా గోవింద సత్యనారాయణ (అనకాపల్లి)ః అధ్యక్షా, ఈ అవకాశం ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు. ఈబిల్లులో ప్రస్తుతం ఎవరైతే అద్దెకు ఉన్నారో వాళ్లు 11సంవత్సరాలు గడచిన తరువాత లీగల్‌గా కోర్టుని ఆశ్రయించి చాలా వరకు ప్రాపర్టీ ఓనర్స్‌ని harass చేస్తున్నారు. రెసిడెన్షియల్ అంటే... కమర్షియల్ దానిపైన కూడా legal opinion తీసుకొని, ప్రస్తుతం ఉన్న కేసుల్ని అధ్యయనం చేసి, ఈరోజు చాలామంది బాధ పడుతున్నారు. ఈరోజు ప్రతీ గ్రామంలోనూ, ప్రతీ సిటీలో కూడా రెసిడెన్షియల్ కంటే కమర్షియల్స్ ఇబ్బందులు పడుతున్నారు. మీ ద్వారా గౌరవ మంత్రివర్యులకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఏవైతే కమర్షియల్ కాంప్లెక్స్‌లు ఉన్నాయో, ఆ కమర్షియల్ కాంప్లెక్స్‌లు అగ్రిమెంట్ చేసుకొని కోర్టుకి లీగల్‌గా వెళ్లి అద్దె కట్టకుండా.. 10,12 సంవత్సరాలు ఉన్న రెంట్‌ని కోర్టులో డిపాజిట్ చేసి అడ్వకేట్‌ల ద్వారా ప్రతీ గ్రామంలో కూడా tenants ని ఇబ్బంది పెడుతున్నారు. ఇప్పుడు ఏవైతే లీగల్‌గా కోర్టుల్లో కేసులు రిజిస్టర్ అయ్యాయో, వాటిని accept చేసి పరిష్కారం చేస్తారని, ఈ కొత్త బిల్లుని ప్రవేశపెట్టినందుకు తమరి ద్వారా మున్సిపల్ శాఖామాత్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను.

MR. SPEAKER: Now, the question is:

"That the Andhra Pradesh Residential and Non-Residential Premises Tenancy Bill, 2017 be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill be Considered.

MR. SPEAKER: Now, I will put the clauses to vote.

"There are no amendments to Clause 2 and 47, Schedules, Clause 1, Enacting Formula and Long Title and they are before the House."

Now, the question is:

"Clause 2 and 47, Schedules Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

Motion was adopted and Clause 2 and 47, Schedules, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill."

MR. SPEAKER: Now, I request the Minister for passing the Bill.

MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT, URBAN WATER SUPPLY AND URBAN PLANNING AND URBAN HOUSING (Dr. P. Narayana) :sir, I beg to move:

"That the Andhra Pradesh Residential and Non-Residential Premises Tenancy Bill, 2017 be Passed."

MR.SPEAKER : Motion moved . Now, the question is :

"That the Andhra Pradesh Residential and Non-Residential Premises Tenancy Bill, 2017 be Passed."

(Pause)

The motion was adopted and the bill was Passed.

MR.SPEAKER : I request the Minister for Agriculture to move the the "Andhra Pradesh Advocates Welfare Fund (Amendment) Bill, 2017" for consideration.

MINISTER FOR LAW AND JUSTICE, SKILL DEVELOPMENT, YOUTH, SPORTS, UNEMPLOYMENT BENEFITS, NRI EMPOWERMENT AND RELATIONS (Sri Kollu Ravindra) : Sir, I beg to move:

"that the Andhra Pradesh Advocates Welfare Fund (Amendment) Bill, 2017 be taken into consideration."

MR.SPEAKER: Motion moved. Now, the Minister will explain the salient features of the Bill.

శ్రీ కొల్లు రవీంద్ర (మచిలీపట్నం) : అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమ నిధి చట్టం 1987... ముఖ్యంగా న్యాయవాదులకు సంబంధించినటువంటి ఒక సంక్షేమ నిధిని ఏర్పాటు చేయడం కోసం వాళ్ల భార్యకి గానీ, భర్తకి గానీ, వైద్య సదుపాయాలు కల్పించడానికి గానీ, విరమణగానీ, మరణ ప్రయోజనాలు ఇవ్వడానికి గానీ ఈ చట్టాన్ని ఆరోజు చేయడం జరిగింది. అయితే రాష్ట్ర విభజన జరిగిన తరువాత దీనికి ఒక Bar Council ని ఏర్పాటు చేయడం జరిగింది. దానికొక చైర్మన్, ఆరుగురు సభ్యులు అదేరకంగా ముగ్గురు nominated సభ్యులు ఉండేవాళ్లు. అయితే ఈ రాష్ట్ర విభజన జరిగిన తరువాత తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి పిరియడ్ అయిపోయిన కారణంగా ఒక కమిటీ అంటూ ఏర్పాటు చేయడం జరగలేదు. దానివల్ల ఈ సంక్షేమ నిధి అమలు చేయడానికి కొన్ని ఇబ్బందులు వస్తున్న పరిస్థితుల్లో, ఏవైతే ఒక ప్రత్యేక adhoc కమిటీని ఏర్పాటు చేయడం కోసం, ఈ చట్టాన్ని సవరణ చేయడం కోసం ప్రతిపాదించడం జరిగింది.

(ఆ సందర్భంలో సభ్యులు శ్రీ గొల్లపల్లి సూర్యారావుగారు మాట్లాడటానికి అవకాశం ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

మిస్టర్ స్పీకర్: సూర్యారావు గారూ.

శ్రీ గొల్లపల్లి సూర్యారావు (రాజోలు): అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమ నిధి చట్టం. ఇవాళ ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 40, 50మంది enrolled అయిన అడ్వకేట్స్‌ందరూ ఈ బిల్లు ఎప్పుడు వస్తుందనే తరుణంలో మంత్రిగారు ఈ బిల్లుని ప్రవేశపెట్టడం. ఇవాళ దీనిని చట్టం రూపంలో చేసుకోవడం, నూతన ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న న్యాయవాదులందరూ దీనిని హర్షిస్తున్నారు. నేను కూడా అడ్వకేటునే. ప్రత్యేకమైన బార్ కౌన్సిల్‌ని కూడా మనం ఏర్పాటు చేసుకుంటున్నాం. ఇది ఆంధ్రప్రదేశ్‌కి చెందినటువంటి అడ్వకేట్స్ నాయకత్వంలో, ఈకౌన్సిల్‌ని మనం ఏర్పాటు చేసుకోవడం కూడా ఇదొక శుభపరిణామం. అదేగాకుండా న్యాయవాదులకు అనేక సమస్యలు ఉన్నాయి. వాళ్లలో చాలామంది బీదవాళ్లు ఉన్నారు. వాళ్లకి ఇల్లు కావాలని అంటున్నారు. న్యాయమైన వృత్తి చేస్తూ, ఏదైనా

దీర్ఘవ్యాధితోగానీ, అకాలమైన మరణం గనుక సంభవిస్తే, ఇతర ప్రజలకు ఏవిధమైన బెనిఫిట్స్ అయితే ఇస్తున్నామో అలాగే న్యాయవాదులకి కూడా చేస్తాం... అవన్నీ ప్రత్యేకంగా నూతన ఆంధ్రప్రదేశ్‌లో ఆ కుటుంబాలకు బెనిఫిట్స్ ఇచ్చేందుకు ఈ చట్టం ఎంతగానో ఉపయోగపడుతుందని దీనిని మనస్ఫూర్తిగా అభినందిస్తూ నేను సమర్థిస్తున్నాను.

MR. SPEAKER: Now, the question is:

"That the Andhra Pradesh Advocates' Welfare Fund (Amendment) Bill, 2017 be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill was Considered.

MR. SPEAKER: Now, I will put the clauses to vote.

"There are no amendments to Clauses 2 to 5, Clause 1, Enacting Formula and Long Title and they are before the House."

Motion Moved. Now, the question is:

"Clauses 2 to 5, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

Motion was adopted and Clauses 2 to 5, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR. SPEAKER: Now, I request the Minister for passing the Bill.

MINISTER FOR LAW AND JUSTICE, SKILL DEVELOPMENT, YOUTH, SPORTS, UNEMPLOYMENT BENEFITS, NRI EMPOWERMENT AND RELATIONS (Sri Kollu Ravindra) : Sir, I beg to move:

"that the Andhra Pradesh Advocates Welfare Fund (Amendment) Bill, 2017 be Passed."

MR. SPEAKER: Motion moved. Now, the question is:

that the Andhra Pradesh Advocates Welfare Fund (Amendment) Bill, 2017 be Passed."

(PAUSE)

Motion was adopted and the Bill was Passed.

MR.SPEAKER: Now, the House is adjourned to meet again at 9-00 AM tomorrow.

(The House then adjourned at 2.57 p.m. to meet again at 9.00 a.m. on Thursday, the 30th of November, 2017)

“Published under Rule 347 of the Rules Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the AP Legislative Assembly Press, Velagapudi, Amaravati”.